శ్రీ

ఆంధ్రకవితరంగిణి

ఎనిమిదవ సంపుటము

ST. JOSEPH'S MULTIPURPOSE
SCHOOL FOR GIRLS, GUNTUR.

శ్రీ చాగంటి శేషయ్యగారు

T.L
56

T
36

ST. JOSEPH'S MULTIPURPOSE
SCHOOL FOR GIRLS, GUNTUR.

హిందూధర్మశాస్త్రగ్రంథమాల 16.

శ్రీ

ఆంధ్రకవితరంగిణి

ఎనిమిదవ సంపుటము

రచయిత:

చాగంటి శేషయ్య

హిందూధర్మశాస్త్ర గ్రంథనిలయము

కపిలేశ్వరపురం (తూ. గోదావరి)

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

ప్రథమ ముద్రణము 1951

1000 ప్రతులు.

వెల రు 3_0–0.

* * *

జార్జిప్రెస్ యందు ముద్రితము,

కాకినాడ.

ఆంధ్రకవి తరంగిణి ముద్రణమునకు విశాళముల్లొసంగిన

భాషాభిమానులు.

రాజపోషకులు:

౧. శ్రీబలుసు బుచ్చిసర్వారాయుఁడు జమీందారువారు,
కపిలేశ్వరపురం, కేశనకుర్రి ఎస్టేట్లు, కపిలేశ్వరపురం.

ప్రధానపోషకులు:

౧. శ్రీబిక్కని వెంకటరత్నముగారు, భూస్వామి ఎమ్. ఎల్. ఎ.
మాజీమంత్రి, రామచంద్రిపురం కో ఆపరేటివు సెంట్రల్
బ్యాంకి అధ్యక్షులు, చోడవరము.

పోషకులు:

౧. శ్రీబలుసు బుచ్చిపట్టాభిరామయ్యగారి కుమారులు అచ్యుతరామ
య్యగారు, భూస్వామి కపిలేశ్వరపురం.
౨. శ్రీమద్దూరి సూరన్నగారు, వర్తకులు, గోపాలపురం.
3. శ్రీబెజవాడ రామచంద్రారెడ్డిగారు, భూస్వామి, బుచ్చిరెడ్డిపాలెం
౪. శ్రీవాడ్రేవు విశ్వసుందరరావు బహద్దర్ వారు,
జమీందారు, వేగాయమ్మపేట యస్టేటు.

సహాయులు:

౧. శ్రీ దేశరాజు వేంకటసుబ్బారావుగారు, భూస్వామి, కపిలేశ్వర
పురము.
౨. శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణగారు, భూస్వామి, ప్రొప్రయి
టరు, సుజనరంజనీ ప్రింటింగువర్క్సు, రాజమహేంద్రవరము.

3. శ్రీ నట్టికూటి పట్టాభిరామయ్యగారు వునకమిల్లియస్టేటుజమీం దారు, వెల్ల.

౪. శ్రీ బండారు చినవెఱ్ఱెయ్యనే రామకృష్ణయ్యగారు, భూస్వామి వాడపాలెం.

౫. శ్రీ బలుసు వెంకటరామారావుగారిభార్య మాణిక్యంగారు; భూస్వామిని, కపిలేశ్వరపురము.

౬. శ్రీ కొరపాటి వెంకటార్యుడుగారి భార్య శ్రీమతి సత్యవతమ్మ గారు, భూస్వామిని, కపిలేశ్వరపురము.

౭. శ్రీ కేసాపర్తిగడ వెంకటరమణరాజేశ్వరరావుగారు, అన్నంపల్లి.

౮. శ్రీ పోతాపర్తిగడ కృష్ణమూర్తిగారు. ప్రొప్రయిటరు, మాష్టరు మాక్ ప్రింటరున్, కాకినాడ.

౯. శ్రీ వాడ్రేవు రత్నేశ్వరరావుగారు, భూస్వామి, పసలపూడి.

౧౦. శ్రీ నెక్కంటి దొరయ్యగారు, భూస్వామి, కపిలేశ్వరపురం.

౧౧. శ్రీనెక్కంటి రామయ్యగారు, భూస్వామి, అసిస్టెంటు యింజనీరు కపిలేశ్వరపురం,

౧౨. శ్రీ బుద్ధవరపు మహాదేవుడుగారు, బి. ఎ. బి. ఎల్. వకీలు, రామచంద్రపురము.

౧౩. శ్రీ లక్కరాజు సుబ్బారావుపంతులుగారు, అడ్వకేటు, కాకినాడ.

౧౪. శ్రీ ఉప్పలూరి వెంకటరమణమూర్తిగారు, అడ్వకేటు, కాకినాడ

౧౫. శ్రీ నెక్కంటి జగపతిరామయ్యగారు, భూస్వామి, ప్రొప్రయిటరు హైసుమిల్లు, వెదురుమూడి.

౧౬. శ్రీ ఏకా ఆంజనేయులుపంతులుగారు, భూస్వామి, గుంటూరు,

౧౭. శ్రీ కె. వెంకయ్యచౌదరిగారు, భూస్వామి, డివిజనలు యింజనీరు ప్రస్తుతం కాకినాడ.

౧౮. శ్రీ ఏలూరిపాటి నరసింహసర్వతోముఖయాజులుగారు, భూస్వామి, బిళ్ళకుర్రి.

౨౯. శ్రీ తురగా పురుషోత్తంవంతులుగారు, M. L. C. పలివెల.

౩౦. శ్రీ మల్లాడి సత్యలింగం నాయకర్ను చారిటీసువారు, కాకినాడ.

౩౧. శ్రీ ఆయ్యగారి మోహనరావువంతులుగారు B. A. B. L.
అడ్వకేట్, సీతానగరం, విశాఖపట్టణంజిల్లా.

౩౨ శ్రీ రావుసాహెబ్ పట్టమట్ట శేషగిరిరావుపంతులుగారు,
ప్రొప్రయిటరు, జార్జిపెన్, కాకినాడ.

౩౩. శ్రీ వెంటూరు దొరయ్యగారు, భూస్వామి, కోటిపల్లి.

౩౪. శ్రీ బొప్పన దొరయ్యగారు భూస్వామి, కందులపాలెం.

౩౫. శ్రీ వెట్ల వీరాజిగారు, భూస్వామి, కందులపాలెం.

౩౬. శ్రీ తురగా రామచంద్రిరావుపంతులుగారు, భూస్వామి
ఇన్‌కమ్‌ట్యాక్సు ఆఫీసరుగారు, కాకినాడ.

FOR JOURNALS MULTIPURPOSE
SCHOOL FOR GIRLS, GUNTUR.

౩౭. శ్రీ ఏనుగ తమ్మిరాజుగారు, భూస్వామి, తాపేశ్వరం.

౩౮. శ్రీ వాడ్రేవు వెంకటప్పారావుగారు, జమీందారు, రాజమండ్రి.

౩౯. శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణగారు.

౪౦ శ్రీ నేమాని వెంకటనారాయణగారు బి. కామ్ ఇన్‌కమ్‌టాక్సు
ప్రాక్టీషనరు, కాకినాడ.

౪౧ శ్రీ మరివాడ సూర్యనారాయణమూర్తిగారు, కపిలేశ్వరపురం.

౪౨. శ్రీ దంటు సూర్యారావుగారు, మర్చంట్సు, కాకినాడ.

౪౩. శ్రీ గుండవునీసు జానికరామయ్యగారు, రామచంద్రిపురం.

౪౪. శ్రీ మేడవరపు సత్యనారాయణమూర్తిగారు, హసకబాదా.

౪౫. శ్రీ బండారు పెదవెంకయ్యగారు, భూస్వామి, కపిలేశ్వరపురం.

౪౬. శ్రీ మాజేటి హనుమంతరావుగారు, మర్చంటు, గుంటూరు.

౪౭. శ్రీ దేశరాజు రామారావుగారు, మర్చంటు, గుంటూరు

౪౮. శ్రీ టి కె. నాగయ్యగారు, మర్చంటు, గుంటూరు.

౪౯. శ్రీ గోపాలుని వీరరాఘవయ్యగారు B. A. B. L, అడ్వకేటు,
President : Bar Association గుంటూరు

౪౦. శ్రీ ఉన్నం వెంకటరామారావుగారు, B. A, B. L
విశాఖపట్టణము.

౪౧. శ్రీ బెండపూడి వేరాజుపంతులుగారు, M. B. B. S.
విశాఖపట్టణము.

౪౨. శ్రీ చీపులపాటి గణేశ్వరరావుగారు, శకర్టరీ, ది విశాఖపట్టణం
ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషను లిమిటెడ్ విశాఖపట్టణము.

౪౩. శ్రీ దూర్వాసుల సీతారామమూర్తిగారు B. A. B. L.
విశాఖపట్టణము.

౪౪. శ్రీ మాచిరాజు సుబ్బారావుగారు, మేనేజింగు ప్రొపరియిటరు
సిటిహైస్కూలు, విశాఖపట్టణము.

౪౫. శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యపంతులుగారు, విజయవాడ.

౪౬. శ్రీ దాట్ల సత్యనారాయణరాజుగారు, M. B. B. S., L.R.C.A.,
M. R. C. S. (Eng) M. R. C. P. (Lond)
రాజమహేంద్రవరము.

౪౭. శ్రీ ఈదర వేంకటాద్రివంతులుగారు, ఏలూరు.

౪౮. శ్రీ పేర్ల సత్తెయ్యశెట్టిగారు, ప్రొప్రయిటరు చినవాల్తేరు యస్టేటు,
విజయనగరం.

విషయసూచిక.

		పుట.
102 తెనాలి రామకృష్ణకవి	...	1
103 తెనాలి శ్రీ గిరికవి	...	41
104 పూసపాటి రాచిరాజు	...	42
105 గౌరరాజు	...	56
106 వెల్లంకి తాతంభట్టు	...	57
107 కాచిరాజు బసవన	...	62
108 యాదవామాత్యకవి	...	64
109 చంద్రమౌళి	...	72
110 దేవరాజభట్టు	...	77
111 పొఢకవి మల్లన	...	78
112 సారంగు తమ్మయ్య	...	83
113 చరిగొండ ధర్మనామాత్యుఁడు	...	93
114 చరిగొండ నరసింహకవి	...	116
115 కాకుమాని గంగాధరుడు	...	118
116 తాళ్లపాక తిమ్మక్క	...	121
117 తాళ్లపాక పెద తిరుమలాచార్యులు	...	132
118 తాళ్లపాక చిన్నన్న	...	143
119 తాళ్లపాక చినతిరుమలాచార్యులు	...	150
120 రేవణూరి వెంకటార్యుఁడు	...	154
121 వెలగపూఁడి వెంగయామాత్యుఁడు	...	160
122 హరిభట్టు	...	167
123 రాచమల్లుకవులు	...	195
124 మలయమారుతము సర్వన్న	...	200

125	ఎఱ్ఱన	...	201
126	వెన్నెలకంటి నూరనార్యుఁడు	...	210
127	పెదపాటి సోమయ్య	...	226
128	ఆంధ్రకవి రామయ్య	...	231
129	వాసిరాజు రామయ్య	...	238
130	సంకుసాల నృసింహకవి	...	235
131	భానుకవి	...	248

విషయసూచిక.

		పుట.
102 తెనాలి రామకృష్ణకవి	...	1
103 తెనాలి శ్రీ గిరికవి	...	41
104 పూసపాటి రాచిరాజు	...	42
105 గౌరరాజు	...	56
106 వెల్లంకి తాతంభట్టు	...	57
107 కాచిరాజు బసవన	...	62
108 యాదవామాత్యకవి	...	64
109 చంద్రమౌళి	...	72
110 దేవరాజభట్టు	...	77
111 పొన్నికవి మల్లన	...	78
112 సారంగు తమ్మయ్య	...	83
113 చరిగొండ ధర్మనామాత్యుఁడు	...	93
114 చరిగొండ నరసింహకవి	...	116
115 కాకుమాని గంగాధరుడు	...	118
116 తాళ్లపాక తిమ్మక్క	...	121
117 తాళ్లపాక పెద తిరుమలాచార్యులు	...	132
118 తాళ్లపాక చిన్నన్న	...	143
119 తాళ్లపాక చినతిరుమలాచార్యులు	...	150
120 రేవణూరి వెంకటార్యుఁడు	...	154
121 వెలగపూఁడి వెంగయామాత్యుఁడు	...	160
122 హరిభట్టు	...	167
123 రాచమల్లుకవులు	...	195
124 మలయమారుతము సర్వన్న	...	200

125 ఎఱ్ఱన	...	201
126 వెన్నెలకంటి నూరనార్యుఁడు	...	210
127 పెదపాటి సోమయ్య	...	226
128 ఆంధ్రకవి రామయ్య	...	231
129 వాసిరాజు రామయ్య	...	238
130 సంకుసాల నృసింహకవి	...	235
131 భానుకవి	...	248

ఆంధ్రకవితరంగిణి

ఎనిమిదవసంపుటము

102 తెనాలి రామకృష్ణకవి.

ఈతనిని మహాకవిగాఁ గొందఱు మాత్రమే యెఱిఁగియున్నను హాస్యగానిగా నాంధ్రదేశమున సామాన్యులలోఁగూడఁ బెక్కురెఱుఁగుదురు. ఈతనిని "తెనాలిరామలింగ"మని కూడనందురు. అనుటయే కాదు. కొన్నిగ్రంథములయందు రామలింగఁడనియు రామలింగమని యుఁగలదు. ఈతఁడు మొట్టమొదట శైవాచారసంపన్నుఁడై పిదప వైష్ణవమతాభిమానియై వైష్ణవులను గురువులనుగాఁ జేసికొనినందున నామములో నీమార్పుకలిగినది. ఇతఁడు శైవమతాభిమానిగా నున్నప్పుడు రామలింగమనియు వైష్ణవమతాభిమానియైనపిదప రామకృష్ణుఁడనియుఁ దనగ్రంథములలో వ్రాసికొనియున్నాఁడు. ఈతఁడు రచించిన గ్రంథములలోనుద్భటారాధ్యచరిత్రము, ఘటికాచలమాహాత్మ్యము, పాండురంగమాహాత్మ్యము ననుమూఁడుగ్రంథములు ముద్రితములైనవి. ఈక్రిందనుదాహరించిన గద్యములను జూచితిమేని యీతని నామములోఁ గలిగినమార్పు తెలియఁగలదు.

"ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్య చరణారవింద షట్చరణ సకలకళాభరణ రామనార్యసుపుత్ర సుకవిజనమిత్రకుమారభారతీ బిరుదాభిరామ రామలింగనామధేయప్రణీతంబైన శ్రీమదుద్భటారాధ్యచరిత్రంబను మహాప్రబంధంబు"

"ఇది శ్రీమత్పరమపదనాథనిరవధిక కృపాపరిపాక పరిచిత సరసకవితాసనాథ తెనాలిరామకృష్ణకవినాథ ప్రణీతంబైన ఘటికాచలమాహాత్మ్యము"

ఘటికాచలమాహాత్మ్యపాండురంగ విజయగద్య లొకటీయున్నవి.

ఈగద్యాలు రెండింటిలో నొకదానికొకటి సంబంధము లేదు. ఈయిరువురుకవులు నొకరేయని భావించుటెట్లు? అనుప్రశ్న వచ్చుచున్నది. ఈప్రశ్నమున కుత్తరమిచ్చుటకుఁ బూర్వమిఁక నొకసంగతిని గూర్చి యిటఁబ్రస్తావింపవలసియున్నది. తెనాలిరామలింగమనుపేరుగల విశ్వకర్మకులజుఁడున్నాఁడు, ఆతఁడును గవియే. ధీరజనమనోవిరాజిత మనునొకగ్రంథమును రచియించియున్నవాఁడు. నామసామ్యముచేత వీరిరువురునొకరేయని భ్రమగొలుపుచుండును. ఆభ్రమ పోవుటకై ధీరజనమనోవిరాజితములోని గద్యనిచ్చట నిచ్చుచున్నాఁడను.

"ఇది శ్రీమదుమామహేశ్వర చరణారవిందసేవాపవీణ తెనాలి వంశపవిత్ర కశ్యపగోత్రార్యజనస్తోత్రపాత్ర మృత్యుంజయ నామధేయ పౌత్ర మల్లకార్జునతనూభవ రామలింగనామధేయ కవివిరచితంబగు రాజధీరజనమనో విరాజితంబను గ్రంథంబునందు సర్వంబు నేకాశ్వాసము."

ఈగ్రంథపీఠికలోఁ "గృష్ణరాయల యాస్థానకవులలోనొకఁడగు తెనాలిరామలింగమహాకవియు నీనంశములోనిఁడేవా యనుటకుఁగొన్ని నిదర్శనము"లున్నవని వ్రాసియున్నారు. కాని యిదికేవలమసత్యము. ఆమహాకవి కౌండిన్యగోత్రుఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. ధీరజనమనో విరాజితకర్త విశ్వకర్మకులజుఁడు. కశ్యపగోత్రుడు. ఈరెండువంశము లకు నెట్టిసంబంధమును లేదు.

ఇఁక రామలింగ, రామకృష్ణనామధారు లొకవ్యక్తియగునో కాదో చూడవలసియున్నది. ఉద్భటారాధ్యచరిత్రమునఁ గనితనను గూర్చి చెప్పుకొనిన పద్యములివి:—

సీ. కౌండిన్యమునిరాజ మండలేశ్వరవంశ
పాథోధి నవసుధాభానుమూర్తి
పాలగుమ్మ్రలేశ పదపద్మోజద్వ్యయా
ధ్యాధారణ సముదాత్తచిత్తు

మాని తాయాతయామా నాముభావిత
విపులమహా యజుర్వేదవేది
రామేశ్వరస్వామి రమణీయకరుణావి
శేషపోషిత విలసితసమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీసంయు తాత్మ్ర
లక్ష-మాంబకు ఘనయశోలక్ష్మ వెలయు
రామధీమణికిని బుత్త్ర రామలింగ
నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయధురీణు

చ. విలస దయాతయామబహువేద వివేకపవిత్రభావసం
కలితములైన వాక్యములఁ గావ్యముఁ జెప్పఁగనేర్తు వాదిక
వ్యుల కవితానిగుంభనసమున్నతిఁ గాంచినవాఁడ వౌము నీ
వలఘువచోవిలాస సుగుణాకర రామయలింగసత్కవీ!

ఘటికాచలమాహా త్మ్యమునఁ గృత్యాదిరచింపకపూర్వమే కవి
చనిపోయియుండుటచే నందలికవినామాదికమును దెలుపు పద్యములు
లభింపలేదు. పాండురంగమాహా త్మ్యమునందు రామకృష్ణకవి తనను
గూర్చి చెప్పుకొనిన పద్యములివి:—

క. నను రామకృష్ణకవిఁ గవి
జనసహకారావళీ వసంతోత్సవమూ
ర్తినిధిఁ బిలిపించి యర్హా
సనమునఁ గూర్చుండఁ బనిచి చతురతననియెన్.

సీ. తగ సంస్కృతము దెనుంగుగఁ జేయఁదెనుఁగు సం
స్కృతముగఁ జేయంగఁ జతురమతివి
పలుదెఱంగుల నెన్నఁగలకావ్యధారల
ఘనుఁడ వాశువునంనుఁ గరము మేటి
వఖిలభూమీపాలకాస్థాన కమలా క
రోదయ తరుణ నూరోదయుఁడవు
శైవవైష్ణవపురాణావళీ నానార్థ
ములు నీకుఁ గరతలామలకనిభము

తే. లంధ్రిభూమి కుచాగ్రిహారాభ మైన
శ్రీతెనాల్యగ్రిహార నిర్ణేవి పగ్రి
శాఖికాకోకిలము వీవు సరసకవిత
రమ్యగుణకృష్ణ రామయ రామకృష్ణ!

క. కౌండిన్యసగోత్రుండ వా
ఖండలగురువిభుండ వఖిలకావ్యరససుధా
మండనకుండలుఁడవు భూ
మండలవినుతుఁడవు లక్ష్మీమావరతనయా!

ఈపద్యములనుబట్టిచూడ నిరువురును కౌండిన్యగోత్రులు. ఇరువురును రామయపండితుని పుత్రులు; ఇరువురకును లక్ష్మమాంబ (లక్ష్మమ్మ) తల్లి అని తేలినది. ఇరువురనొకే వ్యక్తియనుట కించేమి కావలయును? రామలింగ రామకృష్ణనామములతో నున్నవ్యక్తి యొకఁడేయని చిరకాలానుగత మైనప్రతీతికలదు. ఈయభేదమును గొందఱు గ్రంథస్థము చేసియుండిరి.

ఉ రంగుగఁ బొండురంగనితెఱం గలరంగ రచించి వేడ్కమీ
ఱంగ ఛలోక్తులన్ నృపుగరంగనొనర్చు హొరంగు నింగిము
ట్టంగ మెలంగునేరుపు గడంగి చెలంగు నభంగసద్యశో
లింగుని రామలింగ శశలింగకళానిధినిన్ గణించెదన్.

వల్లూరి నరసింహకవి నాగ్నజిత్తీపరిణయము.

ఆంధ్రకవి చరిత్రకారులగు శ్రీ వీరేశలింగముపంతులుగారును, కవిజీవిత కారులగు శ్రీగురజాడ శ్రీరామమూర్తిపంతులుగారును సుప్రసిద్ధపండిత కవిశేఖరులగు మానవిల్లి రామకృష్ణకవిగారును నీయభేదము నంగీకరించి యున్నారు. రామకృష్ణకవి రచించిన యుద్భటారాధ్యచరిత్రమునకుఁ బీఠిక వ్రాసిన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులుగారు రామలింగ, రామకృష్ణకవు లొకవ్యక్తియే యని యనేక కారణములను జూపుచు నిర్ధారణచేసి యుద్భటారాధ్యచరిత్ర మందలి పద్యములవంటి పద్యములు ఘటికాచల మాహాత్మ్యమునందు నున్నవని చెప్పుచు వారియభేదమును ధ్రువపరచుట కిదియొక బలవత్తరకారణ మనిభావించి యట్టి పద్యము

లను గొన్నిఁటి నుదాహరించియున్నారు. మచ్చనకు రెండుపద్యముల నిట నుదాహరించు చున్నాఁడను.

సీ. అచలసుతాభర్త కల్పించి మఱికాని
మృగములు లేఁబూరి మేయు వచట
అసమలోచనునకు నర్పించి మఱికాని
యళులు కొల్విరితేనె లూను వచట
అంధకధ్వంసికి నర్పించి మఱికాని
కోయిల లిగురాకుఁ గొఱుక వచట
అంగజారాతికి నర్పించి నుఱికాని
చిలుకలు పండ్లు భుజింప వచట

గీ. తక్కుఁగలజంతువులు శంభు, దలఁచి కాని
యుచితవర్తనములఁ గోరియుండ వచట
వదనములు వేయుఁగలయంతవాని కైన
నాయరణ్యంబుఁ గొనియాడ నలవియగునె. ఉద్భటారాధ్యచరిత్రము.

సీ. మొకరి తేఁటులు మాఁతి ముట్టువు తేనియల్
శ్రీమధుశాసి కర్పించి కాని
కోకిలమ్ములు చిగురాకులు గొఱుకవు
శ్రీవనమాలి కర్పించి కాని
లేఁబచ్చికల్ గబళింపవు హరిణముల్
శ్రీనీలమూర్తి కర్పించి కాని
ఫలభుజికిర్పియలకుఁ జిలుకలు దలఁపవు
శ్రీమాధవునకు నర్పించి కాని

గీ. యితరజంతువులును హరి మతిఁ దలంచి
కాని యేవర్తనమునకుఁ బూన వనిన
నాతపోవనమాహాత్మ్య మభినుతింప
నలవియే వేమొగంబుల చిలువకైన
ఘటికాచలమాహాత్మ్యము.

సీ. అభ్రిగంగాపరిహాబంబు లెన్నియొ కాని
తల ధరియింతు రందఱును నదులు
పదినూఱుపడగల పాఁము లెన్నియొ కాని
యందఱు సురగేంద్రిహారయుతులు
ఁడా లొందు చంద్రిఖండంబు లెన్నియొ కాని
యందఱు ధరియింతు రమృతకరుని
విషరాశిఁ బుట్టిన విషము లెన్నియొ కాని
యందఱు హాలాహలాంకగళులు

గీ. గంధగజదైత్య లెందఱో కాని యంద
ఱతులగజచర్మపటధారు లైననారు
కర్మబంధంబు .....
కాల్చుకొనకుండ నిద్రింపఁ జాలుఘనులు.

ఉద్భటారాధ్యచరిత్రము.

సీ. నునుగాలి దూదిపానుపు లెన్నియో కాని
యందఱు శయనీకృతాహివరులు
సురలోకవాహినిస్ఫురము లెన్నియొ కాని
యందఱు దివ్యతీర్థాంబుపదులు
నీట జనించుమానికము లెన్నియొ కాని
యందఱు కౌస్తుభహారయుతులు
చలివేఁడివెలుఁగుల సాము లెందఱో కాని
యందఱు నిందుకంజాప్తదృశులు

గీ. ఖగకులాధీశు లెందఱు కలరో కాని
యందఱును బుల్లురాటెక్కి-యములవారు
నారువోశినరీతి నున్నారు ధీరు
ల న్నగరియందుఁ గాపురం బున్నవారు. ఘటికాచలమాహాత్మ్యము.

పాండురంగమాహాత్మ్యమునఁ గవితననుగూర్చి చెప్పుకొనిన పద్యములో "శైవవైష్ణవపురాణావళీనానార్థములు నీకుఁ గరతలామలక నిభము" లనియున్నది. ఈపాదమునకు "శైవవైష్ణవ పురాణావళీనానార్థ రచనావటిష్ఠికమతివి" అనిపాఠాంతర మున్నది. ఈశైవవైష్ణవకథా విజ్ఞానసందర్భముకూడ రామలింగరామకృష్ణాభేదవాదమునకు బల మొసంగుచున్నది. ఇంతేకాదు. తెనాలియన్నయ, శ్రీగిరి, రామభద్రుఁడు మొదలుగాఁ గల తెనాలికవుల చరిత్రములయందు వ్రాయఁబోవునంశ ములవలన నీరామలింగరామకృష్ణనామములనుధరించిన యాతఁ డొ కఁడేగాని భిన్నవ్యక్తులుగారని స్పష్టపడును. కావున నీవాదవిమర్శన మింతతో వదలి రామలింగరామకృష్ణు లొకఁడ-యే యని నిశ్చ యించి యీతనికులగోత్రములు, కాలము, ఈతఁడు రచించినగ్రంథ ములు మొదలగువానింగూర్చి వ్రాయుచున్నాఁడను.

ఇతఁడు పరిథమశాఖానియోగిబ్రాహ్మణుఁడు; కౌండిన్యగోత్రుఁడు; కాత్యాయననూతుఁడు; ఇతనితండ్రిపేరు రామయపండితుఁడు; తల్లి పేరు లక్ష్మమ్మ. ఇతనిపరితామహా పరితామహుల నామము లీతని

గ్రంథములనుబట్టి తెలియవు. ఇతనికిసోదరులున్నట్లును నీతనిగ్రంథముల వలనఁ దెలియును. కాని అన్నయ్య, శ్రీగిరియనుసోదరు లున్నారు. వారును, నాంధ్రీకవులే వారిచరిత్రములను వేఱుగా వ్రాయుదును.

ఇతఁడు పాలగుమ్మియేలేశ్వరుశిష్యుఁడై శైవమతానుయాయి యై కొంతకాలము లింగధారణ మొనర్చియుండునని తోఁచుచున్నది. ఉద్భటాచార్యచరిత్రమందలి "మానితాయాతయామానామభావిత విపులమహాయజుర్వేదవేది" అనువాక్యములనుబట్టి యితఁడుశుక్లయజుర్వేదమును బూర్ణముగ నభ్యసించి, విడిచిపెట్టక యనుదినమును వల్లె వేయుచుండువాఁడనితెలియుచున్నది. పిపులమహాయజుర్వేద మనుటచేఁ గృష్ణయజుర్వేదమునుగూడ నభ్యసించెనేమో యనితోఁచుచున్నది. కాని రెండుభాగముల నభ్యసించుట కష్టము కావున నీవిషయమును నిశ్చయముగాఁ జెప్పఁజాలము.

ఇతనికిఁ గుమారభారతి యనుబిరుద మున్నది. వయసునఁ బెద్దవాఁడైనపిదప సమంజసముగా నుండదనికాఁబోలు పాండురంగవిజయమున నీబిరుదమును వేసికొనలేదు.

కొంతకాలమైనపిదప నితఁడు వైష్ణవమతాభిమానియై చిక్కరుభట్టాచార్యులశిష్యుఁడై వైష్ణవగ్రంథములను రచించెను. ఆకాలమున నితఁడు వైష్ణవులనలె పట్టెనామమును ధరించెనో లేక నిలువుబొట్టుమాత్రమేధరించెడినియోగిబ్రాహ్మణుఁడుగ నుండెనో తెలియదు. కాని యీతనిమనుమఁడు, ఘటికాచలమాహాత్మ్యమునుదీసికొనిఖండోజీరాయలయొద్ద కేగినప్పుడు నిలువుబొట్టునుమాత్రమే పెట్టుకొనియున్న ట్లీక్రిందిపద్యమువలనఁ దెలియుచున్నది.

క. వెదురాకువంటితిరుమణి
నుగుటం గలవిప్రుఁ డొకఁడనూతనకావ్యం
బది గైకొని చెంతకుఁజని
మదమున నాశీర్వదించి మొగి నిట్లనియెన్.

ఘ కృత్యాది ౧౫.

రామకృష్ణుఁడుకూడ నిట్టినామమునే ధరించియుండును.

ఇతనికాలమునుగూర్చి భిన్నాభిప్రాయమున్నది. ఇతఁడు క్రీ. శ. ౧౫౯౫-౧౬౦౦ ప్రాంతమున జన్మించి ౬౦-౭౫ సంవత్సరములు జీవించి ౧౬౬౦-౧౬౭౦ నడుమఁ గాలధర్మమునొందెనని నాయభిప్రాయము. ఇందులకు హేతువుల నీక్రింద నిచ్చెదను.

ఇతఁడు రచించినగ్రంథములలో మూఁడుమాత్రమే యిప్పుడు లభించుచున్నవి. మొదటిది ఉద్భటారాధ్యచరిత్రము. రెండవది పాండురంగవిజయము. మూఁడవది ఘటికాచలమాహాత్మ్యము. ఒకగ్రంథవర్ణింస మఱియొకగ్రంథములో లేదు. ఉద్భటారాధ్యచరిత్రము శైవగ్రంథమగుటచే దానిప్రశంస వైష్ణవగ్రంథమగు పాండురంగమాహాత్మ్యమునఁ జేసియుండక పోవచ్చును. ఘటికాచలమాహాత్మ్యకృత్యాది రామకృష్ణరచితము కాదు. ఈతనిగ్రంథరచనాకాలము క్రీ.శ.౧౬౭౫-౧౬౮౫ అనిచెప్పవచ్చును.

(౧) ఉద్భటారాధ్యచరిత్రము:—ఇది మూఁడాశ్వాసముల కావ్యము. ఇందు శివాంశచే జన్మించినయుద్భటుఁడు ముంజభోజుఁ డనురాజునకు గురువై యాతని నుద్ధరించుటయు, నాయుద్భటుఁడు ప్రాణత్యాగమొనర్ప నాతనిదేహము నగ్నికాహుతిసేయఁగాఁ గలిగినధూమముచే శివునిచే శపింపఁబడినగంధర్వులు పిశాచరూపంబులం బొయ్యటయు మొదలుగాఁ గలయుద్భటారాధ్యచరిత్రము వర్ణిత మయినది. శివప్రభావమును దెలుపుమఱికొన్ని యుపకథ లిందుకలవు.

ఈగ్రంథమును రామలింగకవి "ధూర-దేచమంత్రికి" గృతియొసంగెను. ఈదేచమంత్రి కొండవీడురాజ్యపరిపాలకుఁ డైననాదెళ్ల గోపమంత్రికడ కార్యనిర్వాహకోద్యోగమున నున్నవాఁడని యీక్రింది రెండుపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

ఉ. ఆహవకౌశలప్రహసితార్జునతన్ సముదీర్ణధైర్యశే
ఖాహృతమేరుసారత మహోద్భతుఁడై గుణనిర్జితేభర
త్నోహరుఁడై చెలంగు నలగోపనమంత్రికి రాజకార్యని
ర్వాహకుఁ ధూర దేచసచివప్రవరుండు దలిర్చు నుర్వరన్.

సీ. తనదానవిభవంబు ధనధానవద్యావి
శ్రీణనపక్రియఁ జొక్కపఱుప
తనవచశ్శుద్ధి శాంతనవపౌత్రాదులం
తటివారలకు నద్భుతం బొనర్ప
తనమూర్తి చూచినంతన మూర్ఖములు వంచి
దర్పితారాతిబృందములు దలఁక
తనమనస్థితి పురాతనమహాముని మృగ్య
మగుశంభుతత్త్వంబుఁ దగిలి పరిబల

గీ. పరిబలుఁడై యొప్పు నాదెండ్ల భవ్యవంశ
దీప తిమ్మప్రధానేంద్ర గోపసచివ
రాజ్యసంరక్షణక్రియారబ్ధబుద్ధి
గోచరుం డూర యన్నయ దేచమంత్రి.

ఈ దేచమంత్రి రాజనీతివిశారదుఁడేగాక పండితుఁడుగూడ నై యున్నట్లీతఁడు రచించిన దేవీపంచస్తవివ్యాఖ్యానమువలనఁ దెలియ నగును. ఈ దేచమంత్రి కౌండిన్యగోత్రుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; ఆఱువేల నియోగిబ్రాహ్మణుఁడు "ఊర"యను నగ్రహారనివాసుఁడు. ఈతనివంశమును బదునైదుపద్యములలోఁ గవివర్ణించియున్నాఁడు. ఈ దేచమంత్రికి "చంద్రశేఖరమాని" గురువైనట్లీ క్రిందివద్యములోఁ గవి చెప్పియున్నాఁడు.

క. శ్రీచంద్రశేఖరాహ్వయ
వాచంయమచంద్రపాదవనరుహ సేవా
శ్రీచతురాత్మ్మన కన్నయ
దేచామాత్యునకు సత్య ధీనిత్యునకున్.

నాదిండ్ల గోపమంత్రి క్రీ. శ ౧౫౧౫ మొదలు ౧౫౩౩ వఱకును గొండవీడును పాలించినట్లాతని చారిత్రమున ప్రసిద్ధుఁడును. ఈ దేచమంత్రియు నాతనికిఁ గృతిఇచ్చిన రామలింగకవియు, నాకాలపువారని తలంచుటకు సంశయింపఁబనిలేదు కదా! నాదిండ్లగోపమంత్రి దేచమంత్రికి క్రీ శ ౧౫౧౨వ సంవత్సరమున నొకయుగ్రి

హారమొసంగినట్లు శాసనములకలదు. కావున రామలింగకవి క్రీ. శ. ౧౫౨౫ సం॥ ప్రాపితమున సుద్భటారాధ్యచరిత్రమును దేచమంత్రికి గృతియిచ్చెనని నిశ్చయింపవచ్చును.

ఉద్భటారాధ్యచరిత్ర లభ్యపూర్వము రచించినదాటచే నాం ధ్రికవుల చరిత్రమున రామలింగని కృష్ణదేవరాయల యాస్థానమున నుండియుండ డని వ్రాసియున్నాను. ఉద్భటారాధ్య చరిత్రమునుబట్టి రామలింగని కృష్ణదేవరాయ కాలమున నున్నాడనుట స్పష్టము. దేచమంత్రికిని గోపమంత్రికినిని సంబంధమునుబట్టి యామంత్రుల మూలమున రాయలయాస్థానమున రామలింగకవికి ప్రవేశముగలిగి యుండవచ్చునియు, రాయలుజీవించియున్నంతవఱకు రామలింగకవి యాతనియాశ్రయమున నున్నాడనియు దలంచుటకు విరుద్ధమేదియుఁ గాన్పింపదు. ఇతఁడు ౧౫౨౦-౧౫౩౦ నడుమఁ బదిసంవత్సరములు రాయలయాస్థానమున నుండియుండును.

(౭) ఘటికాచలమాహాత్మ్యము:=ఇది మూఁడాశ్వాసముల పద్య కావ్యము. ఇది రామకృష్ణకవి చనిపోయినపిమ్మట నాతనిమనుమఁడు ఖండోజీకిచ్చిన ట్లీక్రిందికృత్యాదిపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

శా. ఓఖండోజవిచిత్రరాయ ! విను నీవొక్కండు దక్కంగ నా
శ్రీఖండాచల శీతలాచల ధరాసీమాబ్ధిరాణ్మేఖలా
లేఖాధీశులలోన కావ్యసుమనోలీలా సుగంధప్రియో
దాఖండీ కృతమానసుల్ దొరకరాహా! ముందుకైనన్ మహిన్.

చ. భువిని విచిత్రవాక్కరణిఁ బొల్చిన తెన్నలిరామకృష్ణ స
త్కవికులవజ్రపాణి ఘటికాగిరినాథ మహాచరిత్రమున్
సవరణగా రచించి కృతిసంతతి కన్యక కెన్నయోగ్యుఁడో
థవుఁ డొకరుండు లేమిఁగని తామదిలోన వితాకుఁజెందుచున్.

సీ. పొలుపేది పుట్టుకోభూషలు చేసిన
పసమూల్యమాత్రంబు బ్రాహ్యమనుచు
మూఢాత్ములైన కాముకుల కర్పించిన
నెనయుతోఁ బాలింపనేర రనుచు

నెదిరి తన్నెఱుఁగని హీనులకిచ్చిన
వసుమతి నపకీర్తి వచ్చుననుచు
మత్సరగ్రస్త పామరుల కీఁదలఁచిన
విమువక నొకమూల వేతురనుచు
నెంచి కృతికన్య నింటనే యుంచె నాతఁ
డాతని యభీష్టసిద్ధి నేఁడయ్యెననుచు
నిన్ను విని తెచ్చినాఁడ నానిరుపమాన
కావ్యమిది కొమ్మ భాగాంబికాతనూజ.

ఈపద్యములనుబట్టి రామకృష్ణకవి యీగ్రంథమును రచించి యెవ్వరికిని కృతియివ్వకకృత్యాదివార్తయకయుంచెననియు, దానినాతని పౌత్రుఁడు తెచ్చి ఖండోజీకిచ్చెననియుఁ దెలియుచున్నది. ఇందెంత వఱకు సత్యమున్నదో నిర్ణయింపఁబాలము. ఈకథ నిజమయ్యేనేని, యీ గ్రంథము రామకృష్ణునిరచనములలోఁ గడపటిదై యుండవలయును, లేదా కవి భగవంతుని కర్పితము చేసినగ్రంథమును, కృత్యాదియు నాశ్వాసాద్యాంత పద్యములను దీసివేసి యాతని మనుమఁడు తెచ్చి ఖండోజీకిచ్చియుండవలయును.ఎట్లునిశ్చయించుటకునాధారములులేవు. ఘటికాచలమునకు Sholingar అని యిప్పటిపేరు. ద్వితీయాశ్వాసాది నొక్క కందపద్యమును గ్రంథాంతమున నొక్క మాలినీవృత్తమును దక్క ముద్రితగ్రంథమున నాశ్వాసాద్యంతపద్యములులేవు.

ఖండోజీవ్రిభువు వెంకటగిరి యనుతనయాస్థానకవితో నీఘటి కాచలమాహాత్మ్యమునకుఁ దనవంశావళిని వర్ణింపుచు కృత్యాదిని ప్రవా యుమని చెప్పినట్లీక్రిందిపద్యములలోనున్నది.

మ. పదసందర్భవిశుద్ధి పాఠ్యతరశబ్ద వ్యక్తిన్యాయబుద్ధి సా
రద గంభీరచతుర్విధప్రథిత ధారాసిద్ధి పాఠించిసం
సదభిద్యద్ధిరి రాజసోదరత యెచ్చఁ బింబుపుంభావ్యా
రద వీవేగద వన్న వేంకటగిరీంద్రా! సాంద్రమేధానిధీ!

శ. విదితప్రబంధములు వే
డ్కఁ దనరఁగ మదంకితముగఁ గావించినమున్

మొదలఁ బవిత్రము చేసితి
సదయాత్మా ! విచిత్రరాయచంద్ర వతంసా !

తే. ధరణిఁ దొమ్మిదిలిబ్బలు దాఁచుకొన్న
వానికైనను ధనకాంక్ష పోనియట్లు
కృతులు పదివేలు గైకొన్న గీర్తికాముఁ
డైనవానికిఁ జనదు కావ్యాభిలాష.

ఉ. కావున రామకృష్ణకవికల్పితకావ్య మొకండు దెచ్చిన
ద్భావముతోడ నాకతని పౌత్రుఁడొసంగె మదంకితంబుగా
నీ విఁక హారనాయకమణి ప్రతిమానముగా మదీయవం
శావళి చెప్పి కూర్పుము యశంబు భృశంబుగ సంఘటిల్లఁగన్.

ఈకృత్యాదిని రచించిన వెంకటగిరికవిచారిత్రమును వేఱుగా వ్రాయుఁదలఁచి యిఁదు విడిచితిని. ఈఖండోజీ విషయమునుగూడ నందే చెప్పెదను. ఈఖండోజీవృత్తాంతో రామకృష్ణకవికి సంబంధములేదు, రామకృష్ణకవి కాలనిర్ణయమునకు ఖండోజీకాల మక్కఱలేదు.

(3) పాండురంగమాహాత్మ్యము:—ఇదియొకాశ్వాసముల పద్య కావ్యము. దీనినే పాండురంగవిజయ మందురు. కొండఱీరెండుగ్రంథములును వేఱనిచెప్పుదురు, కాని యీవాదము విశ్వాసార్హముకాదు, పాండురంగ విజయరచనాకాలమును నిరూపించి పైనివ్రాసిన కవికాలముతో సమన్వయము కుదుర్పవలసియున్నది.

ఈగ్రంథమును గవి విరూపివేదాద్రిమంత్రికిఁ గృతియిచ్చెను. ఈవేదాద్రి విరూపునకుఁ గరణమైనట్లును బెదసంగభూపాలునికడ వ్రాయసకాఁడుగానున్నట్లును నీక్రిందివద్యములవలనఁ దెలియుచున్నది.

తే. గుఱుతుగలరాజు మంగయగురవరాజు
పుత్త్రిఁ బెదసంగభూపాలు శత్రుజైత్రు
భానుసమతేజు విద్వ్యవధానభోజుఁ
గొల్చి వేదాద్రి నిత్యలక్ష్మీలఁ దనర్చు.

ము. విభవేందుర్రిండు విరూపిశాసనమహావిఖ్యాతి రామానుజ
ప్రభువేదాద్రి లిఖించువ్రాయసము లౌరా ! పెద్దసంగావనీ

విభుచిత్తంబు నెఱింగి గంటము రవల్ విద్యావధూనూపుర
ప్రభవపోషిత రుళంరుళారభటిసౌభాగ్యంబు గల్పింపఁగన్.

ఈవిరూరివేఙ్కాదిత్య యాశ్వలాయనసోమయాజిబ్రాహ్మణుఁడయిన ట్లే
కీర్తింది యాశ్వాసాంత పద్యమువలనఁ దెలియుచున్నది.

మాలిసు:-సరసగుణరతీశా ! పట్సహసాహిన్యయేశా !
నిరవధికగుణాబ్ధీ ! నిత్యసత్యోపలబ్ధీ !
హరిహయసమభోగా ! యాచమానానురాగా !
కరగతనిగమాళీ ! కావ్యకృత్పద్మహేళీ !

కృతిపతి యైనయాఁవేదాదిత్యకుఁ గందాళయప్ప గురు వైనట్లీకీర్తి
పద్యములోఁ గవి వర్ణించియున్నాఁడు.

సీ వేదమార్గప్రతిష్ఠాదైవతజ్యేష్ఠుఁ
డభ్యస్తషడ్దర్శనార్ద్ధరాశి
యతిరాజ రచితభాష్యగ్రంథనిర్ణేత
యఖిలపురాణేతిహాసకర్త
బంధురదివ్యప్రబంధాను సంధాత
వంచసంస్కార పరిపంచచణుఁడు
వాధూలమునిచంద్ర వంశవర్ధనమూర్తి
సకలదేశాచార్యనికర గురువు

తే. పట్టమేనుంగు శ్రీరంగపతికి నణ్ణ
గారిగర్భాంబురాశి నీహారరశ్మి
సారసాహిత్య సర్వస్వశయ్య నేటి
యాళవంధారు కందాళయప్పగారు.

శా. తత్తాదృగ్విభవ ప్రభావనిధిఁ గందాళప్పగారిన్ దయా
యత్తస్వాంతు నితాంతశాంతియుతు లోకాచార్యవర్యున్ సుధీ
చిత్తాంభోరుహభానుఁ గొల్చుచుఁ దదాశీర్వాదలబ్ధోన్నతిన్
హత్తెన్ దాను విరూరివేంకటిసుణి వేదాద్రిశుఁ డుద్యద్రుచిన్.

ఈకందాళయప్పగారు వైష్ణవపండితుఁడు. వైజయంతీ విలాస
మును రచించినసాగరంగు తమ్మయ్యకును జిత్రిభారతకృతిపతి యైన ఎను

ములపల్లి పెద్దయామాత్యుని పెదతండ్రియగు నారయకును తండ్రియైన మాదయకును గురువైన యప్పపండితుడన కీతడు పౌత్రుడు. ఈయప్ప పండితుని తండ్రిపేరు "అణ్ణ"యని పైపద్యములోనున్నది. అప్పపండితుని నివాసము తిరుపతి. తిరుపతిలోనున్న కృష్ణరాయతటాకమునొక్కయొడ్డుననే ఈతనియిల్లున్నదట! ఈతనిశాసనములు క్రీ.శ ౧౫౭౮-౮౫ పర్యంతమునఁ గన్పట్టుచున్నవి ౧ విరూపాక్షవేదాదికిఁ యప్పపండితుఁడు విద్యాగురువుకాఁడనియు, వైష్ణవమంత్రోపదేశము చేసినముదాగురువనియుఁ దలంపవలసియున్నది. కందాళంవారు మొదలగు శ్రీవైష్ణవులు మతగురువులై దేశాటనము చేయుచు శిష్యులను జేర్చికొని వైష్ణవమంత్రములనుపదేశించుచు నాకాలమునఁ దమశిష్యులను ముదాగితులను గావించి వైష్ణవమతవ్యాప్తిని జేయుచువచ్చిరి. కందాళయప్పలాచార్యులకాలమును దెలిసికొనుటతో మన కార్యము పూర్తికానేరదు.

వేదాది కాశ్రీయుఁడగు పెదసంగభూపాలుని గూర్చికూడ తెలిసికొని వేదాదికాలమును నిర్ణయింపవలసియున్నది. పెదసంగభూపాలునకుఁ గామందకమును గృతినందినవెంకటాద్రి మేనల్లుఁడు. కామందకరచనాకాలమును దత్కర్తలగు వేంకటరామకృష్ణకవులు గ్రంథమునందే యిచ్చియున్నారు. దానిననుసరించి వెంకటాదికాలమును, వెంకటాది కాలమునుబట్టి పెదసంగభూపాలుని కాలమును నందుమూలమున విరూపాక్షవేదాదికాలమును నిశ్చితముగాఁ దెలియఁగలదు. ఇది గాక రామకృష్ణకవియు కామందక కృతిపతియగు వేంకటాదియు నేకగురునిశిష్యులు.

రామకృష్ణకవి పాండురంగమాహాత్మ్యమున భట్టరుచిక్కాచార్యులు దనకుఁ గురువైన ట్లీకిందిపద్యములోఁ జెప్పుకొనియున్నాఁడు. ఇతఁడు రామకృష్ణకవికి విద్యాగురువని చెప్పవీలులేదు. రామకృష్ణుఁడదివఱకే పండితుఁడై కవియై యుద్భటారాధ్య చరిత్రమును రచించి

---

౧. తి.దే.శా. సం ర పుట ౬౫ సంపుటము ౫ పుట ౧౧౫;౩౦౩;౧౧౭

యుండెను. చిక్కాచార్యులు వైష్ణవమతోపదేశ మొనర్చిన మతగురు వై యుండును.

వాక్రాంతాశ్రీయభట్టరు
చిక్కాచార్యుల మహాత్మ శ్రీగురుమూర్తిన్
నిక్కపుభ క్తి భజించెద
నిక్కావ్యకథాకలాప మొడేఱుటకున్.

ఈరామకృష్ణకవి కల్లుఁ డైనలింగమగుఁట రామకవియు నీతని తమ్ముఁ డైనలింగమకుఁట తిమ్మకవియు వెంకటరామకృష్ణులచేఁ గామందక మనునీతిశాస్త్రమును అయ్యలభాస్కరకవులచే రెట్టమత శాస్త్రమును గృతినందిన కొండ్రాజు తిమ్మరాజుకొడు కగువెంకటా ద్రియు నీభట్టరుచిక్కాచార్యునకు శిష్యులయి కట్టకిందిపద్యముల వలనఁ దెలియుచున్నది.

క. గురురాయపట్టభద్రుని
నరహరు శ్రీరంగనాయకాంశభవున్ భ
ట్టగుచిక్కాచార్యుల ను
ద్ధురులఁ దలఁచి యడుగులకు నతుల్ గావింతున్.

లింగమకుంటరామకవి.

సీ. శ్రీవైష్ణవహితుఁడ జిక్కయభట్టరు
శిష్యుఁడ

లింగమకుంటతిమ్మ కవి.

క. శ్రీచంచ దభట్టరుచి
క్కాచార్యనర్యశిష్య! యతులితశౌర్య
ప్రాచుర్యవర్య! గుణర
త్నాచల! జయలలితధైర్యనయతత్త్వనిధీ! కామందకము.

శ్రీమానవిల్లి రామకృష్ణకవిగారు భట్టరుచిక్కాచార్యులను వాక్యము లోని భట్టరు అనఁగా భట్టవరాశరులనియు, 'ఆతని కుమారుఁడు చిక్కా చార్యులనియు, లింగమకుంట తిమ్మకవియు, నాతనికే శిష్యుఁడనియు,

తంజావూరీనాథుఁ డగువిజయరాఘవునిసభలో నుండిన శేషముతిమ్మకవి తనయంబరీషచరిత్రమున భట్టపరాశరునిపుత్త్రుఁడు, చిక్క-భట్టనియు నతనిపుత్త్రుఁడు రంగనాథదేశికుఁడనియు, నతనిశిష్యుఁడు చిక్క-భట్టనియు మరల నతనిపుత్త్రుఁడు రంగనాథుఁడు తనగురువనియు వ్రాసికొనియె"ననియు. "చరిగొండధర్మన భట్టపరాశరదేశికునిపౌత్త్రుఁ డగురంగనాథదేశికుని శిష్యుఁడనియు వ్రాసియున్నారు.[1] కాని యీవిషయములు సత్యములు కావు, భట్టరు శబ్ద మిచ్చటపూజ్యార్థమున నుపయోగించినదే కాని తండ్రిని జెప్పుట కుద్దేశించినది కాదు. లింగమ కుంటతిమ్మకవి "చిక్క-యభట్టరుశిష్యుఁడ" నివ్రాసియున్నాఁడు. దీనినిబట్టి చిక్క-యాచార్యునకు (శ్రీకవిగారి యర్థముననుసరించి) పరాశరభట్టుకుమారుఁ డనియుఁ దిమ్మకవి యాతనిశిష్యుఁడనియుఁ జెప్పవలసివచ్చును. కావునఁ జిక్క-యాచార్యులు భట్టపరాశరుని పుత్త్రుఁడను వాద మంగీకార్యము కాదు.

చరిగొండధర్మన తాను

"భట్టపరాశరప్రభురంగ గురుపాద
నీరేజబంభరు నిర్మలాత్మఁ

డనని చెప్పియున్నాఁడు. దీనినిబట్టి ధర్మనకు భట్టపరాశరుని కుమారుఁడగు రంగగురుఁడు గురువుకాని శ్రీరామకృష్ణ కవిగారని నట్లాతని పౌత్త్రుఁడు గురువుకాఁడు. రంగదేశికుని తండ్రి చిక్క-యాచార్యుఁడును కాఁడు.

శ్రీకవిగా రుదాహరించిన శేషముతిమ్మకవి గ్రంథము నా యొద్దలేదు. దానికృత్యాది తంజావూరు భాండాగారపుస్తక పట్టికయందున్నది. అందుశేషము తిమ్మకవి తాను "వరాశరభట్టరాఖ్యఘనకులచ్ఛాత్త్రుని" అనివ్రాసికొని యున్నాఁడు. గ్రంథాంతగద్యలో "శ్రీమత్పారాశర భట్టకులజలధి రాకాశశాంక, చిక్క-యార్యనందనరఘునాథదేశిక పాదార విందేందిరాయమానమానస వేంగమాంబాగర్భశుక్తిమౌక్తిక"

---

1. ఆంధ్రపత్రిక సంవత్సరాధిసంచిక 1917 పుట 100.

అనిపాఠ్యసియున్నాఁడు. చిక్క-యార్యుఁడు భట్టపరాశరుని తన యుఁడని శేషము తిమ్మకవి చెప్పలేదు. పరాశరభట్టకుల నీరధికిఁ జందుఁడగు చిక్క-యార్యుఁడని మాత్రమే చెప్పియుండెను. శ్రీకవిగారు చెప్పినవంశావళియు నిందులేదు. ఇద్దరు చిక్కయలు నిరువురు రంగనాథులును లేరు. కాలవ్యత్యాసమును సరిపుచ్చుటకై కవిగారూహించి ఇఁకనొక చిక్క-యార్యుని, మరియొక రంగనాథుని కల్పించిరో వారి కేదియైన యాధారము కనఁబడినదో తెలియదు. సరియైన యాధారము లభించువఱకు నీవంశావళి యంగీకార్యముకాదు. శేషము తిమ్మకవి గురువు రఘునాథుఁడు కాని రంగనాథుఁడుకాఁడు. నాకుఁజూడఁగా నీ సంబంధము లిటులుండునని తోఁచుచున్నది.

భట్టపరాశరుఁడు
|
రంగగురువు. చరిగొండ ధర్మన్నకు గురువు.
|
చిక్క-యాచార్యుఁడు. రామకృష్ణకవికి, లింగమకుంట రామకవి తిమ్మకవులకు కామందక కృతిపతి వెంక టాద్రికిఁగురువు.
|
రఘునాథదేశికుఁడు శేషముతిమ్మకవికి గురువు.

చిక్క-యాచార్యుఁడు. ౧౫౭౦-౧౫౯౦ నడుమనున్నవాఁడని పైని వ్రాసియుంటిని. ఆపక్షములో నాతఁడు రామకృష్ణాదులకు గురువు గానుండెననుట కభ్యంతరములేదు. ఆతనికి క్రీ. శ. ౧౫౬౦ ప్రాంతమున రఘునాథదేశికుఁడు జన్మించి శేషము తిమ్మకవికి ౧౬౦౦ ప్రాంతమున గురూపదేశము చేసియుండిన నుండవచ్చును. పైవంశవృక్షములో రంగగురువునకును చిక్క-యార్యునకును గలసంబంధము నాయూహతప్ప ఆధారము లభింపలేదు.

పరాశరభట్టు నామముగలవారు ముగ్గురు కనఁబడుచున్నారు. ఒకరు కూరేశభట్టరు కుమారుఁడు. క్రీ శ. ౧౦౯౩ ప్రాంతమువాఁడు. కూరేశభట్టరుసకు మనుమునిమనుమఁడు రెండవపరాశరభట్టరు. ఇతఁడు క్రీ. శ ౧౩౦౦ ప్రాంతమువాఁడు వీరిగోత్రమేదియో తెలిసికొనవలసి యున్నది. వీరిరువురు మనకథాకాలమునం దున్నవారుకారు. వీరుగాక

ముఁగనొక పరాశరభట్టరు హరితసగోత్రుఁడు. క్రీ. శ. ౧౫౦౦ ప్రాంత మునం దున్నాఁడుఁ ఇతఁడే పైవంశవృక్షములోని రంగగురుపుత్రుఁడై యెయుండును. ఈముప్పురునుగాక పరాశరభట్టరు నామధారులు మరి కొందఱున్నారు. రంగవర్ధనుఁడని నామాంతరముగల మంచికొండ గోత్రజుఁడగు ముమ్మిడినాయకుఁడు పరాశరభట్టరుఁడను తనగురువున కిచ్చిన యొకగ్రామము నాయనతల్లి శ్రీరంగేశ్వరున కర్పించుచు శా.శ ౧౩౮౦ లో వ్రాయించిన తామ్రశాసనములోఁ దనకుమారుఁ డేడవ పరాశరభట్టరుఁడని చెప్పినది. కాని యీయేడుగురును క్రీ. శ ౧౩౫౮ సంవత్సరమునకుఁ బూర్వులుకావున వారితో మనకిప్పుడవసరములేదు. పరాశరభట్టరుల విషయమింకను బరిశోధనీయము.

రామదాసు అనవద్యఖ్యాతిఁగాంచిన కంచర్ల గోపన్న దాశరథీ శతకమునఁ దనగురువు రఘునాథభట్టరు అని యీ క్రిందిపద్యములోఁ జెప్పియున్నాఁడు.

ఉ. ఆర్యుల కెల్లమొక్కికి వినతాంగుఁడనై రఘునాథభట్ట రా
చార్యులకంజ లెత్తి కవిసత్తముల న్వినుతించి కావ్యసా
కర్యమెలర్ప నొక్కశతకం బొనగూర్చి రచింతునేఁడు తా
త్పర్యమునన్ గ్రహింపు మిది దాశరథీ.... ... ౬

శేషము తిమ్మకవియు, గోపనయు నేకగురుశిష్యులేమోచూడ వలసియున్నది. కాలవ్యత్యాస మంతగాఁగన్పట్టదు. తానీషా క్రీ. శ. ౧౬౭౨-౧౬౮౭ కాలమువాఁడు అప్పటికి గోపన్నకు ౬౦ సంవత్సరములు వయసుండెనని యనుకొనినచో ౧౫౬౦ ప్రాంతమున జన్మించిన రఘునాథభట్టరు తనడెబ్బదేండ్లవయసున రామదాసున కిరువదేండ్లప్రాయమున ౧౬౩౦ప్రాంతమున గురువుగా నుండియుండును. అయిన నీవిషయమున నింకనుఁబరిశోధనము గావింపవలసియున్నది.

శాఖాచంక్రమణముగఁ జాలదూరమేఁగితిమి. ఏదియెట్లున్నను రామకృష్ణకవియు వేంకటాద్రియు నేకగురుశిష్యులగుట నిశ్చయము. శ్రీరామకృష్ణకవిగారిచ్చిన వంశావళి ననుసరించి రామకృష్ణకవి గురు

---

౧ తి. డే. శా. సం. ర సంఖ్య 23

వును వెంకటాద్రిగురువును భిన్నవ్యక్తులగు చిక్కా-చార్యులు కారని తెలుపుటకై యీచర్చ యావశ్యకమైనది.

వెంకటరామకృష్ణకవులు కామందకరచనా కాలము నాగ్రంథ మునందే యీకింది పద్యములో నిచ్చియున్నారు.

మ. రమణీయంబుగ శాలివాహనశకవర్షంబుల్ గతంబై సహ
స్రము నేనూఱునునాఱునై వెలయఁగా బ్రార్థింపఁదెనింగించిరా
రమహిందిమ్మాయ వేంకటాద్రివిభుపేరన్ వేడ్కఁగామంద కే
యము శ్రీవేంకటరామకృష్ణులు స్వభాన్వబ్ధంబునన్ రూఢిగన్.

దీనినిబట్టి కామందకీయ రచనాకాలము క్రీ. శ. గొఱ్ఱర అయినది. ఇది నిస్సంశయమైనకాలము. ఇఁకగామందకీయ కృతిభర్తయైన వెంకటాద్రికి పెదసంగభూపాలుఁడు మేనమామయని బుజువుచేయువలసి యున్నది. ఆసంబంధము కామందకమువలన ధ్రువపడదు. వెంకటాద్రి రెట్టమత శాస్త్రిమను నిఁక నొకకావ్యమును గూడఁ గృతినందియున్నాఁడు. ఈవి షయము రెట్టమతశాస్త్రిమందలి యీకింది పద్యములవలన స్పష్టమగును.

సీ. శ్రీమదహోబలస్వామి మహారాజ్య
రక్షకుండగుచు నేరాజు వెలయు
నభిరామ కామందకాఖ్య సతాక్రవ్యర
త్నమునకు నేరాజు నాథుఁడయ్యె
నెరయూరిపుర వరాధీశాది బహుబిరు
దాంకుఁడై యేరాజు యశముగాంచె
జానకీనాయక చరణసంసేవన
ప్రాభవంబున నేరాజు పరిబలుశిరుల
నతడు కొండ్రాజు తిమ్మభూపతివరేణ్య
తనయ పెదతిమ్మరాజ వతంసగర్భ
వార్ధిచంద్రుండు సత్కులవర్ధనుండు
సతతవిభవుండు వేంకటక్ష్మావిభుండు.

అయ్యలభాస్కర కవులు తామురచించిన రెట్టమత శాస్త్రిము లో నీపెదసంగభూపాలు నిట్లు వర్ణించియున్నారు.

గీ. అట్టిపెదతిమ్మరాజు ధైర్యాదిరాజు
మంగవిభుగుర్వశౌరి యనుఁగుఁగూఁతు
నంగనాశిరోమణిఁ బాపసంగమాఖ్యఁ
బేమ వరియించె విభనాభిరాముఁడగుచు.

ఈపెదతిమ్మరాజు రెట్టమతశాస్త్రికృతిపతియైన వెంకటాద్రికిఁ దండ్రి యును బెదసంగరాజు తండ్రియైన గుర్వరాజున కల్లుఁడునై యున్నాఁడు

క. గుణనిధి యగు తత్కన్యా
మణిజనకున్ బోధజనకు మంజులభాషా
ఫణివరు రణవిజయార్జునుఁ
బ్రణుతింపఁ దరంబె గురువపార్థివ వర్య్యా.

సీ. పృథులవిక్రమశాలి పెదసంగనృపతియు
సత్యసంధుఁడు చినసంగరాజు
ధర్మ్రగుణాఢ్యుండు తమ్ముభూపాలుండు
రుచిరకీర్తి ధనుండు రుద్రిఘనుఁడు
పృథణాంగణ కిరీటి బసవన చేందు్రండు
సిరభాగ్యనిధి పెదచిట్టఘనుఁడు
సింధుగాంభీర్యుండు చినచిట్టవర్యుండు
సతతధన్యుఁడు పొట్టిసంగశౌరి
కలిత తేజుండు పాపనంగప్రభుండు
ననఁగఁ బరఁగినతో మ్మ్రండు్రి తనయవరులఁ
గాంచి విజయసంశీలుఁడై మించె నౌర
యంగరాజన్య గురువసమాద్రిజ్వరుండు.

కే. ఆగురువరాజ వరునకుఁ
ద్యాగసముద్రినకు నల్లుఁడయి వెలసె ధరా
భాగధురంధరతను నా
భాగుఁడు పెదతిమ్మరాజు ప్రజలు నుతింపన్.

ఈపద్యములనుబట్టి పాండురంగ మాహాత్మ్యకృతిపతియైన వేదాద్రికిఁ బ్రభువగు పెదసంగభూపాలునకును రెట్టనుత, కామందక కృతిపతియగు

వేంకటాద్రికిని పైనిజెప్పిన సంబంధము ధ్రువపడుచున్నది. దీనినిబట్టి విరూరి వేదాద్రికాలమును నిర్ణయించుటకు ముందింకనొక విషయమును జర్చింపవలసియున్నది. రెట్టమతశాస్త్రమునం గూడ నొకకాలమిమ్మాయం బడినది. దానినిటంజెప్పి సమన్వయముచేయుట యావశ్యకము.

రెట్టమతశాస్త్ర గ్రంథాంతమున నీక్రిందిసీసపద్యము ముద్రిత మైయున్నది.

సీ. కలియుగము ప్రథమభాగము నాల్గువేలయె
నిమ్మిదినూర్లపైని డెబ్బదియునొకటి
శాలివాహన శకసమ మిలవేయునా
ర్నాటతోంబదిరెండు రూఢిగాంగ
బ్రభవాదిగతములు పరంగ నిర్వాదిమూఁడు
నేండ్లయ్యె నెంతయు నెన్నబుధులు
అట్టికాలంబున నయ్యలభాస్కర
కవివర్య లలరాజకమలహితుని

యాజ్ఞంబూర్వోక్త రెట్టమతాఖ్య కావ్య
మును నొనర్చిరి యాచంద్రముగను గీర్తి
వక్త్రశ్రోతలకును గల్గవసుధమీఁద
నలయ హోబలనృహరికి సకుర్పణముగ.

ఈపద్యమునుబట్టి యేర్పడుకాలము శా. శ. గతాబ్ది అనఁగా హూణశకము గ౭౭౦ అయినది. బ్ర. శ్రీ. వీరేశలింగముపంతులు గారికాలము నాధారముగాఁగొని రామకృష్ణకవికాలమును నిర్ణయింపఁ జూచిరి. అందుచే రామకృష్ణకవి చారిత్రమున "అతనియాశ్రితుఁ డగుటచేత రామకృష్ణకవియు గగీ౦-౭౦ సంవత్సరప్రాంతమునుండి కవియైయుండవచ్చును," అనియొకచోటను "అట్లనుకొన్నను పాండు రంగమాహాత్మ్యము రచియింపఁబడిన కాలము గ౭౫౦ సంవత్సరమున కంటెఁ బూర్వమయియుండదు." అనిమఱియొక తావునను బూర్వోత్తర విరుద్ధములయిన వాక్యములనువ్రాసి యుండిరి. పైనినుదహరించిన సీసపద్యములోని కలియుగస ఖ్యయు, శకసంఖ్యయుఁ బ్రభవాదిగతా

బ్దసంఖ్యయు నొకదానినొకటి సరిపోవుచున్నవి. కావున నందు ముదా పకస్ఫాలిత్యముగాని విలేఖకుని ప్రమాదముగాని లేను. ఉద్భటారాధ్య చరిత్రమునుబట్టి నిర్ణయించిన రామకృష్ణ కవికాలమునకును, రెట్టమత కావ్యమునందిచ్చిన కాలమునుబట్టి లెక్కవేయగాదేలిన రామకృష్ణ కవికాలమునకును దాదాపు రెండువందల సంవత్సరములు భేదము గన్పడుచున్నది. ఇంతకాలమును వ్యక్తులవయసులలో సర్దుబాటుచేసి సమన్వయించుట యసంభవము. ఇందేదియోయొకటితప్పకాకతప్పదు. రెట్టమతకాలము సరియైన దంచుమేని రామకృష్ణకవికాలము క్రీ. శ. ౧౭౭౦ అనిచెప్పవలసి వచ్చును. ఇదికేవలమువిరుద్ధము కావున రెట్ట మతకాలమేతప్పు. ఇదిప్రతివిలేఖకుని కాలమైయుండును, పైవద్యమును జదివినప్పుడది విలేఖకుని కాలముగాక కవులకాలమనియే తోచును. కాని యితరసందర్భములనుబట్టి చూచినప్పుడది యసత్య మనక తప్పదు. ఈవద్యము చరిత్రకారులను భ్రమపెట్టి తప్పుత్రోవను దొక్కించినది. రెట్టమతకావ్యము కామందకమునకుఁదరువాత పుట్టినది. ఆకాల మును అయ్యలభాస్కరకవులచారిత్రమున వ్రాసెదను.

కామందకరచనాకాలమగు క్రీ.శ. ౧౫౭౭ నాఁటికి వేంకటా ద్రికి ౭౦ సంవత్సరములవయసు కలదని యనుకొనినచో నాతనిజన నము ౧౫౭౭ అగును. మేనమామకును మేనల్లునకును ముప్పదివత్స రముల యంతర ముండునని తలంపవచ్చును. అప్పుడు పెదసంగభూపా లునిజననము ౧౫౬౦ పైంత మగును. రెట్టమతకాలమునాఁటి కీతనికి గుమారు లున్నట్లు వ్రాసియున్నది. కావున నీతనిజననము పదేండ్లు వెనుకకుఁ బోయినఁ బోవచ్చును.

ఈపెదసంగరాజుతండ్రి యైనగురువదేపచోడరాజు కడపమం డలమునన్నున్న అహునాశనీ-పావనీనదులసంగమస్థలము నండలి 'అనిమెల' యనుగ్రామము నంచున్న సంగమేశ్వరస్వామికి శివరాత్రిపుణ్యకాల మున నసిమెలమొదలుగా నాల్గుగ్రామములను దానమిచ్చి శా. శ. ౧౫౬౫ శోభకృతు సం. భాద్రపద శు॥ సోమవారమునాఁడు (క్రీ. శ. ౧౫౭౩) శాసనము వ్రాయించెను. ఆసంగమేశ్వరునిపేరే తనకుమా రుల కుంచెను. 'పెదసంగభూపాలుని జననము ౧౫౧౦ అయినచో

దానకాలము నాటికి గురువరాజున కటువది యేండ్లుండును. అందు విరుద్ధమేమియు లేదు. ఈగ్రామమును మరికొన్ని గ్రామములను సదాశివరాయలవలన నళియరామరాజు ద్వారముగా బడసియుండెనట! గురవరాజుతండ్రి మంగరాజు. తాతబొమ్మరాజు. ఈశాసనములో గురవరాజు తొమ్మండ్రి కుమారులపేరులు నుదాహృతము లైనవి.

వెంకటాద్రికి "ఒరయారు" పురపరాధీశుఁ డనుబిరుదముండెనని పైపద్యములో నున్నది. ఈశాసనమున గురువయదేవచోడుఁ డనియున్నది. అందుచే వీరందఱు నొరయారు చోడవంశములోనివా రని తలంపవలసియున్నది. లేదా రేనాటిచోడులైనఁగావచ్చును. రేనాటి చోడవంశ మొరయారు చోడశాఖనుండి వచ్చినయొకశాఖ కావచ్చును.

పైని జెప్పిన గురువదేవచోడరాజున కైదవకుమారుఁడైన బసవనకేంద్రినకు గంగాధరరాజ దేవచోడమహారా జనుకుమారుఁడు కలఁడు. అతఁ డనిమెలసంగమేశ్వరులకుఁ జంద్రగ్రహణ సమయమున గొన్నిభూములనిచ్చి శా.శ. ౧౫౧౮ (౧౫౮౭ క్రీ.శ.) నందనసం॥ అధికాషాఢ శు ౧౫నాఁ డొకశాసనము వ్రాయించెను.[3]

ఈసందర్భమున శ్రీఆచార్య నేలటూరు వెంకటరమణయ్యగారొకవ్యాసమును వ్రాయుచు, నందు గురువరాజు రెండవకుమారుఁడైనచిససంగరాజు వ్రాయించిన రెండుశాసనముల నుదాహరించినారు.[4] అందొకటి శా.శ. ౧౫౬౭ పరాభవసంవత్సర ఆషాఢ బ ౧ నాఁడు పొత్తపిగ్రామమును సర్వమాన్యం చేసియిచ్చినట్లు వ్రాయించినది. ఇఁక రెండవశాసనమునుగూర్చి శ్రీవెంకటరమణయ్యగారిట్లు వ్రాసియున్నారు.

"ఈచినసంగరాజు కృష్ణరాయల కాలమునఁగూడ నుండెనని మఱియొకశాసనము వలనఁ దెలియుచున్నది...ఇందు శకవర్షము లేదు.

---

౧. A. R. 197 of 1938

౨. A. R. 198 of 1938

౧ భారతి సం. ౧౮ పుట ౧౫౦

"ప్రమాదిసంవత్సర ఆషాడశుద్ధ ౧౧లు శ్రీమన్మహామండలేశ్వరగు మూరు అవుబళదేవ మహారాజులుంగారు కడప శ్రీపతికొండసానికి యిచ్చినధర్మశాసనక్రియ మెట్లన్నను, మాకు గురువరాజు చినసంగ రాజుగారు పాలించిన సిద్ధవటమునీమ లోనిమాచుపల్లిగ్రామాన కడప తిరువెంగళ నాథునిసేవకు దాస్తివెననిమిత్తము నీకు నేను మాన్యము వెట్టినచేను..." ప్రమాదినామ సంవత్సరమునకు సరియైనశకవత్సరము ౧౪౨౧ అనఁగా క్రీ.శ. ౧౫౧౯ సంll మంగయగురువరాయొక్క రెండవకుమారు డగుచినసంగరాజు సిద్ధనటసీమయందు మాచుపల్లెమొద లైనగ్రామములను పాలించుచుండెనని విశదమగుచున్నది. పెదసంగ రాజుశాసన మేదియు నింతవఱకు లభించకున్నను నతడు తనతమ్ముడగు చినసంగరాజువలెనే కడపమండలమున నెచ్చటనో క్రీ. శ. ౧౫౧౯ వ సంవత్సరమునుండియు రాజ్యపాలనము సేయుచుండె ననుటనిశ్చయము. కావునఁనాతనివ్రాయసకాఁడైనవిరూరివేదాది మంత్రి కంకిత మీయఁ బడిన పాండురంగమాహాత్మ్యము కృష్ణరాయలవారి రాజ్యకాలము తుదనోతరువాత నచిరకాలమునఁ బో విరచిత మయ్యెనని యూహించు చున్నాను. పైఁజెప్పినశాసనముల నన్నిటినిసమకూర్చి చింతించిన నీ యూహ సత్యమునకు దూరము కాఁజాలదని తలంచెదను."

పైనిజెప్పిన చినసంగరాజు ప్రమాదిసంవత్సరశాసనము శా.శ. ౧౪౨౧ కాదనియు, ౧౫౦౧ వ సంవత్సరమునాఁటిదనియు నాయభి ప్రాయము. శా.శ. ౧౪౬౫ వఱకు అనఁగా చినసంగమరాజు శాసనము నకుఁ బిమ్మట ఎర సంవత్సరములవఱకు నాతనితండ్రి గురువరాజుజీవిం చియుండి శాసనమువ్రాయించినాఁడు. ప్రమాదిసంవత్సర శాసనము ౧౪౨౧ అయినచో అప్పటికి చినసంగరాజున కథమును ముప్పదియేండ్లు యిన నుండియుండవలయును. అయినచో నాతనిజననము క్రీ. శ. ౧౪౧౯ వ సంవత్సరమును నాతనియన్నయైన పెదసంగరాజు జననము ౧౪౧౫ వ సంవత్సరమును, తండ్రియైనగురువరాజు జననము ౧౪౧౨ సంవత్సర ప్రాంతమునగును. ఆపట్టీములో ననిమెలశాసనమునాఁటికి గురువరాజు దాదాపు తొంబదియేండ్లు వయసుకలవాఁడగును. ఇది యస్వాభావికము. మఱియు మేసల్లునకును మేనమామకును వయోవ్య

త్యాసము ౬౦ సంవత్సరములగును. అదియు నస్వాభావికమే. గురువ రాజునకును నతనిదాహితుర్డైన వేంకటాద్రికి నడుమనంతరము తొం బడేండ్లగును. అదియును సామాన్యధర్మముకాదు, కావునఁబ్రీమాది సంవత్సరము శా. శ ౧౫౦౧ యని తలంచుటయే న్యాయమని నా యుద్దేశము.

దీనిననుసరించి, రామకృష్ణకవి పాండురంగవిజయకృతిపర్యా వసము ౧౫౫౦ ప్రాంతమనినిశ్చయించుటయే యుచితము. శ్రీవెంకట రమణయ్యగారనినట్లు పాండురంగవిజయ రచనాకాలము క్రీ.శ. ౧౫౩౦ యైనచో నప్పటికి వసుచరిత్రము ప్రారంభించుటగాని వసుచరిత్రమును రచించుటకుఁ దగినవయసు రామరాజభూషణున కుండుటగాని యసం భవమై పాండురంగమాహాత్మ్య చతుర్థాశ్వాసమున రామకృష్ణకవి—

క. గిరికానుషక్తబుద్ధి ను
వరిచరునింబోలు నొక్కపన్నగ మొకనాఁ
డురవడి నెచ్చటనుండియొ
మురమర్దను దివ్యభవనమున కేతెంచెన్.

అనుపద్యమునువాక్యముటయుఁగూడ నసంభవమగును. కావున క్రీ.శ. ౧౫౫౦ ప్రాంతమున నే విరూపాక్షవేదాద్రి పాండురంగమాహాత్మ్య మును రామకృష్ణకవిచేఁ గృతినందియుండుననని నిశ్చయింతము. అప్పటికి రామకృష్ణకవి కించమించుగ నేఁబదేండ్లుండును. కృతికర్త, కృతిపతు లిరువురు సమవయస్కులయియుందురు. ఇతఁడు క్రీ.శ. ౧౪౯౫-౧౫౦౦ ప్రాంతమున జన్మించి తన యిరువదియైదు – ముప్పదేండ్లప్రాయమున ౧౫౨౫ ప్రాంతమున నుద్భటారాధ్యచారిత్రమునురచించి ౧౫౩౦ ప్రాంతమున శైవమతమునువిడనాడి వైష్ణవమతమున స్వీకరించి ౧౫౫౦ ప్రాంతమునఁ బాండురంగవిజయమును ౧౫౬౦ ప్రాంతమున ఘటికా చలమాహాత్మ్యమును రచియించి పిమ్మటఁ గొలఁదికాలములో స్వర్గ మును జేరియుండునని తలంపవచ్చును. ఈతనికి ముద్దాగురువైన చిక్కయాచార్యులు ౧౫౨౦-౧౫౯౦ నడుమ నుండెనని యూహింప నగును.

ఈయూహాలననుసరించి, రామకృష్ణకవి, అళియరామరాయులతో సమకాలికుఁడగుచున్నాఁడు. ఈకాలనిర్ణయమున కొకయాక్షేపణము రావచ్చును. రామకృష్ణకవికి సోదరుఁడైనయున్నయకవి, సుదక్షిణాపరిణయమనుకావ్యమును రచించి యళియరామరాజు పెదతండ్రికి మునిమనుమఁడైనకోనేటిరామరాజునొద్ద మంత్రిగానున్న పులిజాలసోమయామాత్యున కంకితము చేసెను. ఇది యసంభవముకాదా? సోదరులనడుమ నింతకాలవ్యత్యాసముండునా? యని యెవ్వరైనఁ బ్రశ్నింపవచ్చును. ఈప్రశ్న కుత్తరము నన్నయకవిచారిత్రమున వ్రాయుదును. విమర్శించి చూడఁగా నిందు వ్యత్యాసముగాని విరోధముగాని కన్పించలేదు.

రామకృష్ణకవి లింగపురాణమును రచించెనని చెప్పుదురు. ఆగ్రంథ మిప్పు డెచ్చటను గన్పట్టుటలేదు. రచించియున్నచో వైష్ణవమతస్వీకరణమునకు ముందు వ్రాసియుండును. తెనాలిరామకృష్ణుని యాదిపురాణములోనిదని యీక్రిందిపద్యము నప్పకవి లక్ష్యముగా హరించియున్నాఁడు.

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియు లీలోద్యానకేళీసరి
న్నికటానేకపనప్రదేశముల నైతేయేందకిన్యాప్సరో
నికురుంబంబులు పారిజాతకుసుమానీకంబుపైఁ జల్లదం
ర్పకబాణంబుల కెల్ల నెల్లయుగు సౌభాగ్యంబునోభిల్లఁగన్.

ఈపద్యమునే తెనాలిరామకృష్ణుని యిందుధరోపాఖ్యానములోనిదని కస్తూరిరంగకవియు నాసందర్భముననే లక్ష్యముగా నిచ్చియున్నాఁడు. ఈపద్యము నాచనసోముని యుత్తరహరివంశమునందున్నది. ఈపద్యమునకుముందుత్తరహరివంశములో "ఇందుధరోపాఖ్యానము" అనికథాశీర్షికనిచ్చి యున్నాఁడు. ఆదిగువనే యీపద్యములిఖితమైయున్నది. రంగకవి యాశీర్షిక నొకగ్రంథముగాఁ బేర్కొనియున్నాఁడు. అందుచేఁ బైనిజెప్పినరెండుగ్రంథములును రామకృష్ణరచితములున్నవో లేవో చెప్పఁజాలము. అవి యిప్పు డెచ్చటను గాన్పించుట లేదు. ఈకవి పద్మిపద్యశిరఃకంప మనుగ్రంథమును రచియించె నందురు. అదియును గన్పడుటలేదు.

రామభ్యుదయ మగ్గన సమకూర్చిన యుదాహరణగ్రంథములో నీరామకృష్ణకవి, కందర్ప కేతువిలాసము, హరిలీలావిలాసము,అనుగ్రంథములలోనివని కొన్నిపద్యము లుదాహృతములైనవి. కందర్ప కేతుఁడను నొకానొకపురుషునివిలాసము లింద వర్ణితములై యుండును. ఆగ్రంథనుదాహరణపద్యములివి:—

కందర్ప కేతువిలాసము:—

ఉ. అక్కమలాక్షిఁ గన్గొనినయప్పటినుండియు నేమిచెప్ప! నా
కెక్కడఁ జూచినన్ మదనుఁ డెక్కడఁజూచినరోహిణీవిభుం
డెక్కడఁజూచినం బిలుక లెక్కడఁజూచినఁ గమ్మగాడ్పు లిం
కెక్కడ వెట్టియోర్వఁగల నీవిరహానలతాపవేదనన్.

ఉ. కామిని చందురిఁ జూచి మదిఁ గంప సరోరుహగంధి మందిరో
ద్యామముఁ జూచి మ్రోగనుపడు రాజనిభానన సారికున్ శుక
స్తోమముఁ జూచి యేఁకరును దొయ్యలి కోకిలఁజూచి కంటఁగొం
పొ మదలీలఁ దాల్చు మదనానలతాపవిషాదవేదనన్.

ఉ. వారిజ! మీన! కోక! యళివర్గ! సితచ్ఛద! సల్లతావనీ!
మీరుచిరాస్య మీనయన మీకుచ మీయలకాలి మీగతిన్
మీరమణాంగి మత్ప్రియ నమేయగతిన్ విరహాతురాననన్
మీరును మీరు మీరు మటి మీరును మీరును మీరుఁ గావరే?

సీ. తారామనోరంజనారంభ మేదొడ్డు
శిలలు ద్రవింపంగఁ జేయు ననినఁ
జాకోరహర్ష యోజనకేళి యేదొడ్డు
పేర్చి యంభోధు లుబ్బించు ననినఁ
గుముదౌఘతాపోపశమకృత్య మేదొడ్డు
స్పష్టియంతయుఁ జల్లసేయు ననిన
వరనిశాకామినీవాల్లభ్య మేదొడ్డు
వర్ణింప సక్కశాపూర్ణుఁ డనినఁ

గీ. దవకు సర్వజ్ఞశేఖరత్వంబు గలుగ
హితసుధాహారవితరణం బేనిదొడ్డు
ననఁగ విలసిల్లె హరిపంతహస్తిదంత
కాంతి నిభకాంతిఁ జెలువారి కంజవైరి !

"కందర్పకేతువిలాసమును జిట్టనమంత్రికంకితముచేసెననియు నీ చిట్టనమంత్రి, నాదెండ్లయప్పనగోపనలకు సన్నిహితజ్ఞాతియు సమకాలికుఁడునగు "చిట్టరసు" అను నతఁడే యైనయెడల నాకృతియు గిరగి పాఁతములో రచింపఁబడియుండవలయుననియు, అప్పాజియనునామము సాళ్వతిమ్మరుసునకుఁగాక యతనిమేనల్లుఁడగునాదెండ్లయప్పమంత్రికే చెల్లునని నాయభిప్రాయము" అనియు శ్రీమానవిల్లి రామకృష్ణకవిగారు వ్రాసియున్నారు. (ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక గ్రంథ పుట ౧౦౩) ఇట్లువ్రాయుటకు శ్రీకవిగారి కాధారమేదియో చెప్పలేదు. నాదెండ్లయప్పనగోపనలకు సమకాలికుఁడైనదాయాది చిట్టరసు అనునాతఁడున్నట్లు రాజశేఖరచరిత్ర, కృష్ణార్జునసంవాద, ప్రబోధచంద్రోదయవ్యాఖ్యలలో నెచ్చటను నుదాహృతము కాలేదు. శ్రీరామకృష్ణకవిగారి కేచిట్టరు సెందు లభ్యమయ్యెనో తెలియలేదు. ఆకాలమున రెంటాలచిట్టరుసొకఁడున్నాఁడు. ఆతఁడేమో!

నాదెండ్లయప్పయను "అప్పాజి"యని మనమనుకొనిన నను కొనవచ్చును. కానిరాయలు "అప్పాజీ"యని తిమ్మరుసునే పిలుచుచుండెడివాఁడు. కాని నాదెండ్లయప్పనమంత్రిని పిలువలేదు. ఈవిషయము స్పష్టముగాఁ గృష్ణరాయవిజయమునఁ జెప్పఁబడినది. ఆపద్యమును గృష్ణరాయలచరిత్రమున నుదాహరించియున్నాఁడను.

హరివిలాసములోని కొన్నిపద్యములనుగూడ నుదాహరించెదను. ఇందుఁ గథాప్రారంభమున నయోధ్యానగరవర్ణనముకలదు.

హరిలీలావిలాసములోని కొన్ని పద్యములు :—

ఉ. ఏటిమహానుభావుఁ డిహిహీ జమదగ్నితనూజుఁ డేమము
మ్మాటులఁగాని శత్రిమదమర్దనదక్షుఁడు గాఁడు గోత్రిమే
తూఁటుగఁజేతఁదల్లిమెడఁ దుంచెఁ గదాయని యీసడింతు రా
గాటపుపంతగాండ్రి కులగణ్య లగణ్యులు పుణ్య లప్పురిన్.

ఉ. వేదపురాణకావ్యములు వేడుకవిద్యలు సర్వయజ్ఞసం
పాదనశక్తి నిత్యనిరపాయవిధిప్రతిపాలనంబు, దా
రాదిమతత్త్వముం గనుట హస్తగతామలకంబు గంట, ధా
త్రీదివిజావతంసుల కరిందమ మప్పురిఁ గల్గువారికిన్

చ. యుగములు వేయువోవు నొకయుద్ధరవుల్ గణుతించునంతకే
యుగములు లక్ష చెల్లుఁ బొరినున్నధనంబు మితింప నమ్మహా
యుగశతకోటులేఁగు నితరోన్నతవస్తువు లెన్నఁ గీసవె
ల్తిగ నలకాధినాథులుగడే పురిలో మనువైశ్యపుంగవుల్.

శా. ఆకరివేల్పుసామిచరణాబ్జములన్ జనియించినారు మం
దాకినితోడునీడలయినారు నిజంబుగఁ గమ్మకట్టి దా
మై కనునీయకీర్తిమహిమాతిశయంబున మించినారు భ
ద్రాకృతు లద్రిధీరులు పరిభాద్రులు మాద్రులు శూద్రు లప్పురిన్.

ఉ. చంగునఁ దాఁటు ధే యనిన సప్తసముద్రములైన వేగ వా
గెం గుదియింప నిల్చు నడుగెంటనె శస్త్రనిపాతధీరతన్
సంగరరంగవీథిఁ దమస్వామికి గెల్పుఘటించునట్టియు
త్తుంగతురంగరత్నములు తొంటిహయాకృతి శార్జిపుట్టువుల్.

ఉ. కాలధనంజయుండు తనుఁ గాచి దివాకరమత్స్యయంత్రమున్
గే లెడలించి సంధ్య యనుకృష్ణ నుదంచితరూపవిభ్రమ
శ్రీలలితాంగినిం దగ వరించి తమోమయథార్తరాష్ట్రిభూ
పాలకసేన నేయు సితభల్లములో యనఁ బర్వెఁ దారకల్.

గీ. ఉడుపథం బనుములుదోసతొడిమ యూడఁ
దామరసబంధుఁ డనుపండు తనకుఁ దానె
వికృతి గనుపింపఁ గనుపట్టు విత్తు లనఁగఁ
దనరె నెఱుసంజఁ గెంపగు తారకములు.

ఉ. ఆలఘృతంబు వేఁడి యుగునన్నము నుల్చినముద్దపప్పు కొ
ల్తిం
దాలిపుకూర లప్పడము దద్రిబ్బెడబారులు పానకంబులున్
మేలిమిపిండివంటయును మీఁగడతోడిదధిప్రికాండమున్
నాలుగుమూఁడుతోయములనంజులు గంజదళాక్షి వెట్టుచున్.

చ. సరసులపొందు గల్దనఁగఁజాలి బహూన్నతచారుశాఖలం
చెరిగి మహోద్వేజావనమె పేర్మి నిజాయతిగాఁ దనర్చి ని
ర్భరజనతాపసంహరణపాత్రిము లయ్యి మహీజవాటికల్
పురివెలి నిల్చె మేటియు నపూజ్యాఁ డగున్ మధుపానుకూలతన్.

ఉ. రాసి సహస్రిభానుఘణరత్నములెల్లన బోవఁ దన్ను చున్
వాసరభోగిఁ గాలఘణివైరి కడున్ వడి నొక్కి నక్కగాఁ
జేసినఁ గ్రిమ్మి తద్రిధిరశీకరపూరవిజృంభణం బనం
గా సముదగ్రితం బొలిచెఁ గ్రిమ్మి జపోపమసాంధ్యరాగముల్.

ఇందలి శార్దూలవృత్తమును గూచిమంచి తిమ్మకవి తనలక్షణ గ్రంథమున లక్ష్యముగా గ్రహించి తెనాలిరామకృష్ణుని హరిలీలావిలాసములోనిదని చెప్పియున్నాఁడు.

పేరులనుబట్టి మొదటి దొకశృంగారప్రబంధ మనియు రెండవది శ్రీమహావిష్ణులీలలనువర్ణించుగ్రంథ మనియుఁ దెలియుచున్నది. పైపద్యములనుబట్టి యంతకంటె నధికముగఁ నేమియుఁ దెలియుట లేదు. ఇవి యీకవికృతములే యైనచో, నుభయారాధ్యచరిత్రమునకును పాండురంగవిజయమునకును నడుమ వీనిని రచియించియుండును.

కాకునూరి అప్పకవి తనలక్షణగ్రంథమున రామకృష్ణకవి చాటుధార లనియీక్రింది రెండుపద్యముల నిచ్చియున్నాఁడు.

క. బసవనకుఁ బుట్టినప్పుడె
పసరము గోవిందరాజు పసరం బైనన్
గసవేటికిఁ దినఁ డనఁగాఁ
గసవుం దిను శత్రి లాజి గదిసినవేళన్.

బసవనకుమారుఁ డైనయీగోవిందరా జెవ్వఁడో తెలియదు. శత్రివులువచ్చి యుద్ధముచేయవలసినయవసర మున్నవాఁడు. కావున నీతఁడు చిన్నసామంతనృపాలుఁడో దండనాయకుఁడో యై యుండును.

క. చిన్నన్న ద్విపద కెఱఁగును
బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెరఁగున్
మిన్నంది మొరసె నరసిం
గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిన్.

ఇందలిచిన్ననయే అష్టమహిషీకల్యాణాదిద్విపదకావ్యములను రచియించినతాళ్ళపాక తిరువెంగళార్యుఁడు పెదతిరుమలయ్య యీచిన్ననకుఁతండ్రియై యనేకగేయములను రచియించినవాఁడు. వీరిరువురును రామకృష్ణకవితో సమకాలికులు. నరసింగన్న యెవ్వరో తెలియదు. తాళ్ళపాకమువారిలో నీపెదతిరుమలాచార్యుల కన్నయగు నరసింగయ్యయునాఁడు. కాని యీతఁడు కవియైనట్లు కన్పట్టదు.

ఆతనిగ్రంథములు లేవు. ఆతఁడు కవియనియెవ్వరు ననలేదు. రామకృష్ణ కవితో సమకాలికుఁడో, ఇంచుకపూర్వుఁడో యై యుండును.

తెనాలిని నివాసముగా నేర్పరచుకొనినప్పటినుండియు వీరు తెనాలివారైనను, నంతకుఁబూర్వము వీరిగృహనామ మీశ్వరపెగ్గడ వారైనట్లు బ్రి.శ్రీ. వీరేశలింగముగారు కవులచరిత్రలో వ్రాసియున్నా రు. ఉద్భటారాధ్యపీఠికలో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిలుగా రీతని గృహనామము గార్లపాటివారనియు తెనాలిలో రామలింగేశ్వరస్వామి యాలయమున నొకయుత్సవవిగ్రహపీఠముమీఁద నీశ్లోక మున్న దనియు వ్రాసియున్నారు.

శ్లో॥ శ్రీతెనాలినగరే వ్యరాజయ
ద్గార్లపాటిపుర రామపండితః
శుక్లమాఘసితపంచమీగురౌ
రామలింగ ముమయోత్సవాకృతిమ్.

తెనాలికి రాకపూర్వము వీరు గార్లపాడునివాసులై యుండురు. అం దుచే గార్లపాటివా రనిపేరు వచ్చియుండును. అంతకుఁ బూర్వమీశ్వర పెగ్గడవా రేమో ! శుక్లసంవత్సరము శా. శ. ౧౪౩౧. ఈదాన మొసంగినది. రామపండితుఁడు. అతఁడు తెనాలియందలి రామలింగే శ్వరునిపేరు తనతనయునకుఁ బెట్టియుండెను. రామయపండితులు శా.శ. ౧౪౩౧ మాఘమాసమువఱకు (౧౫౧౦ మార్చి) జీవించియుండెనని యిందు వలన స్పష్టమగు చున్నది. ఈరామయ్య పండితుఁడు గార్లపాడునుండి తెనాలివచ్చియుండును. తెనాలియుగ్రహారనిర్ణేతగా రామకృష్ణకవి యెప్పుడయ్యెనో తెలియదు. ఉద్భటారాధ్యచరిత్రమునఁ దెనాలియగ్రహారనిర్ణేతనని చెప్పుకొనలేదు. కావున నప్పటికీయగ్రహా రముతో సంబంధములేదు. నిర్ణేతశబ్దమునకు నిర్ణయించువాఁడు, కలిగిం చువాఁడు, లేక అధ్యక్షుఁడు, అనునర్థము లున్నవి. వీనినిబట్టి యీయ గ్రహారమునం దీతనికి స్వామ్యము లేదనియు, నగ్రహారమును జే యించినవాఁడో లేక నగ్రహారీకుల కధ్యక్షుఁడో యైయుండుననియుఁ

దోచుచున్నది. ఈయుగ్రహారస్వామ్య మెవరిదో పరిశోధింపవలసి యున్నది.

రామకృష్ణకవిగ్రంథములను జదివినవారి కీతఁడు పరమభక్తాగ్రే సరుఁ డనియుఁ, జక్కనివైదుష్యము కలవాఁ డనియు, సహృదయు లకు మనోహారముగ నుండునట్లు కవిత్వము చెప్పఁగలసమర్థుఁడనియు తోఁచును. కాని సామాన్యపరిపంచమున నీతనిపరితీతి వేఱువిధమున నున్నది. ఇతఁడు వికటకవి యనియు, సర్వదా పరుల నాక్షేపించుస్వ భావముఁ గలవాఁడనియు, కొంచె పరివర్తనము గలవాఁడనియుఁ బ్రజ లనుకొనుచుందురు. తెనాలిరామలింగఁ డనినప్పు డీగుణములు గలవ్య క్తియే సామాన్యపరిజలహృదయములకుఁ గోచరించుచుండును. ఇతనిని గుఱించినకథ లనేకము లాంధ్రపరిపంచమునఁ బ్రచారములో నున్నవి. అందుఁ గొన్ని యసభ్యములై వాకొనుటకు నూకొనుటకుఁగూడ నసహ్యముగ నుండును. అట్టి కథలతోఁ గొన్ని పుస్తకములుకూడ నచ్చుపడినవి. ఎవ రేబూతుకథ చెప్పఁదలఁచినను, ఏ యుక్తిని నుడువవలయు ననినను, దానికర్తృత్వ మీతనిపైఁ బెట్టు చుందురు. ఈ కథాప్రపంచ మంతయు నమ్మఁదగినది కాదు. అంతటి యసహ్యపరివర్తనము కలవాఁడని రామకృష్ణకవిని దలం చుట పాపహేతువు. తోడివారలతో హాస్యపరిసంగముసేయుట యందును, హాస్యరసమును బోషించుటకై పద్యముల నల్లుటయందును నిష్టము కలవాఁడను నంతవఱకు మనమంగీకరింపవచ్చును. ఈవిషయ మునే వల్లూరి నరసింహకవి "వేడ్క మీఱంగ చలోక్తులన్ నృపు గరంగ నొనర్చు హారంగు నింగి ముట్టంగ మెలంగు నేరుపు గడంగి చెలంగు" అనిచెప్పియున్నాఁడు. అంతమాత్రమున నీతఁ డుచితానుచి తజ్ఞానము లేనివాఁడని తలంపరాదు. ఇతనికవిత్వమునం దొకవిశేష మున్నది. అచ్చటచ్చట మారుమూలలనున్న పదముల నేర్చి కూర్చు చుండుటయం దితనికిఁగోర్కెమెండు. అందుఁ గొన్నిసామాన్యముగ స్థూలదృష్టికిఁ దప్పులవలె గాన్పించును. కాని విమర్శించిచూచినచో నవి తప్పులై యుండవు. వ్యాకరణశాస్త్రమునందలి యేమారుమూల సూత్రమునుబట్టియే యవిసాధువులగుచుండును. దీనినిబట్టి యాతఁ డెట్టి

స్వభావముగలవాఁడో యూహింపవగును. వీకవినైన నాక్షేపించునప్పు డుకూడఁ గవిది తప్పుకాకపోయినను, నీతనిది సదాక్షేపమని పృజలను భ్రమ గొలుపుచుండును వినోదముకొఱ కట్టిచేష్టలను జేయుచుండు టనుబట్టి లోక మాతనికనేకకథల నంటగట్టి మోసపోవుచున్నది. ఈ తని కారోపింపఁబడినకథల నిచ్చట వ్రాయఁబూనినచో గ్రంథమున విశేషభాగము వానితో నిండిపోవును. వానినిట వ్రాయుటవలనఁ గలి గెడి పరమప్రయోజనమును లేదు. పాఠకులవినోదార్థము నాలుగైదు కథల నిటవ్రాసెదను. ఈకథలనుదాహరించి బ్రీ. శ్రీ. వీరేశలింగము పంతులుగా రీతఁడాకాలమున లేఁడనుకారణముచే విశ్వాసార్హము కా వని త్రోసివైచిరి. సైనిజేసిన కాలనిర్ణయమునుబట్టి రామకృష్ణుఁ దా కాలమువాఁడు కాఁడని త్రోసివేయఁజాలకపోయినను, సందర్భమునుబట్టి యుక్తియుక్తము కాదనుకారణముచేఁ దోసివేయవచ్చును.

(ఁ) వ్యాకరణశాస్త్రమునం దపారవ్యుత్పత్తిగల కందాళ అప్పలా చార్యులనుగుఱించి యాయన శిష్యుఁడొకచోట

"అపశబ్దభయంనాస్తి అప్పలాచార్యసన్నిధౌ"

యని వాకొన్నచ్చెనఁట. ఎంతటియపశబ్దమునైనను దనపాండిత్యముచే నప్పలాచార్యులుగారు సుశబ్దముగా సాధింపఁగలఁడని యాశిష్యునియభి ప్రాయము. రామకృష్ణుఁ డచ్చటనుండి :—

"అనాచారభయం నాస్తి తిష్టన్మూత్రస్య సన్నిధౌ"

యని యుత్తరార్థమును బూరించి దానిచేఁబూర్వార్థమునకు విపరీతా ర్థము వచ్చునట్లు చేసెనఁట! నిలువఁబడియుండి మూత్రోత్సర్జనముఁ జేయువానియొద్ద ననాచారభయమెట్లకఁ్కఅలేదో అట్లేశుద్ధశుంఠయైన యప్పలాచార్యునియొద్ద నపశబ్దభయమకఁ్కఅలేదని తాత్పర్యము తేలి నది. ఈశ్లోకమును వీరేశలింగము పంతులుగా రిట్లాంధ్రీకరించినారు.

గీ. అప్పలాచార్యుని సన్నిధియఁదు వీస
మంతయిన నపశబ్దభయము లేదు
నిలిచి మూత్రవిసర్జన నలుపువాని
వద్దఁగూడ ననాచారభయము లేదు.

కందాళ అప్పలాచార్యనియం దీతని కెంతగౌరవమున్నదియుఁ బొండురంగమాహాత్మ్యమునం దాయననుగూర్చి రచించిన పద్యము వలనఁ దెలియుఁగలదు. ఈశ్లోకపూరణ మాయనను శుంఠయని యుగౌరవపఱచుటకుఁగాదు. పరిజలను నవ్వించుటకొఱకే!

(౨) మనుచరిత్రమునం దాంధ్రకవితాపితామహుఁడు రచించిన

"కలనాఁటి థనము లక్కఱ
గలనాఁటికిఁ దాఁచఁ గమలగర్భనివశమా
నెలనడిమినాఁటి వెన్నెల
యలవడునే గాదెఁ బోయ నమవసనిసికిన్"

యనుపద్యమును విని, నపభ్రంశపదములతో రామకృష్ణకవి

క. ఎమితిని సెపితివి కపితము
బ్రిమపడి వెఱపుచ్చకాయ వడిఁ దిని సెపితో
యుమెతక్కిఱ్ఱ దిని సెపితో
యమవసనిసి యన్నమాట యలసనిపెదనా!

అనుపద్యమును జెప్పి వెక్కిరించెనఁట! అమవసశబ్దము తప్పుగా భావించి యీయాక్షేపమును రామకృష్ణకవిచేసియుండఁడు, ఒకవేళ చేసినను నంతచక్కనిపద్యమును చక్కనిభావముతో చక్కనిధారతో రచించి, పద్యాంతమున 'నమవస' నిసియనుశబ్దముకంటె మనోహరమైనశబ్దము నేలవేయలేదని తోఁచియో, తనస్వభావము ననుసరించి, తనది దురాక్షేపమయినను సదాక్షేపముగా భ్రమింపఁజేయవలయునని యో యీయాక్షేపమును జేసియుండును. రామకృష్ణకవి శబ్దజ్ఞానము లేనివాఁడని తలంపరాదు.

(౩) శ్రీకృష్ణదేవరాయల సేవకుఁడొకనాఁడు రామకృష్ణునకు "కుంజరయూథంబు డొమకుత్తుక సొచ్చెన్" అనుసమస్య నిచ్చెనఁట! అందుపై రామకృష్ణకవికిఁ గోపమువచ్చి

"క. గజాయితాగ్రి తురకల
సంజాతులఁగూడి కల్లు చవి గొన్నావా

లంజలకొడకా యెచ్చట
కుంజరయూథంబు దోమకుత్తుక సొచ్చెన్."

అని పూరించెనట! అందుపై వాడు రాయలతో నీవృత్తాం తము చెప్పుకొనఁగా నవ్వి మఱునాఁడు సభలో నాసమస్యనే రాయలు రామకృష్ణున కీయఁగా నాతఁడు నవ్వుచు

" రంజనచెడి పాండవు లరి
భంజనులై విరటుఁ గొల్వఁ బాల్పడి రకటా!
సంజయ విధి నే మందును
కుంజరయూథంబు దోమకుత్తుక సొచ్చెన్"

అని పూరించెను. రాయలును నవ్వుకొనియెనఁట.

(ర) ఒకానొకలేఖరి తాను గొప్పవాతఁగాఁడననియు, గ్రంథ ములను వ్రాయునుద్యోగమిప్పింపుఁడనియు రాయలయాస్థానమునకు వచ్చెనఁట!

రామకృష్ణకవి:

క. తువ్వాఁట! బాబా తలపైఁ
బువ్వాఁట! జాబిల్లి వల్వ బూపఁట, చేఁదే
బువ్వాఁట చూడఁగను హుళి
క్కవ్వాఁట యురయంగ నట్టిహారునకు జేజే.

యనుపద్యమును జెప్పుచు నిందలి "తువ్వాఁట హుళిక్క" అనుశబ్దము లను వికారముగా జదివి యాతనిని వ్రాయుమని చెప్పఁగా సభవారు నవ్వుటయు నావ్రాయసకాఁడు తెల్లవోవుటయు జరిగె నందురు.

(శి) రామకృష్ణకవి రామరాజభూషణునిగురించి

క. చీపర పాపర తీఁగలఁ
జేపలబు ట్టల్లినట్లు చెప్పెడు నీయా
కాఁపుకవిత్వపుమాటలు
బాపనకవివరునిచెవికిఁ బ్రియమదం బిడునే.

యనుపద్యమును జెప్పి నందురు. రామరాజభూషణుఁడంతవాని నీతఁ డిట్లనియుండఁడు. ఈపద్యము మఱియెవరిగూర్చి యెవరు చెప్పినదో తెలియదు.

(౬) రామరాజభూషణునితో సంబంధించినవి మఱికొన్ని పద్యము లున్నవి. రామకృష్ణకవి రామరాజభూషణకవి కాలమువాఁడు కా డని కొంద ఱాపద్యములను విశ్వసించుట లేదు. రామకృష్ణకవి చరమ కాలములో రామరాజభూషణుఁ డున్నాఁడని నాయభిప్రాయము ఆ పద్యముల నీకవిచారిత్రమునందుకంఱె రామరాజభూషణునిచారిత్రము నం దుదాహరించుట యుక్తమనితలంచి యిందు వదలితిని.

(౭) ముక్కుతిమ్మనవిషయమున నీతఁ డేదో యొకయపరా ధముఁ గావించె ననియు నందుపై నాతఁ డలిగి పండ్లూడునట్లు తిన్నెన నియు, నందుచే నొకపనూన్నాడిపోవఁగా రామకృష్ణుఁడు దుప్పికొమ్ముచే నూడినప ల్లమర్చుకొనె ననియు, రాయలొకప్పుడు "రవిగాననిచోఁ గవిగాంచునే కదా!"యనిసమస్య నీయఁగా బట్టుమూర్తి.—

"ఉ. ఆంధ్ర వీరభటనిపదాహతి డుల్లినబోసినోటికిన్
నేరఁడు రామకృష్ణకవి నేరిచెఁబో మనముక్కుతిమ్మగాట్
కూర్మిపదాహతిం బడినకొక్కిరిపంటికి దుప్పికొమ్మ ప
ల్లా రచియింప నేర రవి గాననిచోఁ గవి గాంచునే కదా!

యని పూరించెననియుఁ జెప్పుదురు. బట్టుమూర్తి రాయలకాలములో నుండెనని చెప్పఁజాలము. ఈసమస్యను బూరించినకవి యెవ్వరో? రామకృష్ణుఁ డొకనాఁడు తిమ్మకవి యింటికి బోవునప్పటికాతఁ డుయ్యాలలో నూఁగుచుండెనఁట! రామకృష్ణుఁడు "కవీంద్రా! ఊతు నా"అని యడిగెనఁట! తిమ్మన "మంచిది" అనెనఁట! అందుపై రామకృష్ణుఁడు తిమ్మనపై నుమిసెనఁట! అందులకుఁ గోపించి యూఁగు చున్నతిమ్మకవి తనకాలుతోఁ బనూన్నాడునట్లు రామకృష్ణునిఁదన్నెనట.

రామకృష్ణకవి యట్టినీచపుపనిని జేయునని నమ్మరాదు. ఏదయిన విద్యావిషయమున వాదముపెఱిగి యాగ్రహావేశమున నట్టిది జరిగిన జరిగియుండవచ్చును.

(ఘ) భూర్జటి కవితామాధుర్యమును గ్రహించి రాయలు

చ. స్తుతమతి యైనయంథ్రికవి భూర్జటి పలుకుల కేఁ గర్లైనో
యతులితమాధురీమహిమ !

యని ప్రశ్నింపఁగా రామకృష్ణకవి "హా! తెలిసెన్ భువనైక మోహనో ద్ధతసుకుమారవారవనితాజనతాఘనతాపహార సంతీనమ ధురాధరోదిత సుధారసధారలఁ గ్రోలుటం జుమీ! యని సభ్యులు నవ్వునట్లు పూరించెనఁట! దీనిని కుమారభూర్జటి యేగ్రంథస్థ చేసి యున్నాఁడు.

చెప్పఁబూనినచో నిట్టికథలు రామకృష్ణునివిషయమునఁ జాలఁ గలవు. గ్రంథవిస్తరశంకవలనను వానివలన నయ్యేడిప్రయోజనము లేకుండుటమూలమునను నాకథలకును రామకృష్ణునకును గలసంబం ధము సందేహాస్పదమగుచేతను వదలివేసితిని.

రామకృష్ణునికవిత్వము ప్రౌఢమై కవల్లీపాకమున మనోహర ముగా నుండును. లోకోక్తులను సందర్భానుసారముగా నుపయోగించి, కావ్యములకు వన్నె దెచ్చెను. పాత్రోచితముగఁ జేసినవర్ణనములు హృదయానందదాయకములై యొప్పారుచుండును. ఇతనిగ్రంథములఁ యముండెచ్చటనుసౌచిత్యము చ్యుతముగాలేదు పదగుంభనమున నెన్నిక గన్నవాఁడు. ఉత్తమకవులలో నొకనిగ నెన్నఁదగిన యీతఁడు పెక్కు కావ్యములను రచించినను నందు మూఁడు మాత్రమే లభించినవి. అయిన నదియును సంతోషింపఁదగినదే. పెద్దన, తిమ్మన, మల్లనాదుల కావ్యము లొక్కొకటికంటె నెక్కువ లభింపలేదు, ఒక్కకావ్యము కూడ లభింపనిసుకవు లెందఱో కలరు.

ఈతనికవిత్వశైలితెలియుటకై దొంకినగ్రంథములనుండి యీ శ్వాసమున కొకటిపంతున నీక్రింద నుదాహరించి యీతని చారిత్ర మును ముగించెదను.

ఉద్భటారాధ్యచరిత్రము:—

ఉ. కానుక రాజధర్మ మని గైకొను లోభము పూనికాదు శి
క్షానియమంబునన్ రిపులఁ గాంచు విరోధముఁ దాల్చికాదు రా

జ్యానుపమానముద్రికు బలావలి నేలు భయంబుఁ బొందికా
దా నరనాథచందుర్రిఁడు మహోద్భుత మాతనివర్తనం బిలన్ ౧ఆ

మ. ఒకఁ డున్నాఁడు మదీయబాంధవుఁడు గణ్యుం డెల్లచోఁ బల్లవుల్
సకలానంగకళారహస్యవిదుఁ డీజాణండ యంచున్ దనున్
బ్రికటింపన్ భవదాత్మజాతకుఁ దగున్ భామా యతం డీను బు
చ్చుకో సామర్థ్యము గల్గుఁ బేరు సమకూర్చున్ నీకు నైశ్వర్యముల్ ౨ఆ

చ. సమసుఖమోదియై వినయసంగతుఁడై శుభితాభిరాముఁడై
యమరిననీ తెఱంగు సుగుణాధ్యవశం బగు మాద్భశేరితా
ర్హామనువుమీఁదనుం బ్రిబలినట్టి తెఱంగును గూర్చు నారికే
ళమునకుఁ బోసినట్టిసలిలంబు విధంబున భూపురందరా! ౩ఆ

ఘటికాచలమాహాత్మ్యము:—

మ. సరయూతీరమునందు నొక్క-పురరాజం బుగ్రిభాస్వత్ప్రభా
పరయూథపరితిరోధక స్ఫటిమయపాకారసాదహర్మ్యాంకమై
పరరాజోత్క-రదుర్నిరీక్ష్యపరిఘా పాకారనిశ్శంకమై
మెరయున్ థానగ్రి సయోధ్యనాఁ బ్రికటమై మితాగ్నిన్వయాధారమై ౧ఆ.

శా. ఆచెంత న్వసిణుంచుభూసురుఁ డొకం డౌదార్యకర్ణుండు శే
ఖాచేతోభవమూర్తి కాంతిజితరాకాకోకవిద్వేషి వి
ద్యాచాతుర్యఫణీశదేశికుఁడు పేర్రిమాయత్తచిత్తుండు త్ర్రి
య్యాచారాచరణపరిచారి హరిశర్మాఖ్యుం డుదారోన్నతిన్ ౨ఆ.

శా. వారంతన్ ఘటికాచలేశ్వరు జగత్ప్రఖ్యాతిన్ దయాసారగం
భీరాకారు నుదారుని న్నిజమనఃపీఠంబున న్నిల్పి దు
ర్వారంబౌ విషయైకభోగనిరతస్వాంతంబు బంధించి తా
రారాధించిరి వేదమోదిత మనుధ్యానపరికారంబునన్ ౩ఆ

పాండురంగమాహాత్మ్యము:—

చ. విమలమయూఖరేఖయు నవీనతరోత్పలపత్ర్రిమున్ బ్రిహా
ళమణియు నొక్క-తీవియ బలాద్భుతిఁ బాల్చె నటన్నవించు వి
భ్రిమశిధిలాంగియయ్యుఁ గుచభారనితంబకపోలగోపన
కర్రిమకలనాకులాత్మయయి కన్నుల నీరు నదల్చె గౌరియున్ ౧ఆ.

మ. అహరారంభమునందు రక్తుఁడయి మధ్యాహ్నంబునన్ శుభ్రుఁడై
గ్రిహరా డస్తమయంబునం దసితుఁడై గాయత్ర్రియుం బోలియ
య్యహిపర్యంకుఁడు మూఁడుమూర్తులకు నిమ్మె యొప్పఁ బూజింతుర
న్వహముం గోమలి మూఁడుమంత్ర్రిముల నిత్యానందకాంక్షన్ మునుల్ ౨ఆ.

ఉ. ఆకుమఱుంగుపిండెయయి యంతిపురంబును బోలెనున్న రా
కాకుముదపిర్రియాస్య భయగాఢత్వర నేఁగుఁ గాని లో

నాకలి దప్పియుఁ రవికరార్తియు నెన్నఁడు మన్మధాస్త్రకీ
లాకులతప్తచిత్తలకు లక్ష్యమె తక్కినయొప్పు లెవ్వియున్ 3ఆ

మ. కుతుకం బింకక కుంకుమద్రిపమిళిద్రోరోచనాపంకని
ర్మితపతాకికలంకితాంబుధి కుమారీహారివక్షోరుహా
ద్వితయాస్థాలన లాలనోచిత పయోవిస్ఫారకాసాతసం
తతి నా నీడభవంబు క్రీడ సలుపున్ దద్దివ్యధామంబునన్ 4ఆ

ఉ. అత్తటి నిప్పుదొక్కినటు లౌదలఁ దేల్కొనినట్లు లావ యు
వ్వెత్తుగఁ దాఁవినట్లు విబుధేశుఁడు మాణవకోగ్రనిష్ఠకున్
జిత్తమునం దపించి యతిశీఘ్రగతిన్ క్షితికేగుదెంచెఁ ద
ద్వృత్తము మానిపింతు నని వృద్ధమహీసురవేషధారియై 5ఆ

ఈరామకృష్ణకవి వనిచెప్పెడుచాటుధారలు పెక్కులు గలవు. వానికర్తృత్వమును నిశ్చయింపలేము, మూఁడుచాటువుల నీకిందనిచ్చెదను. ఇవి చాటుపద్యమణిమంజరినుండి యుద్ధృతములు,

చ. అలఘునచంద్రబింబసమ మై తనరారెడువక్త్ర మందులోఁ
గలిగిననామభేదములకైవడి నొప్పెడిఁగవ్వ కొప్పు చె
క్కులు రదనాంశుకంబు లవి గుబ్బలకున్ సరిరాకపోయెఁ జే
తులు సరులయ్యె దానివలె నున్నది పొంకపుఁబూరు బోఁటికిన్.

చ. దరభుజగైణసింహములఁ దద్గతవేణ్యవలోకనద్వయో
దరములకోడి వారిధిపదంబులఁ బుట్టలఁ బూరులన్ గుహాం
తరములఁ బూన నిక్కఁ దిన డాఁగ సరింపఁగ నూర్వులూర్వ స
త్వరముగ నేఁగి నీడఁగని తత్తఱి మందఁగ జేసి తౌ చెలీ.

మ. నరబింబాధరముల్ బయోధరములున్ వక్త్రాలకంబుల్ మనో
హరతోలాక్షులుఁ జూప కన్వలిమొగం బైనంత నేమాయె నీ
గురుభాస్వజ్జఘనంబుఁ గ్రొమ్మడియు మాకుం జాలవే గంగ క
ద్దరి మే లిద్దరికీమనుం గలవె యుద్యద్రాజబింబాననా?

ఈమూఁడవపద్యమును గూర్చి నమ్మనర్హాముకాని యొకకథ కలదు. అది యిట వ్రాయఁజాలను ఈపద్యములు మనకు లభ్యము కాని యేకందర్పకేతువిలాసములోనివో యై యుండునని నాయభిప్రాయము.

ఈతనిని నుతించినయాంధ్రకవులు పెక్కురున్నారు. వారినామములు నుదాహరించినను గ్రంథవిస్తరమే యగును. ఈకింది పద్యము నెవరు రచించిరో తెలియదు. చాటుపద్యమణిమంజరిలో నుదాహృతమైనది.

ఉ. లింగనిషిద్ధుఁ గల్వలచెలింగని మేచకకంధరుం దిశూ
లిం గని సంగతాళి లవలింగని కర్దమదూషిత న్మణౌ
లిం గని కృష్ణచేలుని హలింగని నీలకచన్ విధాతృనా
లిం గని రామకృష్ణకవిలింగని కీర్తి హసించు దిక్కులన్.

కృష్ణరాయలు. పెద్దన, తిమ్మనలవలెనే, యీతఁడును "బ్రహ్మాం స్తుమస్వామనక్" అనుమకుటముతో దశావతారములను నుతించి యున్నాఁడని యందురు. అందొక్కపద్యము నుదాహరించెదను.

శా. చాపచ్ఛాత్రినిషంగభంగకుపితక్ష్మాభృద్ధనుఃపంచవ
క్త్రోపంచాళిక దృజ్జియుక్తహుతభుగ్గీర్వాద్వయీపంచక
వ్యాపారభ్రమకారిపంక్తిగళగళ్యాఖండనాఖండదో
ర్నైపుణ్యప్రదరాఘురాఘువపరం బ్రహ్మం స్తుమ స్వామనుక్.

ఈపద్యములెల కూచి బాలసరస్వతివని శ్రీపతిభాస్కర శాస్త్రులు వారు చాటుపద్యమణిమంజరిలో వ్రాసియున్నారు.

రామకృష్ణకవికృతములని వాకొనఁబడుచున్నకందర్పకేతువిలాసహరవిలాసము లెవరికంకితములో తెలియుట లేదు. ఈతనిజీవితకాలములోఁ గృష్ణరాయలు, అచ్యుతరాయలు, సదాశివరాయలు, అళియరామరాయలు, ననుప్రభువులు కర్ణాటరాజ్యసింహాసనమునలంకరించియుండిరి. కాని రామకృష్ణకవిచేఁ గీర్తికాయలుగాఁ జేయబడిన వారందొక్కరును లేకపోయిరి. కారణము దురూహ్యము.

103 తెనాలి శ్రీగిరికవి

ఇతఁడు యాజ్ఞ్యవల్క్య నియోగి బ్రాహ్మణుఁడు; కౌండిన్య గోత్రుఁడు; రామవండితుని పుత్రుఁడు; ఈరామపండితునకు రామలింగము. శ్రీగిరి, అన్నయ్య యని మువ్వురుపుత్రులు. వీరి నివాసస్థలము గుంటూరుమండలములోని తెనాలి. ఇందులో రామలింగముకవియై ఉద్భటారాధ్య చరిత్రము, ఘటికాచల మాహాత్మ్యము పాండురంగవిజయము మొదలైన శైవవైష్ణవ గ్రంథములను రచియించినవాఁడు. అన్నయ్య సుదక్షిణా పరిణయమును రచించెను. వీరిరువురి చారిత్రము లను వేఱువేఱుగా నిందువ్రాసి యున్నాఁడను. ఈ శ్రీగిరికవి శ్రీశైల మాహాత్మ్యమను పద్యకావ్యమును రచియించెను. ఈగ్రంథమిపు డెచ్చటను గన్పట్టుటలేదు. ఈతఁడీగ్రంథమును రచియించి నట్లీతని పౌత్రుఁడైన రామభద్రకవి తన యిందుమతీ కళ్యాణమను గ్రంథము నందీకించి పద్యములోఁ జెప్పియుండుటచే మనకుఁ దెలిసినది.

సీ. ప్రాఢి మీఁపెదతాత పాండురంగాది స
త్కృతులు చేసెను రామకృష్ణసుకవి
యనుజుఁ డన్నప్ప మీపినతాత రచియించెఁ
బరఁగ సుదక్షిణాపరిణయంబు
మీతాత శ్రీగిరి చాతురీవిఖ్యాతి
శ్రీశైలమాహాత్మ్య కృతి యొనర్చెఁ
గడిమి మీతండ్రి యిమ్మడిరామకృష్ణార్యుఁ
డనఁ గీర్తిఁ గనె సంస్కృతాంధ్రములను

తే. వారలను మించె మీయన్న వీరరాఘు
వాఖ్యకవి సర్వకవితా మహత్వమునను
నిన్నమాచాన సంతాను నెన్నఁదరమె
ప్రాజ్ఞహృదయాబ్జరవి రామభద్రసుకవి!

శ్రీగిరి రచించిన శ్రీశైలమాహాత్మ్యము లభింపకపోవుటచే నీతని కవిత్వగుణమును దెలుపుటకుఁగాని పద్యముల నుదాహరించుటకుఁగాని యనువువడలేదు.

శ్రీగిరితనయున్నపేరును తనకుమారున కుంచెను. అతఁడు రెండవ రామకృష్ణుఁడని పేరువడసెను. కాని యాతఁడురచించినకావ్యము లేవియో తెలియలేదు. శ్రీగిరిమనుమఁ డైనవీరరాఘవాఖ్యకవి కవిత్వమునందు పూర్వీను మించెనని చెప్పినేకాని, యాతఁడురచించిన పుస్తకములేవియో తెలుపలేదు. ఈశ్రీగిరి కవికాలము హూణశకము గణించి-గణించి పాంతమై యుండునని యీతనిసోదరుల చారిత్రిము లలో వ్రాసినయంశములనుబట్టి తెలియుచున్నది.

ఈకవి రామకృష్ణునివలె మొదటశివారాధనతత్పరుఁడై శ్రీశైల మాహాత్మ్యమును రచించియుండును. పిదప వైష్ణవమతాభిమానియైనట్లో తనికుమారునకు రామకృష్ణనామముంచుటనుబట్టి యూహింపవచ్చును. ఇతఁడు పుత్రిపౌత్రాదిపంపదకలవాఁడై నట్లెందుమతీకశ్యాణమువలనఁ దెలియుచున్నది.

---

104 పూసపాటి రాచిరాజు

ఇతఁడు సూర్యవంశపుక్షత్రియుఁడు; వసిష్ఠగోత్రుఁడు: తమ్మిరాజ అన్నమాంబికలపుత్రుఁడు. ఈకవి నవభారతమనుగ్రంథమునకుఁ గృతికర్తయుని యొకరును గృతిభర్తయుని యొకరును వ్రాసియున్నారు. ఇతఁడు వసిష్ఠగోత్రక్షత్రియుల వృత్తాంతములఁదెలుపు శ్రీ చరణ ములుగల సీసమాలికను రచియించియున్నవాఁడు.

ఇతనిచారిత్రిమునువ్రాయుటకు శ్రీఅడిదము రామరాయకృత "విస్మృతాంధ్రకవులు" "అడిదము సూరకవిచరిత్ర" అనుగ్రంథము లును, కొటికలపూడి సోమశేఖరకవి కృతములగు "నరసభూపరాజీ యము" అనుకావ్యమును శ్రీనిడదవోలు వెంకటరావుపంతులు M. A. గారు భారతియందు (సం ౨౬ సంచిక 3. పుట ౧౩౭-౧౩౯) వ్రాసిన వ్యాసమును నాధారములు.

ఈవంశములో రాచిరాజు తమ్మిరాజు నామధారులు పెక్కు రుండుటచేతను నిందుఁ గవిరాచిరాజెవ్వరో గుర్తించి యాతనికాల

మును నిర్ణయించుట యావశ్యకమగుటవలనను వారివంశవృక్షము నవ సరమైనంతవఱ కీక్రింద నిచ్చెదను. ఈరాచిరాజుగాక వీరివంశములో నింకను గొందఱు కవులు పదునాఱు పదునేడు శతాబ్దులలో నున్నారు.

వారిపేరులివి : —

౧ పూసపాటి కొండరాజు — వేంకటాచలమాహాత్మ్యము.

౨ ,, తమ్మభూపాలుఁడు — కృష్ణవిజయము.

3 ,, విజయరామరాజు — విష్ణుభక్తిసుధాకరము.

౪ ,, వేంకటపతిమహీపాలుడు — ఉషాభ్యుదయము.

ఈక్రిందివంశవృక్షమున కీగ్రంథములుకూడ నాధారములు.

అమలరాజు=అక్కమ్మ

|

అయ్యపరాజు

|

(౧) తమ్మిరాజు=పున్నమ్మ

|

(1) రాచిరాజు=సూరమ్మ

|

(౨) తమ్మిరాజు. అన్నమ్మ

|

(2) రాచిరాజు

|

(3) లవిుస్త్రరాజు

|

గోపాలరాజు

|

గోపాలకృష్ణరాజు

|

(౪) తమ్మభూపాలుఁడు

కృష్ణవిజయ గ్రంథకర్త.

ఈవంశములో మూఁడవతమ్మిరాజునకు గోపాలరాజుపుత్రుఁడో లేక సోదరపుత్రుఁడో తెలియలేదు. పుత్రుఁడని యూహించి యట్లు వ్రాసితిని. సోదరపుత్రుఁడైనను రాచిరాజుకవిని గూర్చిన చర్చకడ్డము రాదు. ఈవంశీయులను వర్ణించినపద్యముల నాయూకవుల గ్రంథముల నుండి యీక్రింద నుదాహరించుచున్నాడను.

మొదటి తమ్మిరాజు

గీ. అట్టి యయ్యుపభూపాలుఁ డమితగుణుల
బుత్రులను గాంచె నార్యూరభూరియశులు
వారిలోఁ దమ్మిభూపాలవరుఁడు
గీర్తిశోభితదిగంతరాళుఁడై సొంపుమిగిలె
నరసభూపాలరాజీయకృత్యాది.

మొదటి రాచిరాజు

గీ. అట్టి తమ్మినృపతి యన్నమదేవీల
లామమందు సుతుల భీమబలుల
ముగురిఁగాంచె వారిముగ్గురిలో రాచ
రాజు కీర్తివిజితరాజు వెలసె.

ఉ. దామెర తిమ్మభూవరుని దాఁకి జయింపుచు నాత్మకింకర
గ్రామణిఁజేసి ప్లేచ్ఛనృపకాండములన్ వధియించిమూళవో
ద్దామబలఁబుఁగెల్చి వడి దద్దయుఁ దద్ఘనభీమ మన్య సు
ల్తామను వాని బిబ్బరుదు దాలిచె రాచనృపాలుఁడుద్ధతిన్.

సీ శ్రీబ్రహ్మదత్తసుశ్రుతి కలాపధ్యుఁడై
తతవిభుధాన్న పరీతయగుచు
సర్వంసహాభారసాకర్య ధారియై
నరసింహుఁడనగ ను బరఁగుచుండె
బలిశిరోమణి పాదపద్మసంశోభియై
విక్రమజితరాజ వీర్యుఁడగుచు
శ్రీరామమూర్తియై శ్రీతగోపవర్యుఁడై
సర్వజ్ఞుఁడన కవిశాలహరి

చక్రి బహురూపములు దాల్చుశక్తిమను వీడ
యొకట నన్నిగుణంబులు ప్రకటపఱిచె
ననఁగ విలసిల్లె సజ్జనావన ప్రతిష్ఠ
రమ్యసత్కీర్తిజితరాజు రాచరాజు
గీ భువిని దఁతులూ రెల్లభూజాని
యాత్మభవ నూరమాంబిక యామెయందు
తనయులను తిప్పరాజును దమ్మిరాజు
ఘనుని శ్రీకృష్ణరాయునిఁ గనియె నతఁడు

నరసభూపాలరాజీయ కృత్యాది.

విష్ణుభక్తి సుధాకరము—

మ. దిననాథద్యుతి రాచిరాజురణధాత్రిం దామెరాధీశు తి
మ్మననోడించెఁ జళుక్యవీర ఘనరాజ్యస్థాపనాచార్యతన్
గనియెన్ మ్లేచ్ఛులఁగెల్చి తద్విధదుర్గగ్రాహియై ప్రౌఢ దే
వనృపాది ప్రభు భీషణప్రథితదివ్యద్వీక్రమ ప్రౌఢిచేన్.

ఉపాభ్యుదయము :—

ఉ. వారలలోన రాచనృపవర్యుఁడు దామెర తిమ్మభూవరున్
బోరుషవృత్తిఁగెల్చి తనబంటుగఁ జేకొని మ్లేచ్ఛరాజులన్
బోరులఁగెల్చి దుర్గములనుంగొని మాళవరాజుఁగెల్చి త
త్పౌరుషలబ్ధ మన్యసులతాన్ బిరుదంబువహించె నెంతయున్.

ఆ. ప్రౌఢదేవరాయ బహుమతుఁడై మించె
ధర చళుక్యవంశవర నృపాలు
రాజ్యలాభమున ఁజెలంగించుటఁ దదంక
బిరుదనామమొంది పేరుగాంచె.

క. నిరతంబు శివషడక్షరి
పరివర్తనమొనర్చి తత్సభావంబున ను
ద్ధుర వైరిపురము నేర్చెను
హరునికరణి సుమనసుల్ మహాశ్చర్యపడఁ;

శివమంత్రోపాసకుఁ డగునీరాచిరాజు పెద్దదేవరాయలకడ రణోద్యోగిగా నున్నవాఁడు. ఆరాయలు క్రీ. శ. ౧౪౨౨-౧౪౪౨ నడుమ విజయనగరరాజ్యమును బరిపాలించినమహాపురుషుఁడు. కావున నీరాచిరాజును నాకాలమువాఁడు పెద్దదేవరాయఁకును బహుమనీ రాజులకు ననేకయుద్ధములు జరిగెను. నానిలో నీరాచిరాజు పాల్గొని యుండును. ఇతఁడుజయించిన దామెర తిమ్మభూపాలుఁడేకఁడో తెలిసి కొనవలసియున్నది, ఈరాచిరాజునకుఁ జళుక్యరాజ్యస్థాపనాచార్యత్వ బిరుదము కలదు. ఇతనికాలమున నీతనిచే సాహాయ్యమును బడసిన చళుక్యరాజెవ్వరో నాకుఁదెలియలేదు. ఈ విషయమున నింకను బరిశోధనము చేయనలసియున్నది. ఈరాచిరాజునకు గజపతులతో సంబంధ మున్నట్లు గాన్పింపదు.

ఈమొదటిరాచిరాజుజననము ౧౩౮౦ ప్రాంతమనియు, ౧౪౪౦ వఱకు జీవించియుండవచ్చుననియుఁ దలంపవచ్చును.

రెండవ తమ్మిరాజు

నరసభూపాలరాజీయ కృత్యాది :—

సీ విధిహరుహోరులట్లు వెలసినవారిలోఁ
దమ్మిభూపతి నెన్నఁదరమె ధాత్రి
దండిచే బెల్లముకొండ సాధించెను
రహిగెల్చె నలరంగరాజు కొండ
రావుసిగను మూరురాయరా కువే బరా
జితుఁ జేసె రాజులవితతి గెలిచెఁ
గొదను బొహాదిఖానుని శరణన్న
నోడపల్లి జయించె నుగ్రశక్తిఁ
బండకోదండకాండ పరికాండగరిమ
సర్వసర్వంసహాచక్రి భూర్వహుండు
రాజిలె వసిష్ఠగోత్రీవారాసిపూర్ణ
చంద్రుఁడనగను రాజదేవేంద్రుఁడతఁడు.

గీ అట్టి రాణ్మౌళివానన్నవూంబయుఁదు
రాచరాజును మఱితిప్పరాజు కృష్ణ
రాజనరు డను సుతుని విరాజగతిని
గాంచె.గమబాతవిశ్రాంతకాంతయశుల.

విష్ణుభక్తిసుధాకరము—

సీ. వారిలోఁ దమ్మభూపతిమౌళి దోర్దండ
తతిఫలసామగ్రి దరమెయెన్న
దండిమై బెల్లముకొండ సాధించెను
బ్రాఢిఁగెల్చెను రంగరాజుకొండఁ
ద్రిభువనరాయాంక దీపితురావు సిం
గనను బరాజితుఁగా నొనర్చె
ననిశరణన్న బాహాతిఖానును గాచెఁ
బటుశక్తిచే నోడపల్లిఁగొనియె
కఠిన రిపుజాలభయద విక్రమము గలిగి
పాజ్యసామాజ్యవిభవధూర్వహతఁ గనియె
నేర! యస్మద్వసిష్టగోత్రావనీశ
కోటి కాతండె మేటికిరీటివిభుఁడు.

ఉపాభ్యుదయము—

మ. అని నందాపురశైలసన్నిభ గజేంద్రానీకమున్ గూల్చియం
దెనసెన్ శ్రీగజపత్యభిఖ్య గుడ్శైలేందుర్రిండు శ్రీరంగ రా
జనరేందుర్రిండల యోడపల్లివిభుఁడున్ జన్యంబులందోడఁగై
కొనియెన్ వారలపట్టణంబుల శిరుల్ ఘోరపరితాపంబునన్.

గీ. త్రిభువనీరాయబిరుద పరిదీప్తుఁడైన
రావుసింగని సంగరరంగమందు
దునిమెఁ బెదవీటిచంత సద్వినుతుఁడగుచు
కలన శరణన్న బాహాదిఖానుఁగాచె.

ఈరెండవ తమ్మిరాజుకాలము క్రీ. శ. ౧౮౧౦-౧౮౭౦ అని యనుకొనవచ్చును. ఇతని కాలమునన్నున్న రావుసింగ మహీపాలుఁడు

రెండవసర్వజ్ఞుఁడైయుండును. ఇతఁడు గరం౦-గరం౫ ప్రాంతమున జన్మించెనని శ్రీనాథునిచారిత్రమునను పోతనామాత్యునిచరిత్రమునను వ్రాసియుఁటిని. తమ్మిరాజుచే జయింపఁబడిన రావుసింగభూపాలునకు త్రిభువనీరాయబిరుదమున్నట్లు పైపద్యమువలనఁ దెలియుచున్నది. వెలు గోటివారి వంశావళినిజూచినచో నీబిరుదము మొదటిసర్వజ్ఞునకున్నట్లును రెండవ సర్వజ్ఞునకులేనట్లునుగన్పించుచున్నది. (గ౩౯-గరం : గ౫౭-గ౫౮ పద్యములు) కాని మొదటిసర్వజ్ఞుఁడు రెండవతమ్మిరాజు జన్మించిన పుటికేచనిపోయెను. కావున తమ్మిరాజు జయించినవాఁడు రెండవసర్వ జ్ఞుఁడే కాని మొదటియాతఁడుకాఁడు. రావువారివంశమున నాకాలమున మఱియొక సింగనృపతిలేఁడు. ఈసింగనృపతిని బ్రాజితుఁగానొనర్చెనని విష్ణుభక్తిసుధాకరమును దునిమెననియుపాభ్యుదయమును జెప్పుచున్నవి. ఇందేది నిజమో తెలియదు. ఏదియైనను నీసంఘటనము గరగిం-గరఁం నడుమజరిగియుండును. దీనినిబట్టి బమ్మెరపోతనామాత్యుఁడీతనికి భోగినీ దండకమును వ్రాసియిచ్చెననుట సత్యముకాఁజాలదని తేలుచున్నది.

బాహాడిఖాన్ ఎవ్వరో తెలియుటలేదు. ఇతనిని రక్షించుటయు సింగనృపతిని జయించుటయు నొకేకాలమున జరిగెనో భిన్నకాలముల యందు సంభవములైనవియో తెలియదు. ఇందుఁబెదవీటికడ జరిగిన దేదియో స్పష్టముగాఁ దెలియుటలేదు. పెదవీఁడు, ఓడపల్లిగ్రామము లెచ్చటివో ? బహుశః గుంటూరుమండలమున నుండియుండును.

ఈతమ్మినృపతి పరాక్రమవంతుఁడును సాహసుఁడునునై యనేక రణములలోఁబొల్గొని కీర్తిగాంచి యున్నవాఁడు. ఇతనిపైఁగల చాటు పద్యముల నడిదము సూరకవిచరిత్రమునుండి గైకొని అడిదము నీలాద్రి కవిచారిత్రమున నిచ్చియున్నాఁడను. (ఆంధ్రకవితరంగిణి ౬వ సంపుట ము ౨౩౩-౨౩౮ పుటలు)

చాటుపద్యమణిమంజరిలో నింకను గొన్నిపద్యములున్నవి. కాని గ్రంథవిస్తరభీతి నిందీయలేదు. ఈపద్యములనుబట్టి యీతమ్మ భూపాలునికాలము శా. శ. ౧౩౮౦ (క్రీ శ. ౧౪౫౮) అయినట్లును, కపిలేంద్రగజపతియొద్ద రాజ్యకార్యధురంధరుఁడుగా నున్నట్లును దెలియు

చున్నది. ఆకాలమునాఁటికి కపిలేంద్రగజపతి కళింగాధిపతియై యాంధ్ర దేశమునఁగూడ జాలభాగ మాక్రమించుకొని పరిపాలించుచున్నట్లుచరిత్రలు చెప్పుచున్నవి. ఈతమ్మభూపాలుని శాసనమొకటి కలదు. ఆ శాసనమిది —

శ్రీమన్మహామండలేశ్వర మహీమండలరాయ మన్నెసుల్తాన్ శ్రీపూసపాటి రాచిరాజయ్యదేవు మహారాజులుంగారి కుమారుడగు శ్రీతమ్మిరాజులుంగారు స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వర్షంబులు వేయిన్నిమున్నూట యెనభైయగు నా.....యన్ తమ పూజ్యస్థానమైన బెజవాడకు తమబంధువులైన సూర్యసోమవంశపు రాజులున్న తామున్నవచ్చి అక్కడ యిందకీలాద్రియందున పాండవుల గుళ్ళదక్షిణభాగమందు కృష్ణవేణీ మల్లికార్జున నరశింహులు సాక్షిగాను విజయశాసనశిలాస్తంభంబు వేయించిరి.

ఈశాసనము తమ్మభూపాలుని పైకాలమును ధ్రువపర్చుచున్నది. కపిలేశ్వరగజపతి శాసనమొకటి బెజవాడయందు శా. శ. ౧౩౮౭ కాలమునాఁటిది కలదు (ద హిం. శా. సం ర సంఖ్య ౭౬౧) కావున నీతమ్మభూపాలుఁడు కపిలేశ్వరగజపతియొద్ద సేనాధిపతిగా నుండెనని నిశ్చయింపవచ్చును.

రెండవ రాచిరాజు

ఇతఁడే మనప్రస్తుతచరిత్రకుఁ గథానాయకుఁడు

నరసభూపాల రాజీయము —

గీ. వారిలోపల రాచభూవాసవుండు
గండపెండేరమును బూని దండి నూత్న
భారతంబనఁ గృతిఁజేసె భాసురముగ
గేతవరపట్టనేశుఁడై కీర్తిమించె.

సీ. జంబారికుంభీశ దంభోళి కుంభిర
వరశరదంభోదవార మేలి
మందారకుందార వింద్రార బృందార
కార్యసర్వేశగుగ్గర్వ మడఁచి

గంగాతరంగాజతుంగా శితాంగార్ప
గళవళత్పరిభావళుల నేలి
తారాతుషారాగ హారాభీహారాధి
పాత్మభూధారావిభాలి మించి

యలరు నెవ్వానిసతీర్థ్య మగవంగ
లాట కర్ణాటచోళ మరాటయవన
సాల్వమాగధమాత్స్య దేశములయందు
నతఁడు బొగడొందఁడే రాచకులభర్త.

శ్రీకృష్ణవిజయము—

సీ. నవభారతాఖ్యాన నవ్యకావ్యమునకు
నాయకుండయ్యె నే నరవరుండు
కటకేశ్వరునిచేతఁగని కేతవరమాత్మ
పురముగా నేలె నేభూవిభుండు
నిలిపె బారుహమన్ని నృపగండపెండేర
నెపుడు డాకాల నేనృపతిమాళి
అఖిలసద్గుణవతి యక్కమాంబాదేవి
పాణిగ్రహుఁడయ్యె నే పార్థివుండు
పరిధితగజపతి రాజవీరపరితాప
రుదాతన యాధినాయకా రూఢతమ్మి
రాజజనకతఁగాంచె నేరాజతిలక
మతఁడలరు తమ్మివిభురాచయప్రభుండు.

క. మన్నెసులతాను బిరుదం
బెన్నఁగ గజరాజువీట నెన్నఁగదామున్
మన్నీల మనుచువచ్చిన
దన్నను నీగొడుగువాఁడ తమ్మయరాచా ! చాటువు.

ఈరాచిరాజు తాను రచించిన సీసమాలికాంతమున నీకింది గీతములలోఁ దనకాలము సిచ్చియున్నాఁడు.

"శరణాగతత్రాణబిరుదవార
లనుచు శ్రీరామచంద్రార్పణముగ బుత్తు
గగనాబ్ధిచంద్రశకంబునందు
సరససంగీతసాహిత్యచక్రివర్తి
రాజమార్తాండ శ్రీతమ్మిరాజరాజ
రాచిరాజోదితంబు విభ్రాజితంబు
ధరణివెలయుత నాచంద్రతారకంబు.

దీనినిబట్టి రాచిరాజు కాలము క్రీ.శ. 1750 (క్రీ.శ. 1750-1800) అయినట్లుస్పష్టమగుచున్నది. ఇతనిని కొండవీటిదుర్గములోనుండగా వీరభద్రగజపతితో బాటుగ శ్రీకృష్ణదేవరాయలు గొంగడి వత్సరములో జీవగ్రాహముగా బట్టుకొనినట్లు రామలచరిత్రమున వ్రాసియుంటినిగ. ఆసంవత్సరములోనే కేతవరము దుర్గముకూడ రాయల స్వాధీనమైనది. కేతవరము గుంటూరుమండలములోని సత్తెనవల్లి తాలూకాలోనిది.

ఈపూసపాటివారిలో మూడుతరములవారికి బరిస్సారాజు లగు గజపతులతో పరిభుసామంతసంబంధ మేర్పడినది. కావున దానినిగూర్చి యిటనించుక వ్రాయవలసియున్నది. మూడవతమ్మిరాజు గజపతి కల్లుడైనందున నాసంబంధము మతీత బలమైనది.

(గ) కపిలేంద్రగజపతి క్రీ.శ. 1435-1460 వఱకు రాజ్యము చేసినను, 1463 పర్యంతమునుండిగాని యాంధ్రదేశముతో నీతనికి సంబంధము కలుగలేదు. ఇతనిశాసనములు కళింగమున 1435 నుండి కన్పడుచున్నను నాంధ్రదేశమున 1463 కి పూర్వ మగుపడుటలేదు. ఇతని రాజ్యదుర్యోధనుడైనవాడు రెండవ తమ్మిరాజు. ఇతని కాలము 1460-1475 కావచ్చును. ఇతడు పురుషోత్తమగజపతి కాలములోగూడ స్వల్పకాలముండియుండును.

గ. ఆంధ్రకవితరంగిణి సప్తమసంపుటము పుట 5.

౨. A. R. 141 of 1896; 313 of 1896; 308 of 1892; 148 of 1913; 17 of 1934-35; 277 of 1935-36; 637 of 1936.

(౨) పురుషోత్తమగజపతి:—ఇతఁడు కపిలేంద్రగజపతి తనయుఁడు. క్రీ.శ. ౧౪౭౪ మొదలు ౧౪౯౬ వఱకు రాజ్యముచేసినవాఁడు. ఇతనికాలములోనున్నవాఁడు రెండవరాచిరాజు. ఇతఁడే సీసమాలిక రచించినవాఁడు. ఇతఁడే నవభారతకృతికర్త, లేక కృతిభర్త. పురుషోత్తమగజపతియే యీతనికిఁ గేతవరము నిచ్చియుండెను. ఇతనిసీసమాలికాకాలము క్రీ.శ.౧౪౭౪.

అప్పటి కీతనివయసు 3౪ వత్సరము లనుకొంటిమేని, యీతని జననము ౧౪౩౯ ప్రాంతమై పరితాపరుద్రగజపతిరాజ్య ప్రారంభకాలమునాఁటికి ౪౫ యేండ్లువయసుకలవాఁడై రాయలచే జీవగ్రాహముగా బట్టువడునాఁటికి కఱువదియై దేండ్లు వయసున నుండును. ఈరెండవరాచిరాజు ప్రతాపరుద్రగజపతికివియ్యంకుఁడు. ఈరెండవరాచిరాజుతనయుఁడైనమూఁడవతమ్మిరాజునకుఁ బ్రతాపరుద్రగజపతి తనయనిచ్చి పరిణయము చేసియుండెను. ఈమూఁడవతమ్మిరాజును శ్రీకృష్ణరాయలును తోడియల్లుండ్రు క్రీ.శ. ౧౫౧౦ ప్రాంతమున జన్మించిన రెండవరాచిరాజు, ౧౫౪౫ ప్రాంతమున నుదయించిన శ్రీకృష్ణరాయలును దోడియల్లుండగుట యస్వాభావికము. కావునఁ బ్రతాపరుద్రగజపతియల్లుఁడు మూఁడవతమ్మిరాజే కాని రెండవరాచిరాజు కాఁడు. ఈవిషయము రెండవరాచిరాజును నుతించిన శ్రీకృష్ణవిజయ మందలి సీసగీతమువలన స్పష్టముగాఁ దెలియుచున్నది

ప్రతాపరుద్రగజపతికిని రాయలకును సంధిజరిగినపిమ్మట నీమూఁడవతమ్మిరాజు కేతవరదుర్గపాలకుఁడుగ నుండెనో లేదో తెలియదు. దీనినిగూర్చి పరిశోధనము గావింపవలసియున్నది.

కొండవీటిదుర్గమునఁ గృష్ణరాయలు రెండవరాచిరాజుతోఁ గూడ శ్రీనాథరామరాజులశ్రీపతిరాజును జీవగ్రాహముగాఁ బట్టుకొనినట్లు రాయలతిరుపతిశాసనమువలనఁ దెలియుచున్నది[1]. ఈలశ్రీపతిరాజుకుమారుఁడైనరామయదేవమహారాజశాసనములు క్రీ.శ.౧౫౩౬, ౧౫౫౯, ౧౫౬౬ సంవత్సరములలోఁ గేతవరమునఁ గన్పట్టుచున్నవి.

---

౧. ఆంధ్రకవితరంగిణి సం ౭. పుట ౯౮.

సదాశివరాయలు కేతవరదుర్గపరిపాలనము నీరామరాజున కిచ్చినట్లుం దున్నది.౧

రెండవరాచిరాజు నవభారతమును రచించెనో కృతిపొందెనో పరిశోధనము కావలసియున్నది.

శ్రీనిడదవోలు వేంకటరావుపంతులుగారు పైవ్యాసములో రాచి రాజువ్రాసిన సీసమాలికయం దీక్రిందిపాదములు గలవనియు వీనినిబట్టి వేములవాడ భీమకవికాలము నిస్సందేహముగా నిర్ధారణమగుచున్న దనియు వ్రాసియున్నాను.

"మామకవంశభీమనృపాలసచివుండు
దండనాథాగ్రణి దానరాజు
వేములవాడ శ్రీభీమునిచే రామ
గోపాలచరితంబు గొనినమేటి
వత్సనాయిని చంద్రవర్మచే గిరినిధి
గగనేందుశకముల గాన్క నొంది
సజ్జాపురము గొట్టి సకలారియుండల
భయదప్రతాపంబు బాదుకొలిపి
పెలసె నాపద్మశజు లిల వత్సవాయి నారైరి."

పూసపాటిభీమరాజునకు మంత్రియు దండనాయకుడు నైన దానరాజు చంద్రవర్మనృపాలునిచే వత్సవాయి యనుగ్రామమును శా.శ. ౧౦౯౭ సంవత్సరమున బడసెననియు నాతడే వత్సవాయివారికి మూలపురుషుడనియు, నతడు వేములవాడభీమకవిచే రామగోపాలచరిత మనుగ్రంథమును గృతిపొందెననియు పైపద్యపాదములవలన దెలియుచున్నది. వేములవాడ భీమకవి రాఘవపాండవీయమును ద్వ్యర్థిప్రబంధమును రచియించెనను జనశ్రుతికలదనియు తనిచరిత్రమునవ్రాసియుంటిని. అదియే రామగోపాలచరిత మెయుండును. ఇదియే రాఘవవాసుదేవీయమనియు దీనియందుండిపాచీనలక్షణగ్రంథములయందు దాహృతమై యున్నదనియు, గ్రంథముగూడ నేడు మరియొకకవికృతిగా లభ్యమగుచున్నదనియు శ్రీ వెంకటరావుగారు వ్రాసియున్నారు.

---

౧ A. R. 288, 291, 295 296 of 1934—35

వేములవాడ భీమకవిచరిత్రమున "ఈవిమర్శనమువలబట్టి భీమకవి కాలము క్రీ. శ. ౧౦౮౦-౧౧౫౦ నడుమ నున్నవాడని యంగీకరింప వచ్చునని నానిశ్చితాభిప్రాయము. ఇత రాధారములేవియైన లభించి మార్పుచెందిననేతప్ప భీమకవి కాలమిదియే యని యంగీకరింతము"గ అనివ్రాసియుంటిని. శ్రీవెంకటావధానులుగారి శ్రీమపరిశోధనముల వలన నీరాచిరాజు రచించిన సీసమాలిక లభించుటచే భీమకవి కాలము నిస్సంశయముగా నిర్ధారణమైనది. దానరాజు చరమవయస్సున వత్సవాయిని సంపాదించినాడనియు, భీమకవి కేబదేండ్లప్రయసునను దానరాజునకు ముప్పదేండ్లవయసునను రామగోపాలచరితము రచితమైయుండుననియు నూహించితిమేని యిదినరకు నిర్ణయమైనకాలము సరియైనదే యగును. అట్లుకాదేని భీమకవికాలము ఇరువది ముప్పది సంవత్సరములు ముందునకు పోవచ్చును.

"శ్రీకరంబైన వసిష్టగోత్రోద్భవుల్
సప్తారిషేయులు సార్వభౌము
లాధరాధీశ వంశావతారాది ప్ర
శస్తవృత్తాంతంబు విస్తరింతు
అలఘు విక్రముఁడు కోసలజనపూదిత్యుండు
దక్షిణవిజిగీష దాడివెడలి
నిగమాగమాంతపారగుఁడొజి భీష్మ్రుండు
శ్రీదేవవర్మ సైన్యాధిపతిగ
నఖలసీమల విజయస్తంభములు నాటి
దివికేగెను త్రిలింగదేశభూమి
వాహినీపతి దేవవర్మ ప్రభుండయ్యె
అడ్డూరి సీమలో నాజగొండ్రు
వల్లభునోడించి వైభవంబుల మించి
సార్వభౌమపదంబు జగతిగాంచె
అతనిసుతుండు బుద్ధావనీశుఁడు రాచ
తపసియై కాంచెను ధర్మనృపుని

గ. ఆంధ్రకవితరంగిణి సం. ౧ పు ట. ౨౬౫

తనయులాత్మనికి బుద్ధయ దేవనర్మలు
బుద్ధరాజందుఁ బ్రసిద్ధుఁడయ్యె
అతని తనూజుఁ డాతతబలోన్నతుడు మా
ధనవర్మనృపతి ముత్తాతఁబోలి
జనకు నాజ్ఞను సప్తశతి సాంగముగ రామ
దేశికుచే నుపదేశ మొంది
కనకదుర్గాకటాక్షప్రాప్తవిభవుఁడై
మళయసింగని బోర మ్రిందఁజేసి
చౌబలహస్తి మల్లబలాధిపునిరక్త
ధారచేఁ బరదేవతను భజించె
వసుదిగింద్రియశకవత్సరంబుల జయ
వాటికాదుర్గవైభవముఁ గాంచె
గగనవాణీవాక్యగౌరవఁబునఁ బూస
పాటిభూమిని పురీవరముగట్టి
వాసిగాంచుటఁ బూసపాటివారనునింటి
పేరుగాంచిరి రాచపెద్దలయిన
నమలరాజాదిగా ప్రముఖులు మావారు
తత్ గృహనామముల్ దాల్చుచుండి."

రాచిరాజురచించిన వసిష్టగోత్రీకుతిర్రియుల సీసమాలికను శ్రీ వెంకటాద్రిపంతులుగారు లోకమారు దయతో నాకొసంగినందునఁ జూచితిని. పైనిర్రాసినచరణములుగాక తక్కినచరణములలో నింటిపేరులుమాత్రమే కలవు. విశేషచారిత్రాంశములం దేమియుఁ గన్పడ లేదు. రాచిరాజు నవభారతగ్రంథకర్తకాక కృతిభర్తయైనను నీసీస మాలికనుబట్టి యాతఁడు కవియే యనిచెప్పవచ్చును.

105 గౌరరాజు

"గౌంరాజు చాటుధార"యని యీక్రిందిపద్యమును గాక నూరియప్పకవి. అప్పకవీయమునం దుదాహరించియున్నాఁడు.

ఉ. ప్రాకటదర్పతన్ సకలరాయనిలక్ష్మ్యకృపాలు నాజిలో
ధాఁకువిరోధిసైన్యము ముదం బొదవ న్వారియింపవచ్చుచో
సాకిస మెల్లఁ గ్రిమ్మికొను నంచితదివ్యవిమానసంచర
న్నాకవిలాసినీచరణహంసకభూరిరుణంరుణధ్వనుల్. శిఆ గ్రిర్గ

తిమ్మకవికూడ నీపద్యమును లక్ష్యముగా నుదాహరించినాఁడు.

ఈపద్య మొకగ్రింథములోనిదైనచోఁ గృతిపతివంశములోని యొకపురుషునివర్ణనమని భావింపవలసియుండును. అపక్షములోఁ గవి లక్ష్మ్యకృపాలునికాలములోనివాఁడని నిశ్చయముగాఁ జెప్పలేము. కాని యీపద్యము చాటుధారయని యప్పకవిచెప్పుచుండుటచే నీగౌరరాజు లక్ష్మ్యకృపాలుని కాలములోనివాఁడని నిశ్చయింపవచ్చును.

కడపమండలములోని రాజంపేట తాలూకాయందలి గుండ్లూరుగ్రిమమున లక్ష్మ్యకృపాలునినామ ముదాహృత మైనయొకశాసనము కలదు[1] ఇది లక్ష్మ్యరాయని కుమారుఁడైన రాయకృపాలకునిది. ఇందు శాసనకాలములేదు. కాని యప్పుడు రెండవదేవరాయలు ప్రభువుగా నున్నట్లు వ్రాయఁబడియున్నదఁట! ఆతనికాలము క్రీ.శ. గరతి-ర౭ కావున లక్ష్మ్యకృపాలుఁడును గౌరరాజును గరఀం ప్రాంతమునందున్న వారని చెప్పవచ్చును. తాతపేరు మనుమనికిఁ బెట్టెదరను నాచారమును బట్టి లక్ష్మ్యరాజుతండ్రియైన సకలరాయనిపేరే శాసనకర్త నామమని తలంచి, యీలక్ష్మ్యకృపాలుఁడే పైచాటుధారలోని లక్ష్మ్యభూపతి యని తలంచితిని. ఈలక్ష్మ్యకృపతి మనుమఁడుకూడ లక్ష్మ్యజనపతియై వరాహ మవంతుఁడయ్యెనేని కవికాలము క్రీ.శ గరర౦ ప్రాంతమగును కవియు లక్ష్మ్యక్షితిపతియుఁగడపమండల వాసులైయుందురు. పైశాసనములోని లక్ష్మ్యయదేవమహారాజునకు "అత్యంబరగండ" బిరుదమున్నది. పొత్త పినాఁటిలోని గుండ్లూరు పరిపాలకుఁడని చెప్పఁబడియుండెను. అగ్రిమమున వేర్వేరుకాలములలోనివి యేడుశాసనములున్నవి. గౌరరాజును గూర్చి యిఁకనేమియుఁ దెలియదు.

---

[1] A. R. 617 of 1907.

106 వెల్లంకి తాతంభట్టు

ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు ఆపస్తంబసూత్రుఁడు. శాలావత గోత్రుఁడు. అబ్బయకును ఎఱ్ఱమ్మకును బుత్రుఁడు. రామార్యునకుఁదమ్ముఁడు. ఈకవిశేఖరుఁడు కవిచింతామణియను లక్షణగ్రంథమును రచియించెను. అందుఁ గవి తననుగూర్చి యిట్లుచెప్పుకొనియున్నాఁడు.

సీ. శుచి యెఱ్ఱమాగర్భ శుక్తిముక్తామణి
యబ్బధీమణిసూనుఁడనఘబుద్ధి
పావనవశత శాలావతగోత్రుఁడ
హార్యధైర్యుండు రామార్యతమ్ముఁ
డష్టభాషాప్రక్రియాలబ్ధవర్ణుండు
సన్నుతసాహిత్య చక్రివర్తి
యవవద్య సర్వవిద్యాపారదృశ్వుండు
విద్వజ్జనవ్రాత విశ్రుతుండు
సకలహరిదంతరాళ విశ్రాంతవిశద
కార్తికచంద్రికాయతకీర్తి కాంతి
హరినిభుండాస్య వాణీవిహారవసతి
తామసోల్లంఘి వెల్లంకితాతసుకవి.

కవిచింతామణియందు వ్యాకరణవిషయములును ఛందస్సును గావ్యలక్షణములును గొంతవఱకుఁ జెప్పియున్నట్లు గన్పట్టుచున్నది. ఈ గ్రంథమునొక్క యసమగ్రమైన యముద్రితప్రతియొకటి మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము నందున్నది. ఈగ్రంథము పూర్వమొకప్పుడు ముద్రితమైనట్లు వినియున్నాఁడను. కాని నాకాప్రతిలభింప లేదు. వెల్లంకి తాతంభట్టుకృతమని సులక్షణసారమను పేరుగలయొక చిన్నగ్రంథముముద్రితమై ప్రచారములోనున్నది. కాని యది యీతని రచనముకాదు. పైనిజెప్పిన యముద్రితప్రతియందు భాషాలక్షణాధికారము, శబ్దనిర్ణయాధికారము, వళిప్రాసాధికారము, దోషాధికారము ననునాల్గధికారములున్నవి. గ్రంథముమొత్తమెన్ని యధికారములు కలది

మో తెలియలేదు. ఈగ్రంథమునకుఁ గావ్యానుశాసనమని నామాంతరమునకలదు. ఈకవి కృష్ణరాయలకుఁ బూర్వుఁడందురు పిల్లలమఱ్ఱి పినవీరనరచించిన జైమినిభారతమునుండి లక్ష్యములను గైకొనియుండుటచేఁ బదునైదవశతాబ్ది చివరభాగమునను పదునాఱవశతాబ్ది పూర్వభాగమున నీతఁడుండియుండునని తలంపవలసియున్నది. అధికారముల తుదలనున్నగద్యాలలోని బిరుదములు భిన్నరీతులుగానున్నవి. "అష్టభాషావిశారద వెల్లంకితాతంభట్ట" ఁ "శబ్దవర్ణనిర్ణయ "వెల్లంకితాతంభట్ట" ఁ సారసాహిత్యవెల్లంకితాతంభట్ట"ఁ "వినుతవిద్యావిశారద" ఁ ఈవిధముగా నధికారమందలి విషయమును సూచించునట్లు బిరుదములు వేసికొనియున్నాఁడు. ఈకవి మాహాత్మ్యమును వర్ణించుచు నొకకవిచెప్పిన రెండుపద్యములను జాటుపద్యమణిమంజరి నుండి గైకొని యీక్రింద వ్రాయుచున్నాఁడను.

సీ. ఏకవినిర్మించె నీశబ్దశాస్త్ర మ
ద్భుతమెల్ల సుకవిచింతామణీయన
ఏకవిచెప్పె ననేక పుణ్యానల్ప
బంధురసంక్షేపభాగవతము
ఏకవి పఠియించె నెల్లభాషలు నత
ప్రకటనిర్భరమతిపాండిమెరసి
వీకవితెచ్చె మహీశసంఘముచేత
వారణాశ్వాది సువస్తుచయము

గీ. అతఁడు వెల్లంకితాత మహాయశోగ్ర
గణ్యుఁడుత్తమ సుకవి ముఖ్యాధినాథుఁ
డంబరాశావకాశ విఖ్యాతచక్ర
వాళశైలాంతరావాప్త ఖేలయశుఁడు.

సీ. కర్ణాటకటక భూకాంత సభాంత ప్ర
గల్భ కవీశ్వర కమలహేళి
గజపతి సంపదఖర్వవిద్వాగర్వ
తార్కికకుమద సుధామయూఖ

అశ్వసాధన మహేంద్రాస్థాన శాబ్దిక
వర్యచూతదుర్దివన వసంత
మూళవేశ్వర సభామధ్యమస్థాయికా
లంకారికమయూరలలితమేఘు

యనుచు నిన్నవనీపతుల హారహంబు
సరసగంభీర వాక్ప్రౌఢి సన్నుతింతు
రబ్బుధీమణిసనయ శబ్దార్థనిలయ
తాస్థిరాత్మక వెల్లంకితాతసుకవి!

ఈపద్యములనుబట్టి యీకవి తర్క-వ్యాకరణాది శాస్త్రములయం దుగొప్పపాండిత్యము కలవాఁడనియు నశ్వపతి. గజపతి. నరపతులచేత బహూకరింపఁబడినవాఁడనియుఁ దెలియుచున్నది. ఇతఁడు సంక్షేప భాగవతమును రచించినట్లు పైపద్యములో నున్నది. ఏభాషయం దది రచితమయ్యెనో తెలియదు. ఆంధ్రమున నాగ్రంథమున్నట్లు వినలేదు. ఈతని కవిత్వశైలి తెలియుటకై యీందీకవుల చరిత్రమునం దుదాహరింపబఁడిన పద్యముల నీకింద నుదాహరించుచున్నాఁడను.

క. ఆదిపురాణాగమములు
వేదంబులు నోరఁ గాయవేమకు నుడువన్
వాదేలా కవివరులకు
మేదిని నెవ్వారుసాటి మించినగరిమన్.

శా. నిన్నొడింపఁగవచ్చు గోపతనయుల్ నిమ్యంబున న్వేదిపై
నున్నా రీకడిఁ గొమ్మ్రిజోగులు కరాళోన్మత్తులై వచ్చెదర్
వెన్నాఁవిూగడయన్ ఫలం బొసఁగెదన్ వేగంబె రా రమ్ము మా
యన్నా యంచును వేఁతపెట్టి వారి యోయమ్మా నగున్నాటికిన్.

ఈకవినివాస మేదియో తెలియదు. కృష్ణామండలమునందలి నందిగామతాలూకాయందు వెల్లంకియను గ్రామ మున్నది. ఈయూరునుబట్టి కవిగృహనామ మేర్పడియుండును. ఈగ్రంథము యథామూలకముగా ముద్రితము కావలసియున్నది. ఆంధ్రసాహిత్యపరిషత్తునం దొకప్రతియున్నది.

ఈతఁడు తనలక్షణగ్రంథమున దీర్ఘాక్షరములకుఁ దరునాతవచ్చు రకారము. రేఫయేగాని శకటరేఫ కాదని వ్రాసియుండెనఁట. దీర్ఘాక్షరములమీఁదఁగూడ శకటరేఫములున్నవని నిరూపించుచు నప్పకవియుఁ దిమ్మకవియు నీకిందిపద్యములను వ్రాసియున్నారు.

"వెల్లంకి తాతన బొల్లెను బండిఱా
నిడుదపైఁ గలుగదు నిక్క- మనుచు"

అప్పకవీయము.

"వెల్లంటకి తాతయార్యుఁడు
తెల్లముగా శకటరేఫ దీర్ఘంబులపైఁ
జెల్లదని పలికె నదియుం
గల్ల వితర్కింపఁ బ్రౌఢకవిసమ్మతులన్.

'సర్వలక్షణసారసంగ్రహము'

ఆంధ్రసాహిత్యపరిషత్తునం దున్నవ్రాతప్రతిని జూచితిని. అందీభావ మున్నపద్యము గానరాలేదు. ఆప్రతియందును నాల్గధికారములే యున్నవి. వృత్తాధికారము మొదలుగా మఱికొన్నియధికారములుండనలయువని తోఁచుచున్నది. రేఫశకటరేఫనిర్ణయాధికారము వేఱుగ నుండెనేమో! ఆప్రతియందున్న నాల్గధికారములలోను, కవిత్రయము, నాచనసోమన, శ్రీనాథుఁడు, అధర్వణాచార్యుఁడు, భాస్కరుఁడు, పినవీరన మొదలగు పదునాల్గవశతాబ్దివఱకుఁ గలకవులగ్రంథములనుండి గ్రహించినలక్ష్యములే కనఁబడుచున్నయవి. అప్పకవి మొదలగు వారాదిపురాణములోనిదని యుదాహరించిన "ఒకనాఁడిందుఫరుండు" అనుపద్యమునాచనసోమునిదనియే యిందుదాహరించినాఁడు. నారాయణశతకము, భోగినీదండకములనుండి లక్ష్యము లిందుదాహృతము లైనవి. కాని యాగ్రంథములకర్తలెవ్వరో చెప్పలేదు.

పరమయోగివిలాసములోని సూరపరాజు సీసచరణము అని యీక్రిందిచరణ ముదాహృతమైనది.

సీ, నిగమచోరకుని ఖండించినయులతయో
యబ్ధిలో గిరి మోచినట్టియలతో,

ఇది సిద్ధిరాజుతిమ్మరాజు పరమయోగి విలాసములోనిది. ఈతిమ్మరాజు తాతంభట్టుకంటె నర్వాచీనుడు. విలేఖకులెవ్వరో దీని నిందుఁ జేర్చి యుందురు. నూరపరాజెవ్వరో తెలియదు. సింగళినూరనార్యుఁ డైన చో నాతఁడును తాతంభట్టునకుఁ దగ్వాతివాఁడే.

నేను చూచినవ్రాతప్రతియందు మొదటిపద్య మిది:—

"శ్రీభూతేశసుతాగ్రజున్ గణపతిన్ శీతాంశుమౌళిన్ సము
స్తాభీష్టప్రదునిర్వికల్పుజగతాధారున్
.....ంఘ్రి పద్మద్వయున్
సాభిప్రాయము చేకుఱన్ గొలిచెదన్ సువ్యక్తపూజాప్రియున్.

ఈగ్రంథ మెవరి కంకితమైనదియుఁ దెలియదు. లోపలిపద్యము లలో "పంకజనాభా! కైటభమథనా! కృష్ణా! ఇత్యాదిసంబోధనము లున్నవి.

ఈకవిచింతామణికిఁ గావ్యానుశాసనమని నామాంతరము కలదు. ఈగ్రంథమునఁ బూర్వకవినుతిలేదు. కవులమాహాత్మ్యమును గూర్చి నాల్గయిదుపద్యములు కృత్యాదిని జెప్పియున్నాఁడు. ఈకావ్య సంపూర్ణప్రతిని సంపాదించి ప్రకటించు టత్యంతావశ్యకము.

కృష్ణామండలమున "తాతంభట్టు"అను నింటిపేరు కలవైదిక బ్రాహ్మణులున్నారు. ఈతాతంభట్టునుబట్టి యీయింటిపే రేర్పడిన దేమో యనియూహ యొడమినది. కాని యందు సత్యములేదు. తా తంభట్టువారు కౌశిక-గోత్రీయులు వెల్లంకి తాతంభట్టు శాలావత గోత్రుఁడు.

107 కాచిరాజు బసవన్న

ఇతఁడు కవిసర్పగారుడ మను లక్షణగ్రంథమును రచియించెను. శిథిలావస్థలో నున్న యసమగ్రప్రతియొకటి మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారముననున్నది.

లక్షణసారసంగ్రహమును రచించిన చిత్రకవి పెద్దనార్యుఁడీక్రింది పద్యములో నీతనిని స్మరించియున్నాఁడు.

ఉ. త్ర్యక్షవరప్రసాదకవితాఢ్యుని వేములవాడభీము, న
య్యక్షతభక్తివిస్ఫురదనంతు ననంతుఁ, గవిత్వలక్షణా
ధ్యక్షులఁ గాచిరాజుబసవార్యుని, భైరవు, నూత్నదండి, వా
గ్వీక్షణకర్ణనేత యగు వెల్లఁకితాత బుధేంద్రు నెన్నుచున్.

కాకునూరియప్పకవి తనయప్పకవీయమున నీబసవనార్యు నీక్రింది పద్యములోఁ దలపెట్టియున్నాఁడు.

మ. హరభక్తుం డగుభీమసత్కవి ననంతామాత్యునిం బెద్దస
ద్వరునిం దాతనఁ గాచిరాజు బసవన్న న్భైరవు శ్రీధరుం
బరమోత్సాహమునం దగం దలఁచి చెప్పంబూనితి న్వారిచే
త రచింపంబడినట్టి ఛందముల చందంబెల్ల నందంబుగాన్. ౪౫౫

‘కాచిరాజు’ యింటిపేరో తండ్రిపేరో తెలియదు. ఇతనికవిసర్పగారుడము ముద్రితము కాలేదు ఈతని కులగోత్రనివాసాదులేమియుఁ దెలియవు. చిత్రకవి పెద్దనయీతనిని నుతించుటచే నీబసవన క్రీ. శ. ౧౪౮౦-౧౫౩౦ నడుమనుండెనని నిశ్చయింపవచ్చును. ఇంకను గొంచెము వెనుకకుఁబోయినఁ బోవచ్చును. కాని ౧౫౩౦ దాఁటి యివ్వలకురాఁడు.

ఆంధ్రసాహిత్య పరిషత్పుస్తక భాండాగారముఁలోఁ గవిసర్పగారుడమున కొకవ్రాఁతప్రతియున్నది. కవి ఆత్రేయసగోత్రుఁడైన నందవరీక బ్రాహ్మణుఁడనియు గ్రంథము శ్రీగిరి మల్లిఖార్జున కంకితమనియుఁ దెలియుచున్నది. అందలి మొదటిపద్యములు రెండు నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

శా. శ్రీశైలేంద్రుని, శాంతు, డంతుర విభారింభోళి పాణింధమా
పాశాలిప్త మణీనిలింపమకుట పాసాదఖేలత్పదుం
బేశాకల్పుని మల్లికార్జునుని సంపీతి గృతింజేసి వి
ద్యా శక్తిం గవి సర్వగారుడము సందర్భింతుఁ బూర్వస్థితిన్

శా. శ్రీవాణీ గిరిజేశ దండిముఖరాజీవాక్షులం గొల్చి వా
గ్దేవిన్ జిత్తమునందు నిల్పికొని శక్తిన్ భక్తిఁ గీర్తించి నా
నా విద్వత్కవులన్ మదిందలచి నూత్నపోక్షిఁ గావ్యక్రియా
పావీణ్యంబున నుల్లసిల్లు కవితాపాజ్ఞుండనై యెప్పుడున్.

ఈకవి తనగ్రంథమును శ్రీగిరి మల్లికార్జునున కంకితముచేసినట్లు పైపద్యమువలనఁ దెలియుచున్నది. కానిలోపల "కప్పరసింహా" "కృష్ణా" "ఇనకులేశ" "నృసింహా" "బాలకృష్ణా" ఇత్యాదిసంబోధనములతో గూడిన పద్యములుండుటచే నిది కేవలము కవిసర్వగారుడము కాదనియు, విలేఖకు లితరచందోగ్రంథములనుండి కొన్నిపద్యముల నిందుఁ జేర్చిరనియు స్పష్టమగుచున్నది.

"కవులు నిడరెందు కవిసర్వగారుడాన
మెండుచందాస నుత్తమగండపద్య"

అనుమకుటముతోఁ గొన్నిపద్యములున్నవి. ఇవి యుత్తమగండచందము లోనివై యుండును. ఈకవికిఁ దరువాతివారగు పింగళిసూరన అయ్యల రాజు రామభద్రుఁడు మొదలగువారి గ్రంథములలోని పద్యములిందు లక్ష్యములుగాఁ జేరినవి. కవిసర్వగారుడములోనివని యితరలక్షణగ్రంథ ములలో నుదాహృతములైన పద్యములిందుఁ గానవచ్చుటలేదు. ఈగ్రం థపతులు సంపాదించి, బసవనగ్రంథమును వేరుపఱచి సంస్కరించి ముద్రింపనలసియున్నది.

ఇందు బీజఫలపకరణము, గణఋణపకరణము నక్షత్రరూప పకరణము, వర్ణఫలపకరణము, భాషాఫలపకరణము, విషమాక్షర పకరణము, శబ్దశుద్ధి పకరణము, యతి పకరణము, పాసపకరణ ము, వృత్తపకరణము, అను పకరణములున్నవి. గ్రంథమసమగ్రము

వళులు ముప్పదినాలుగని చెప్పియున్నాఁడు. గద్యమైనను లభింపమి కవి వృత్తాంతమించుకేనియుఁ దెలిసినదికాదు.

వెల్లంకి తాతంభట్టులోని పద్యము లీతని గ్రంథమున లక్ష్యములుగాఁ గన్పట్టుచున్నవి. కావునఁ దాతంభట్టుకంటె నీతఁడర్వాచీనుఁడు. ఇతఁడు దత్తమండలవాసుడనుట స్పష్టము.

---

108 యాదవామాత్య కవి

ఈతనిగృహ నామమేదియో తెలియదు. తనకును దనపూర్వుల కును నమాత్య, మంత్రి శబ్దములను జేర్చుటచే నీతడు నియోగిబ్రాహ్మణుఁడని తోఁచుచున్నది. వీరేశలింగము పంతులు గారీతని నాఁబంవేల నియోగిబ్రాహ్మణుఁడని వ్రాసియున్నారు. ఇతఁడు భారద్వాజగోత్రుఁడు, వేంకటరాజపౌత్రుఁడు, బాపనార్యపుత్రుఁడు.

ఇతఁడు చంద్రహాసవిలాసము, విక్రమార్కచరిత్రము, యాదవామాత్యఛందస్సు అని నామాంతరముగల లక్షణశిరోమణియను మూఁడు పుస్తకములను రచియించెను. ఈతనికి భద్రాచలమందుండు శ్రీరామచంద్రమూర్తి యిష్టదైవము. తనపుస్తకముల నాదేవునకే కృతియొసంగెను. ఇష్టదైవము తననుగూర్చి పలికినట్లు చంద్రహాస విలాసమున రచించిన యీక్రింది సీసపద్యమువలన నీతని వంశావళి కొంత తెలియుచున్నది.

సీ. ఇట్లనిపల్కె మహీసురాన్వయమున
వాసికెక్కిన భరద్వాజ మౌని
గోత్రిసంభవులందుఁ గొమరొప్పు భానప్ప
వంశంబునకుఁ జాలవన్నె తెచ్చి
నట్టి తిమ్మకవీంద్రు నన్వయంబునఁబుట్టి
మహిమించు నారపమంత్రి పుత్రుఁ
డగు వేంకటాద్రి కిల్లాలైన కొండాంబ
తనయుఁ డాబాపన్న తమ్ముఁడైన

ఘనులు కృష్ణయు వీరనల్ కనియెఁ జెన్న
మాంబయను సాధ్వియందు వినూనాదరమునఁ
దలఁపరామున్న నీపినతండ్రికొడుకు
మదనసౌందర్య ! యాదవామాత్యవర్య!

చంద్రికాసచివోత్తంస గర్భాదిని కేవలాంధ్రపద్యమును జెప్పక నన్నయాదులవలె సంస్కృతభాషలో నీక్రిందిపద్యమును రచించియున్నాఁడు.

చ. శ్రితజనరక్షణాయ సరసీరుహపత్రవిలోచనాయ వి
శ్రుత శుభకీర్తనాయ రవినూనుసఖాయ మహావనాయ సం
తతసుగుణాకరాయ వసుధాతనయాపరితోషణాయ సే
వితపవనాత్మజాయ రఘువీరవరాయ నమోనమోనమః

ఈక్రిందివద్యములలోఁ బూర్వకవులను స్తుతించుచుఁ దన వినయమును జక్కఁగా నూచించియున్నాఁడు.

సీ. వాల్మీకిముఖ్య గీర్వాణకవీంద్రుల
కును నన్నపార్యాది తెనుఁగుకవుల
కును శుభంబులొసంగు మని భద్రగిరి
రామభద్రునిఁ గడుఁబ్రస్తుతించి
కవివరుల్నామీఁద గలదయచేతను
గబ్బంబుఁజెప్పఁగాఁ గలనటంచు
భావించి నేనీప్రబంధంబు గల్పింపఁ
దలఁచినాఁడను సతతంబు నియతి

శారదాదేవిఁ బ్రార్థించి గారవమున
వరముఁ గైకొని మీరంప వచ్చివాణి
నాదుజిహ్వాంచలంబునఁ బొదుకొనిన
ధైర్యమునఁ బల్కెదను గవివర్యులార !

గీ. పెంపుమీఱ వేఱ్వేఁ బెద్దలుపూజింప
బొలుఁడట్లుచేయు భంగిగాను
మీరు కవితచెప్పినా రని నేనిట్టి
చర్యకొనరితిఁ గవివర్యులార !

క. కదళీపాకముగాఁ బొ
పొదవఁగ నే నీప్రబంధమొగి రచియింతున్
గొదవలు మిక్కిలి గల్గిన
సదయతఁ దగ దిద్దవలయు సత్కవివర్యుల్.

గీ. లేకయ్యుఁడిన, జదువేమి లేనివాని
కిట్టిసద్భుద్ధి జనియించు నెండుఁగలఁడు
నిచ్చనిచ్చలు మీరంపవచ్చి వాణి
పొసఁగ నన్నిట్లు పలికింపఁబూనెఁగాక.

గీ. వసున్నఁబోలిన కవి గల్గకున్నధాత్రి
బరకవీంద్రులక్ పేగెట్టువచ్చు మీకుఁ
బిన్నలుండుటచేఁ గాదె పెద్దలనుచుఁ
దెలియఁగలుగుట యార్యులు తెలిసికొనుట.

ఉ. నేరిచి యాడుపుత్రులును నేరకపల్కిన నందనుండునున్
గూరిమితల్లి కొక్కటియగుం దలపోయఁగ లివాగ్వధూటికిన్
మీరలు నేను నొక్కటియె మీరువచించిన కావ్యమండలిం
జేరి మదీయవాక్యములఁ జేరకపోవున యుంచునెంచుచున్

భదాద్రిరామచంద్రుఁ డీగ్రంథమును దనకుఁగృతియిమ్మనియడి గినట్లు కవి తనగ్రామమందలి త్రివిక్రమదేవునకు విన్నవించినట్లును ఆదేవుఁడా కథను దనకువిన్పింపుమని స్వప్నమునఁ గోరినట్లును ఈక్రింద పద్యములలోఁ గవిచెప్పియున్నాఁడు.

సీ. అని విన్నవించిన నాయుపేంద్రుఁడు నన్ను
గరుణతోఁ గనుఁగొని కదియఁబిలిచి
హస్తాంబుజంబు నాయూదలపై నుంచి
భదాద్రిరాఘు వార్పణముగాను
మును నీవుచెప్పిన జనపాలుచరితంబు
వినుపింపు మేను త్రివిక్రమాఖ్య
గలవాఁడ నాకథ తెలియఁగా విని నీకు
నాలోకమిచ్చెద నమ్మ్రమనుచు

నానతిచ్చి తిరోహితుఁడైన నేను
వేగమేల్కని యాశల విబుధవరుల
కెఱుఁగఁజెప్పిన వారు నీకిష్టభాగ్య
మబ్బె నంతటిధన్యుండ వనిన నలరి.

తే. అనుచుఁ గ్రమ్మఱ భద్రాద్రి కరుగుదెంచి
యచటగోదావరీ స్నానమాచరించి
జానకీయుక్తుఁడౌ రామభద్రుఁ గాంచి
వేడ్కనేఁ గన్నకలయెల్ల విన్నవించి.

తే. అవి దేహాత్మజాధీశు నను మతమున
నెలమి గవులార! యిక్షుపురీంద్రుఁడైన
యాత్రివిక్రమదేవు నాయాత్మ నిలిపి
కొనుచు వందన మొనరించి కోర్కెలలర.

ఈత్రివిక్రమదేవుఁ డున్నయూరు చెఱకూరో చెఱుకుమిల్లియో చెఱకువాడయో చెఱకు శబ్దాన్వితమగు మరియేదేని గ్రామమో అయియుండు ననుకొనుచున్నాఁడను. భద్రాద్రి శ్రీరామచంద్రునకుఁ గృతియిచ్చుటచే నీతఁడు గోదావరిమండలవాస్తవ్యుఁడైయుండునని యూహ కలుగుచున్నది కాని యామండలమున జెఱకూరు లేదు.

చంద్రహాసచరిత్రము జైమినిభారతమునందున్న చంద్రహాసచరిత్రమే కాని యన్యము కాదు.

విక్రమార్కచరిత్రము వచనకావ్యము. ఈశ్వరుఁడు పార్వతితో ననినట్లు చెప్పిన యీక్రిందిసీసపద్యమువలన నిందలి కథ తెలియఁగలదు.

సీ. వెలది నీవడిగిన విక్రమాదిత్యుని
జనకుఁడౌ చంద్రగుప్తుని చరిత్ర
మానుపూర్వికముగ నాభోజభూపాలు
కథ శాలివాహను విధము నాతఁ
డావిక్రమార్కు సజీవితుఁ గావింప
నతఁ డెక్కినట్టి సింహాసనంబు
నెక్క భోజుఁడు పూస నొక్కొక్కప్రతిమ యొ
క్కొక్క దినమున నొక్కొక్క కథయు

గాంగ నారాజు సాహసత్యాగములను
జతురమతులయి వినిపించి కుతుక మొరయ
దొల్లి నీశాపమున డల్లడిల్లుచున్న
బొమ్మలరు దెంచె నీసమ్ముఖమ్ముచేర.

ఈముప్పదిరెండుకథలకు కథాకంభమున నాకథాసంగ్రహమును దెలుపుచు నొకొక్కసీసపద్యమును రచించినాడు.

ఈతనిగ్రంథము లేవియును ముద్రింపబడినట్లు గానరాదు. లింగమకుంటతిమ్మకవి తనసులక్షణసారమున యాదవామాత్య ఛంద స్సునుండి—

సీ రగణము శంఖమునంగ నొప్పు మురాడవ
జామునం బరడపుంజాయ కుజుండు
గ్రహముగా వేల్పు హిరణ్యకేతుండు గాంగ
దారకృత్తికగాంగ దగరు రాశి
గా మేషయోనిగా గణ మాసురంబుగా
శృంగారరసముగా స్థిరఫలంబు
భయముగాం గౌశికభద్రిగోత్రమున నెట్టి
నిమేన నృపకులమున జనించె

బంధుజనగేయ సత్కవిభాగధేయ
రమ్యచారిత్ర వేంకటరాజపౌత్ర
వర్ణితోదార బాపన్నవరకుమార
యిదనసౌందర్య ! యాదవామాత్యపర్య !

అను మొకలగుపద్యముల నుదాహరించియుండుటచే నీతడుతిమ్మకవి కంటె బూర్వుడనుట నిశ్చయము. తిమ్మకవి కీ శ గణగణం సంవత్సరపర్యంతము డనియూతనిచారిత్రమునం దెలియునగును. కావున నీయాదవామాత్యకవి పదునైదవశతాబ్దియు దుత్తరార్ధమునకో పదు నాఱవశతాబ్దియందుం బ్రథమపాదమునకో నున్నాడనిచెప్పవచ్చును.

ఈతనికవిత్వము ముద్దులమూటగట్టుచు దేనెలొలుకుచున్నదని వీరేశలింగముపంతులుగా రభిప్రాయ మిచ్చియున్నారు. ఇతనిశైలి

తెలియుటకై చంద్రహాసచరిత్రమునుండి కొన్నిపద్యముల నుదాహరించుచున్నాఁడను.

ఉ. రాజసవృత్తిఁ గొందఱు ధరాస్థలిలో భసమావృతాత్ములై
రాజసవృత్తిచేతఁ గవిరాజులు తమ్ము నుతించివేడుచోఁ
దేజము దూలిపోవఁ గడుదీనత మోమొకకొంతవాడఁగా
రోజుచుఁ బొమ్మటంద్రు రొకరూకయు నియ్యఁగలేక యిందిరా !

ఉ. వీనిమొగంబు తెల్విజిగి వీనియురంబు వెడందపాఁకమున్
వీనిగభీరనాభియును వీనికపోలయుగంబు తేఁటయున్
వీనియొయారిమీసములు వీనిభుజంబులతీరుఁ గన్గొనన్
వీనికె యొప్పుఁగాక కలవే యిలలో మగవారికెన్నఁగన్.

ఉ. చండికయానెలంతుకను సాదర మొప్పుఁగఁ జూచి యట్టులౌ
నండజయాన పంచియమునందకు మంత్రికుమారియున్ మహీ
మండలనాథుకన్యకయు మద్వరసంభవుఁ డైనవాని నా
ఖండలతుల్యుఁ గోరిరి యఖండతరామితమోహమగ్నలై.

ఉ. రాజమరాళయాన ! మము రవ్వ యొనర్పక చిత్తగింపుమీ
రాజమరాళముంగొని విరాలి యడంచితి నంచు బొంకెడే
రాజమరాళ సైన మరురాయిడిమానుపునంట దబ్బరా
రాజమరాళ మల్లనృపరాజము తానుగ నేర్చు నేమొకా !

సీ. శిరమున జేదీప్యపరకిరీటంబు వీ
నుల నవరత్నకుండలము లొప్ప
వక్షస్థలంబున వనజాలయ వెలుంగ
హృదయకంజంబున మదనుఁ డలర
నక్షియుగ్మమున మిత్రీభ్జులు కొమరార
కరమున శంఖచక్రీములు దనర
నాభిపంకజమున నలువ చెన్నొ వహింప
కటితటిఁగాంచనపటము మెఱయ

గీ. పదసరోరుహామున గంగ పరిఢవిల్ల
ఘుడమితాలుపు తెల్లనిగొడుగునీడ
ఘనతమీఱంగ గరుడవాహనము నెక్కి
వచ్చి ప్రత్యక్ష మయ్యె భూవరునియెదుటఁ

ఉ. అత్తరి నొక్కబిత్తరి సుమాశుగదేవునికై రయంబునన్
మొత్తము మావిమ్రినిఫలముల్ దగఁ గోయఁగఁ జిల్క దానిత
ల్కొత్తెడుమోవి బింబ మనుకొంచును ముక్కునఁ జీరి కూయుచున్
దత్తరమందుచున్ జెలులదండకు వే చన వారు నవ్వఁగన్.

ఉ. అప్పుడు చందనాహాసవసుధాధిపుఁ గైకొని విస్మితాత్మయై
కప్పురగంధియౌ విషయ కంజశిరీముఖువారి కగ్గమై
ముప్పిరిగొన్న మోహమున మున్ని చలింపుచు నేస్తగత్తియన్
దప్పక చూచెఁ దత్తరము దైన్యముకన్నవయందె కన్పడన్.

చ. అని విషయావధూటి హృదయంబున ముప్పిరిగొన్న మోహమా
కనుఁగవయందుఁ గన్పడఁగఁ గాయజుఁ డేయుశిలీముఖంబులన్
తను వలయంగ డెందమునఁ దాలిమి మేలిమి మాలిపోవఁగా
వనజవతంసుజాలముల వాడినతీవియతోడ సాటిరై.

ఉ. అందొకజోటి పొన్నవిరు లందము నందగఁ గోయఁబోవ నిం
డిందిర నప్పు డాతెఱువ తిన్ననినుమ్మొగ మబ్జ మంచు నిం
పొందఁగ వాలి నుల్కిపడి పోవఁగఁదోలియుఁ బోవకున్న సై
నందెలు మోయఁగాఁ బరచె నత్తరి సంపఁగిమ్రోనిదండకున్.

సీ. వజ్రింపుగమ్మల వన్నియ నెఱినిగ్గు
గండభాగంబుఁ గంతులిడఁగ
ముత్తెపుముంగర మురువుకెమ్మోవిడా
లమిలోసఁ గురువిందకాంతి నెసఁగ
కుంకుమపూరంగు గుల్కిపయ్యెద కుచో
పరిహారదీప్తి నాపగిది నిగుడ
కంకణఝణఝణత్కారంబు మణినూపు
రముల నావముకుగర్వంబుఁ బెనుప

గీ. నిడుద పెన్నెఱిజడ పాపబుడుత యనుచు
బొడుప నొడిసెడినట్టువపులుగు లడుగు
జాడ రా వచ్చె గంధర్వసార్వభౌమ
కన్నె యీ పుష్పధన్వనిగన్నతల్లి.

ఈకవి తనగ్రంథమును గోదావరిమండల మందలి భద్రాద్రి రామున కంకితమిచ్చి యుండుటచే గోదావరిమండల వాస్తుడ్డాట్లు చెప్పఁదగియున్నను, నీమండలమున జెఱుకూరు లేకపోవుటవలనఁ గేవల మీమండల వాస్తుఁడని చెప్పనవసరము గాకున్నది. పైగీతపద్యములో "అనుచుఁ గ్రిమ్మటి భద్రాద్రికరుగుఁ జి" యనిచెప్పియుండుటచే నదివఱకు భద్రాద్రియాత్ర కావించినట్లర్థమగుచున్నది. గోదావరిమండల మున నున్నప్పు డీయాత్రచేసెనో త్రివిక్రమస్థానమునుండి వచ్చెనో యెఱుంగరాదు.

ఈసందర్భమున నల్లాడదొడ్డారెడ్డి కొంకుదురుశాసనము స్మరణకు వచ్చుచున్నది అందొక నారనమంత్రి యున్నాడు. ఆతనిగోత్రము ముదాహృతము కాలేదు. ఆతనితండ్రిపే కాబయామాత్యుడు జోబయ, నారనశబ్దములు కర్నూలు నెల్లూరు కడపమొదలగు నాంధ్ర దక్షిణమండలములలో బహుళముగా గాన్పించును. ఈనారనమంత్రి దొడ్డయరెడ్డితోడగూడ నాపాంతమునుండి రాజమహేంద్రివరమునకు వచ్చియుండును. ఆతనికి నాలుగున్నరఖారీలభూమి గోదావరిమండల మందలి పలివెల సమీపమునన్న గుంపినిగామములో దొడ్డారెడ్డి యిచ్చినట్లా శాసనములోగలదు. ఆనారనమంత్రియే యాదవామాత్యునిపూర్వుడనుట కూహాతప్ప వేఱాధారములులేవు. నారనమంత్రి యు నీతనిపుత్రిపౌత్రులును గొంతకాలమిచ్చటనుండి భద్రాద్రిరామ భక్తులై యాదవామాత్యుని కాలముననో యాతనితండ్రి కాలమునసో చెఱుకూరునకు వెళ్ళియుందురనియు బూర్వపరిచయముచే నీకవి భద్రాద్రిరామున కంకితముచేసియుండుననియు నూహ కలుగుచున్నది. బాపన్న, వీరన్నమొదలగు పేరులు గోదావరిమండలమునఁ దఱచుగాగన్పట్టుచుండుట యీయూహకు బలమొసంగుచున్నది. ఆశాసనకాలము క్రీ. శ. ౧౪౪౦ నారనమంత్రికి యాదవామాత్యుడు పౌత్రుడు. ఆనారనమంత్రియే యాతఁడనినచో యాదవామాత్యుడు క్రీ. శ. ౧౫౨౦ పాంతమున నుండును. ఇది పైనిజెప్పినకాలముతో సరిపోవుచున్నది. ఈవిషయమింకను బరిశోధనీయము.

యాదవామాత్యచందము నీతఁడురచించెనా? కృతినొందెనా? యని సంశయము కలుగుచున్నది. పైనివ్రాసిన సీసగీతియందలి తుది రెండుపాదములును యాదవామాత్య సంబోధకములుగ నున్నవి. అందుచేతనే కాఁబోలు శ్రీవీరేశలింగము పంతులుగారాంధ్ర కవులచారిత్రమున "ఇతఁడు కృతులందుట మొదలైనవానినిబట్టి చూడఁగా నితఁడున్నతపదమునం దుండినట్లు తోఁచుచున్నది" అనివ్రాసియున్నారు. ఇతఁడు కృతిపతి దననుసంబోధించి చెప్పినట్లు చంద్రహాస విలాసమున

౧ఇండియను ఎపిగ్రాఫికా సం. ౫ పుట ౬౯ ఆంధ్రకవితరంగిణి సం ౪ పుట ౨౦౪.

"మదనసౌందర్య! యాదవామాత్యవర్య" అనివ్రాసికొని యున్నాఁడు. ఛందమునఁగూడఁ దుదిచరణ మిట్లేయున్నది. చూడుఁడు.

"బంధుజనగేయ సత్కవిభాగధేయ
రమ్యచారిత్ర వేంకటరాజపుత్ర!
వర్ణితోదార భూపన్నవరకుమార
మదనసౌందర్య! యాదవామాత్యవర్య!"

దీనినిబట్టి యీకవి తనఛందోగ్రంథమును నాత్మసంబోధకముగా రచియించి యుండెనని తోఁచుచున్నది.

గుంటూరుమండలమున బొప్పట్లకు వాయువ్యదిశను బదిమైళ్ళ దూరములోఁ బెద్దచెఱుకూరను గ్రామమున్నది. అందుఁదిక్కనదేవుడున్నాఁడు. అనవేమభూపాలుఁడు క్రీ. శ. ౧౩౭౮ లో వ్రాయించిన శాసనమొకటి యీయూరఁగలదు. ఆగ్రామమే యాదవామాత్యకవి నివాసమని నిశ్చయముగాఁ జెప్పవచ్చును.

---

109 చంద్రమౌళి

రామాపెగ్గడ జగ్గన తనప్రబంధ రత్నాకరమునందుఁ జంద్రమౌళీ హరిశ్చంద్ర కథలోనిదని యీ క్రిందపద్యము నుదాహరించి యున్నాఁడు.

చ. అలసత టొంకు నాస్తిక తయాయతచింత యయుక్తికారితా
కలనము దీర్ఘసూత్రిము వికారముఁబొందమి పర్వ్యాయంబు పె
ల్లలుక నిరర్థకార్యరుచి యుర్థమతచ్యుతి మంత్రిహీని పా
జ్జలవెలి శాంతసామ్యకృతి శూన్యత నానివి రాజదోషముల్.

ఈకవికాలము సరిగాఁదెలియరాలేదు. శంకరకవికంటెఁ బూర్వుఁడు. క్రీ. శ. ౧౪౮౦-౧౫౩౦ నడుమ నున్నవాఁడని తలంపవచ్చును. ఇతనికులగోత్ర సూత్రనివాసాదులేమియుఁ దెలియరావు.

ఈకవినిగూర్చి శ్రీ నిడదవోలు వేంకటరావుపంతులు M. A. గారిట్లువ్రాసియున్నారు.[1]

"ఈత డు హరిశ్చంద్రకథను బద్యకావ్యముగ రచియించినట్లు ప్రబంధరత్నావళి వలన దెలియుచున్నది. ప్రాచీనకవులలో తురగా రామున, అయ్యంకి బాలసరస్వతి యనుజంటకవులు తమనాగరఖండ మున కవిస్తుతియుం దీతని స్తుతించియున్నారు.

"ననుపనుఁ దిక్కనుఖిఁ బ్రిబంధపరమేశు
సాధునాథర్వణాచార్యుఁ జంద్రిమాళి
భాస్కరు ననంతు శ్రీనాథభట్టు భీము
సోము నమరేంద్రుఁ దలఁతు నుత్సుకత నాత్మ"

పైజంటకవులు క్రీ. శ. ౧౫౮౦ సంవత్సరప్రాంతము వారగుట చే చంద్రిమాళికవి యంతకుఁబూర్వము వాఁడనిమాత్రమే యూహిం చుట కవకాశము కలుగుచున్నది. ఇందుల కుపబలముగా నొక్కవిష యము మాత్రమిటఁ దెలుపుట యావశ్యకము. శంకరకవిరచిత హరి శ్చంద్రోపాఖ్యానము ముద్రితమై ప్రసిద్ధమై ప్రచారములో నున్నది. ఇందుఁ బంచమాశ్వాసమున చంద్రమతీవిచారఘట్టమునఁగల యీక్రింది పద్యమంద లొసంగినదియే.

"అకటాచేరెఁడు నేలకుందగఁడె సప్తాంభోధివేష్టిభవ
త్సకల ద్వీపకలాపభూప మకుటాంచత్పద్మరాగోజ్జ్వల
ప్రకటానర్గళనిర్గళత్కిరణ శుంభత్ప్రాదుఁడైనట్టి రా
జకుమారుండని యేడ్చెకన్నుగవ నశ్రుల్ కాల్వలై పారగన్.

ఈపద్యము చంద్రిమాళికవి రచియించినట్లు సుప్రసిద్ధలాక్షణిక కవి గణపవరపు వేంకటకవి తనయాంధ్రికౌముది యందిట్లు చెప్పి యున్నాఁడు.

"సరసపుమాటలఁ జంద్రిమాళికవి రచనఘటించిన హరిశ్చంద్రికథను-దోరణిగ "నకటా! చేరెఁడునేలకు" ననెడిమత్తెభనాలవపదమున-రాజుకుమారుఁడ నాగిజిల్లెఁ జేతనమను పదమునకు మధ్యర్థమునను రహిగ-నాదేశంబు రాక యీరీతులఁ గృతులందుఁ జెల్లు నొక్కొడలఁ గనుక.

---

[1] భారతి సం ౧౩ భా ౧ పుటలు ౧౬౬-౧౬౮

శంకరకవికిఁ జంద్రమౌళికవి యని నామాంతరమున్నట్లు తెలియరాలేదు. లాక్షణికులు శంకరకవిగ్రంథము నాతనిపేరితో నుదాహరించిరి. ఒకవేళ పైపద్యము చంద్రమౌళిహరిశ్చంద్రకథనుండి శంకరకవి సంగ్రహించినాఁడేమో! ప్రస్తుతము ముద్రితమైయున్న శంకరకవికృతహరిశ్చంద్రోపాఖ్యానము సప్రమాణము గాదు. ఇతరకవుల గ్రంథములలోఁ బద్యములు కొన్ని యిందుఁ గలవు. నైఘంటికు లీగ్రంథములోనివని యుదాహరించినపద్యము లిందుఁ గానరావు. హరిశ్చంద్రోపాఖ్యానము పంచమాశ్వాసమున హరిశ్చంద్రచంద్రమతులు తమ మృతసుతునిం గూర్చి సంభాషించుఘట్టమునఁ గలయీక్రిందిపద్యము రామరాజభూషణకవికృతహరిశ్చంద్రనలోపాఖ్యానములోఁ బంచమాశ్వాసమున నాసందర్భముననే గానవచ్చుచున్నది:—

"కుదురుమెఱుంగునిబ్బరపుగుబ్బలపై నయనాంబుపూరముల్
చెదరఁగ నేల యేడ్చెదవు చెల్వ! దురంతవిషాదవేదనా
విదళితమానసంబునను వేమఱు, నాయువు శాశ్వతంబె సం
పదలుస్థిరంబులే విధివిపాకము దాఁటఁదరంబె యేరికిన్"

మఱియు

"ఓరోరి రాచవాఁడా
రారా నావెంటఁ దిరుగురా దాసుఁడవై
బారాదిమాడ లిచ్చెదఁ
గోరా నీయప్పుఁ దీర్చుకోరా! యనుడున్"

అను నీపద్యము నీ హరిశ్చంద్రోపాఖ్యానము నాలవయాశ్వాసమున నున్నట్లు "బారాది" యనుపదమున కుదాహరణముగ బ్రౌనుదొరవారు తమనిఘంటువున వ్రాసియున్నారు. (బ్రౌన్యనిఘంటువు (౧౮౫౨) పుట ౮౯౧ గ్రంథమున నీపద్యసంఖ్య ౨౩౩) శబ్దరత్నాకరమున పైపద్యము కొంచెము మార్పుతో "గోసఁగి" యనుపదమున కుదాహరణముగా నీయఁబడినది. సీతారామాచార్యులవారీపద్యములో దాసుఁడనుపదమునకు బదులు "గోసఁగి" యని పద్యము నుదాహరించిరి.

పైపద్యము వ్రాతప్రతులయందున్నదిగాని ముద్రితప్రతులయం దీక్రిందిపద్య మగుపడుచున్నది.

"ఓరి మోరంతపోర్దు నాయొద్దఁగదల
కుండి యుడిగంపుఁబనులు సేయుచుఁబ్రియంబు
చెలఁగ మెలఁగెదవేని యీచిఱుతబాపఁ
డడిగినంతధనంబు నేఁ దడయ కిత్తు.

ఈగ్రంథము ముద్రించుటకుఁ బూర్వమే బ్రాన్నుదొరవారు నిఘంటువునఁ జేర్చినపద్యము తరువాతివారేల తీసివైచిరో క్రొత్తపద్య మెట్లుచేర్చిరో తెలియకున్నది.

పైదానిఁబట్టి చ ద్రికామాళికవి తొలుత హరిశ్చంద్రచరిత్ర రచి యించియుండవచ్చుననియు నావెనుక శంకరకవి రచియించియుండ వచ్చ ననియు లేఖకులు నొకగ్రంథములోనిపద్యములు మఱియొక గ్రంథములో వ్రాసినారేమో యనియు సందియము కలుగుచున్నది. చంద్రికామాళియనుకవి యొకఁడు ప్రాచీనుఁడున్నట్లు నిశ్చయము.

శబ్దార్థ మొకటియే యైనను, శంకరచంద్రికామాళికవు లొకరుగారనుట నిశ్చయము. శంకరకవికంటెఁ జంద్రికామాళికవి పూర్వుఁడగుటయు నిశ్చయమే. కాని చంద్రికామాళికవి కాలమును సరిగా నిర్ణయించుట కాధారములు లభ్యము కాలేదు. పద్మనైదవశతాబ్దికుదిపాదమునను, బమునాజనశతాబ్దిపూర్వపాదమునను సీతఁడుండియుండు నని యూహించుచున్నాఁడను. ఇతనినివాసమునుగూర్చి యేమియుఁ దెలియదు.

లక్షణగ్రంథకర్తలు ఒకటిపద్యములనొకరిగ్రంథము లలోనుదాహరించుటయు విలేఖకులు లోపరిపద్యములను సందర్భమునుసారముగా మఱియొకరిగ్రంథములలోఁ జేర్చుటయుఁగలదు. "అకటా! చేరఁదీసేలకుఁ దగఁడె"అను పద్యవిషయమున నీరెండిటిలో నేది జరిగెనో నిర్ణయింపవలసియున్నది.

శంకర వీరభద్రకవులిరువురును గౌరనద్విపదకావ్యములనను సరించి తమపద్యకావ్యములను రచియించియుండిరి. చంద్రికామాళీకవి

గారన ననుసరించెనో లేకస్వతంత్రముగఁ దనరచననుసాగించెనో చెప్పుట కాతనిగ్రంథములభించినఁగాని నిశ్చయింపలేము.

ఈసంధర్భమునగారన తనద్విపదకావ్యమున:—

"సకలదీవుల నేలు జనపతిపుత్త్రిఁ
డకట చేరెఁడునేల కర్ణాండుగాఁడె?"

అని చెప్పియుండెను. ఈభావమునే శంకరకవి యీక్రింది పద్యమున వెల్లడించియున్నాఁడు

క. శ్రీలున్ దైవాజి జలధి
వేలావలయితధరిత్రి విమలయశుం డై
యేలునృపసూతి యకుఁగెడు
నేలకుఁ బాతుర్రింపు గాఁడె నీకిటుతగునే. ౫౫ ఆ ౮౮.

ఈపద్యమునకుఁ బీఠికలో "అనిమఁతియు" అని చిన్నవాక్యమున్నది. ఆకింద "అకటా! చేరెఁడు నేలకుం దగఁడె"అనుపద్యము ముద్రిత మైనది.

పైకందపద్యములోనిభావమును "అకటాచేరెఁడు" అనుపద్యములోనిభావమును ఒకటియే. ఈమత్తేభములో రాజునకు విశేషణముగా రెండుపాదములుగలయొకదీర్ఘసమాసము చేర్చఁబడినది. కందపద్యమున్నప్పు డీమత్తేభము పునరుక్తియగును. పునరుక్తిగా శంకరకవి యీపద్యమును వ్రాసియుండఁ డనియు నిదిచంద్రికాళికవిత్వమేయనియు నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. సంశయములేదు. ఈపద్యమును విలేఖకు లెవరో శంకరకవిగ్రంథమునఁ జేర్చియుందురు. పూర్వోత్తరసందర్భశుద్ధులుదురుటకై యీరెండుపద్యములకు నడుమ నున్న చిన్నవచనమును "అనిమఁతియు" అనిమార్చియున్నాఁడు. ఆతరువాతనున్న "కుదురుమెఱుంగు" అనుపద్యమునకు ముందొకచిన్నవాక్యమో పద్యమో యుండియుండవలయును. అదిలేదు. అదియుండినఁగాని యన్వయము కుదురదు. ఆవిలేఖరి యీయసందర్భమును గమనింపక యీవచనమును దనయిచ్చవచ్చినరీతిని మార్చినాఁడు. "అనిమఁతియు"నను

వచనమున్నచోట అనిపలికి మిక్కిలిదుఃఖించుచున్న చంద్రమతిం జూచి హరిశ్చంద్రుఁ డిట్లనియె" అనుమాటలుండియుండును.

ఈమాటల నచ్చటఁజేర్చి "అకటా! చేరెఁడునేలకుం దగఁడె" యనుపద్యమును దీసివేసినచో ననన్వయదోషమును బునరుక్తిదోషమును నగూడ లేకుండఁబోవును. గావున నట్లుచేయుటయే సమంజసము.

"అకటా! చేరెఁడునేలకుందగఁడె" యనుపద్యమువంటిపద్యమును వీరశరభకవికూడ వ్రాసియున్నాఁడు. అదియిది.

శా. సప్తద్వీపసముద్రముద్రిత మహాసర్వంసహాచక్ర సం
పాప్తశ్రీకమనీయలక్షణజగత్రాష్ట్రావీణ్యసత్యవ్రతో
ద్దీప్తప్రాభవుఁ డైనరాజసుతుఁ డర్థిన్ దైన్యభావోదయ
వ్యాప్తిన్ బెత్తెఁడు నేలకైనఁ దగఁడే యంచున్విలాపించుచున్.

ఇది పైపద్యమున కనుకరణీయమనుట నిశ్చయము. వీరశరభ కవి గౌరన ననుసరించి తనకావ్యమును వ్రాసినను, ఈపద్యమును జంద్రమతీ హరిశ్చంద్రోపాఖ్యానము ననుకరించి వ్రాసియుండును.

శంకరకవిగ్రంథములోని "కుదురుమెఱుఁగు" అనుపద్యము రామరాజభూషణవిరచితహరిశ్చంద్రనలోపాఖ్యానములోనిదని యనుచున్నారు. ఆవిషయమును జర్చించుట కిది యదను గాదు. శంకరకవి చారిత్రమున వ్రాసెదను.

110 దేవరాజభట్టు

ఈకవిరచించిన హరిశ్చంద్రచరిత్రలోనివని రెండుపద్యము లాంధ్రసాహిత్యపరిషత్తునందున్న యుదాహరణగ్రంథసంధాత యుదాహరించినాఁడు. ఈగ్రంథము కాఁగర్భమునఁబడిపోయినది. కవిని గూర్చినవిశేషము లేమియుఁ దెలియుట లేదు. ఆరెండుపద్యముల నీక్రింద నుదహరించుచున్నాఁడను.

ఉ. అంబుధులాలవాలము దిగంతము లాకులు కూర్మశేషవ
ర్ష్మంబులు కందమూలములు చక్రిపుఁగొండలు కోట నాఁగ హా

ర్షంబున విష్ణునిగ్రహాకుజంబునఁ జుట్టి పెనంగి మిన్ను పు
ష్పంబుగా నబ్జజాండ మనువండును బండు ధరిత్రి వల్లియై.

చ. సురనిచయంబుఁ దోర్చి నహుషుఁ డటు నేలకయున్న రాక్షసు
ల్వారుసల వచ్చి చూఱకొని వాసపు వెట్టికిఁ బట్టకున్న శ
ర్వారిఁ గనుమూయఁగన్నఁ దిగిదివం బనునాఱడి నల్పజీవమై
యరుగక భూమినున్న నమరావతి యీ డగు నయ్యయోధ్యకున్.

ఈకవి స్వతంత్రముగ నీగ్రంథమును రచించెనో లేక గౌరన కవి ద్విపదకావ్యము ననుసరించెనో తెలియదు. అయోధ్యాపురమును వర్ణించిన పైపద్యములలోని భావములు గౌరనకావ్యమున లేవు.

కవికాలము తెలియదు. క్రీ. శ. ౧౫౬౦ వ సంవత్సరమునకుఁ బూర్వమనిమాత్రము నిశ్చయముగాఁ జెప్పవచ్చును. భావిపరిశోధకుల కనుకూలముగా నుండునని హరిశ్చంద్రకథను రచించిన చంద్రమౌళి కవికిఁ దరువాత నీతనిని జేర్చితిని. పైరెండుపద్యములనుబట్టి యీతని కవిత్వము పౌఢమయి, మనోహరముగానుండునని చెప్పవచ్చును.

---

111 ప్రౌఢకవి మల్లన

ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; శ్రీవత్సగోత్రుఁడు; పోతయ మంత్రికిని అమ్మళాంబకును బుత్రుఁడు; శివదేవయోగి పుత్రుఁడైన శక్తినాథుని శిష్యుఁడు; ఈకవి రుక్మాంగదచరిత్ర మను నామాంతరము గల యేకాదశీ మాహాత్మ్య మను నైదాశ్వాసముల పద్యకావ్యమును రచియించి గోదావరిమండలమందలి దాక్షారామ భీమేశ్వరున కంకితము చేసెను.

ఇతఁడు తనతండ్రిని, గురువును, బూర్వకవులను స్తుతించిన పద్యముల నీక్రింద వరుసగా వ్రాయుచున్నాఁడను.

క. మనమున సేవింపుదు మ
జ్జనకుని శ్రీవత్సగోత్ర సాగరచంద్రున్

ఘనుఁ బోతయమంత్రీశ్వరు
ననయుంబును భక్తి వమ్మళాంబా ప్రియునిన్.

సీ. ఫాలపట్టికఁ బాశుపత మహామంత్ర భ
స్మత్రిపుండ్రిము కాంతిమహిమ మీఱఁ
గటిచండలమున నీరాకృధోవతి మీఁద
వెలిపట్టుపచ్చడం బలపు మిగులఁ
గంఠ, పీఠిక ముక్తికములలో రుద్రాక్ష
మాలికావిన్యాస్త్రి శీలఁ దనర
దర్భాంకురాలంకృతం బైన పాణిప
ద్మమునందు వక్షసూత్రిము దలిర్పఁ

గీ. బ్రిణప పంచాక్షరీ మంత్రివ్రిఱుతి నిగుడ
నాదిశంభు స్వరూపమై యధికమహిమ
సన్నుతికి నెక్కు శివదేవయోగి పుత్రి
శక్తినాథుని మద్గురుస్వామిఁ దలఁతు.

ఉ. నన్నయభట్టుఁ దిక్కకవి నాచనసోమని భీమనార్యుఁ బే
రెన్నికఁ జిమ్మపూడియమరేశ్వరు భాస్కరు శంభుదాసునిన్
సన్నుతిఁ జేసి వాక్యసరసత్వము వీనులకింపు మీఱఁ న
త్యున్నతిగా నొనర్తుఁ గవియోధులు మేలనఁ గావ్యమిమ్ములన్.

కావ్యమెట్లుండవలయునో తెలుపుచుఁ గవివ్రిసిన యైదాఱుపద్యము
లలో రెండుపద్యముల నిందుఁ బొందుపఱుచుచున్నాఁడను.

శా. సౌరభ్యంబును బంధచాతురి తగన్ శయ్యాచమత్కార శృం
గారంబున్ వివిధార్థముల్ సరససాంగత్యంబు నానాకళా
పారీణత్వము మంజువాగ్విభవమున్ సాంచాలరీతిం దగన్
వారస్త్రీయును బోలె నొప్పవలదా వర్ణింపఁ గావ్యం బిలన్. 12

క. జాజులపొట్లము విప్పిన
యోజఁ గవిత్వంబు వెలయ కుండిన సభలన్
బూజింతురె యాకృతి బుధ
రాజులు రాజులును సుకవిరాజులు గరిమన్, 13

ద్రాక్షారామభీమేశ్వరుఁ డీకవికి స్వప్నమునఁ గన్పడి యీగ్రం థమును దన కంకితము చేయుమని యాజ్ఞాపించినట్లు చెప్పుచు దక్షవా టిని, భీమేశ్వరుని, నైదుసీసపద్యములలో వర్ణించియున్నాఁడు. గ్రంథ విస్తరభీతిచే నాని నిందుదాహరింపలేదు. ద్రాక్షారామమును వర్ణించి భీమేశ్వరున కంకిత మొనర్చుటచే నీకవి గోదావరిమండలములోనివాఁ డని యూహింపనవకాశమున్నది. కాని యదియే సత్యమని నిర్ణయింప లేము. నైజామురాష్ట్రవాసుఁడేమో యనుననుమానముకూడఁగలదు.

ఈకవి భాగవతమును రచించిన బమ్మెరపోతనామాత్యుని పుత్రుఁ డని కొంద అనుచున్నారుకాని యందు సత్యము లేదు. పోత నకు మల్లన యనుపుత్రుఁ డుండుట నిజమేకాని యీతఁ డీతఁడుకాఁడు. పోతనామాత్యుఁడు కౌండిన్యసగోత్రుఁడు. ఈమల్లనకవి శ్రీవత్స గోత్రుఁడు ఈకవి తండ్రిని నుతించినపద్యములో భాగవతముపే రెత్త లేదు. నిజముగా నీతఁడు బమ్మెరపోతనామాత్యునితనయుఁడే యైనపక్ష మున భాగవతము మాట తలపెట్టకుండ నుండఁజాలఁడు.

ఈకవి సోమునివఱకుఁ గలకవులనుమాత్రమేనుతించియున్నాఁడు. కృగృహ నామ మెచ్చటను దెలుపలేదు. గద్యలో "ఇదిశ్రీమత్పార్వ తీశ్వర వరప్రసాదలబ్ధకవితాపవిత్ర పోతయామాత్యపుత్ర సకలజనా నందచర్య పౌఢకవిమల్లనార్య పరిణీతంబైన" అనియున్నది. 'పౌఢ కవి' అనునది గృహనామ మేమో!

ఈమల్లనకవి శ్రీవత్సగోత్రజుఁ డని తెలిసినపిదప గూడ బ్రహ్మ శ్రీ వీరేశలింగముపంతులుగారు కవులచరిత్ర ద్వితీయముద్రణమునందు బమ్మెరపోతనామాత్యునిచారిత్రములో "పోతరాజునకు మల్లనయను కుమారుఁడు కలఁడు. ఈమల్లనయే పౌఢకవిమల్లన యనుటనుగూర్చి యింకను విచారింపవలసియున్నది" అని వ్రాయుట కేమి కారణమో తెలియకున్నది,

ఈకవికాలమును దెలుపువిషయము లేమియు గ్రంథమున గన్ప ట్టలేదు. కవులచరిత్రమునఁ దీతనిని బమ్మెరపోతనవశతాబ్దివాఁ డనియూ హించియున్నారు.

రుక్మాంగదుఁడనురాజు, మహర్షులవలన నేకాదశీవ్రితమాహా
త్మ్యమును విని యావ్రితమును దానాచరించుటయేకాక తనప్రజ లం
దఱు నాచరించువ ట్లొనర్చుటయు, నావ్రితభంగ మొనర్ప దేవతలు
ప్రయత్నించుటయుఁ దనకుమారుని వధించుటకైన నంగీకరించి వ్రిత
మును విడువకుండుటయుఁ దుదకు భగవంతుఁడు ప్రత్యక్షమై మోక్ష
మొసంగుటయు, నొకటి రెం డుపకథలును నిందువర్ణితములైనవి. ఏకా
దశీవ్రితమాహాత్మ్యమున నరకమున నొక్కఁడును బోవకపోవుట చే
నరకలోకమంతయుఁ బాడువడిపోయెనని దుఃఖించుచు యమధర్మరాజు
బ్రహ్మతోఁబోయి విన్నవించుకొనుసందర్భమున నేపాప మొనర్చిన
వాని కెట్టినరకము వచ్చునో తెలుపుటతోఁ బ్రథమాశ్వాసమును నెట్టి
పుణ్యము చేసినవారు నరకమువంకకుఁ బోవకుందురో తెలుపుటతో
ద్వితీయాశ్వాసమును బూర్తి యైనవి. రుక్మాంగదునివ్రితభంగ మొన
ర్చుటకై బ్రహ్మ కష్టపడి ప్రయత్నించి యొక కామినిని సృష్టించెను.
రుక్మాంగదుఁ డామెవలలోఁ జిక్కుకొనియెను కాని యామెయెన్నివిధ
ములఁబ్రయత్నించినను నేకాదశీవ్రితము మానలేదు. ధర్మాధర్మము
లను బుణ్యపాపములను దెలుపుటయే యీగ్రంథోద్దేశము.

ఈకవికవిత్వము సలక్షణమై పోతనమై మనోహరముగానున్నది.
శైలి తెలియుటకై కొన్నిపద్యముల నిటనుదాహరించెదను.

ఉ. పట్టణవీథులందు నసిపత్రివనంబులయందు డాకినీ
హట్టములందు రాజభవనాగ్రిములన్ జెఱసాలలందు నే
పట్టున నిండియుండుదురు పాయఁగఁ దోర్యఁగరాక మూఁకలై
యెట్టిది నట్లు నేఁ డొదవఁ డొక్కరుఁడుఁ బురిపాడు దేరెడిన్. ౧ఆ

క. నిరతాన్నదాన మొసఁగెడు
నరునింట జనించు పరిజనములు కూడన్
నరకముల తెఱువు చూడక
హరిలోకమునందు నుండు రధికవిభూతిన్ ౨ఆ

ఉ. ఎక్కడ జన్మభూమి తరశేక్షణ నీతలిదండ్రి లెవ్వరే
దిక్కునసుండుదీవు నినుఁ బోరి కనుంగొనినంతమాత్రనే
యక్కటికింత లేక యలరమ్ముల పాలుగఁ జేసె మన్మథుం
డొక్కక్షణంబు నిల్వ నిఁక నోపను నీదయ గల్గకుండినన్. 3ఆ

చ. పెనిమిటిలేనిభామినులఁ బ్రీతిఁ గనుంగొన దోష మర్థితో
ననయము దీర్ఘసేవలు మహావ్రితముల్ నుపవాసముల్ బ్రియం
బున నొనరించియున్ విధవ వోలదు నాథుఁడు గల్గియున్న యం
గనయరకాలిధూళి నధికంబగు పావనపుణ్యసంపదల్. ౨౬

సీ. చిరభక్తిఁ దీర్థముల్ సేవించు పుణ్యముల్
సత్యవాక్యమునకు సవతు రావు
ఘనతులాపురుషంబు గావించుపుణ్యంబు
సత్యవాక్యమునకు సవతు రాదు
కలకాలమును దపంబులు సేయుపుణ్యంబు
సత్యవాక్యమునకు సవతు రాదు
శ్రుతిశతక్రితువు లర్థి నొనర్చు పుణ్యముల్
సత్యవాక్యమునకు సవతు రావు

గీ. దేవతాపూజలును భూమిదేవపాద
పూజలును సేయునతిశయపుణ్యఫలము
సత్యవాక్యమునకు నెన్న సవతు రాదు
మనుజుఁడనువాఁడు సత్యము మరువరాదు. ౨౭

ఈమల్లనకవి విషమూఁకరవ్రియోగముచే బ్రిహ్మదండిచెట్టున ముండు రాలునట్లు చెప్పినపద్య మని అప్పకవీయమునం దీక్రిందిపద్య ముదాహృత మైనది.

క. గుడియన్ననృపతిఁ బొడఁగన
నడువంగాఁ గొండపల్లినగరిబడమటఁ
గుడియెడమ నుడమ గాడిన
చెడుముండులు బ్రిహ్మదండిచెట్టున డుల్లున్.

కొండపల్లిని బాలించినయీగుడియన్ననృపతి యెవ్వరో తెలిసినచో నీకవికాలము నిశ్చయింపనగును. కాని యీ రాజెవ్వరో తెలిసి నదికాదు.

భాగవతములోనిపద్యములఁ బోలినపద్యము లీగ్రంథమునఁ బెకుఁలున్నవి. ఎవరి నెన రనుకరించిరో నిర్ణయింపఁజాలము.

గురువును వర్ణించినపద్యములో నుదాహృతుఁ డైనశివదేవ యోగికాకతీయగణపతిదేవునొద్దమంత్రిగా నుండినశివదేవయ్యకాఁడు. కాలవ్యత్యాస మున్నది.

112 సారంగు తమ్మయ్య

ఇతఁడు వైజయంతీ విలాసమను నాల్గాశ్వాసముల పద్యకావ్య మునురచించి శ్రీరామచంద్రమూర్తి కంకితముచేసెను.

ఇతఁడాపస్తంబ సూత్రుఁడు; భరద్వాజ గోత్రుఁడు; నృసింహ మంత్రికి నక్కమాంబకుఁ దనయుఁడు; తమ్మమంత్రికిని దిమ్మాయికిని బౌత్రుఁడు; అనంతన, వెంకటాద్రియను వారలీతని సహోదరులు. ఇతఁడు తనతల్లిదండ్రులను సహోదరులను మూఁడుపద్యములలో వేఱు వేఱుగా వర్ణించియున్నాఁడు తనవంశమునకు మూలపురుషుఁడైన సారంగధరునిబట్టి "సారంగువారను" గృహనామమేర్పడినట్లు కవియీ క్రింది రెండుపద్యములలో వర్ణించియున్నాఁడు.

క. శ్రీరంగ హిమవదంతర
భూరంగతీక్ర్తి యగుచుఁ బొగడతకెక్కెన్
సారంగధరుఁడు నిర్జిత
సారంగధరుండు కీర్తిసర్వజ్ఞుఁడిలన్.

ఖ. సారంగధరుఁడు వెలయఁగ
సారంగునివారటంచు సచివాగ్రణులై
పేరుం బెంపును గాంచి రు
దారత నయ్యభవులనఁగఁ దద్వంశభవుల్.

ఈసారంగునకు మనకవి మనుమని మనుమఁడు తమ్మయ సోదరుఁడైన వెంకటాద్రిని "గణకవిభు సన్నుతు"ఁడనియు నీతని తాతతండ్రిని "భూసమగ్రిడ్డణ కావతంసనిరతాభ్యర్థిత నానాకళాధీ సంధానసురేం ద్రిమంత్రి"యనియు నుతించియుండుటచే నీవంశమువారు గణితవిద్యా విశారదులని తెలియుచున్నది. కవితమ్మయ, గోలకొండకు గరణికము చేయుచున్నట్లీ క్రిందిపద్యములోఁ జెప్పుకొనియున్నాఁడు.

చ ఇనసమతేజులౌ నృపులనెల్ల మహామ్మదుశాహి యేలు నీ
యెనుబదినాల్గు దుర్గముల నేలినయేలిక గోలకొండఁద

ద్ఘనగరీస్థలిన్ గరణికం బొనరించెడుఁ దమ్మమంత్రి యూ
జనవతి రమ్మ పొమ్మనఁ బ్రిజల్ జయవెట్ట గృహస్థలొనన్.

ఈకవి.తనకు గంధాళప్ప యాచార్యులు గురువని యీకింది పద్యములోఁ జెప్పియున్నాఁడు.

క. వందారు దాసజనతా
మందారు న్వేదశాస్త్రమహిత పవిత్రా
బృందారకగురు మద్గురుఁ
గంధాళప్పల గురు న్నగద్ధితుఁ గొల్తున్.

శ్రీవీరేశలింగము పంతులుగారు పైపద్యములోని మహమ్మదుశాహియనఁగా మహమ్మదుకులీకుతుబ్షాగా భావించి, యాతఁడు క్రీ.శ. ౧౫౮౫-౧౬౧౨ నడుమ రాజ్యముచేసిన వాఁడు కావున గవియు నాకాలము వాఁడే యని నిర్ణయించియుండిరి. కాని యీనిర్ణయమునఁ గొంతపొర పాటుకలదని తోఁచుచున్నది. కావున విమర్శించిచూతము.

చిత్రభారతకృతిపతియగు యెనుములపల్లి పెద్దయామాత్యుని తండ్రియుఁ బెదతండ్రియునగు మాదయనారయలకుఁ గంధాళఅప్పలాచార్యులు గురువైయుండినట్లా గ్రంథకృత్యాదియందుఁ గలదు. (చరిగొండధర్మనకవి చరిత్రమును జూడుఁడు) ధర్మనకని చిత్రభారతమును క్రీ. శ. ౧౫౧౦ ప్రాంతమున రచియించియుండెనని సహేతుకముగ నాతనిచారిత్రమున వ్రాసియుంటిని. అప్పలాచార్యులు క్రీ.శ. ౧౫౮౦-౧౬౫౦ ప్రాంతమువాఁడని యందుఁదెలిపితిని. సారంగు తమ్మయ్య యతనికడ శిష్యుఁడుగా నుండినచో మహమ్మదుశాహి కాలమునాఁటికి తొంబదేండ్లు వయసుగలవాఁడగును. ఆకాలమున నీకావ్యమును రచించినాఁడనుటకంటె నామహమ్మదుశాహి శ్రీపంతులుగారూహించిన మహమ్మదు కులీకుతుబ్షాకాఁడనియు బహుమనీమహమ్మదుషాహా అను మరియొకప్రభువని తెలంపవలయుననియు నా యభిప్రాయము. ఈమహమ్మదుషాహాను రెండవ మహమ్మదుషాహాయందురు. ఇతఁడు క్రీ. శ. ౧౫౮౧ లో సింహాసనమెక్కి ౧౬౧౮ లోఁ జనిపోయెను. ఇతనినే కృష్ణరాయలు ౧౬౧౭ లో జెఱనుండి విడిపించెను. ఈతని

కాలమునసే, ఇతనియొద్ద సేవకుఁడుగానున్న కులీకుతుబ్షాయను నతఁడు తన ప్రభువును ధిక్కరించి స్వతంత్రుఁడయ్యెను. ఇతఁడు స్వతంత్రుఁడు కాకపూర్వమో స్వతంత్రుఁడైనను నీబహుమనీ మహమ్మదుషాహా యధికారము పూర్తిగానశింపకపూర్వమో తమ్మయుకవి గోలకొండకు కరణముగా నుండి యీగ్రంథమును రచియించియుండును. పైపద్య ములోఁజెప్పిన యెనుబదినాలుగుదుర్గముల పరిపాలనాధికారము బహు మనీ మహమ్మదుషాహా కన్వయించునుగాని కులీకుతుబ్షామనుమఁడైన మహమ్మదు కులీకుతుబ్షా కన్వయింపదు. బహుమనీమహమ్మదుషాహా బహుమనీరాజులలోఁ గడపటివాఁడు బహుమనీరాజుల పరిపాలనము క్రింద విశేషదేశముండెడిది. అందులోఁ గడపటివాఁడైన యీరెండవ మహమ్మదుషాహా కాలములో నారాజ్య మైదుభాగములుగాఁ జీలి పోయినది అందొకభాగమునకు మాత్రమే కులీకుతుబ్షా స్వతంత్రుఁ డయ్యెను. అందుచే నాపద్యమందలి వర్ణనము కులీకుతుబ్షామనుమఁడైన మహమ్మదు కులీకుతుబ్షా కన్వయింపదు.

పైనిఁజెప్పిన కందాళయప్ప లాచార్యునకుఁ బౌత్రుఁడైన యప్ప పండితుఁడు మరియొకఁడున్నాఁడు. ఆతఁడు విరూరి వేదాద్రికిగురువు. మనతమ్మయకవి యాతనిశిష్యుఁడనుట కవకాశమున్నది. ఇంచుమించుగ మహమ్మదు కులీకుతుబ్షాకాలముకూడ నందులకు సరిపోవును. అందు చే శ్రీవీరేశలింగముపంతులు గారూహించినకాలమేల సత్యముకాకూ డదని యెవరైనఁ బ్రశ్నింపవచ్చును. మహమ్మదు కులీకుతుబ్షాహా కెనుబదినాలుగు దుర్గములపైఁ బరిపాలనములేదని పైనివ్రాసియున్నాఁ డను "మహమ్మదుశాహి" యనఁగా బహుమనీ మహమ్మదుషాహా యనియే న్యాయదేశము.

అప్పలాచార్యుని వర్ణించినపద్యమును పైనివ్రాసియుంటిని. చరి గొండ ధర్మనామాత్యుఁడు చిత్రభారతమున నప్పండితుని వర్ణించిన పద్యము నీక్రింద నిచ్చుచున్నాఁడను,

శా. వందారు వ్రజదోషమేఘపవనున్ వారాశిగంభీరు నా
నందాత్మున్ హరిపాదభక్తు నిఖలామ్నాయజ్ఞు విశ్వంభరా

మందారక్షితిజాతమున్ నిగమసన్మార్గ ప్రతిష్టాపరున్
గందాళప్పగురున్ వివేకనిధి లోకఖ్యాతు పర్ణించుచున్.

ఈపద్యములు రెండు నొక్కపోలికగా నున్నవి. 'వందారు' శబ్దమీతనికి బిరుదమువలెఁ గాన్పించుచున్నది. ఈరెండుకారణములను. బట్టి తమ్మయకవి మొదటి యప్పపండితుని శిష్యుఁడై క్రీ. శ. ౧౫౦౦ ప్రాంతమున నున్న వాఁడనియే నాయభిప్రాయము

పాహా యనఁగా గృష్ణరాయలకాలములోని బహుమనీ రెండవ మహమ్మదుపాహాయని నిర్ణయించుటయే సమంజసము. దీనినిబట్టి వైజయంతీ విలాసజననము క్రీ. శ. ౧౫౧౦ ప్రాంతమని స్పష్టముగు చున్నదిఁ అట్లుకాదమటకు బలవత్తరములైన యుపపత్తులు లేవు.

ఈకవి సన్నిద్ధరాళ్వారులని ప్రసిద్ధిగాంచిన వైష్ణవభక్తులలో నొకఁడగుతొండరడిప్పడియాళ్వారు చారిత్రమును వైజయంతీవిలాస మనుపేర (విప్రనారాయణచరిత్రమని నామాంతరము) మూఁడాశ్వా సములగ్రంథముగా రచియించియున్నాఁడు. తొండరడిప్పొడియనభక్త పాదరేణువనియర్థము. ఇతఁడు సర్వదా శ్రీరంగేశ్వరుని సేవించుచుఁ బుష్పోద్యానమునుండి పువ్వులను దెచ్చి మాలలుగా గూర్చి స్వామి కర్పించుచుఁ దన్మయుఁడై దేవునిఁ గొల్చుచుండెను. ఒకనాఁ డాయు ద్యానమునకు మధురవాణి దేవదేవి యనునిరుపుర వేశ్య లప్పచెల్లెం డ్రిరుదెంచి యాతనికి నమస్కరింప నాబ్రహ్మచారి వారివందనముల నందుకొనక మారుమొగమువెట్టుకొని వెడలిపోయెను. అందుపై గోపమువచ్చి దేవదేవి యప్పతో

"ఉ. మొక్కిన నెవ్వరేమనఁడు మోమటువెట్టుక చేకఁబోయె నీ
దిక్కును జూడఁ డాయె నొకదీవనమాటయు నాడఁ డాయె వీఁ
డెక్కడివైష్ణవుండు. మన మేటికి మొక్కితిమమ్మ యక్కరో
నెక్కొని వెట్టిబుద్ధిమెయి నిద్దురవోయినవానికాళ్ళకున్."

అని యనఁగా సాధుశీల యగునామధురవాణి:—

"ఉ. చూచిననేమి నీవలను చూడకయుండిననేమి పూజ్యులన్
జూచిన భక్తి మొక్కుటయె శోభన మీతఁడు బ్రాహ్మణుండు ధా

తీర్థచరులందు బ్రాహ్మణుండు దేవుండు దేవుండు నీవు మ్రొక్కినన్
జూచునో పలుక్కనో యటుల సు మ్మితఁడున్ సరసీరుహాననా!"

యని ప్రత్యుత్తరమిచ్చెను. అందుపై దేవదేవి

చ. ప్రకటజితేంద్రియుల్ ధరఁ బరాశరకౌశికులంతవారు స్త్రీ
లకు వశులంతకంటె మిగులం దృఢమై మగకచ్చ బిగ్గఁ గ
ట్టుకొనఁగ నీతఁ డెంత శుకుఁడో హనుమంతుఁడో భీష్ముఁడో వినా
యకుఁడో తలంచుకో సరసిజాయతలోచన! నెమ్మనమ్మునన్.

క. ఈనిష్ఠ లింతి తారస
మైనం దాఁకానె నూ సదాచారి యటం
చే నచ్చినదాఁకా నను
మానిజనవిడంబనములు మన మెఱుఁగనివే.

క. ఇటువంటయ్యలు కారా
చిటుకుమనకయుండ సంజచీఁకటివేళన్
ఘటచేటీవిటులై
కటకంబునఁ దిరుగువారు కంజదళాక్షీ!

యనిపల్కుచు నాతనిని బరివాసించెను. దానిపై నాయప్పచెల్లెండ్రికు వాగ్వాదము పెరిగి తుద కాబ్రహ్మచారిని దేవదేవి విటునిగాఁ జేసి తెచ్చినచో మధురవాణి వేశ్యావృత్తిని వదలివేయునట్లును నటులఁజేయలేకున్నచో దేవదేవి యావృత్తిని మానుకొనునట్లును వారిరువురును బన్నిదము వైచికొనిరి. దేవదేవి యోగినీవేషముం దాల్చి యావైష్ణవ బ్రహ్మచారింజేరి తాను వేశ్యనని చెప్పి,

"ఉ. ఒకఁడనిఁ బిల్వనంపి మఱియొక్కనిచేతఁ బసిండివట్టి వే
ఱొకనియింటి కేగుచు మఱొకని నాసడుచక్కి నొక్కచోఁ
బొక్కలి దాల్చి కూడు భ్రమఁ బొందిన విటుల్ దెలియంగలేరు గా
కెక్కడిసత్య మేడ వల పెక్కడినేమము వారకాంతకున్."

అని వేశ్యావృత్తినిగర్హించి,

గీ. అనఘ! వేశ్యావిడంబవర్తనము లెన్న
నిసుకపాతఱి యాజోలియేలఁ తవ్వ
నప్పుడుపుఁగూటిపై నసహ్యతజనించె. నని తెలిపి,

గీ. వారసతు లైనయాసీమ వారివలెనె
మోడిమానిసినైన నేగోడులేదు
జిహ్వా నాల్గచ్చరాలు నేర్చినకతాన
పడుపుగూటికి మనసు గొల్పక యిత్తెతి.

అనియాతనికి నచ్చజెప్పి యాతనిదాస్యము వర్ణించెను.

పాప మాబ్రహ్మచారి :—

ఉ. కాకులు రానిపండ్లుదినఁ జేర శిలామయ దేవమందిరా
నీకములందు రావులు జనించును; సజ్జనచిత్తవృత్తియ
వ్యాకులలీల జాతిగుడివంటిది లోకములోన వేశ్యలుఁ
గాకులవంటివార లటుగానఁ బ్రమూదము చేరనిచ్చినన్.

అని మొదట నామెను నిరాకరించెను. కాని యామె యనేకవిధముల ప్రత్యుత్తరములిచ్చి నమ్మింపఁ దుదకుఁ గాదనలేక యామె దాస్యము నంగీకరించెను.

దేవదేవీసహవాసమున నాబ్రహ్మచారిహృదయ మెట్లు మార్పు చెందినదియుఁ గవి యీక్రిందిపద్యమున మనోహరముగా వర్ణించి యున్నాఁడు.

శా. ఆవిపోత్తము వజ్రపంజరనిభంబై నిశ్చలం బైనస
ద్భావం బంగనసాహచర్యగుణసంపర్కంబునన్ లోహమై
గావంబై దృఢదారువై తరుణవృక్షంబై ఫలప్రాయమై
పూవై తన్మకరందమై కరఁగె బో నీళ్ళకుం బల్చనై.

దేవదేవిపంతము నెగ్గినది. నైష్ఠికబ్రహ్మచారి విటాగ్రేసరియై వేశ్యయింటిదాసుఁ డైనాఁడు. మధురవాణి వేశ్యావృత్తిని విసర్జించినది. కొన్నిదినములు గడచినపిదప వేశ్యమాత దేవదేవి యంగీకారముతో ద్రవ్యవిహీనుఁ డగుబ్రహ్మచారిని :—

సీ. నీపట్టెతిరుమణి నీతిరుచూర్ణంబు
గణికకు వెండిబంగారు లాయె
నీపుట్టగోచియు నీకావివేష్టము ల్వార
కాంతకుఁ బట్టుచీర లాయె

నీయుప్పిగూడయు నీతులసిసరులు
వేశ్యకుఁ బండుగువేఁట లౌనె
నీవేదశాస్త్రంబు లీసంధ్యజపములు
లంజెసానికిఁ బంజులగము లౌనె

పెట్టనోపితివా యెప్ప టట్లైయుండు
పెట్టలేకున్న విచ్చేయు పెండలకడ
మొనల రోయింతులకు నొక్కముడుపె గాక
నీసదాచారమేయ్య బాసరయ్య!

అని నిందించి యాతని నిలువెడల నడచినది. బ్రహ్మచారి చేయునది. లేక దేవదేవిని సదాస్మరించుచు దేవాలయమున కేగి శ్రీరంగేశ్వరుని సేవించుచుండెను. శ్రీరంగేశ్వరుఁడు భక్తునిపై గనికరమూని తనయాలయమునందలి బంగారుగిన్నెను దీసికొని వైష్ణవబాలకునిరూపమున నేగి దేవదేవి కిచ్చి తొండరడిప్పొడి పంపెనని చెప్పెను. దేవదేవియు వేశ్యమాతయు నాతొండరడిప్పొడిని బుజ్జగించి మరలదమయింటికిఁ దోడితెచ్చిరి. దేవాలయాధికారి బంగారుపాత్రము పోయినదని తలారుల కెటింగింప వారలు వేశ్యాగృహములను బరీక్షించిరి. దేవదేవియింట నాపాత్ర మగుపడ వా రామెను న్యాయస్థానమునకుఁ దోడిదెచ్చినంత నామె తనకా పాత్ర తొండరడిప్పొడి యిచ్చెనని చెప్పెను. న్యాయాధికారి యాతనిని శిక్షింప నున్నంతలో శ్రీరంగేశుఁడు ప్రత్యక్షమై వైష్ణవబాలకరూపమునఁ దానే యాగిన్నెను దొంగిలించి దేవదేవి కిచ్చితి ననిచెప్పి వారల కందఱకును మోక్ష మొసంగెను.

ఈకవి కవిత్వము మృదువై నిరర్గళమైన ధారకలిగి దాక్షాపాకమున నతిమనోహరముగా నున్నది. ఈకావ్యమున ముఖ్యములైన పాత్రలు రెండు. తొండరడిప్పొడి నాయకుఁడు. దేవదేవి నాయిక. నాయకుఁడు ఋష్యశృంగుని వంటివాఁడు. కామినీపరాఙ్ముఖుఁడు. వేశ్యాసంపర్కమునఁ గ్రమముగా నాతనిహృదయమెట్లు చంచలమై యింద్రియములవెంటఁ బరునెత్తెనో దెలిపి కవి యాతనిపాత్రను జక్కగాఁ బోషించినాఁడు. ఆత్మహత్య చేసికొనఁ బ్రయత్నించుటకు ముందు

తొండరడిప్పాడి పశ్చాత్తప్త హృదయమును మరిన్నిపద్యములలో జెప్పిన నెంతయో బాగుగనుండెడిది. దేనదేవి ఆరితేరిన ప్రౌఢ. వేశ్య. కపటాభినయము వెన్నతోఁబెట్టినది. పైఁగా పన్నిదము నైచినది. ఈ పాత్రను స్వభావోచితముగఁ బోషించి కవి కావ్యమునకువన్నె తెచ్చెను.

గ్రంథమువలనఁ గలిగెడి ప్రయోజనము మాట యటుండ నిండఁ, తొండరడిప్పాడిఁ కథను గవి కల్పింపలేదు. అదివరకున్నకథను రసవత్తరములగు మాటలతోఁ బాఠకులహృదయాకర్షణ మొనర్చినట్లు ప్రదర్శించుటయే కవికార్యము. ఆవిధినాతఁడు నేర్పుతో నిర్వహించినాఁడు అదికొనియాడఁ దగినది.

బ్రహ్మశ్రీ. వీరేశలింగముపంతులు గారీకవిచారిత్రమున దేవుని బంగారుగిన్నెను మురల వేశ్యకిప్పించుటయు విష్ణారాయణుని బ్రహ్మరథముఁ బట్టించుటయుఁజెప్పి యీక్రింది రెండుపద్యముల నుదాహరించి యాపైని నీగ్రంథమందలి నీతినిగూర్చి తమయభిప్రాయమును దెలిపియున్నారు.

"గీ. బ్రహ్మసభ యెల్లభక్తినప్పరమ వైష్ణ
వోత్తముని బ్రహ్మరథమున నునిచి పట్ట
ణమున నేఁగించి రధికసంభ్రమము మీఱ
జయ్య ముందరికొమ్మ్మనఁ జేరి మోవ.

ఉ. చోరుఁడనంగ రాదొరులసొమ్ములు మ్రిచ్చిలినం బ్రిపన్ననిజారుఁడనంగరాదు పెలుచం బరకాంతలఁగూడినఁ దురాచారుఁడనంగరాద యనిశంబును వేశ్యలతో రమించినఁబోరున మీర లాతనికిఁ బూనుఁడు బ్రహ్మరథంబు వైష్ణవుల్.

ఇటువంటి సిద్ధాంతములే మనదేశములో నీతికిని మతమునకును గూడ నమితమైన చెరుపును గలుగఁజేయుచున్నవి. నీతిని విడిచిన మతమెప్పుడును దేవునికి ప్రీతికరము కానేరదు"

పంతులుగారిసూక్తులు న్యాయసమ్మతములుకావని యనఁబాలము. కాని యవి యీసందర్భమున నప్రస్తుతములనియుఁ బ్రబంధజనితములనియు ననుపయోగములనియు ననక తప్పదు. పంతులుగా

రుదాహరించినపద్యము నీతిబోధ కుద్దిష్టముకాలేదు. అందొకసిద్ధాంత ము ప్రతిపాదితము కాలేదు. వైష్ణవబ్రహ్మచారి నిజముగా జోరుడనినమ్మి వైష్ణవులను హేళనచేయుటకై యితరమతములవారు పలికిన పరిహాసవాక్యములు. కవి యీ విషయమును "శ్రీ వైష్ణవజనంబులు మనంబుల ఘనం బగుఖేదంబు లొందుచుండ నవ్వల నితరమతంబుల వారతని నుద్దేశించి.....సోల్లుంఠనము లాడుచుండిరి." అనువాక్యము లలో స్పష్టముగా వెల్లడించియున్నాడు.

తొండరడిప్పొడిని వైష్ణవులు శిక్షించిరని కవి వ్రాసియున్నాడు. కాని తమంతదాము బ్రహ్మరథముపట్టిరని వ్రాయలేదు శ్రీరంగేశుడు ప్రత్యక్షమై తనభక్తాగ్రేసరుని చింతాపుటకు తానే దొంగయై తనసొమ్మును దానే యపహరించి దేవదేవికిచ్చితినని చెప్పిన పిమ్మట నాశ్రీవైష్ణవులు దేవదేవి కాగిన్నెను మరలనిచ్చి తొండరడిప్పొడిని బ్రహ్మరథము పట్టిరని కవి రచించినాడు. శ్రీరంగేశుడు ప్రత్యక్షమయ్యెనని నమ్మితిమేని, విప్రనారాయణుని బ్రహ్మరథము పట్టుట అనుచితమని యనువా రెవ్వరు? ఆమాటలను నమ్మనివారికి యీగ్రంథము తోడను నావిమర్శనముతోడనుగూడ బనిలేదు. మూలచ్ఛేదనము చేయు వ్యాఖ్యానమెందులకు? హేతువాదమునకందని వన్నియు నసత్యములందుమేని, మనపురాణేతిహాసాదివాఙ్మయప్రపంచమంతయు నిరర్థకమే యగును. కవి రసోత్పాదనమునకును, పాత్రౌచిత్యమునకును గావలసిన భావములను భాషను యుక్తియుక్తముగా నుపయోగించెనని యు దుర్నీతిని బోధించునట్టివిషయము లిందులేవనియు నీగ్రంథముపై శ్రీపంతులుగా రొనరించినయభిప్రాయ మసమంజసమనియు నాయభిప్రాయము, భక్తుడేదికోరిన నది లభింపజేసి యూరకని కాపాడి తరింపజేయుటకుఁ బరమేశ్వరుఁడొల్లప్పుడు సిద్ధముగాయుండునని గీతావాక్యము, అదిసత్యమని రుజువుచేయుటకే యిట్టికథలు కల్పితములు, ఇవి యన్నిమతములయందు నుండును. ఈగ్రంథమున నీతి లేదుపోలేదు, విశేషచర్చతో నిటుపనిలేదు. మనబుద్ధికందనివన్నియు నసత్యములని వదించువారికి భగవంతునిమహిమ యపారమని నది సామాన్యబుద్ధి

కందదనియుఁ బరమహంసరామకృష్ణుఁడు బాలయోగి మొదలగు వార
ప్పుడప్పుడు మనకు నిదర్శనములను జూపుచునేయున్నారు.

ఈతమ్మయకవి యేశాఖా బ్రాహ్మణుఁడను విషయమున
శ్రీవీరేశలింగముపంతులు గారాంధ్రకవుల చారిత్రమున నిట్లువ్రాసి
యున్నారు.

"ఈప్రాంతములయందు సారంగువారు సాధారణముగా మా
ధ్వులుగా నున్నారు, ఈకవి తనవంశమును వర్ణించుచు—

ఉ. తమ్మనయంబుఁ బోచిరటకు ధారుణిబంధులు బంధుపారిజా
తమ్మన రామభక్తిఁగల తార్కికులెల్లను వీనిదార చి
త్తమ్మనఁ జూపులందనిసి ధార్మికులీతని దైవతమంచివృ
త్తమ్మన నాగిరిప్రభుని తమ్మనమించె నుదంచితస్థితిన్.

గీ. తమ్మమంత్రి గాంచెఁ దిమ్మాంబయియందు నం
దనుల శౌర్యసింహు నారసింహుఁ
జతురబుద్ధిచంద్రు సత్కళాగుణచంద్రు
గిరిచమూనరేంద్రుఁ గీర్తిసాంద్రు.

తనతాతను రామభక్తునిగాఁ జెప్పుటచేతను, అతనిభార్యను తిమ్మాంబ
యని చెప్పుటచేతనుగూడ నితఁడు మాధ్వశాఖీయుఁ డేమోయని
యూహింపఁ దగియున్నను,

క. సారమతి యానృసింహుఁడు
వారాశిగభీరుఁడతుల వైభవమున గౌ
రీరమణి నీశుడుం బలె
నారూఢాన్వయ వరించె నకృత్రిమసాధ్విన్

అని తనతల్లిదండ్రులను పార్వతీపరమేశ్వరులతోఁ బోల్చుటచేతను దన
పూర్వుల కమాత్యాదిపదములను జేర్చుచు వచ్చుటచేతను దానుగోల
కొండకు కరణమునని చెప్పుకొనియుండుటచేతను గవి నియోగిబ్రా
హ్మణుఁడని తోఁచుచున్నది."

మాధ్వులు కరణికము చేయుటయు నమాత్యమంత్రి శబ్దములను
దమనామములకుఁ జేర్చుకొనుటయు, శివపరములగు నామములను

ధరించుటయు మాధ్వులలోగూడ నచ్చటచ్చటకలదు. ఈ పారిగతము లయందలి సారంగువారు భారద్వాజగోత్రిజులు కవియు నాగోత్రిజుఁడే. భారద్వాజగోత్రిజులలో సారంగువారను నింటిపేరుగల నియోగిబ్రాహ్మణులున్నట్లు రుజువయినచేతప్ప తమ్మయకవి మాధ్వశాఖాబ్రాహ్మణుఁడనియే నిశ్చయింపవలసి యున్నది.

---

113 చరిగొండ ధర్మనామాత్యుఁడు

ఈకవిని యోగిబ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. కౌండిన్యగోత్రుడు; తిమ్మనామాత్యునకును మాదమకును దనయుఁడు, భట్టపరాశర రంగగురు శిష్యుఁడు. శతలేఖినీ సుకవిత్రాణ బిరుదాంచితుఁడు;

ఈతఁడు చిత్రిభారతమను నెనిమిదాశ్వాసముల ప్రబంధమును రచియించి యెనుములపల్లి పెద్దయామాత్యున కంకితముచేసి యుండెను. అందుఁగవి తననుగూర్చి యిట్లుచెప్పుకొని యున్నాఁడు:

సీ. కౌండిన్యగోత్రి దుగ్ధసముద్రిచంద్రి నా
పస్తంబ సూత్రి శోభనగరిష్ఠు
సర్వవిద్యాభిజ్ఞుఁ జరికొండ తిమ్మనా
మాత్యాగ్రణికి మాదమకును గూర్మి
నందను నతిశాంతు నారాయణధ్యాన
తత్పరు శ్రీరంగధామసమృశ
భట్టపరాశర ప్రిభురంగ గురుపాద
నీరేజబంభరు నిర్మలాత్మ

తే. ధర్మనామాహ్వయు సత్కవితాధురీణు
డాంతు శతలేఖినీసుర త్రాణ బిరుద
కలితు ననువేడ్కఁబిలిపించి గారవించి
తేనియలు చిలుక నిట్లని యానతిచ్చె

ము. శతలేఖిన్యవధాన పద్యరచనా సంధాసుర త్రాణ చి
హ్నితనామా! చరికొండధర్మసుకవీ! నీవాగ్విలాసంబు లో

శితికంఠోజ్జ్వల జూటకోటర కుటీశీతాంశురేఖాసుధా
స్రవిత గంగాకనకాబ్జ నిర్భరరసావిర్భూతమాధుర్యముల్.
తే. కావున విచిత్రగతి నలంకారసరణి
మీఱు రసములు సిప్పిలమెచ్చు లొలుక
దెనుఁగు గావింపు నాపేర ననఘ! సుకవి
ధీరులరుదందఁగాఁ జిత్రభారతంబు.

ఈ చిత్రభారత మందలికథ గయోపాఖ్యాన కథ వంటిది. పూర్వమొకప్పుడు తుల్యుఁడను మహర్షి విష్ణునింగూర్చి తప మొనర్చుచుండ నాతనితపోభంగమును జేయుమని దేవేంద్రుఁడు రంభ నాతనికడ కంపెను. ఆయప్సరస తలంపెరింగి కోపించి యీముని గుఱ్ఱంబవుగమ్మని యీమెను శపించెను: ఆమె భయాక్రాంతయై శాపాంతమును వేడఁ గుండిన నగరాధిపతి యగు చతుర్దన మహారాజునకు వాహనంబవై యీతనికి మూఁడులోకంబులుఁ ద్రిప్పి చూపించిన మనుష్యుఁడంబున నెప్పటిరూపంబును దాల్తువని శాపాంత మును బ్రసాదింప నామె యట్లేచేసి పిదప నిజరూపముం బడసి స్వర్గ ధామమున కేఁగెను. ఆమె తురగాకృతిలో నున్నపు డాకాశమార్గమున సంచరించుచుండ దానినోటినుండి వచ్చినఫేనము కాళిందీనదీపులిన తలంబున సూర్యున కర్ఘ్యప్రదాన మాచరించుశ్రీకృష్ణునిదోసిలిలో పడియెను. శ్రీకృష్ణుఁ డది చూచి కోపించి, యీయశ్వారోహకుని నెలదినములలో వధింతు నని ప్రతిన పట్టెను. ఆవృత్తాంతమును జతు ర్దనుండు విని మూఁడు లోకములు దిరిగినను దనను రక్షించువారు లేకపోఁగాఁ దుదకర్జునుని శరణుజొచ్చెను. దీనుఁ డగునాచతుర్దనుని రక్షింతు నని యర్జునుఁడుశపథము చేసెను. అందుకొఱకై శ్రీకృష్ణుఁ డాదిగా యాదవబలములకును భీష్మద్రోణార్జును లాదిగాఁ బాండవ కౌరవబలములకును ఘోరయుద్ధము జరిగెను. భీష్మజుఁ డొక్కరుఁడు దక్కఁ బాండవకౌరవబలము లన్నియు నసమసిపోయినవి. ఆగతిఁ జూచి విచారించుభర్మజునికడకు శ్రీకృష్ణుఁడు వచ్చి చనిపోయినయోధులలో నొక్కనిప్రాణంబు నిచ్చెదఁ గోరుకొమ్మని యడుగ నాతఁడు చతుర్ద

నుని బ్రిదికింపుమని కోరెను. అతనిసత్యవ్రతమునకు మెచ్చి, వీర మరణము నొందినవారినందఱిని శ్రీకృష్ణుఁడు బ్రిదికించెను. ఇదియే చిత్రిభారతము నందలికథ చతుర్థనుఁడు తనను రక్షింపుమనిశంకరుని కడకేఁగ బాణాసురుని దానురక్షింపలేకపోయితిననియు శ్రీకృష్ణునకెదు రుగాఁ దాను నిలువలే ననియుఁ జెప్పుటలో నీశ్వరునిముఖమునఁ బ్రిస క్తానుబ్రిసక్తముగా నుషాపరిణయకథను, జెప్పించి కవి బ్రిబంధవర్ణనా నియమముకొఱకు శృంగారరసమును వర్ణించియున్నాఁడు. ఈ చిత్రి భారతముత్తమప్రిబంధములలో నొక్కటి. ఈతనికవిత్వము పౌఢమై మృదుపదసంయుతమై మనోహరముగా నున్నది.

ఈకావ్యము ఎనుములపల్లి పెద్దయామాత్యన కంకిత మీయఁ బడినది. ఈతనిగృహనామము ఇనుములపల్లివా రని కొన్నిపత్రులయం దున్నది. చాలప్రతులలో 'ఎనుములపల్లి' వారనియే యుండుటచే నదియే గ్రహింపఁదగినది. ఈపెద్దయామాత్యుఁడు నియోగిబ్రాహ్మణుఁడు. కాశ్యపగోత్రుఁడు, మాదయమంత్రికిని గృష్ణాంబకును కుమారుఁడు సింగ రాజుమంత్రికిని సింగమాంబికకును బౌత్రుఁడు. ఈపెద్దయామాత్యునిఁ గీర్తించినమూఁడుపద్యముల నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

క. బాహుబలభీముఁ డశ్వా
రోహణశేపంతుఁ డఖిలరూఢయశస్కుం
డాహవనిర్జితరిపు వీ
రాహంకారుఁడు పెద్దనార్యుఁడు వెలయున్.

ఉ. నిద్దపుఁగీర్తి సంపదల నీరజబాంధవనూతికంబెనుం
బెద్దన సత్కళామహిమ మీనపతాకుని మామకంబెనుం
బెద్దన రూపరేఖలు నుపేంద్రనిముద్దులపట్టికంబెనుం
బెద్దన మాదయప్రిభునిపెద్దన మించు ధరాతలంబునన్.

సీ. ఏలించెఁ బతిచేత హిమధరాధరసేతు
పర్యంతమేదినీపతుల నెల్లఁ
బాలించె నిజబుద్ధిబలముచే నాజ్ఞావ
శంబులై చెలఁగ దేశంబు లెల్లఁ

గూలించె సంగరక్ష్మోణి బాహాసిచే
దర్పితారాతిజాతంబు నెల్లఁ
దూలించె నీగిచే దుర్వారబుధబంధు
యాచకవాగీతదైన్యంబు నెల్ల

గీ. మించి చిత్తాంబుఖాసభూమీమాహేంద్ర
సకలసామ్రాజ్యలక్ష్మీవిశారదుండు
భాగ్యసంపన్నుఁ డెన్మలపల్లి మూద
మంత్రిశేఖరు పెద్దనామాత్యవరుఁడు.

ఈపద్యమునుబట్టి యీ పెద్దయామాత్యుఁడు, చిత్తాంబుఖాను నొద్ద మంత్రిగా నున్నట్లు తెలియుచున్నది. ఇతఁ డేకాకుండనీతనితమ్ముఁ డైనసింగరాజుకూడ నీచిత్తాంబుఖానుదయకుఁ బాత్రు డై యీతనిచేత బహుమతులను గైకొనిన ట్లీపద్యములోఁ జెప్పియున్నాఁడు.

సీ. తనపితాపాగ్ని శాత్రవసమిత్తతి నేర్చి
భూరిభూమీరథంబుఁ బుటము వెట్టఁ
దనకాంతిచంద్రిక జననేత్రికువలయం
బులనేలి మరుముఖాంబుజము ముడుఁచఁ
దనదానమేఘ మర్థినికాయచాతకా
వళిఁ బోర్చి చంద్రిమండలముఁ బొదువఁ
దనకీర్తిలత దశాదంతిదంతంబుల
కడఁ బాఁకి కల్పవృక్షంబుఁ బొదువ

తే. నలరుఁ జిత్తాంబుఖానదయాత్తహేమ
చామరాందోళికార్జునచ్ఛత్రవీటి
కాకరండకలాదిభృంగారకాది
రాజచిహ్నాంచితుఁడు సింగరాజుభువిని.

కృతిపతికిఁ బ్రభువైనయీచిత్తాంబుఖానుఁ డెవ్వరో తెలిసి కొనవలసియున్నది. ఈతనిపేరును గాంచినతోడనే యితఁడొకమహమ్మదీయుఁ డని స్ఫురించును. కాని యితఁడు మహమ్మదీయుఁడు కాఁడు. భారతీయుఁడు, గోదావరీమండలవాసుఁడు, ఈతని చారిత్ర మద్భుత

సంఘటనలతో గూడినది. ఈకనిది బోయకుల మని చెప్పుకురు. కుల వివరములు సరిగాఁదెలియవు కాని మొత్తముమీఁద హీనకులుఁడనుట నిశ్చయము. ఈతఁడు చిన్నతనమునండు "అవసరాలపెద్దిరాజు"అను నియోగిబ్రాహ్మణునియొద్ద బళువులగాపరిగా నుండెడివాఁడఁట ప్రతి దినమునను ఆబ్రాహ్మణుఁడీపిల్లవానికి అన్నము పెట్టుచుండువాఁడఁట. ఒకనాఁ డాతఁ డన్నముమూటతీసికొని పొలములోనికి వెళ్ళినప్పటి కాబాలుఁడు తాటిచెట్టు నీడను బరుండియుండఁగా నాచెట్టునీడ తొలఁగిపోయినందున ఒకసర్పము పడగవిప్పి గొడుగుగాఁ బట్టి యాతని ముఖమునకు సూర్యరశ్మి తగులకుండఁ గాపాడుచుండె నఁట. ఇట్టికథలు చిన్నతనమున దారిద్ర్యావస్థనుండి యుచ్చ దశలోనికి వచ్చినవారి కనేకులకుఁ జెప్పుచుందురు. ఇం దెంత వఱకు సత్యమున్నదో నిర్ణయింపఁజాలము. కాని యీచితాపుఖానుని గూర్చి మదరాసుదొరతనమువారి పుస్తకభాండాగారమునందు సేకరింపఁబడియున్న కైఫీయతులలో వ్రాయఁబడియున్నది. ఈకైఫీయతులు మూఁడు కలవు. మొదటిది కిమ్మూరుకైఫీయతు. రెండవది పేరుతెలియని కైఫీయతు. మూఁడవది యేకశిలానగర కైఫీయతు. ఇవి మూఁడును, ఇతనికాలమునుగూర్చియు మతమునుగూర్చియు వేఱువేఱురీతులఁ జెప్పుచున్నవి. ఈకైఫీయతులు సకాలములో వ్రాయఁబడినచారిత్రికములు కావు కొంతకాలము గడచినపిమ్మట నాచారిత్రక పురుషులనుగూర్చి కరణములో, పండితులో, పెత్తనదారులో వ్రాసియిచ్చినవాఙ్మూలములు. కావున నిందలివిషయము లన్నియు సత్యములని తలంపవలదు. ఈకైఫీయతులలోని విషయములను, శాసనముల తోను ఆపురుషులనాఁడు వ్రాసినవాఙ్మయముతోడను సమన్వయము చేసి పరిశీలించి సత్యాన్వేషణము చేయవలసియుండును. అందుకొఱ కీచిత్తాంబుఖానుతో సంబంధించినభాగములను, కిమ్మూరుకైఫీయతు నుండి తీసి యీక్రింద నుదాహరించుచున్నాఁడను.

"కిమ్మూరుగ్రామానకు పశ్చిమమున నాలుగుక్రోశముల దూర మున రాజపూడిఅనే గ్రామములోను ఆగ్రామము జాగ్రత్తస్థలముగ యుండేది గనుక అవసరాల పెద్దిరాజుఅనే ఆయన వక గోలకొండ

వ్యాపారిఅనేవాడుక గల నియోగి ఒకడుకలరు. ఆయనయింటివద్ద సీతడు అనేనాడు వకచదురు బోయవాడు వుండేవాడు. ఆచిన్నవాడుపెద్దిరాజు గారి దూడలును మేపిస్తూయుండేవాడు. వాడు పొలములోకి పొద్దు వసే దూడలను తోలుకునివెళ్ళిన తరువాతను జాము పొద్దులయినతరు వాతను చద్దివన్నము ఆకుతోటి పెద్దిరాజు పట్టుకువెళ్ళి పెటుతూయుం డేవాడు, ఒకనాటికాలమందు సీతడు ఎప్పటివలెనే దూడలను తోలు కొని పొలములోకివెళ్లి అదూడలను బీడులోవదలి తానొక తాటిచెట్టు నీడను నిదరిపోవుచుండగా రెండుజాములు అయ్యేవేళకు పెద్దిరాజు యెప్పటివలెనే చద్దివన్నము తీసుకుపోయేవేళకు సీతడు ముఖముమీద తీక్షణమయున యెండవచ్చి యుండగాను ఆయెండ వాడిముఖముమీద తగలకుండా వకసర్పము తనవడగ సీతడుముఖముపైన అడ్డుపెట్టివుండ గాను పెద్దిరాజుచూచి వీడుబహు అదృష్టవంతుడు కానైయున్నాడని తలచి వాడినిలేపి చద్దిఅన్నముపెట్టి వాడిభోజనము అయినతరువాతను సీతా! నీకు భాగ్యంవస్తే నాకుయేమియిస్తావురా అని పెద్దిరాజు అడి గితే నాకుభాగ్యంవస్తే అంతామీది కాని మరివకటికాదని చెప్పెను. అదిమొదలుకొని వాడిచేత దూడలుకాపించక వాడికివిద్యచెప్పిస్తూ గరి డీలు, సాము నేర్పిస్తూ యీవిధంవుంచిన తరువాత వాడికి అనుమైన వస్త్రములు కట్టనిచ్చి రాజమహేంద్రివరములోకి కోరుకొండ నుంచి వచ్చిన సల్లస్కరులవద్దకు కొల్వుకంపించంగా వాడువెళ్లి కొలువునిలిచి పదియిరవైమందితో కూడావెళ్ళి యెక్కడెక్కడికార్యములు నిర్వాహ కము బాగాచేస్తూవచ్చినందున వాడికి యేనూటికి సరదారీ మొకర్రరు చేసి యిచ్చినారు. మన్నెంతట్టున జగ్గంపేటపాడినికొండకోయవళ్ళ పితూరీలు విస్తారంఅయినందున సీతడు అనేవానికి చితాపిళానులు అని క్లితావుయిచ్చి మన్నెపుఅంచున తాణావుంచి యేనూరుమందికి ముజరా యిచ్చివుంచగానే శీతాపిళానుడు అవసరాల పెద్దిరాజునువద్దకు పిలువ నంపించి యేనూరుమంది సిబ్బంది మనవద్దవుంది మన్నెపసాగి మనకు తాణాదొరికింది. యీసమయములోనే యీవైపున యెక్కడయినా జాగ్రత్తగా వుండేస్థలం విచారించి అక్కడ వకకోట బందోబస్తు చేసుకుని మందిని కూర్చుకొని మవాసగిరిచేస్తే పరిబలించగలము, తరు

వాత మనలను వకరు వంచలేరు ఆలాగున అని ఆలోచనచేసి రాజ పూడి మన్నెము గనుక అక్కడ రాతికట్టుతో కోటకట్టించి అక్కడ వుండి మన్నెము అంతా పల్కించుకొని తానుసర్కారుకు మొరాసు అయి తనవద్ద పెద్దిరాజును దివాన్గిరీ వుంచుకొని వుండెను. శితాపిళా నుడికి వివాహమయినతరువాతను అప్పలమ్మ అనేకుమార్తె కలిగినది. ఆచిన్నదానికి సంపూర్ణయౌవనము వచ్చి పెండ్లికాకవుండఁగా అవస రాలపెద్దిరాజును వకనాడు చూచి తనవద్దకు రమ్మనుమని వర్తమానం అంపించినదట. అందుకు పెద్దిరాజు చెప్పినమాట. నీకు తండ్రి నాకు తండ్రి రక్షకుడు గనుక నీవు నాకు తోబుట్టుతో సమానంగాని మరి వకటి కాదు. మర్యాదకు దప్పిదముగా నీవు నాయందు యీలా తల చడం మంచిదికాదు. అని మందలించిన ఆమాటలకు ఆచిన్నదానికి కోపము వచ్చి తండ్రియయిన చితాపిళానుడితో ఏమనిచెప్పినదంటే అవసరాలపెద్దిరాజు నన్ను తనవద్దకు రమ్మనుమని వర్తమానము పం పించినాడు. అని అందుకు చితాపిళానుడికి చాలాకోపంవచ్చి పెద్దిరా జును కచేరీకి పిలువ నంపించి మాతృద్రోహంవంటిరాణివాసద్రోహం చేసినవారికి యేమిచేయవలె నని అడగగా ఆకుమార్తె మాటలువిని యీత డీలా గడిగినాడు గనుక వీనిని మనము మరల్చలేము అని అను కొని తనరెండుకళ్ళూ సూరకత్తితో తీసి యెనుటవుంచి ఆలాగంటి సంగతి నిజమైనా అబద్ధమైనా గాని ప్రభువుకు నిజమునితోచినపుు అనుమానం యెవడియందువున్నదో ఆపురుషుఁడుని యీప్రకారం శిక్షిం చవలసినదవి చెప్పగా నీవే ఆపనిచేసినవాడవని చెప్పినవా డాయెను. నరే నాయందు ఆదోషమున్నదో లేదో భగవంతునికి తెలుసును. నీకు నాయందు అపోహం వున్నది గనుకనే ఆశిక్షచేసుకున్నవాడిని అయినాను యిందులఫలము ముందు తెలియగల దనిచెప్పి వెంటనే పెద్దిరాజు యింటికి వెళ్ళిపోయి పిమ్మట రాజమహేంద్రివరము వెళ్లి పోయి అక్కడ అల్లాకొల్లిఖానుడు అనేసల్లమక్కరుడు వుండగా ఆయ నతో తనసంగతి చెప్పెను. ఆసల్లమక్కరుడు పెద్దిరాజును ఆదరించి వుంచెను. కొంతకాల మఁయినతరువాత ఒకనాడు పెద్దిరాజును పిలిపించి సీతాఖానుడు అందరికీ ముగ్గొయ్య అయివున్నాడు. నిన్ను గురించిన

పనికై మేము చాలా కన్నెట్టుచున్నాము. అతడిని వంచించే సాధన మును చెప్పెదవా? అని అడుగగా మంచిది ఫౌజును నాతో అంపిస్తే నేను తర్లి వెళ్లి తలకొట్టి తిరిగి దర్శనానికి వస్తానని చెప్పినందున వెంటనే తాంబూలమిచ్చి రాణువను గోలుకొండనుండి తెప్పించి పెద్దిరాజుకు తయినాలీచేసి ఖర్చులకు సొమ్మిచ్చి మందుగుండుఫిరంగు లీయగా పెద్దిరాజు రాజపూడికోట ఫౌజుతో మట్టడివేయగా కోటలోను సీతాపిఖానుడు 30 దినములు లడాయిచేసి అంతట నిఖాయించలేక కోట విడిచి తనస్వజనము తోకూడా పరారి అయిపోగా పెద్దిరాజు వెంట తగిలి తోటపల్లిలొద్దిఅనేస్థలంలో సీతాపిఖానుని పట్టుకొని తలతీసి నాలుగుఘుడియలలోపల ఆవర్తమానం రాజమహేంద్రవరము వంపించినాడు నాటినుండి రాజపూడికోట నిర్జనమయిపోయినది."

గోదావరిమండలములో పెద్దాపురంతాలూకాయందు రాజపూడిగ్రామ మున్నది. పొలములనడుమ శిధిలమయినకోటచిహ్నాము లిప్పుడును గన్పట్టుచున్నవి. ఆప్రాంతములయందు సీతాపతికథ నిప్పుడును చెప్పుకొనుచున్నారు. అందువలనఁ బైనిజెప్పిన కయఫీయతులోఁ జాలభాగము సత్యము లనియే నమ్మవలసియున్నది.

మఱియొకకైఫీయతులో అవసరాలపెద్దిరాజునివాసము గోదావరి మండలములోని బిక్కవోలుపరగణాయందలి వేటపాలెము గ్రామమనియుఁ దాను ఓరుగల్లునకుపోయి యచ్చటిప్రభువుల నాశ్రయించి, సేనాధిపత్యమును సంపాదించెద ననిసీతాపతి ప్రార్థింపఁగా, పెద్దిరాజు వేయిరూపాయల నాతని కొసంగెననియు, నాతఁడాసొమ్ముతోఁ నోరుగల్లునకేఁగి యచ్చటిమహమ్మదీయప్రభువుల నాశ్రయించి చితాప్ఖాన నబిరుదును కొన్నిజాగీరులను సంపాదించె ననియుఁ బిమ్మట నోశ్రీదేశపురాజగు ముకుందదేవునాశ్రయించి, రాజమహేంద్రవరసర్కారునకుఁ బరిపాలకుఁడై పెద్దిరాజును దనయొద్దకుఁ బిలిపించుకొని యాసర్కారులోఁ జేరినపదునెనిమిదిమహాళ్ళకు మంత్రిత్వపదవి నొసంగి, వేమగిరికోటను వదలివేసి, రాజమహేంద్రవరమునఁ గోటను గట్టించె ననియు, రాజపూఁడికోటకూడ నాతనిస్వాధీనమందే యుండెడిదని యుఁ జెప్పఁబడినది. పెద్దిరాజునకును చితాప్ఖాన్ తనయునకును నడచిన

పరిణయగాథ నీక్షేపియతుకూడఁ జెప్పుచున్నది. కాని యామెపేరు అప్పలమ్మయనుటకు బదులుగా నాగమ్మ యనిపేరొక్కొన్నది. పెద్దిరాజీకోర్కిధమును మనసునందుంచుకొని వల్లకీపురాఁద గొలొక్కండ కేఁగి జూపల్లిసామంతరా వనుగొప్పసరదాకు నాశ్రయించి యప్పుడు నవాబు గానున్న యిబ్రహీమ్‌ఖాదుపాకుఁ నచ్చజెప్పి, చితాప్‌ఖానును, అమల్‌దార్‌తోప్‌ఖానా, సయ్యదుమీరా, వజీరుపామహమ్మద్‌ఖాను, జూపల్లిసామంతరావు, కధాన్‌వీరమరావు, ముత్యాలయల్లప్పాశ్వారావు, సెట్టిపల్లిభేతారావు, మేదరలమెట్లుగోపాలరాయడు, భుల్లమచిన్నాశారావు, వెల్లవీరమరావు అనుపదకొండుగురు సరదార్లును పదకొండువేలగుఱ్ఱములును, ఎనుబదివేలసైన్యమును దీసికొని నారికెడమిల్లివద్ద గోదావరి నదినిదాఁటి, యీతకోటకోటను బట్టుకొని పిదప తాతపూడిరేవుదాఁటి, నల్లూరుమడుగువద్ద దండువిడియింపఁగా, నల్లూరిచౌదరి అయిన గంధంతమ్మయ్య మహాపాత్రుఁడు "ఆహారపదార్థములను"నప్లయిచేసి, యిబ్రహింపాదుషాసైన్యము వచ్చుచున్నదని శితాప్‌ఖానునకు నూర్నేనికొండమానిచేత నుత్తరములు పంపించఁగా నాయుత్తరములను దాక్షారామవద్ద వజీరుమహమ్మదుఖాను పట్టుకొని, నల్లూరుగ్రామాధికారియగు గంధంతమ్మయ్యపాత్రుఁడును బట్టి తీసికొనివచ్చి దాక్షారామ దక్షుఁగుండమునొక్కతూర్పుగట్టున యాతనిశిరస్సును ఖండించివైచెను. వేమగిరికోటను శా. శ. ౧౭౯౫ ఆషాఢ శుఁ జయవారమునాఁడు పట్టుకొనిరి. పిమ్మట రాజమండ్రికోటను బట్టుకొనిరి.

ఈవిషయములన్నియు రెండవక్షేపియతునం దున్నవి. మూఁడవక్షేపియతునందు చితాప్‌ఖానుఁడు మహమ్మదీయమతమును గైకొని హిందుపులదేవాలయములను ధ్వంసముచేసినట్లు వ్రాయఁబడియున్నది.

రెండవక్షేపియతునందు వ్రాసినకాలము సరియైనది కాదు. ఇబ్రహింపాదుషా యనునామమును సరియైనదికాదు. ఇబ్రహింఖాదుషా కాలమునాఁటి కీసీతాపతిఖాను లేడు. ఆతఁడు మహమ్మదీయమతమును గైకొనను లేదు. ఈతనినిమయ్యమై యీంధ్రగ్రంథము లేమిచెప్పుచున్నవో చూతము.

చిత్రభారతమునందు సితాప్రభానుసగూర్చి యీకిందిపద్యములు వ్రాయఁబడియున్నవి.

సీ. చలివేడివెలుఁగులై కలువదమ్ములనేలు
కనుదోయి నేపొద్దుఁ గరుణచిలుక
మేలైనతామరమేడ నాడెముకన్య
కిర వైనయురము పెంపంది నెఱపఁ
దొలుచూలుబాపనదొర నింపుతోఁ గన్న
పొక్కిలి పురుటాలిపూవు చెలఁగఁ
బదిగూఁబువన్నెలపసిమిఁ జూపెడువింత
సరిగదుప్పటి మేనఁ జొకళింపఁ

తే. బ్రాఁజదువుగుంపు మ్రోఁతలు ఫరిడవిల్ల
మేటిజగములనాడుమిన్నేటిపాప
పుట్టిని లైనయడుగులఁ బోల్చి యెపుడు
సంతసంబున వెలయుఁ బాంచాలివిభుఁడు.

తే. ఆజగన్నాథపరమదయాత్తమధ్య
మక్షమామండలుండు భీమపరితాప
ఖండపరశుండు వైభవాఖండలుండు
భోగివంశాబ్ధిచంద్రుండు భూరిబలుఁడు.

సీ. అనువత్సరంబు బ్రాహ్మణులకు గోసహ
స్రము లిచ్చు నృగనరేశ్వరునిరీతిఁ
గంధులకెనగఁ బాకాలచె ర్వాదిగాఁ
జెఱువులు నిలుపు సగరునికరణి
దీవ్యత్ప్రతాపుఁడై దిగ్విజయంబుఁ గా
వించు మాంధాతృవిభునిలీల
దేవభూదేవతార్థశ్రేణి కగ్రిహా
రములిచ్చు భార్గవరాముపగిది

తే. నిందుశేఖరపాదారవిందయుగళ
భావనాపరుఁ డంగనాపంచబాణుఁ
డతులధైర్యాభిభూతహిమాచలుండు
మానభూపాలచిత్తాంబు ఖానవిభుఁడు.

సీ. సర్వసర్వంసహా సంరక్షణక్రియా
చాతుర్య సప్తమచక్రివర్తి
హరిదంతకరిదంత హరిరాజసురభూజ
తారకానిర్మలోదారకీర్తి

దుర్వారపరిపంథిగర్వగాఢాంధకా
రచ్ఛటాహరణమార్తాండమూర్తి
హేమభూధేనుగంధేభఘోటకదాన
ధారాకృతాంభోనిధానపూర్తి
తే. యాతఁ డింపొందు లాటకర్ణాటభోట
ఝూటకరహాటపాండ్యపానాటగౌడ
చోళమళయాళరాజసంస్తూయమాన
మానధనుఁ డైనచిత్తాంబుఖానవిభుఁడు.

ఈపైపద్యములనుబట్టి చిత్తాంబుఖానుఁడు (ఇతఁడే చితాఖాను) మహమ్మదీయుఁడు కాఁ డనియు, గోబ్రాహ్మణభక్తికలవాఁడనియు స్పష్టమగుచున్నది. పేరు చితాపుఖానుఁ డనియున్నను, నితఁడు హిందువుఁడే. ఆంధ్రుఁడు, ఆజన్మాంతము హిందువుఁడుగనే యున్నాఁడు. ఇతఁడు 'ఖాను' అనబిరుదమును వహించుటచేత, మహమ్మదీయమతమును గైకొనె ననిభ్రమపడి ఏకశిలానగర కైపీయతులో నట్లు వ్రాసియుందురు. అతఁడు మహమ్మదీయమతమును బుచ్చుకొనెననుట కాధారములు లేవు. చిత్రభారతమునం దీతనిప్రశస్తి యిట్లు పెర్కొనఁ బడినది.

"భుజబలభీమ ప్రతిగండభైరవ యిరువత్తుగండగోవాళ గండర
గండభేరుండ మండలీకమృగబేంటెగార సమరరాహుత్తరాయ సంగ్రా
మధనంజయ కోదండవిద్యాపాండిత్య రఘురామ యపరిమితభూదాన
పరశురామ నిరంతరభోగసుత్రామ యష్టదిగ్గజమనోభయంకర
దుష్టలాంకుశలారూపసరిగజాంకుశ ఇప్పత్తేళు దండియరనాయంకరతల
గుండగండ, హెన్నుకట్టుకుదిరికట్టు మండలీకరగండ యెంబిరుందగండ
సర్వబిరుదరకొమర, వేశ్యాభుజంగ, యనవరత కనకక్షర్వారదానధా
రాపరిపాహుధ్యనేక ప్రశస్తమధ్యమే మండలాధీశ్వర, భోగివంశపయః
పారావార రాకాసుధాకర, శ్రీచిత్తాంబుఖాన మహీమహేంద్ర"

కిమూర్మరుకైపీయతులో నీతఁడు బోయకులమువాఁ డైనట్లున్నది. "భోగివంశపయఃపారావారరాకాసుధాకర" యనిచెప్పుటచే నీతని యింటిపేరు "భోగి" అయియుండునని యూహింపఁదగియున్నది. పైని

వాసినవిషయములనుబట్టి యీశతకము హిందువుఁ డనిస్పష్టమయినది. ఇఁక నీతఁ డెప్పటివాఁ డనువిషయము నిర్ధారణము కావలసియున్నది.

శ్రీకృష్ణదేవరాయలు, ఉదయగిరి, కొండవీడు మొదలుగా గజపతులయధీన మందున్నదుర్గములను జయించి, పిమ్మటఁ గళింగదేశమును జయింపవలయునను నుత్సాహముతోఁ గోదావరినదిని దాఁటి కళింగదేశపర్యాణోన్ముఖుఁడై యున్నతఱిని తిమ్మరుసుమంత్రి, గోదావరినదికిని గళింగదేశమునకును నడుమనున్న అరణ్యాపంక్తులలోఁ బ్రయాణము గావించుట దుస్తరమనియు, దండయాత్రనింతటితో నిలుపుసేయుట మంచి దనిచెప్పుఁ గృష్ణదేవరాయలతో విన్నవించుటయు, నందుపై నాతఁడు భయము లేదనిచెప్పి ముందునకుఁ బోవుటయుఁ గృష్ణరాయవిజయమున నీకింది పద్యములలోఁ జెప్పఁబడియున్నది.

... ...పదిలంబుగ దళంబు హత్తించి జయోత్సాహంబున
మించి గజపతియున్న దేశంబునకుం గమకంబునం దమకంబుమీఱం
జనఁగొంచు నమ్మూమ్మరురాయగండ ప్రచండబిరుదాంకుం గనుంగొని యు
నంగునిమామగురునిం గ్రేణిసేయుంగలసుధీ చమత్కారంబున వెల
యుసాళ్వతిమ్మరుసు మంత్రిపుంగవుం డిట్లనియె.

చ. ఇతరులు శక్తులే తలఁప నేదులశోభలు నిజాముశోభలన్
గుతపనమల్కొనఁ గెలిచి గొబ్బున సర్వగిరీంద్రదుర్గముల్
జతురతఁ గైకొనన్ ధర నసాధ్యము నీకిఁక గల్గ దైన నం
చితయశ! యొక్కవిన్నపముఁ జేసెద వేదురఁ జిత్తగింపుమా!

ఉ. తిన్నదనంబునన్ గజపతిం గెలువం జను టొప్పుఁగాక యీ
పన్నశరణ్య! శైలవనపంక్తులుదాఁటి తదీయసీమలో
నన్నిలఁజూచి వారలు ఘనంబుగ మార్గము లడ్డగించినఁ
సన్నుతశౌర్య రస్తు మనసైన్యము జేరుట దుస్తరంబగున్.

చ. అనుటయుఁ బిన్ననవ్వు నగి యప్ప! యిదెంతటికార్యమయ్య! యీ
వనగిరులెంత! పస్తుతతి వచ్చుట యెంత! సమస్తదేశముల్
మనకు వశంబులయ్యెఁ బదమూనుచు సంశయంబు నె
మ్మనమున మానుచు న్దివిజసుంత్రిసమాన యటంచు బల్కుచున్.

క. ఆ వీరనృసింహాధరి
త్రీవరనందనుఁడు రణదతిస్ఫుటభేరీ
రావములు చెలఁగ నడఁచెఁ
దేవతలు నుతింప గజపతిన్ గెలుచుటకై.

ఈవిధముగా శ్రీకృష్ణదేవరాయలు కళింగదేశముపై దండెత్తి పోవునప్పుడు చితాప్రభానుఁ డటువదివేల సైన్యముతో నరణ్యాంత ములందాతని నెదిర్చె ననియు, రాయలాతనిని జయించి సింహాద్రికడ కేఁగి యటనిలచె ననియు నీక్రిందిపద్యములలోఁ జెప్పఁబడియున్నది.

శ. చనుచోఁ జితాప్రభానుం
డనువాఁడు ధరాధరాంతరాంతరసీమన్
గనుమలలో నటువదివేల్
ఘనశార్జధరుల్ చెలంగఁ గలహా మొనర్పన్.

ఉ. నాలుగు దిక్కులం గినిసి నట్టడవిం జరియించు నచ్చమూ
పాళి గలంగ బలెములు బాణములన్ మెఱు గీఁచెగుంపులన్
రాలఁ దుపాకులం బలుఫిరంగుల భంగము నొందఁ జేసి గ
గ్గోలుపడం గడంగి యెలగోలుబలుబు చలా బెలర్పఁగన్.

క. ముంగల నెసంగ రంగ
త్తుంగతురంగేద్రిఖురవిధూతరజంబుల్
నింగిఁ జెలంగఁ గళింగథ
రాంగణమున నిల్చె రాయ లద్భుతమతియై.

పం. చితాపుభానుఁడం గడింది చిచ్చు నార్చ నేర్చిన
చ్చితిం గదా ముదంబు మీఱి శీఘ్రి మీఁగజాధిపుల్
నితాంతకీర్తి ధాత్రిలోన నిండఁ గెల్చెదన్ ఘన
పితాపధీధితిం దిగంతభాగము ల్వ్యాపింపన్.

తే. అనుచు పొటూర్నారిసింహాద్రి కరుగుదెంచి
సకలచతురంగబలములు సరగ నపుడు
పరభయంకరవైభవపరికటలీల
పాళె మిడియించె వేడ్క సప్పార్థివుఁడు.

ఈపద్యములనుబట్టి యీసీతాపతిఖానుఁడు గోదావరిమొదలు సింహాద్రివఱకును గలమన్నెపుసీమ కధిపతియై గజపతులతో మైత్రి కలిగియున్నాఁడని స్పష్ట మగుచున్నది. ఈసంధ్యసీమలో సీతాపతి దక్క మఱియెవ్వరును శ్రీకృష్ణరాయల నెదిరించినవారు లేరు. సింహాద్రిచేరినపిమ్మట ఓఢ్రసామంతులు బలవంతులు పదాఱుగురు. కృష్ణరాయల నెదిరింపసంసిద్ధులగుటయు వారిని జయించుట కష్టమనితోఁచి తిమ్మరుసుమంత్రిమాటను విసర వచ్చినందులకు రాయలు విచారించుచుండఁ దిమ్మరుసు తనబుద్ధిప్రతిభచే భేదోపాయమున వారిని గెలిచి గజపతినిజయించి, యాతనికుమార్తెను కృష్ణరాయలకుఁ బరిణయము చేయించుటయుఁ దరువాతికథాంశములు, వానివివరములతో మనకిటఁ బ్రసక్తిలేదు.

కృష్ణరాయలు, గజపతినిజయించి పొట్నూరువద్ద జయస్తంభము నాటించినది. క్రీ.శ. ౧౫౧౬ సంవత్సరమని యాతని చరిత్రమున వ్రాసియుంటిని. కావున నాకాలమున నీసీతాపతిఖానుఁడు గోదావరి మండలమున్యప్రదేశముల కధికారియై గజపతులకుఁ బరాక్రమవంతుఁడైన సామంతుఁడుగానున్నాఁడనుట నిశ్చయము.

ఈసీతాపతిఖానుఁడు ఏకశిలానగరమువఱకును జయించి అచ్చట జయస్తంభమును వేయించి నట్లొకశాసన మున్నది. ఆశాసనమును హైదరాబాదు శాసనశాఖవారు డాక్టరు హీరానందశాస్త్రిగారియుపోద్ఘాతముతోఁ బ్రకటించినారు. అది సంస్కృతభాషలో దాదాపు ౧౫౦ పద్యములు గలదైనందున గ్రంథవిస్తరభీతిచే దాని నిందీయలేదు. శాసనకాలము తెలుఁగున నిట్లీయఁబడినది.

"స్వస్తి శ్రీవిజయాభ్యుదయశకవర్షంబులు ౧౫౩౫నగు రుధిరోద్గారి మాఘశుద్ధ ౫ ఆదివారమునాఁడు" (క్రీశ. ౧౬౧౩) ఈశాసన మువలన మన కీక్రిందివిషయములు దెలియుచున్నవి. సీతాపతిఖాను తాతపేరు నాగయ్య ఇతఁడుగొప్పపరాక్రమవంతుఁడు. ఇతనికుమారుఁడు మానయ. ఈమానయభార్య గౌరాంబ. ఈదంపతుల కుమారుఁడే చిత్తాఖాను. (సీతాపతి) ఈతని కిరువురుభార్యలు, మొదటియామె

దేవాంబిక. ఈమెయుం దిరువురు కుమారులు జన్మించిరి. మొనటియూ తనిపేరు "అవధూతఖాను" రెండవయూతఁడు, పురాంతకుఁడు. చిత్తాప ఖానురెండవభార్య అనుమాంబ. ఈమెయుందు మువ్వురు కుమారులు కలిగిరి. మొదటివానిపేరు. అమరయ్య. రెండవవానిపేరు భోగయ్య. మూఁడవవానిపేరు రామయ్య. చిత్తాపఖాన పరిభవపుత్తి డైనయవ ధూతఖాను శాసనకాలమునకుఁ బూర్వమే రణరంగమున నిహతుడ య్యెను. శత్రిభయంకరుఁడును రాజనీతినిపుణుఁడునగు నీచిత్తాపఖా నుఁడు శత్రివులను జయించి రాజుకొండ మొదలగునానేక దుర్గములను జయించెను.

అద్దంకి గంగాధరకవి తపతీసంవరణోపాఖ్యానములో నా గ్రంథకృతిపతియైనయబ్రిహింఘాదుషాతండ్రియగు కులీకుతుబ్‌షాహా, యీచితాపుఖానునిజయించి గౌతమీనదినిదాటిచెనని యీక్రింది పద్యములోఁజెప్పియున్నాఁడు.

సీ. కటకేశ్వరునిఁ దోలి కైవశంబుగఁ జేసెఁ
గొండంతజయముతోఁ గొండపల్లిఁ
గంపమంది చితాపఖానుండు గౌతమీ
తటిని లంఘించిపోఁ బుటము వెట్టె
బైడవిరాహుచపాంగణక్షోణిలో
వీఁగఁ దోలి బరీదు వెన్ను చూచె
సాగరగౌతమీసంగమస్థలమున
నడిదంబు గడిగెఁ బ్రిఖ్యాతిగాంగ
నప్పదిగాజులను దనకరియుఁగోరు
పెట్టికాపులఁజేసి ముప్పెట్టిఁ గొనియె
నితరధరణీశలాధీశు లెవ్వ రీము
పృథివిఁ గుషపనములుక చక్రేశ్వరునకు.

ఈకులీకుతుబ్‌షా హూణశకము గగిగి గగిరకె వరకును గోలకొండనవాబుగా రాజ్యమేలినవాఁడు. ఇతఁడు సీతాపతిఖానుని

క్రింద నున్నకంభము మెట్టను తీసికొనినట్లు పైగ్రంథములోనే యీ
క్రిందివద్యములోఁ జెప్పియున్నాఁడు.

సీ పడమటను సవాయి బసవనిగాఁ జేసి
యచట గొయ్యలకొండ నావరించె
తమదిమల్లాఖాను దక్షిణగబునఁ గొట్టి
హరియించెఁ బానుగి లాదిగిరుల
నత్తరంబున బరీ దోడిపాఱఁగఁ దోలి
మెతుకుదుర్గం బాక్రమించి మించెఁ
బ్రథమదిక్కున నొడ్డిసాత్రిసామంతుల
ధట్టించి కంబము మెట్టఁ గొనియె

గీ. నతనిఁ బొగడంగఁ దగదె యాచతురసీమి
రూఢిగిరిదుర్గలుఠనపోధ తేజు
వాహశిఖరాధిరోహ కేవంతమూర్తి
కుతుబశాహినిష్కృపాలు గుణవిశాలు.

మహామ్మదీయమహాయుగములోఁ గొమట్లాజు లక్ష్మణరావు పంతులుగారు కులీకుతుబ్ షాహానుగూర్చి వ్రాయుచు "సీతాపతిరాజు నోడించి కంబమునెట్టుగ్రామమును దీసికొనెను. ఇది ప్రస్తుతము నైజామురాజ్యములో నున్నది. దీని కిపుడు కమ్మంమెట్టు అనిపేరు" అనివ్రాసియున్నారు.

ఈశాసన మెవరికిని దానమొసంగివ్రాయించినదికాదు. జయ స్తంభమునిమిత్తము వ్రాయించినది. ఓరుగల్లువఱకునుజయించి, యచ్చట స్థాపించినజయ స్తంభముపై నున్నదగుటచే నావిజయకాలమే యీ శాసనకాలమనుట స్పష్టము. అంతకుఁ బూర్వమే సితాపఖాను మొదటి పుత్రుఁడు చనిపోయెను. రణములోఁ జనిపోవుటచే నప్పటి కాతని కిరువది-ఇరువదియైదేం డ్లుండియుండవలయును. దానినిబట్టి చితాప ఖానుజననము గరిష్ఠం పర్యంతమైయుండునని తేలుచున్నది. ఇతని జననము గరిష్ఠం పర్యంతమని కొందఱియభిప్రాయము. అది సత్య మైనఁ గావచ్చును. అం దసంభవ మేమియు లేదు. దీనినిబట్టి ఇబ్ర

హిమ్మపాదుపాకాలము నాఁటి కీతనికి నూఱేండ్లుదాఁటిపోవును. కావున పైనివాఁసినరెండవకైఫీయతునందలికాలమును పేరులును సరియైనవి కా వనుట స్పష్టము. ఇబ్రహిమ్మపాదుపాకాలమునాఁడు వేఱొక సితాఁపఖానుఁ డుండెనేమోయని పైనివాఁసినశాసనపఁరిచురణకర్తలు భావించిరి. కాని యీవిషయమును అద్దంకి గంగాధరకవిగాని పొన్నిగంటి తెలగనార్యుఁడుగాని చెప్పలేదు. ఇద్దరు చితాపఖానులుండిరని యెవరును జెప్పలేదు. కావున రెండవకైఫీయతుకర్తలుపేరులలోఁ బొరపాటుపడిరని యెంచి యీవాదమును విసర్జింతము.

కులీకుతుబ్‌షా క్రీ. శ. ౧౫౧౭-౧౫౪౩ నడుమ గోలకొండ పఁభువుగా నుండెనని పైనివాఁసియుంటిని. కాని యీతఁడు ౧౫౧౭లో స్వతంతుఁడయ్యేనేకాని యంతకుపూర్వము బహుమనీరాజుచే గోలకొండరాజ్యమునకుఁ బరిపాలకుఁడుగ నియమితుఁడై యుండుటచే నాతనికి గోలకొండసీమతోఁ సంబంధ మంతకుఁ బూర్వమునను గలదు. తపతీసంవరణోపాఖ్యానములోని కుతుబ్‌షా విజయములకాలములను గూర్చి అద్దంకి గంగాధరకవిచరితఁమున వాఁసెదను.

చితాపఖాను ఓరుగల్లును జయించి, జయస్తంభమును నాటించినది క్రీ.శ. ౧౫౩౩వ సంవత్సరము. అప్పటి కోరుగల్లు మహమ్మదీయులకిందనున్నది. కానిహిందువులకింద లేదు. తురుష్కులచే తీసివేయఁబడిన పాంచాలరాయ పార్వతీవిగఁహములను చిత్తాపఖాను మరల స్థాపించినట్లు పైశాసనములోని యీకింది రెండుశ్లోకములు చెప్పుచుండుటచే నాతఁడు తురుష్కులనుండియే యోరుగల్లును గైకొనెనని స్పష్టమగుచున్నది.

"పాంచాల్యై పరిభూతదైన్యబహులపోఁద్యత్కృపావేశతః
సాఁదా దత్తయవస్త్రజాతమమలమ్ యోగోపికావల్లభః
తం స్థానాచ్చలితమ్ దురితివిభవ త్పాంచాలరాయమ్మవున
రోభగేచిత్తాపఖానభూమిరమణ స్సింహాసనే స్థాపయత్ ॥" 3 అ.

"దేవీ శుంభనిశుంభదానవకులపోఁనూత్నలనోజృంభణా
రంభాకాకతిరాజ్యపీఠకమలా నాదిర్జగన్మాతృకా

యేనా స్థాపిపుపస్తురుష్కకుజనై రుచ్చాటితాస్థానతో
ధర్మ ప్రోశిలాపురే స హి మహోంశ్చిత్తాపఖానోన్నృపఃll" 33

ఒహుమనీరాజులలోఁ గడపటివాఁ డైనమహామ్మదుపాబలహీనుఁ
డగుటచే నాతనిసరదారులే యాతనికిఁ దిరుగుబాటొనర్చిస్వతంత్రి
లగుచున్నకాలమున నీచిత్తాపఖానుఁడు కుతుబ్ పాపరిపాలనములో
నున్నయోరుగల్లుపై దండెత్తి యాతనినోడించి యోరుగల్లునుస్వాధీ
నము చేసికొనియుండును.

చిత్తాపఖానుఁడు మహామ్మదీయులసేనానిగా రాజమహేంద్రి
వరమునఁ బ్రవేశించి క్రమక్రమముగా బలవంతుఁడై తెలంగాణా కేఁగి
యచ్చట కంభమువెట్టు దుర్గమునకుఁ బరిపాలకుఁడుగా నియమితుఁ
డయ్యెను. ఇతనిని నియమించినయాతఁడు క్రీ శ ౧౨౯౫లో
నొకసంవత్సరము రాజుగానున్న "కూర్రుఁడగుహుమాయూనుపాపా"
యనిశాసనపీఠికాకారులు వ్రాసియున్నారు. ఈవిషయము నింకను
బరిశోధింపవలసియున్నది.

క్రీ.శ. ౧౩౧౩ లో సీతఁ డోరుగల్లునుజయించినను నెంత
యోకాలము దానిని బరిపాలింపలేదు. కులీకుతుబ్షా తనప్రభువును
ధిక్కరించి స్వతంత్రిఁ డైనకొలఁదికాలములోనే అనఁగా క్రీ. శ.
౧౩౧౭-౧౩ వ సంవత్సరములోనే చిత్తాపఖానునిజయించి యోరు
గల్లుండి వెడలఁగొట్టినట్లుగన్పట్టుచున్నది.

ఈచితాపఖానునకు బెల్లముకొండపై యాధిపత్యమున్నట్లును
నితనికిని గుతుబ్ పాహాకును గొప్పయుద్ధముజరిగినట్లును నందొకమాఱు
పాహాయోడిపోయియు, మరల నతిప్రయత్నముచేసి చితాపఖానును
జయించినట్లును నప్పుడు చితాపఖాను కొండపల్లిలోనున్నగజపతిసర
దారులసాహాయ్యమును బడసియు విఫలుఁ డైనట్లును గన్పట్టుచున్నది.

శ్రీకృష్ణదేవరాయలు క్రీ. శ. ౧౫౧౫వ సంవత్సరములోఁ
గజపతులనుండి గొండపల్లిదుర్గమును బొనితోఁబాటుగ కమ్మంమెట్టును
స్వాధీనముచేసికొనియెనని తిరుపతిశాసనమునఁ జెప్పఁబడినది. అప్పటికి
గమ్మంమెట్టును నోరుగల్లును జితాపఖానుస్వాధీనమునుండితప్పిపోయి

కులీకుతాబ్షా స్వాధీనమునం దుండియుండును. ఆతనినుండియే రాయలు కమ్మంమెట్టును గైకొనియుండును.

కమ్మంమెట్టు కులీకుతుబ్షావశము కాఁగానే చితాప్ఖాను గజపతులసామంతుఁడై రాజమహేంద్రవరాజపూడికోటయందుండి రాయలనెదిరించి యుండెను.

కృష్ణదేవరాయలు గజపతినిజయించి యాతనితనయను వివాహమాడి పిదపఁ దానాతనినుండి గైకొనిన దేశమును మరల నాతని కిచ్చివేసెనని చెప్పుచున్నారు. ఆపాంతములు క్రీ.శ. 1513 వ సంవత్సరమునకుఁ బిమ్మట గజపతులపరిపాలనములో నున్నట్లు శాసనములు కన్పట్టుచున్నవి. కాలక్రమమున మఱికొంతకాలమున కాప్రదేశములు మరలఁ దురుష్కులస్వాధీనములైనవి. కృష్ణరాయలచే మరల నీయఁబడినప్పుడు చిత్తాపఖాను కమ్మంమెట్టుపాంతమునకేఁగెనా ? ఆతఁడచ్చట గజపతులసేనానిగాఁగాని పరిపాలకుఁడుగాఁగాని యుండెనా ? యనియాలోచింపవలసియున్నది. చిత్రభారతము పైశాసనకాలపాంతమున సంఘటితమయ్యెనో లేకతరువాత మఱియొకప్పుడు రచితమయ్యెనో తెలిసికొనుట కీవిచారణ మావశ్యక మగుచున్నది.

కృష్ణరాయల నెమర్చునాఁటి కీచితాపఖానునివయసు దాదాపుగ నఱువదియేండ్లుండును. ఈవయసున నీతఁడు మరల నిజామురాష్ట్రమున కేఁగి యాధిపత్యమును స్వీకరించెననుట కవకాశము లేదు. ఓరుగల్లు మహమ్మదీయులనుండి యితనిపరిపాలనము లోనికి రాలేదు. ఓరుగల్లునందు నుహూన్నతపదవియందుండఁగనే చిత్రభారతము పుట్టినదని యనుకొనవలయునేగాని, యాపాంతమునుండి పరాజితుఁడై వచ్చి మరల నంతకంటె తక్కువస్థితిలో నచ్చటి కేఁగినప్పుడు రచిత మయ్యెనని తలంపరాదు. ఇంతకును 1513 వ సంవత్సరమునకుఁ దరువాత నాతఁడు మరల నాపాంతమున కధికారిగాఁ బోయియుండె ననుటకాధారములు లేవు. చితాప్ఖాను క్రీ.శ. 1530 పాంతమున రాజమహేంద్రవరమునకును రాజపూడికిని నడుమ నడవిమార్గమధ్యమున 1520 యేండ్లవయసున నవసరాల పెద్దిరాజుచే బోత్సహింపఁబడిన కుల్లీకుతుబ్షాసైనికులచే వధింపఁబడియుండునని తలంపవలసియు

న్నది. ఈవిషయమునుగూర్చి మరల నద్దంకి గంగాధరకవిచారిత్రమునఁ బ్రస్తావించెదను.

ఈచర్చనుబట్టి కవికాలము క్రీ శ. ౧౭౯౦-౧౮౩౦ నడుమ వనియుఁ జిత్రభారతము క్రీ.శ. ౧౮౦౩-౧౮౧౭ నడుమ రచితమయ్యె ననియు స్పష్టమగుచున్నది. ఈసందర్భమునఁ గృతిపతియైన పెద్దనామాత్యునితండ్రిమాదయకు గురువగుకఁదాళఅప్ప యెవ్వరనుప్రశ్నకు సమాధానమీయవలసియున్నది. ఈయప్పపండితునిగూర్చియు సీతని పుత్రిపౌత్రులనుగూర్చియు, తెనాలిరామకృష్ణునిచరిత్రమున వ్రాసి యున్నాఁడను. ఈయప్పపండితుఁడు కిరూరివేదాదికి గురువైనయప్ప పండితుఁడు కాఁడనియు నాతనితాతయైన యప్పపండితుఁ డనియు, నిశ్చయింపవలసియున్నది ఇతనికాలము క్రీ.శ. ౧౭౭౦-౧౮౦౦ అయి యున్నది. ఎనుములపల్లి మాదయకాలము ౧౭౫౦-౧౮౧౦ అయి యుండునని నిశ్చయింపవచ్చును. ఆతఁ డీయప్పపండితునిశిష్యుఁ డనుట కభ్యంతర ముండదు.

ఈధర్మకవిగురువైన పరాశరరంగనుకవునుగూర్చికూడఁ దెనాలి రామకృష్ణకవిచారిత్రమున వ్రాసియున్నాఁడను.

శ్రీవీరేశలింగముపంతులుగారు కవులచారిత్రమున నప్పపండితు లిరువురున్నట్లు తలంపక యిరువురు నొకేవ్యక్తియనిభావించుటచేఁ గవి కాలనిర్ణయమునఁ గొంతభేదము కలిగినది. మఱియు శ్రీపంతులుగారు చిత్రభారతమందలి యష్టమాశ్వాసాదియందుఁ గృతిపతిని సంబో ధించిన:—

క. "శ్రీరంగరాజసేవా
పారంగతహృదయ! కమలభవవంశపయో
పారావారసుధాకర!
మానసమానావతార! మాదయపెద్దా!"

అనుపద్యములోని "శ్రీరంగరాజు"ను మానవునిగాభావించి కాలనిర్ణయ మొనర్చిరి. శ్రీరంగరాయనామధారు లారవీటివంశములోఁ దప్ప మరి యొక వంశములోఁగన్పడరు. అళియరామరాయలతండ్రి శ్రీరంగరాజు చితావఖానుకాలములో నున్నాఁడు. కానియాతఁడు పరిపాలకుఁడుగా

నున్నట్లు కాన్పింపదు. ఎనుముఁపల్లి పెద్దనామాత్యునకును నా శ్రీరంగ రాజునకును ప్రభుసేవక సంబంధమున్నదనుట కాధారములులేవు. పెద్ద నామాత్యున కిష్టదైవము ధర్మపురమందలి నృసింహస్వామియైనట్లాశ్వా సాద్యంతపద్యములవలనఁ దెలియుచున్నది. అయినను నాతఁడు శ్రీరఁగే శ్వర పదభక్తుఁడుగూడ నై యుండుననియుఁ బై పద్యములోని శ్రీరంగ రాజు శ్రీరంగమందలి దేవుఁడనియు నెంచఁదగియున్నది. ఎనుములపల్లి వారిలో రంగనామధారులున్నారు. కృతిపతి పెదతండ్రియైన నారయ కుమారుని పేరు రంగనాథుఁడు. ఇతనిని రంగరాజు అని కూడఁగవి వ్రాసియున్నాఁడు.

శ్రీపంతులుగారు వ్రాసిన శ్రీరంగరాజులకును గృతిపతి యైన పెద్దయామాత్యునకును నేమియుసంబంధము లేదు. వారికంటెఁ బెద్ద యామాత్యుఁడు నూఱేండ్లు పూర్వుఁడు.

శ్రీరంగమందలిదేవుని గవులుసామాన్యముగా శ్రీరంగేశుఁడ నియు రంగనాథుఁడనియు వ్రాయుచుందురుకాని శ్రీరంగరాజని వ్రాయుటలేదు. ధర్మనకవి యట్లులఁ జెప్పెనో తెలియదు. కవి "శ్రీరంగనాథ"అనివ్రాసియుండగా విలేఖకులు "శ్రీరంగరాజ"యని మార్చి రేమో! నిజముగా శ్రీరంగరాజు మానవుఁడై యాతనియొద్దఁ బెద్దయామాత్యుఁ డెప్పు డైన సేవకుఁడుగా నుండెనేని యావిషయము కృత్యాదిపద్యములలోఁ జెప్పకుండ నుండఁడు. "సేవాపారంగతహృ దయ"అను వాక్యముకూడ శ్రీరంగరాజు దేవుఁడనియే స్ఫురింపఁజే యుచున్నది.

కావునఁ బైపద్యములోని శ్రీరంగరాజు దేవుఁడనియే నిర్ణ యింతము.

చిత్రభారతమును గృతినందిన యెనుములపల్లి పెద్దనామాత్యుఁ డును, చిన్నతనమున సీతాపతికాశ్రీయమిచ్చిన పెద్దిరాజును ఒక్కవ్య క్తియేయని యనుకొనుచున్నారు. నామ సామాన్యముచేఁ గలిగిన భ్రమతప్ప సత్యమందులేదు. కృతిపతియింటిపేరు ఎనుములపల్లివారు.

పెద్దిరాజుయొక్క యింటిపేరు అవసరాలవారు. పెద్దిరాజునివాసము గోదావరిమండలము. కృతిపతినివాసము నిజామురాష్ట్రము.

చిత్రభారతమున నేకశిలానగరము నీకింది సీసపద్యములో వర్ణించి, యందుఁ గృతిపతికి ప్రజ్ఞానిధిమ్మామాత్యుఁడు దేవాలయమును గట్టించినట్లు కవి చెప్పియున్నాఁడు.

సీ. అక్షయాక్ష్మాభారదక్షదక్షిణభుజాకాక్షేయకక్షత్రిరక్షితంబు
కూటకోటీశాతకుంభకుంభప్రభామండితాంభోజాప్తమండలంబు
గంధసింధురధానగండాంధమత్తపుష్పంధయ ఝుంకారబంధురంబు
విశ్వవిశ్వంభరానశ్వరైశ్వర్య ప్రదాశ్వరత్నప్రవాత శాశ్వతంబు
తే. సంతతోత్సవ తోషితశంభులింగసమ్ముఖేందు శిలానందచారుమంట
పస్థలీన్నృత్యదంగనాపాదరణితనూపురంబగు నేక శిలాపురంబు.
మ. అలఘుప్రాభవుఁడైన మాదవిభు తిమ్మామాత్యముఖ్యుండు తా
నెలయూరన్ రజతాచలంబుగతి లక్ష్మీశాలయంబర్థిని
శ్చలభక్తి న్వెలసిల్లఁజేసి మఱిపాంచాలీశ్వర ప్రాంగణ
స్థలిఁగట్టించె సువర్ణకుంభ విలసత్సౌధంబు నోర్గంటిలోన్.

ఏకశిలానగరమునే ఓరుగల్లందురు. ఇప్పుడువరంగల్లనుచున్నారు. సీతాపతి ఏకశిలానగరమును జయించి రాజ్యస్థాపనము చేసినప్పుడీ పెద్దయ, సింగయలు మంత్రులైయుండిరి.

ద్వితీయాశ్వాస ప్రారంభమున.—

క. శ్రీధర్మపుర నృసింహా
రాధనతాత్పర్య! బుధరక్షామణి! భా
తీధవనుత! యెనుములపలి
మాధవతనుజాత! పెద్దమంత్రివరేణ్యా!

అని చెప్పియుండుటచేత సీతనినివాసము నిజామురాష్ట్రమందలి ధర్మవరమైన నైయుండును. కవియునిజాంరాష్ట్రివాసుఁడే. అచ్చట మహబూబుమండలములో చరిగొండయనుగ్రామమున్నది. ఆగ్రామమును "చరిగొండసీమ"యని యందురు.

ఈకవినివాసమూ గ్రామమైయుండునని తోఁచుచున్నది. కృతిపతివంశీయులను వర్ణించినపద్యము లీగ్రంథమున చాలఁగలవు. సీతా

పతిమూలమున నిదిపఱకే పెద్దదయిన యీకవిచారిత్రము నిక్కఁబెంచి
వ్రాయఁజాలక యీతనికవిత్వశైలి దెలియుటకై కొన్నిపద్యములుదా
హరించి విరమించుచున్నాఁడను. ఈతనికవిత్వము స్రౌఢమై రసవంతము
గానున్నది.

చ. భువనములంబ్రిసిద్ధిఁగని పొల్చిన సద్ద్విజకోటికన్న నె
క్కు-వయగు హంసచక్రములు గోరిభజింపఁగ నంబుజాక్షుఁ బె
క్కు-విభములన్ స్మరించుపలుకుల్ శ్రుతియోగ్యములై చెలంగము
క్తివనితచేతకీరమనఁ జేటికుండరుదెంచె వేమకెన్. ౧ఆ

ఉ. ఇమ్మునినాథుఁడే పనికి నీగతి ఘోరతపంబుసేయనె
య్యమ్మున బూనెనో కడుభయంకరమై ప్రసరించునిట్టితే
జమ్మున నెల్లలోకములు స్రగ్గనెవాయువులేనిచోట దీ
పమ్మున బోలె వీఁడచలభావమునొందె దృఢవ్రతస్థుఁడై ౨ఆ

ఉ. ఓసిదురాత్మకాల ! వినయోక్తులచే ననువెట్టిజేయుచే
రాసలుమాను, నిప్పుచెదలంటఁగ నేర్చునెబల్మిఁ బైఁ బడం
గా సమకట్టిచేరితవి గానఁ దురంగమవైచరింపు నీ
సైసొబగెల్లఁ బొల్లువడమర్త్యునిమోచి ధరాతలంబునన్. ౩ఆ

వ. నరపాలత్వము దోషహేతువు మహేంద్రత్వంబు వీక్షింపన
స్థిరమంభోరుహ సంభవత్వము మదింజింతింప లోలంబునీ
నిరతింజెందఁగనేల యంచు నెఱుఁగూన్కిన్ వైష్ణవుల్ దేవతాం
తరమంత్రాంతర సాధనాంతరములన్ వర్జించి శుద్ధాత్ములై. ౪ఆ

చ. కురులు మొగంబునప్ జెదరఁ గ్రొమ్మడియించుకవీడఁ జెక్కులన్
జిఱునగవుల్ దొలంక మృదుచేలము జాఱఁగఁ గన్నదోయి క్రో
మ్మెఱుఁగులు చిందనెల్చెలియమేను గరంబున నూఁదినిక్కిత
త్తఱమును వేడ్కయుంబెనఁగఁ దన్గను కామినిఁజూచె నత్తటిన్. ౫ఆ

చ. వినుమనఘాత్మ ! నన్ను నరవింద దశేక్షణుఁ డింతవానిఁగాఁ
బెనిచెనటైన నీనృపతి భీతిలిచేరినఁ గాచినాఁడ నీ
తనికయి చచ్చుటొండె రణధారుణిలో గెలుపొండెమేలుగా
కనివినిపింపుమీ కొలువునందు బలాదులెఱుంగునట్లుగన్. ౬ఆ

ఉ. ఆజగదేకవీరుఁడగు నర్జునుఁ డందఱికన్నిరూపులై
రాజితపుంఖ సాయకపరంపర లభ్రమునిండ నాత్మసే
నాజనులెల్లనుబ్బగ దనంబు దునార్వ్వర నొక్కపెట్టునం
గాజుపడంగనేసెఁ దెలిగన్నులఁ గెంవునొలంక వెండియున్. ౭ఆ

ఉ. ఇంత దలంక నేల ధరణీశ్వర యీరణభూమిఁ బడ్డభూ
కాంతులలోన నొక్కరుని గ్రక్కునఁనిచ్చెద వేఁడుమన్న నా
యంతకనందనుండు వినయంబున హస్తయుగంబు మోడ్చి దై
త్యాంతక ! యీచతుర్దన నృపాగ్రణినిమ్మన నాతఁడిట్లనున్.

ఈకవి పూర్వకవులను నుతించుటలో బమ్మెరపోతనామాత్యుని గూడఁ జేర్చియున్నాఁడు. పోతనామాత్యుని నుతించినవారిలో నీతఁడే మొదటినాఁడు. పోతనచారిత్రమున రామాభ్యుదయకర్త మొట్టమొదటఁ బోతనను నుతించెనని వ్రాసియుంటిని. అప్పటి కీధర్మనామాత్యునికాలము సరిగాఁ దెలిసికొనక యట్లు వ్రాసితిని. పోతనామాత్యుఁడు భాగవతము కీ.శ. ౧౪౮౦ ప్రాంతమున రచియించియుండునని యీతనిచరిత్రమున నిర్ణయించియున్నాఁడను. పోతనయు నీధర్మనామాత్యుఁడును సమీపగ్రామనివాసులును సమకాలీనులు సగోత్రీకులునైయుండియుందురు. ధర్మనకంటెఁ బోతన యిరువది ముప్పదేండ్లుపెద్దవాఁడైన నై యుండును.

---

114 చరిగొండ నరసింహకవి

ఇతఁడు శశిబిందుచరిత్ర మనుపద్యకావ్యమును రచించెనని యు, కీ.శ. ౧౬౦౦ ప్రాంతమువాఁడనియు, నీతని నివాసము మహబూబు నగరమండలమందలి చరిగొండ యనియు గోలకొండ కవులసంచిక తెలుపుచున్నది.

అప్పకవి, శశిబిందుచరిత్రమునుండి యీక్రిందిపద్యములను లక్ష్యములుగాఁ గైకొనియున్నాఁడు.

క. నాకొకసుతుఁడైనను నీ
ధాకకు నిచ్చెదరె కటకటా మనుబోట్లం
జేకొని సంరక్షింపక
నీకిటు లుచితంబె యురవణింప నరేంద్రా.

ఉ. పయ్యెదఁ బాపి గుబ్బలను బాహుల్ బట్టఁగనిచ్చి మోవిపై
దియ్యనిమోవియు న్మనసు దీరగఁ గోరిలఁగ నిచ్చి యిప్పుడో
తొయ్యలి నీవి ముట్టినను దోరిచెద వేనుఁగు నిచ్చియంకుశం
బియ్యక కయ్యమాడఁ దగునే ననుఁ నీగతి నేఁచఁ బాడియే.

౩అ ౩౦౭

క. నూవుంబువ్వునుసంపెఁగ
పూవుఁ గెలిచి బిరుసుము త్తెపుంజల్లి దగ
ద్దాపైచె సనఁగ ముంగర
తోవనరుహనేత్రినాస తుల లే కొప్పున్. ౩అ౩౫౭

అప్పకవి శశిబిందుచరిత్రికర్త చరిగొండనృసింహుఁ డనిచెప్ప లేదు. కాని నృసింహాకవిగ్రంథము నాతఁ డెఱిగియున్న ట్లీక్రిందిపద్య మువలనఁ దెలియనగుచున్నది.

చ. కొలఁదిగ మున్ను చెప్పెఁ జరికొండనృసింహుఁడు వెల్ల యంచు నీ
వల నగసాలికుద్రపనివాఁడును మొల్క లటంచుఁ గూరిచెం
దెలియక కొంద ఱట్లు వికృతిం బదమధ్యమునన్ లకార రే
ఫలఁ దలపై యుకారమును బాపుదు రార్యులు నవ్వునట్లుగన్.

అప్పకవీయము. ౫ఆ ౧౧౨

దీనినిబట్టి యీకవి కందుకూరిరుద్రకవికిఁ బూర్వుఁ డనుట స్పష్టము. ఈనరసింహాకవి చిత్రభారతమును రచించిన చరిగొండ ధర్మన్నకు సోదరుఁ డని యనుచున్నారు. అది సత్యమే యగునని నా యభిప్రాయము. ఈ శశిబిందుచరిత్రాంధ్రకథ యేదియో యిది యెవరి కంకిత మయ్యెనో యేమియుఁ దెలియరాలేదు. ఇతఁడు ధర్మ న్నకు సోదరుఁ డగుట క్రీ. శ. ౧౫౫౦ ప్రాంతమువాఁ డని నిర్ణయిం పనగును. చిత్రభారతమునం దీనరసింహాకవి ప్రశంస లేదు.

115 కాకునూనిగంగాధరుఁడు

ఈతఁ డేకులమువాఁడో ఎప్పటివాఁడో ఎచ్చటివాఁడో ఏమి యుఁ దెలియదు. రామాపెద్దగడజగ్గకవి సంపాదించిన ప్రబంధరత్నాకరమునందు కాకమాని గంగాధరుని బాలభారతములోనివని వ్రాసి యుంచిన యీక్రిందిపద్యములను ప్రబంధరత్నాకరమునుండి యుదాహరించుచున్నాఁడను. పాంచాలీ పరిణయాది ప్రబంధములను రచించిన కాకమానిమూర్తికవికిని ఈతనికిని ఏమయిన సంబంధముండెనేమో! తెలియదు. మూర్తికవి పూర్వులలో నీతఁ డగపడుట లేదు.

దోనేరుకోనేరుకవి భాగవతమునకు బాలభాగవతము రచియించినట్లు యితఁడు బాలభారతమును రచియించియుండును ఉదాహృత పద్యములనుబట్టి యీతనికవిత్వము రసవంతముగా నుండునని తోఁచుచున్నది.

శా. క్రీడాలోలతదంతకోరకశిఖం గీలించి భూచక్రమున్
గ్రోడగ్రామణి మించి యెత్తి ఫణు లక్రూద్రానుమోదంబునన్
క్రూడభోగము లెత్తి చూడఁగ దిశాకుండాలరాణ్మండలిన్
వ్రీడం బొందఁగఁజేయుదంతిముఖు నిర్విఘ్నార్థమై కొల్చెదన్.

శా. శ్రీరామాయణకావ్యకల్పన విరించిన్ వేదఘంటాపథో
ద్ధారప్రౌఢమనీషి సర్గమునిమార్తాండున్ దపఃకీర్తిల
క్ష్మీరమ్యున్ భువనైకవంద్యఁ డగువాల్మీకిం గపిగ్రామణిన్
ధారాళస్థిరభక్తి యుక్తిఁ దలఁతున్ దత్త్వజ్ఞచూడామణిన్.

శా. సంసారార్ణవపారగుం బరమహంస వ్రాతచూడాపదో
త్తంసంబున్ శ్రుతిసంకరోద్ధరణపాధఃక్షీరభేదక్రియా
హంసంబున్ జగదేకవంద్యు జలదశ్యాము న్మహాపాతక
ధ్వంసాభారతు భారతామృతనిధిన్ వ్యాసున్ ప్రశంసించెదన్.

సీ. కైవార మొనరింతు గంభీరసాహిత్య
ఘంటాపథోద్భాసుఁ గాళిదాసు
వర్ణింతు నుద్వేలవాణీసుధాపూర
పాథోధిపరిబాణు భట్టబాణుఁ
బ్రబుతింతు నుద్దండభాషాసమాక్షిప్త
హరబాహుకేయూరుఁ డగుమయూరు
సన్నుతిగావింతుఁ జాటుధారాప్రౌఢి
గోమలతాయత్తు సోమదత్తు

గీ. భక్తి నంజలి రచియింతుఁ బ్రవరసేన
భాసశివభద్రభవభూతి భట్టహర్ష
భారవిమురారి హేరంబచోరులకును
మణియుఁ దక్కినసుకవుల మదిఁదలంతు.

క. శబ్దార్థరసవిశారదు
శాబ్దికమూర్ధన్య శబ్దశాసనబిరుదున్
శబ్దాయమానవిస్ఫుర
దబ్దఘటారభటి నన్న పార్యునిఁ దలఁతున్.

ఉ. ఆంధ్రకవిత్వతత్త్వసముదంచితకీర్తునిఁ దిక్కయ్యజ్వ నీ
రంధ్రతరపరిభావనిధిఁ బ్రస్తుతిసేయుదు (?) నుల్లస
త్కుంభ గభీరమంజుతరగర్జిత విభ్రమభవ్యభంగి నై
రంధ్రిక యైన చాటుమధురస్ఫుట బంధురవాగ్విజృంభిగన్.

క. ఇందిరపరిష్వంబనపురి
సాంద్రమహేంద్రాశ్మకాంతి సంతతులను ని
స్తంద్రంబై విలసిల్లెను
చంద్రాతపధవళచందన శాలాయుతమై.

గీ. ఇంద్రమణిజాలకములందుఁ జంద్రముఖుల
వాలుఁగన్నులు యమునయావర్తములను
మెలఁగి యూడెడువాలికమీ లనంగ
.....కనుపట్టు నీపట్టణంబునందు.

గీ. పురుహూతవిస్ఫూర్తి భూమండలం బెల్ల
భుజవిటంకంబునఁ బూనినాఁడు
గీర్వాణదుర్వారుఁ గేశిదానవుఁ గొట్టి
విజయలక్ష్మియుక్తి వెలసినాఁడు
లచ్చినెచ్చెలికాని లలితోరుపీఠికఁ
బొడమినభూఁబోఁడిఁ బొందినాఁడు
నవయుగద్వీపభూనాథ మూడారత్న
మిత్రశాసనలీల మెఱసినాఁడు

గీ. విమలకీర్తిమందాకి నీ వీచినకర
పూరపాతాళమర్త్య విబుధనివాసుఁ
డై కరం బొప్పుస్తోమాన్వయ ప్రభుండు
బారుకీర్తి పురూరవశ్చక్రవర్తి.

శా. చుత్తారాతి మహోంనకార పటలీమార్తాండుఁ డుద్భాటికా
దత్తోద్యత్తురగావళీ ఖురపుటోత్పన్న క్షమాధూళికా

యుత్తాంభోధి యయాతిఁ జెప్పఁదగు నుద్యద్వజ్రిధారాప్రభా
జిత్తెజుక్సితకీర్తి శ్వేతకదళీశ్రీ నూతనాంభోదమున్.

గీ. అట యుధిష్ఠిరుఁ డప్పంకజాక్షీ థౌమ్య
దత్తవహ్ని ధూమకందళితశిఖలు (?)
మగువఁ గూడినరాయంచ మధుపశబల
నలినములఁ బోలెను ప్రదక్షిణంబు సేసె.

శా. ఆలజ్జావతి థౌమ్యుపంపున శిఖివ్యాలోలకీలాలిపై
నోలి వ్వేల్చినలాజరాజి పవనపోద్ధూతవారాశివీ
చీలోలోద్ధతవిద్రిమాటవి నధిక్షేపించుకట్టాణిము
త్యాలో నాఁ గనుపట్టె నట్టియెడ నందభ్రాజహంసంబుగాన్.

గీ. వరుఁడు కెంగేల నక్కన్యచరణపుటము
సన్నెకంటిపై నిడ నొప్పె శత్రియువతి
చూడమాణిక్యములమోఁదఁ గూడఁ జేయు
లీఁ బ్రకటింపఁబూనినకేళి మెఱయ.

శా. చంచత్కీర్తిసరస్తటీ మరకతచ్ఛాయాకదంబంబు గ్రొ
మ్మించు లొస్సికిఁనఁదమ్మి లిమ్మలను గిమ్మీరంబులై యుంట సం
ధించున్ వాసనఁ జంచరీకములు మందీభూతసందేహతన్
సంచారించుచు నల్లకల్వవిరులన్ ఝుంకారశంకారులై.

శా. ధారాపాతవిభాతి శీతకరకాంతస్ఫారగేహంబు వీ
యూరం జండిక్రమోఁద బర్వను రుచున్ (?) వ్యూఢాంబుధారాళితన్
జేరున్ జాతకపంక్తి చిత్తములు రంజిల్లన్ మయూరంబులున్
సారస్యంబుల లాస్యము ల్మెఱయు నుత్సాహించి భూపాలకా.

అగస్త్య పండితకృత మైనబాలభారత మనుపండ్రెండుసర్గలు గలసంస్కృతకావ్య మొకటి తంజావూరు పుస్తకభాండాగారమునఁ గలదు. దాని కిది యాంధ్రీకరణమేమో తెలిసికొనవలసియున్నది. ద్వితీయ పరితాపరుద్రుని యాస్థానముననుండి విద్వానాథుఁ డనిబిరుద మొందిన యగస్త్యపండితుఁడే సంస్కృత బాలభారతకర్త. శ్రీకృష్ణదేవరాయనికడ ప్రధానమంత్రియై జగద్విఖ్యాతుఁ డైనసాళువతిమ్మర సీబాలభారతమునకు మనోహర యనువ్యాఖ్యను రచించెను. ఈబాల భారతమాసంస్కృతకావ్యమున కాంధ్రీకరణమైనచో, నీకవి వదునా అవ శతాబ్దివాఁ డనిచెప్పవచ్చును. ఎట్లయిన నితఁడు క్రీ. శ. గఅఓం ధాఁటి యీవలకు రాఁడు.

మనకు లభించినవద్యములలోఁ సంస్కృతకవులను నన్నయ, తిక్కనలను వర్ణించినవద్యములు కన్పట్టుచున్నవి. ఇతనికవిత్వము సంస్కృత బహుళమై యించుక క్లిష్టమైనను. మనోహరముగానున్నది.

పోలుగంటి చెన్నశౌరి బాలభారతము నాంధ్రమున వచన కావ్యముగా రచియించెను. సంస్కృతబాలభారతమున కాతఁడు వచన రూపమునను నీతఁడు పద్యరూపమునను నాంధ్రీకరణములను వెలయించి చిరేమో? 'కాకుమాను'అను గ్రామము గుంటూరుమండలమున బాపట్లతాలూకాలో నున్నది. ఈగ్రామనామమునుబట్టి యీకవి యించి పేరు వచ్చియుండును. ఈతఁడాగ్రామవాసుఁడేమో!

116 తాళ్ళపాకతిమ్మక్క

ఈకవయిత్రిభర్త తాళ్ళపాకఅన్నయాచార్యులు, ఈతని చారిత్రము నిదివఱకు వ్రాసియున్నాఁడను[1] అన్నయాచార్యుల కీమె పరిణయభార్య. తిరుమలాంబ, తిమ్మాంబయని పర్యాయనామములు.

ఈమెసుభద్రాకళ్యాణమనుగేయకావ్యమును రచియించెను. ఈమెకుమారుఁడు నరసింగన్న. గ్రంథాంతమున నీకవయిత్రి తనను గూర్చి యిట్లు చెప్పుకొనినది.

"అవనిలో తాళ్ళపాకాన్నయ్యగారి
తరుణి తిమ్మక చెప్పె దాను సుభద్ర
కళ్యాణమనుపాట కడుమంచితేట
పలుకుల; నీపాట పాడినా విన్న
శ్రీహరివారికిచేరువైయుండు
నానాట పాపములు నాశనంబౌను
ఆప్తులు బంధువు లనువొందఁగలరు
సప్తసంతానములు సమకూరఁగలవు."

అన్నయాచార్యులు జీవితమునునేను బ్రకటించినపిమ్మట శ్రీతిరుపతిదేవస్థానమువారు ప్రకటించిన యన్నయాచార్య చారిత్రమును

---

[1] ఆంధ్రకవితరంగిణి సం ౬ పుట ౧౫౫

జూడఁగలిగితిని. ఆచారిత్రము అన్నమాచార్యుని మనుమఁడును అష్ట మహిషీకళ్యాణాది ద్విపదకావ్యములను రచించిన మహాకవియునగు చిన్నన్నవాసినది. దానికి కీ. శే. శ్రీపతిభాకరశాస్త్రులుగారు విపుల మగుపీఠికను వ్రాసియుండిరి. ఈగ్రంథము నాకు దినఅకు లభించియుం డకపోవుటచే నన్నమాచార్యునిగూర్చిన విషయములఁ గొన్నిటినందు వ్రాయ ననువైనదికాదు. వాని నాతనియర్థాంగి యగునీతిమ్మక్క-చారిత్రమున వ్రాయ భాగ్య మలవడినది.

అన్నమయ్యముత్తాత నారాయణయ్య; తాతవిట్టలయ్య, తండ్రి నారాయణయ్య, తల్లిలక్కమాంబ "ఈమె మాడుపూరి మాధవ స్వామిభక్తురా లఁట! అదియామె పుట్టినింటివారియూరు గాఁబోలును. మాడుపూరు కడపజిల్లా సిద్ధవటము తాలూకాలో నున్నది." అన్న మాచార్య జననాదికమునుగూర్చి శ్రీపతిభాకరశాస్త్రులుగారు పీఠికలో నిట్లువ్రాసియున్నారు. "అన్నమయ శక ౧౩౮౬ కీ. ౧౪౩౫ క్రోధి వైశాఖమాసమున విశాఖనక్షత్రమున జన్మించినాఁడు. పన్నిద్దరాళ్వా రులలో ముఖ్యులగునమ్మాళ్వాను (శఠకోపయతి) కూడ వైశాఖవిశా ఖనే జన్మించిరి. జన్మోత్సవము పుట్టిననక్షత్రమును బట్టియును, నిర్వా ణోత్సవమును చనిపోయినతిథినిబట్టియును జరుపుట సాంప్రదాయము. వైశాఖమాసమున విశాఖనక్షత్రము పాయికముగా పూర్ణిమాతిథికి వచ్చును. కనుక వైశాఖపూర్ణిమ జన్మతిథిగాఁ గూడ నిర్ణయింపవ చ్చును. శక ౧౪౩౫ క్రీ.శ. ౧౫౦౩ దుందుభి ఫాల్గుణద్వాదశినాఁ డాతఁడు దివ్యధామమందినాడు. ఆతని జీవితపరిమాణము ౮౫ ఏండ్లు. ఇటుచూడఁగా నేటికాతఁడు జన్మించి ౫౩౮ ఏండ్లయినది. దివ్యత్వ మంది ౪౪౫ ఏండ్లయినది.

వేదాంతదేశికులు శ్రీవేంకటేశ్వరస్వామివారి గుడిఘంటయు శ మున నవతరించిరని ప్రఖ్యాతి. మనయన్నమాచార్యులు స్వామినంద కము (ఖడ్గము) నంశమున నవతరించిరని ప్రఖ్యాతి."౧

అన్నమాచార్యులు క్రీ. శ. ౧౪౦౮లో జన్మించి ౯౫ సంవత్స రములు జీవించి, ౧౫౦౩ వ సంవత్సరములో స్వర్గమును జేరెనని

---

౧ అన్నమాచార్య చరిత్రపీఠిక ౨-3 పుటలు

నేనిదివఱలోవ్రాసియుంటిని. అన్నమయ్య చనిపోయిన దినమునుగూర్చి భేదము లేదు. కాని జన్మదినవిషయమున భేదమువచ్చినది. శీశాస్త్రి లుగారేయూహారము ననుసరించి క్రీ.శ. ౧౫౨౨ వసంవత్సరము జన్మ దినమని నిర్ణయించిరో చెప్పలేదు.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవర్షంబులు ౧౩౨౬ అగు నేటి క్రోధిసంవత్సరమందు తాళపాక అన్నమాచార్యులు అవత రించిన పదాఱుయేండ్లకు తిరువెంగళనాథుడు ప్రత్యక్షమైతే అది మొదలుగాను శాలివాహనశకవరుషంబులు ౧౫౨౨ అగు నేటిదుందుభి సంవత్సర ఫాల్గుణ బ౧౨ నిరుథానకు తిరువెంగళనాథ దేవునిమీద అంకితముగాను తాళపాక అన్నమాచాల్యులు విన్నపంచేసిన అధ్యాత్మ సంకీర్తనలు" అనుకావ్యములు తాళ్ళపాకవారిగేయములు చెక్కిన రాగిరేకుపై వ్రాసియున్నది. దీనిసిబట్టి తిరుపతి దేవస్థానము ప్రకటించిన రిపోర్టులో నిట్లువ్రాసియున్నారు.[1]

ఈరిపోర్టును వ్రాసిన సాధుసుబ్రహ్మణ్యశాస్త్రి బి. ఏ. గారు. రాగిరేకుపై లిఖితమై పైవాక్యములోనున్న "క్రోధిసంవత్సరమందు" అనువాక్యమును "తిరువెంగళ నాథుండు ప్రత్యక్షమైతే" అనువాక్య ముతో నన్వయించి అన్నయ్యాచార్యుల జననమును నిర్ణయించినారు. శ్రీప్రభాకరశాస్త్రిలుగా రావాక్యమును "అన్నవాచార్యులు అవతరిం చిన" యనునాక్యముతో గలిపి చదివి క్రోధిసంవత్సరి మాతనిజనన మని నిర్ణయించినారు. ఇందేది యనుసరింపదగిన దనువిషయము విచారణీయము. శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రిగారియూహా దూరాన్వయదోష మునకు గుఱి యైనది. ప్రభాకరశాస్త్రిగారి నిశ్చయమునకు దదిలేము. కాని దానినిబట్టి యీవిషయమును తీర్మానింపరాదు. ఈవాక్యము

పుట--౨౨౦. "Talapaka Annamacharya commenced composing both the Sankirtana in Saka 1346 క్రోధి (=1424 A.C.) being there in his 16 years of age during which he had a manifestation of god Tiruvengadanatha and continued his work until the 12th day of the dark fortnight of Phalguna in Saka 1424 Dundubhi (=23rd February 1503 A. C.) That is to say for a period of 80 years from 1424 to 1503 A. C.

లొకగ్రంథములోనివి కావు. వీనినివ్రాయునపుడు కావ్యకోషములను మనసునందుంచునుని వ్రాసినవికావు.

ఈవ్రాత అన్నయాచార్యుల జీవితకాలములో వ్రాసినదికాదు. అన్నయాచార్యుల జనన మరణకాలములను దెలుపుట యీలేఖకుని యుద్దేశము కాదు. అన్నమాచార్యులు సంఘటించినగేయముల రచనాకాలమును దెల్పుటకై యుద్దేశించి యీలేఖకుఁ డీనాక్యములను రచించి యుండెను. అన్నమాచార్యులజననకాల మాతనికిఁ దెలియదు. ఈవాక్యములను వ్రాయునప్పటి కామహాపురుషుఁడు దివ్యధామమును చేరి కొలఁదికాలమే నిలైయుండును. అందుచే మరణకాలమును సరిగా నీయఁగలిగెను. అన్నమాచార్యులు తిరువెంగళనాథుఁడు ప్రత్యక్ష మైనది మొదలు ఆమరణాంతమును, గేయములను రచియించుచుండె నని చెప్పుటయే యీలేఖకుని యుద్దేశము. కోధిసంవత్సరమునఁ దిరు వెంగళనాథుఁడు ప్రత్యక్షమయ్యెనని యు, నప్పటికన్నమాచార్యునకుఁ బదునాలేండ్లువయస్సు గలదని యు వినుటవలననో, ఎచ్చటనైన వ్రాసి యుండుటవలననో, లేఖకుఁ డావిషయము నారేకుపై లిఖించెనని తలం పవలసియున్నది. అన్నమాచార్యుని జనసకాలమును దెలుపవలయునని యీలేఖకుని యుద్దేశమైనచో మరణకాలమును వలెనేజననకాలమును గూడఁ దెలిసికొని యందులిఖించియుండును. ఈవాక్యములయందున్న "నేటి"యనుపద మీసఁశయ నివారణమునకుఁ దోడుపడఁజాలదు. "తాళ్ళపాక అన్నయాచార్యులు అవతరినిచిన పదాలువేండ్లకు"అను వాక్యములను గుండలీకరించి యీవాక్యములకర్థము చెప్పుటయే సముంజసమని తోఁచుచున్నది.

వైశాఖమాసమందలి విశాఖ యీతనిజన్మనక్షత్రమని యీతని వంశీయు లన్నమార్యుని జననోత్సవమునకై కొన్నియేర్పాటులనుచేసి శాసనములను వ్రాయించియుండుటచే నాతనిజన్మమాసమును జన్మన క్షత్రమును దెలిసినవి. వీరాశాసనమునందు జననసంవత్సరమును జెప్పలేదు. 'కోధిసంవత్సరమునందు' అనిరాగిరేకుపై వ్రాసినవ్రాతకు శాసనమునందలి వైశాఖవిశాఖను జేర్చి, కోధిసంవత్సరమున విశాఖ

తోఁగూడిన వైశాఖశుక్లపూర్ణిమ జన్మదినమని శ్రీశాస్త్రులువా రభిప్రాయపడియుండిరి.

పరితిమాసమునందును ననిన్నతిథులును వచ్చుచునేయుండును. ఆకోధిసంవత్సరమున (క్రీ.శ.౧౮౨౭) విశాఖానక్షత్రము పూర్ణిమనాఁడు లేదు. బహుళపాడ్యమినాడు 8 ఘడియలు మొదలు విదియనాఁడు 10 ఘడియలవఱకు విశాఖయున్నది. (1424 ఏప్రియలు నెల 14, 15 తేదీలు) శ్రీప్రభాకరశాస్త్రులుగారి యభిప్రాయానుసార మిఁగ నీరెండుదినములలో నేదియోయొకటి అన్నమాచార్యుల జన్మదినమై యుండవలయును.

శ్రీతిరుపతి దేవస్థానమువారు పరికటించిన గ్రంథములన్నిటియందును, అన్నమాచార్యుని జననము ౧౮౦౮ అని వ్రాసియున్నారు, కోధిసంవత్సరమున నేనాఁడు స్వామిపరిత్యక్తమయ్యెనో చెప్పలేదు. అప్పటి కన్నమార్యునకుఁ బదానాలుండ్లు అనఁగా పదునాఱవయేఁడు జరుగుచున్నదని తలంపవలయును. లోకములో పదునాలుండ్లవాఁడు అనిచెప్పినప్పుడు పదునైదేండ్లునిండి పదునాఱవసంవత్సరము నడచుచుండెనని దలంచుట స్వాభావికము. ఈధర్మము నిప్పట్టున ననుసరించిచూచితిమేని, (కోధిసంవత్సర వైశాఖమాసముతో ౧౫ సంవత్సరములు నిండినసమ్మటఁ బదునాఱవసంవత్సరములో నెప్పుడో స్వామిపరిత్యక్తమైయుండును. దానినిబట్టి విరోధిసంవత్సర వైశాఖ శుక్లపూర్ణిమా (౫౨ ఏప్రియలు ౧౮౦౮) సోమవార మాతనిజననకాలమైనది. ఆనాఁడు పూర్ణిమయు విశాఖానక్షత్రమును నలువదిఘడియలవఱకు వ్యాపించియున్నవి. ఆనాఁడే యన్నమాచార్యుల జననకాలమైయున్నదని నిర్ణయింపవలసియున్నది.

ఈరెండువాదములకును నారాగిప్రేకుపై వ్రాసిన యాధారము కోధివాదమును బలపఱచు సాధనాంతరము లభించువఱకు విరోధివాదమే సమంజసమని నిర్ణయింతము.

చిన్నన్నవరినిన అన్నయాచార్యచరితమునందు అన్నయాచార్యుల జననకాలమునుగూర్చి.—

"చక్కనిగ్రహము లుచ్చమున మూఁడలర
అనుపమలగ్నంబు నందు వైశాఖ
మున విశాఖను జగంబున నుల్లసిల్ల
జనియించె నన్నమాచార్యుండు"
అని వ్రాసియున్నాఁడు. అన్నయాచార్యులజాతకముఁ జూచి
యాతఁ డీవాక్యములను వ్రాసియున్నట్లు గన్పట్టను. ఈచరిత్రాయు
నాఁటి కన్నమాచార్యులు జన్మించి నూఱేండ్లు దాఁటియుండును. ఈ
వాక్యములలో నన్నయ జన్మతిథిని సరిగా నిర్ణయించుట కాధారము
లులేవు. తిథిగాని, వారముగాని, చెప్పియున్నచో గొంత యవకాశ
ముండును. అట్టిది లేకపోవుటచేఁ బరంపరగవచ్చు జనశ్రుతినిబట్టి
చిన్నన్నయీవాక్యమునఁ వ్రాసియుండును. అన్నయాచార్యులగే
యము లాయనజీవితకాలములో రాగిరేకులపై కెక్కినట్లు కన్పట్టదు.
పెడతిరుమలయ్యకాలములోను నటుపిమ్మటను నాకార్యము జరిగియుం
డును. అనఁగా రాగిరేకుమూఁదివాక్యము లాయన జననకాలమునకుఁ
నూఱేండ్లుతరువాత లిఖితమైనవి, అయినను జిన్నన్నకాలమునాఁటి కవి
రేకులపై లిఖితమై యుండుటచే యీవాక్యములోని విషయములను
జిన్నన్న యారేకులమూలమునఁగాని మరియొక విధముగాఁగాని యెఱిం
గియుండునని తలంపవలసియున్నది.

క్రోధిసంవత్సర మన్నమయ్యజననకాలమని చిన్నన్నయెఱిఁగి
యుండెనేని, పైద్విపదలలో నావత్సరముపేరు చెప్పకయుండఁడు. కా
వునఁ గ్రోధివత్సర మాతనిజననకాలము కాదనియు గేయరచనాపా
రంభకాలమనియు నిర్ణయింపఁదగియున్నది.

అన్నమాచార్యుని జననకాలనిర్ణయసందర్భమున నింక నొకవి
షయ మాలోచింపనలసియున్నది. అన్నయాచార్యులు తనపౌత్త్రుఁడైన
చినతిరుమలయ్యకు బ్రహ్మోపదేశముచేసెను. కావున నాచినతిరుమల
యజననము గణిఁపఁ బ్రాంత మని శ్రీపతిభాకరశాస్త్రులవారు వ్రాసి
యున్నారు. దీనినిబట్టి ఉపనయనమయిన నేలోపుగనే యన్నయాచా
ర్యులు స్వర్గమలంకరించెనని తేలుచున్నది. అట్లనట కాధారములు
లేవు.

తిరుమలదేవస్థానము రిపోర్టులో బెదతిరుమలయ్య నాల్గవసంతాన మైనచిన్నన్న (అష్టమహిషీకళ్యాణాదిగ్రంథకర్త) క్రీ.శ.౧౫౯౮ కాలమువాడని వ్రాసియున్నారు దానినిబట్టి లెక్కించిచూచినచో బెదతిరుమలయ్యకు బ్రథమసంతాన మైనచినతిరుమలయ్య. క్రీ.శ.౧౫౬౫ పూర్వమున జన్మించియున్నట్లు తేలుచున్నది. అప్పటికి బెదతిరుమలయ్యకు ముప్పదియేండ్లున్నవన్నచో నాతనిజననము ౧౫౩౫ పూర్వమగును. దీనినిబట్టికూడ నన్నయాచార్యుల జననము క్రీ.శ. ౧౫౦౬ అనుటయే యుచితము.

చినతిరుమలాచార్యులు తనపితామహుడైన యన్నయాచార్యులను సంబోధించుచు, వ్రాసినకీర్తన యొకటియున్నది. అది యన్నయాచార్యుల జీవితకాలములో రచించినట్లు కన్పట్టుచున్నది. చినతిరుమలయ్యజననము శ్రీశాస్త్రిలుగా రనిట్లు ౧౫౯౫ పూర్వమైనచో నన్నమాచార్యుల జీవితకాలములో నాకీర్తనవ్రాయుట యసంభవము. సర్వదా భగవద్ధ్యానతత్పరుడై విరాగిగా నున్నయాతనికి బిల్లనిచ్చుట కెవ్వరు నంగీకరింపలేదనియు శ్రీవెంకటేశ్వరుని యనుగ్రహముచే బెండ్లియయ్యెననియు జిన్నన్న వ్రాసియున్నాడు. సామాన్యముగా నాకాలమున బెండ్లివయసు ముప్పదివత్సరములు, ఈతని విషయమున ముప్పదియైదుసంవత్సరము లనుకొందము. ప్రభాకరశాస్త్రిగారియూహ ననుసరించి యీతనిజననము క్రీ.శ. ౧౫౭౩ అయినచో బెండ్లికాలము ౧౫౯౫ అగును. ఆకాలమున రజస్వలానంతరవివాహములు లేవు. తిమ్మక్కవయసు వివాహకాలమునాటికి ౧౦ సంవత్సరము లనుకొనినచో తిమ్మక్క (తిరుమలాంబ) కు నరసింగన్నజననము దాదాపుగ ౧౫౬౫ అగును.

చిన్నన్నవ్రాసినదానినిబట్టి యన్నయాచార్యులకు రెండువివాహములు నొక్కసారియే జరిగినట్లు తోచుచున్నది. ఒకకన్యనిచ్చుటకే సంశయించుచున్నప్పుడు, "తిరిపెమున కిద్దరాండ్రా?" యనినట్లిరువురు కన్యల నొక్కమారిచ్చిపరిణయములను జేసిరని తలంపరాదు. నరసింగన్నను గనినపిమ్మట తిరుమలమ్మ చనిపోయియుండును. తరువాత

౧అన్నమాచార్యచరిత్ర పీఠిక ౯౧వ పుట.

వక్కలమ్మను బెండ్లియాడి యామెవలన బెక్కతిరుమలాచార్యాదులను గనియుండును. అక్కలమ్మ పరిణయముకూడ రజస్వలానంతర వివాహమైయుండదు. ఈసందర్భములన్నిటిని గమనించినచో ప్రభాకరశాస్త్రులుగారి వాదమునుబట్టి బెక్కతిరుమలయ్య జనన ము గ్రీ శ పూర్వం తమ్మె చినతిరుమలయ్య కన్నయాచార్యులు బ్రహ్మోపదేశము చేయుట కవకాశములేనిస్థితి యేర్పడును. తిరుమలమ్మసంతానము నరసింగన్న దక్క మఱియెవ్వరును లేరనుటనుబట్టి యామె చనిపోయినపిమ్మటనే రెండవవివాహము జరిగెనని స్పష్టమగుచున్నది.

చిన్ననన్నరచించినచరిత్రను జదివిచూచినచో నన్నమాచార్యులు పెండ్లికిపూర్వమే శతకరచనము, ముద్రాంకితము విద్యాభ్యాసము పంచసంస్కారణములు మొదలైనవి జరిగియుండెనని స్పష్టమగుచున్నది. ఒకవేళ నాతనిపరిణయము నాఁటివయసు ముప్పదేండ్లనిననుపైనిజూపి నవ్యత్కాసముకూడిరాదు. ఈవ్యత్కాసము లేకుండఁ జేయవలయునని చోనన్నమార్యుఁ జనన ము క్రీ.శ. ౧౪౧౯ విరోధిసంవత్సర వైశాఖ శు ౧౫ యనినిర్ణయింపవలసి యుండును.

చిన్ననన్నరచించినచరిత్రములో నన్నమాచార్యుని జననకాలమున మూఁడు గ్రహములుచ్చరాసులయం దున్నట్లు చిన్ననన్న వ్రాసియున్నాడు. గ్రహనామములనుగాని రాసులపేరులనుగాని యిచ్చియుండినచో నన్నయార్యుని జననకాలమును సులభముగా నిర్ణయింపవచ్చును. కాని చిన్నన్న యావివరముల నీయలేదు. ఆవివరము లాతనికిని దెనిసియుండవు పెద్దలు చెప్పినమాటలనుబట్టి యాతఁడాచరణములను వ్రాసియుండును. జననలగ్నముసైన వ్రాసియుండకపోవుటచేఁ జిన్ననన్నయొద్ద నన్నయాచార్యుల జాతకము లేదనినిర్ణయింపవలసియున్నది.

పైనివ్రాసినచర్చలో నన్నమయ్యజననకాలములు రెండేర్పడినవి. (౧) క్రోధిసంవత్సర వైశాఖబహుళవిదియ (క్రీ.శ. ౧౪౩౭ ఏప్రియలు ౧౪౩౮ తేదీలు (౨) విరోధిసంవత్సర వైశాఖ శు ౧౫ సోమవారము (౧౪౪౦ ఏప్రియలు ౧౪౩౯ వ సంవత్సరము) ఈరెండుదినములలో మూఁడుగ్రహము లుచ్చరాసులయం దున్నదిన మేదియో కనుగొనినచో నాతనిజననకాలము నిర్ణయింపవచ్చునని చూచితిని. డాక్టరు

స్వామికన్న పిళ్ళైగారిపంచాంగమునుబట్టి యీవిషయము నిర్ధారణము చేయవచ్చును. కాని యీపంచాంగము ఆధునికగణితశాస్త్రవిజ్ఞానము నకుఁ బూర్వసిద్ధాంతగణితముతో సమన్వయముచేయుటకై మధ్యమార్కమును గనిపెట్టి తదనుగుణముగ గుణించినదిగా నున్నది. ఇప్పటి సిద్ధాంతుల పంచాంగములను జూచితిమేని గ్రహములస్థితిగతులలోఁ జాలభేదములు గన్పట్టుచున్నవి. అయిదు వందలసంవత్సరములకుఁ బూర్వమేపంచాంగము ననుసరించి గ్రహస్థితిని నిర్ణయించిరో చెప్పఁ జాలము. సూర్యసిద్ధాంతమునకు యెల్లసూర్యుఁడు వ్యాఖ్యానముచేసిన కాలమది. అప్పటికి బీజసంస్కారము చేయవలయునా? అక్కఱ లేదా? యనువిషయము వివాదగ్రస్థమై యున్నచ్చెల్ల యీర్యునివాక్య ములవలన తోఁచును. అట్టిపరిస్థితులలో మూఁడుగ్రహములస్థితినిబట్టి యన్నయీర్యుని జననకాలమును నిశ్చయముగాఁ గనుగొనఁజాలము. అయినను నెట్లువచ్చునో చూతమని గణితముచేసి చూచితిని, క్రోధి సంవత్సర వైశాఖశుక్ల పూర్ణిమనాఁడు రవిశుక్రులను లచ్చస్థానముల యందుండినట్లును విరోధిసంవత్సర వైశాఖశుక్ల పూర్ణిమనాఁడు గురు కుజ, రవులుచ్చస్థానగతులై యుండిరనియుఁ గనుపట్టుచున్నది. అన్న యీర్యుని జననసంవత్సరము విరోధియో క్రోధియో సునిశ్చితముగ నిర్ణయించుట కీగణనము తోడుపడలేదు.

ఈచర్చనింతటితో వదలి బలమైనవేఱువిధమగుసాక్ష్యములభిం చువఱకు విరోధిసంవత్సర వైశాఖశుక్ల పూర్ణిమయే యన్నమాచా ర్యునిజననకాలమని నిర్ణయింతము. శ్రీవెంకటేశ్వర వచనముల పీఠికలో శ్రీపతిభాకరశాస్త్రులుగారే అన్నమాచార్యులజననము క్రీ.శ. ౧౪౦౮ అనివ్రాసియున్నారు. తమయభిప్రాయమును మార్చుకొనినప్పుడును, తిరుపతిదేవస్థాన ప్రకటనములతో భిన్నాభిప్రాయులైనపుడును శ్రీ పతిభాకరశాస్త్రులువారు అందులకుఁ దమకుఁ గొత్తగాలభించిన యాధారములను దెలిపియుండినచో నిప్పుడింతచర్చ కవసరము లేకపో యెడిది. అట్టియాధారముల నెచ్చటనైన శ్రీశాస్త్రులువారు తెలిపియుం డిరేమో నాకుఁ దెలియలేదు. అవి లభించినచో వానిని బరిశీలించి

సత్యమని తోఁచినచోఁ బ్రభాకరశాస్త్రులుగారి యభిప్రాయముతో నేకీభవింపవచ్చును.

క్రీ. శ. 1512 మొదలు 1528 వఱకు కర్ణాటరాజ్యమున దండనాయకుఁడుగను మంత్రిగను బరిపాలనాధికారిగను దుదకుఁ గర్ణాటకసింహాసనాధినేతగను నుండినసాళువ నరసింగరాయ లీయన్న మార్యుని బహువిధముల గౌరవించి పూజింపుచుండెడివాఁడు. నరసిం హరాయల యీనాన్నత్యమంతయు నన్నమాచార్యుని యనుగ్రహము వలననే లభ్యమైనది. రాయలు వేంకటేశ్వరభక్తుఁడు. అన్నమాచా ర్యుల యుపదేశానుసారముగ శ్రీవేంకటేశ్వరునిసేవించి నరసింహరా యలు కర్ణాటరాజ్యశ్రీ నొందఁగలిగెను.

తుళువవీరనరసింహరాయలు సింహాసన మధిష్ఠించుటకుఁ బూర్వమే యన్నమాచార్యులు పరమపదము నందెను. శ్రీవేంకటేశ్వ రస్వామి వారియనుగ్రహముచే సంగమ, సాళువ, తుళువ వంశజులు కర్ణాటకరాజ్యమున నభివృద్ధిగనుటయు, వారికాలమునఁనే శ్రీవేంక టే శ్వరప్రతిష్ఠ హెచ్చుటయు జరిగినది. మానవుల కైహికా ముష్మికఫల సిద్ధియగుటకును దేవస్థానములకుఁ గీర్తిప్రతిష్ఠలు లభించుటకును భగ వంతునియందు మానవులకుండు భక్తివిశ్వాసములే కారణములు.

సామాన్యమానవాతీతములగు మహిమలుగొన్ని యన్నయా చార్యులయొద్దఁ గన్పట్టెనని చిన్నన్నవ్రాసిన చారిత్రికువలనఁ దెలియు చున్నది.[1]

సాళువ నరసింహరాయలు, వెంకటేశ్వరస్వామిపై నన్న యాచార్యులు రచించిన శృంగారకీర్తనలనువిని యానందపరవశుఁడై తనపై నట్టిశృంగారకీర్తనలను రచియింపుమని యన్నమాచార్యులనడిగె నఁట! నరకృతివిముఖుఁడగునాతఁ డందుల కీయఁగొనలేదఁట! అందుపై రాయలతనిపైగినుకఁ జెంది యాతనికి సంకెలలను వేయించెనఁట. అప్పుఁడాచార్యులు శ్రీవెంకటేశ్వరు నుద్దేశించి సంకెలలఁ దొలగించు మని యొకకీర్తనను జెప్ప సవి విడిపోయెనఁట! రాయ లది సేవకులకృ

---

[1] అన్నమాచార్య చరిత్రపీఠిక.

త్యమని భావించి మరల సంకెలలఁదగిలించి నీకుమహిమ యున్నచో నాయెదుట సంకెలలను-డి నిముక్కుఁడ వగుమని యనెనఁట! భక్తాగ్ర గణ్యుఁడైన యన్నయ్య మఱియొకకీర్త్న పాడఁగా నాసంకెల ముక్కలై పోయెనఁట! నరసింహరాయ లాశ్చర్యమునొంది పశ్చాత్తప్తుఁడై యాతని శరణుజొచ్చి కటాక్షింపుమని వేఁడుకొనియెనఁట! అన్నయాచార్యులు పగవహింపక యాతని ననుగ్రహించెనట.

(ఎ) అన్నమాచార్యులవారి యుగ్రహారములో నొకమామిడి చెట్టు గలదఁట. దానిఫలములు మిగులపులుపును జీడివాసనయుఁ గల వఁట! వానిని స్వామికి నివేదనచేసి తాను తినఁగాఁ బండ్లుపులిసిపోయె నఁట! స్వామిదంతములుకూడఁ బులిసిపోయియుండునని తలంచి విచా రమునొంది యాచెట్టుపండ్లను మధురముగా నుండునట్లుచేయు మని శ్రీవేంకటేశ్వరుని ప్రార్థించుచు నొకకీర్త్తనను రచింపఁగా నంతట నుండియు నాచెట్టుఫలము లతిమాధుర్యముగా నుండెడివఁట!

ఇట్టి మహిమ లెన్నియోగలవు. వాని నెఱుంగఁగోరువారు చిన్నన్న రచించిన చారిత్రమును శ్రీశాస్త్రులుగారి పీఠికతోఁగూడ పఠించి యానందించెదరుగాత!

అన్నమాచార్యుల రచనలనుగూర్చి చిన్నన్నవ్రాసిన ద్విపదల నిక్కింద నుదాహరించుచున్నాఁడను.

"యోగమార్గంబున నొకకొన్ని బుధులు
వైరాగ్యరచనతో వాసింపఁగొన్ని
సరసత్వమునఁ దాళ్ళప్రముఖముల్ గాఁగ
ప్రవిమలద్విపద పరిబంధరూపమున
నావేంకటాద్రిమాహాత్మ్య మంతయును
శతకముల్ పదిరెండు సకలభాషలను
రాగిల్ల శృంగారరసరీతిఁగొన్ని
సారసనేత్రిపై సంకీర్త్తనములు
పరమతంత్రిములు ముప్పదిరెండువేలు
నవముగా రామాయణము దివ్యభాష
గావించి రుచుల శృంగారమంజరియు
పరితిలేనినానాపరిబంధముల్ చేసి.

భక్తాగ్రేసరుఁ డైనపురందర దాసీయున్నమాచార్యుల కాలము వాఁడఁట!

అన్నమాచార్యులయర్ధాంగియైన తిరుమలాంబ రచించిన సుభద్రాపరిణయము చక్కనిశైలిలో మనోహరముగా నున్నది. సుభద్ర పాత్రను చేమకూర వెంకటకవికంటెఁ దిరుమలాంబ, స్త్రీగావునఁ జక్క

గాఁ బోషించినది. ఈమెగ్రంథములోని పదములనే కొన్నిటిని వేం కటకవి తన విజయవిలాసమునఁ జేర్చికొనినాఁడు.

"ఎగుబుజంబులవాఁడు- మృగరాజునడుము
నడచివచ్చుకొనునె- న్నడుముగలవాఁడు
గరగరనివాడుచ- క్కనివాఁడు నతఁడు
గొప్పకన్నులవాఁడు- కోదండగుణకి
ణాంకంబులొబ్బాహు- లమరినవాఁడు
వెన్నునమచ్చగల- విభవంబువాఁడు
బవిరిగడ్డమువాఁడు- పన్నిదంబిడిన
వెన్నుపగడసాల- వెసనాడవచ్చు తిమ్మక్క-.

సీ. ఎగుబుజంబులవాఁడు మృగరాజమధ్యంబుఁ
బుడికిపుచ్చుకొను నెన్నడుమువాఁడు
గొప్పకన్నులవాఁడు కోదండగుణకిణాంకము
లైనముంజేతు లమరువాఁడు
బవిరిగడ్డనువాఁడు పన్నిదం బిడి డాగవచ్చు
నందపువెన్నుమచ్చవాఁడు
గరగరనివాఁడు నవ్వుమొగంబువాఁడు
వేంకటకవి.

ఈతిరుమలాంబ తనయౌవనదశలోనే యీగ్రంథమును క్రీ.శ. ౧౬౫౦ ప్రాంతమున రచియించియుండెనని తలంపవలసియున్నది.

---

117 తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు

ఈకవికిఁ బెదతిరుమలయ్య. పెదతిరుమలయ్యంగారు, అన్నయ తిరుమలార్యుఁడు, అన్నయతిమ్మనార్యుఁడు, పెరియతిరుమలయ్యంగారు తిమ్మయ, తిరుమలతిరుమలాచార్యుఁడు, తిమ్మయార్యుఁడు, తిరుమల గురుఁడు, తిరుమలరాయ దేశికుఁడు, తలవాకతిరుమలయ్య, అనువాడుక పేరు లున్నవి.

ఇతఁడు నందవరీకబ్రాహ్మణుఁడు; ఋగ్వేది; ఆశ్వలాయనసూత్రుఁడు; భారద్వాజగోత్రుఁడు; శృంగారసంకీర్తనలు మొదలగు ననేక గ్రంథములను రచించిన అన్నమయ్య యీకవికిఁ దండ్రి; ఈకవితల్లి పేరు అక్కాఁంబ. ఈతనినివాసము తిరుపతి. ఈతనితండ్రి యైనఅన్నమార్యునిచరిత్రము నిందు వ్రాసియున్నాఁడను. (ఆంధ్రకవితరంగిణి ఆఱవ సంపుటము. పుట ౧౫౫-౩౩) ఇతనిసవతితల్లి తిమ్మక్క కవయిత్రి. ఆమె చారిత్రము నింతకుముందు వ్రాసియున్నాఁడను.

ఈపెదతిరుమలార్యున కైదుగురు పుత్త్రులు. వీరిలోఁ గొందఱు కవులు, వారిచారిత్రముల నిందుఁ గ్రమముగ వ్రాయుదును.

ఈతనితండ్రి యైనయన్నమయ్య క్రీ. శ. ౧౪౦౮ వ సంవత్సరమునజన్మించి ౧౫౩౩వ సంవత్సరమునఁ గాలధర్మము నొందెనని యీతనిచరిత్రమున వ్రాసియుంటిని. ఈపెదతిరుమలాచార్యులు ౧౪౬౦ ప్రాంతమున జన్మించి తండ్రివలెనే తొంబదిసంవత్సరములు జీవించి ౧౫౨౭ ప్రాంతమున నిహలోకమును వీడియుండెను. క్రీ శ. ౧౫౨౬ వఱకు నీతనిశాసనములు కన్పించుచున్నవి.

ఇతఁడు శృంగారకీర్తనలు, శృంగారదండకము, శృంగారవృత్తశతకము, వైరాగ్యవచనగీతములు, చక్రివాళమంజరి, వెంకటేశోదాహరణము, వెంకటేశసీతిశతకము, సుదర్శనరగడ, రేఫఱకారనిర్ణయము, ఆంధ్రభగవద్గీత, ఆంధ్రహరివంశము, మేలుకొలుపుద్విపద, ఆంధ్రవేదాంతము, అనుగ్రంథములను రచియించెను.

ఇతఁడు శ్రీవేంకటేశ్వరభక్తుఁడై, సర్వదా యాతనిసన్నిధానమునఁ గీర్తనలను గానముచేయుచుఁ దనధనమును స్వామి కర్పించుచు స్వామిభాండాగారమునుండి బహుమతులను బడయుచు నన్నవస్త్రములకు లోటు లేకుండ పుత్రపౌత్రాదిసంపత్తిగలిగి జీవితమును సుఖముగాఁ గడపినమహాపురుషుఁడు. ఇతని యిష్టదైవము శ్రీవెంకటేశ్వరుఁడు అలమేలుమంగ "తాళ్ళపాకవారి యాడుపడుచు"అని నమ్మకము. శ్రీవేంకటేశ్వరుని కల్యాణకాలమున వీరే పీటలపైఁ గూర్చుండి కన్యాదానము చేయుదురు

ఈతిరుమలాచార్యుని కవిత్వమునచ్చటచ్చట వ్యర్థపదప్రయోగములు గన్పట్టినను మనోహరమై ధారాశుద్ధికలిగి దాక్షాపాకమున నీతనికవిత విరాజిల్లుచున్నది. ఈతని రచనములనుండి శైలీ జూపుటకై యుదాహరణముల నీక్రింద నిచ్చుచున్నాఁడను. గేయములు వ్యాకరణమునకు లొంగవు.

(ఁ) శృంగారకీర్తనము:—

ఆహిరి:- ఏమనిచెప్పుదునే యిటువంటివేడుకలు
కామించి యాతండు నాకు కడుంజని చూపెను॥

చరణము.

తెరదీసి యాసలతో దృష్టించిచూచినచూపు
వరుసనవ్వులిమోము మివ్వలైననవ్వు
పరునము దప్పకుండా పాచికూడినకూటమి
సరుగ నిండుసిగ్గులు జారినప్పటిరీతి॥
కొంచక వొల్లు వెట్టుకోగా వేడుకొనుటలు
మించి యలుక దేరినమోదిమాటలు
అంచవసంతము లెట్లాడి కౌగిలి
యించి నాల్లునాళ్ళుచేసి యెనయునాటితమి॥
జడియక సురతము సలిపిన మోదినిద్ర
యెడమాటల దించె వొడంబాట్లు
అడరి శ్రీవేంకటేశుం డన్నిట ననున్నేలి
యెడయనివలపుల యింపులుపుట్టించె నా॥

(ఁ) అధ్యాత్మ సంకీర్తనము:—

పల్లవి:- రామ రామ రామ కృష్ణ రాజీవలోచన నీకు
దీమువంటి బంటుననే తేజము నాది॥

చరణము:- వారిధి దాటి మెప్పించ వాయుజుఁడ నేగాను
సారెఁ జవుల మెప్పించ శబరిఁ గాను
బిరాన సీతనిచ్చి మెప్పించ జనకుండఁ గాను
యేరీతి మెప్పింతు ననున్ను యెట్లుగాచేవో॥

ఘనమైన మోచి మెప్పించ గరుడుండ నేఁగాను
గొనఁ గామసుఖ మియ్య గోపికంగాను
వినుతించి మెప్పించ వేమునోళ్ళభోగిఁ గాను
నిను నెట్లు మెప్పింతు ననుఁ గాచేదెట్లో॥
నవ్వుచుఁ బాడి మెప్పించ నారదుఁడ నేఁగాను
అవ్వలఁ బ్రాణమియ్య జటాయువుం గాను
యివ్వల శ్రీవేంకటేశ నీకే యిటు శరణంటి
అవ్వల నా తెరువేదో రక్షించే దెట్లో॥

(3) చక్రివాళమంజరి:—

శ్రీలలనాధారు జిన్మయాకారుఁ గారుణ్యవర్తి వేంకటగిరిమూర్తి
మూర్తత్రియశరీరు మునిజనోద్ధారు ధారుణీసంగు నుత్తమశోభితాంగు
సంగుస్థభవసింధు యదులోకబంధు బంధురబలతూరు భక్తవిచారు
జారుచక్రాబ్జాంకు పమరనిశ్శంకు శంకుకర్ణాద్యకు జలజపత్రాక్షు

* * *

నలరేయివిరహాగ్ని నలసినయబల బలగంబులైనట్టిపడతులు వెతఁ
దలపోసి సకియచిత్తములోననున్న యున్నతశ్రీవేంకటోర్వీధరేశు
నీశుకవాణితో నెనయుఁపకున్న నున్నమాటలఁ బోవ దోడకుఁ డికను

* * *

పాకశాసనుఁడు వైభవముల నొనరు నరులలోఁ బూజ్యుఁ డన్న యవర్య తనయ
నయశాలి తిమ్మయ్య నవచతురతల దలఁచి మండరి చెన్నొఁ దజ్ఞు లింపార.

(ర) నీతిశతకము:—

అడుసు చేతులఁ దివియంగ వచ్చు నొక వేళ
బలిసి యెండిన గడ్డపారవలయు
నాఁటివేళనే యన్నఁబు గుచి యగు
దనిసెనే నోకిలింతలు గడంగుఁ
దఱితోడ విత్తినఁ దఱుచుగాఁబండు జే
నెపుడైన విత్తిన నీచపోవు
బఁటు నాయూవేళ పనిఁగొనవలెఁ గాని
యలవాటు దప్పిన నడిచిపడుఁను

వేళవేళలఁ గార్యముల్ వెలయఁజేయ
వలయు నొళయింత దప్పిన వళముగావు
కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ
విమలరవికోటిసంకాశ వేంకటేశ.

గీ. యన్నమాచార్యసుత తిమ్మయాహ్వాయుండఁ
బ్రణుతి చేసితిఁ జేకొమ్ము పద్యశతము॥కలిత॥

(౫) సుదర్శనరగడ:— శ్రీమహావిష్ణుని చక్రాయుధమునకు సుదర్శనమనిపేరు. దానిపైనిఁ జెప్పిన రగడ యిది.

"మంత్రాధిరాజమానితచక్రము యంత్రపీఠమధ్యాసితచక్రము
కుంజరపాలనగుణయుతచక్రము రంజితపుష్పపరాగము చక్రము
వంధ్యేతరగర్వస్ఫుటచక్రము సంధ్యాగుణపటసంవృతచక్రము
మిథ్యావాదతిమిరహరచక్రము తథ్యామృతసంతర్పితచక్రము.
నరసింహమంత్రనామపుఁజక్రము థరనక్షరములదా మెనచక్రము
మహాసుదర్శనమంత్రముచక్రము విహారిక్రవజ్రివిధములచక్రము
అంబరనరసింహాక్షరచక్రము సాంబుజాక్షపాశాంకుశచక్రము
మానితదిక్పతిమంత్రయుచక్రము నానావిధహరినామపుఁజక్రము.

(౬) శ్రీవేంకటేశోదాహరణము:—

ఉ. క్షోరి పదాబువే లయినకొమ్మల నెమ్మదిఁ బెండ్లియాడియున్
ధారుణి బ్రహ్మచారినని తప్పక పల్క పరీక్షితున్ మహో
దారతఁ బ్రాణమెత్తుచుఁ బ్రతాపము మీఱఁగఁ బ్రోచుమోహనా
కారునియందు వేంకటశిఖామణియందు మనంబు నిల్పెదన్.౧౪

కళిక

మఱియు శోభిగుణాభిమానియందుఁ
దటి నాభిజనుతాభిధానియందు
శతపత్రిసమనేత్రి శౌరియందుఁ
దతచిరగోత్రిధారియందు
శతకోటి శతకోటి సారియందుఁ
గ్రితువాటి రిపుదాటికారియందు
భుజగేంద్రి ఘనసాంద్రిభుజునియందు
రజనీంద్రి రుంద్రగోత్రిజునియందు।

ఉత్కళిక

భువియుఁ భవనంబు దివియు భువనంబు
రుచులు నచరంబు ఖచరనిచయుంబు
నలరుబలుసొంపు గలుగుచెలువంపు
ధరణిధరునందుఁ బరమగురునందు. ౨౧

(౭) రేఫఉకారములు, రేఫ ఉకారనిర్ణయ మనిదీనికిఁ బేరు. రేఫలను ౫౫ గీతములలోను ఉకారములను ౫3 గీతములలోను వివరించియున్నాఁడు. ఇందలిశబ్దము లక్షీరక్రమమున నున్నవి.

"కోరప్పన మనఁగా జే
కూరుట యనఁ దక్కిరనగ- గోరికలనఁగా
గూరిమి యనఁగా నతనికిఁ
గూరుతు నన రేఫలయ్యె గుణనిధికృష్ణా. ౧౬

జటిగొని యొకచో జాజఉ
జఉజఉ నొకజెట్టిపోతు జాఉ ననంగా
జఉపుచ్చ జఉభి జోఉజోఉ
జిఉజిఉ యనఁ బెద్దఱాలు చెలువుగఁ గృష్ణా ౨౧

(౮) శృంగారదండకము

"వాఁడి వ్రూజ్రంపముల్ వేఁడికొర్విచ్వెన్నెలల్;కూర్మిరముల్ కీరముల్ ఘోరముల్ భృంగఝుంకారముల్; దీపితారోపముల్ కోకిలాలాపముల్; విస్ఫురత్తోరణముల్ చిత్రపాంచాలికా రూపముల్; జాలముల్ మండవాతూలముల్; సంతతాభీలముల్ సారికాజాలముల్ వీని నేనెట్లుసైరింతుఁ జేతోభవాస్త్రంబు లేరీతి వారింతునో యంచుఁ జింతన్ గపోలోపరిన్యస్తహస్తాబ్జయై దుస్తరస్వేదయై భూవమన్మస్తయై మోము వాడంగఁ బెన్గొప్ప వీడంగ జన్గప్పు జాఱంగ నిట్టూర్పు మీఱంగ బెట్టాసలూరంగ మైఁ బారవశ్యంబు దేరంగ

"ఉ, సన్నుతిఁ దాళ్ళపాకపురశాసనుఁ డన్నయతిమ్మనార్యుఁడ
త్యున్నతిఁ జెప్పె దండకము దుగ్ధపయోనిధికన్యకారతి

స్నిగ్ధమృగీమదాంకునకు వేంకటభర్తకు నిత్యభోగనం
పన్నన కారవీందుకులపర్వతతారకమై చెలంగఁగాన్.

(ఈ) వైరాగ్య వచన మాలికాగీతములు ;-

సాళంగనాట (పల్లవి)

"నిగమగోచరా నామనంబు యోగంబు సేయంగడంగిన
చండాల గర్దభ శునక కాంతాదులు తలంపునం బారెడిని.
యంతట నదివిడిచి పురాణంబు చదువంజూచిన
శూర్పణఖా విరాధ కబంధ రావణకుంభకర్ణాదుల
నామంబులునోరం దొరలెడిని
అదిమూని జపంబు సేయంబూనిన నావలింతయు
నిద్రియు నలసత్వంబొదివెడిని
యుదిచాలించి తీర్థయాత్రికతూహలుండనైన
తురుష్క చోర వ్యాఘ్రమకరాదిభయంబులు వడంకం
జేయఁబొడంగెడిని
యీరీతుల నాపద్రియత్నంబు లెక్కఁడి కెక్కఁ,
నేనొక్కటిదలంచిన వేఱొకచందంబున నీమాయ భ్రమయింపు
చున్నది
యేయుపాయంబున నిన్న నావశము సేసుకొనియెద
నాచండము నాకు బోధింపవే నీవు జగద్గురుండవు నారహా
స్యము నీచేతనున్నది. శ్రీవేంకటేశ్వరా. ॥౨౭॥

(౧౦) శృంగారవృత్తశతకము.

"ఉ. శ్రీగలవాఁడ వేయనినఁ జెల్లును నేనిఁక నడ్డమాడినిన్
బాగులుగావు మానమునఁ బంతము దక్కఁను మీఁటిపల్కఁసం
దీగెలు సాగి యీరొకటి దీయఁగఁ బేఁటువచ్చునండ్రి నీ
భోగము నాకు నిచ్చితివి పొందుగఁ దొల్తనె వేంకటేశ్వరా! ౫౧

చ. అలుగుచుఁ గాంత మాఱుమొగమై యటుచూచిన దర్పణంబునఁ
బెళకక నీమొగంబు ప్రతిబింబము గానఁగవచ్చె నంతలోఁ

గలకల నీవునవ్వితివి కాంతయు నవ్వెను మీకు నద్దమే
యలుకలు దీర్చెఁ దోడిచెలు లచ్చెరువందఁగ వేంకటేశ్వరా! ౯

చ. పులకలు మేన నించె నొకబోటినిఁ బేర్కొనినంత నీకు నేఁ
బిలువఁగఁ బోదునో మగనిఁబెండిలిసేసినఁ బుణ్యమౌను నా
వలపటువెట్టు నీమనసువచ్చినఁ జాలును నవ్వుగాదు పా
తలపునఁ బాయ లెప్పుడును దప్పదు శ్రీతిరువేంకటేశ్వరా! ౧౦

ఈ పెదతిరుమలాచార్యుల శాసనములు కీ్రీ.శ.౧౫౧౭-మొదలు ౧౫౪౬ వఱకుఁ గన్పించుచున్నవి. ఇతఁడు శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతరాయలు, సదాశివరాయలు, అళియరామరాయల కాలములలో నున్నవాఁడు ఇతడెప్పుడిచ్చిననేమి శ్రీవేంకటేశ్వరునకు ౧౦-౧౪ గ్రామముల నిచ్చెను. స్వామిపుష్కరిణిలో నీరాజనమంటపమును, నాతటాకమునకు నాల్గుప్రక్కలను ప్రదక్షిణమంటపములను, వరాహస్వామియాలయమునకు ప్రాకారములను శ్రీవేంకటేశ్వరాలయమునకుఁ దూర్పుగోపురమును స్వామిపుష్కరిణికి నల్లఱాతితో సోపానములను నింకనెన్నింటినో నిర్మించెను,[౧] ఈ పెదతిరుమలాచార్యులనామ మఃదాహృతము లైనశాసనములు పెక్కులున్నవి.[౨]

తిమ్మరుసుమంత్రిచేఁ బ్రసాదస్వామ్యమును ౧౫౨౭ వ సంవత్సరమున విలిచికొనెనని శ్రీకృష్ణరాయల చరిత్రమున వ్రాసియున్నాడను

ఇతఁడు తాళ్ళపాకపురశాసకుఁడ నని చెప్పకొనియున్నాఁడు. ఆగ్రామకరిణీకము వీరిదేమై యుండును. ఈతాళ్ళపాకవారు సర్వదా శ్రీవెంకటేశ్వర సేవసేయుచు కావ్యకర్తలై స్వామిసన్నిధిని గేయములను పాడుచుండుటచే స్వామిదర్శనార్థమే తెంచుయాత్రికు లిచ్చుదవ్య

౧తి.దే.శా.సం౩సంఖ్య౧౨౨ 30-11-1517; సం.౪.సంఖ్య౬. 31-10-1530; సం ౪సంఖ్య ౧౪ 27-3-1532; సం.౪,సంఖ్య౨౦.౪౧.౧౦౦ 25-10-1537; సం ౪ సంఖ్య ౧౨౨.15.1.1531 సం.౪సంఖ్య౧౭౯ 17-3-1539; సం.౪.సంఖ్య౧౫౫. 12 2-1541; సం౫సంఖ్య౩౪19-3-1544 సం౫సంఖ్య౪౭.3-7-1545; సం౫సంఖ్య౪౭.A3-7-1545 సం.౫.సంఖ్య౫౫.2-8-1545; సం౫సంఖ్య౬౮, 20-6-1546.

౨.A.R.607 of 1907 ౪౬౧౪౫౬. 8 of 1904.౪౭౧౪౫౩; ఇంకను జాలఁగలవు.

ముచే ధనవంతులై సుఖముగా గాలక్షేపముఁజేయుచు తమదివ్య మును స్వామి కర్పించుచు నిహపరసాధకు లైధన్యజీవులైరి.

ఈపెదతిరుమలాచార్యులు కృష్ణదేవరాయల రాజ్యారంభ కాలమున కేబదేండ్లవాఁడు. రాయలకాలములో నీతనికుమారుఁడైన చినతిరుమలరాయలుకూడ నున్నాఁడు, రాయలు వైష్ణవభక్తాగ్రేసరుఁ డైనను, తాళ్ళపాక వారికాలములో నేడుమారులు తిరుపతివిచ్చేసి యుండియుఁ దాళ్ళపాకవారిని గౌరవించినట్లు గానరాదనియుఁ బైఁగా వారినివాసగ్రామ మైనతాళ్ళపాకను వ్యాసరాయతీర్థుల కగ్రహారము గాఁ నిచ్చివేసెననియు నిందుమూలమునఁ దాళ్ళపాకవారిపై రాయలకు గౌరవభావము లేకపోఁగా నించుక ద్వేషభావము గలదేమో యని యనుమానముకలుగుచున్నదనియు శ్రీప్రభాకరశాస్త్రిలుగా రన్నమా చార్యచరిత్రపీఠికలో వ్రాసియున్నారు. ఇవియూహారరహితము లైన యూహలనియు, నిందు సత్యముండదనియుఁ దలంచుచున్నాఁడను, రాయలు రాజ్యమునకు వచ్చునప్పటి కన్నమాచార్య విహలోకమును వీడియుండెను. వ్యాసరాయల కగ్రహారమొసంగునాటికిఁ దాళ్ళపాక వా రాగ్రామమును వీడి తిరుపతిలోనో, వారియగ్రహార గ్రామముల లోనో నివాస మేర్పరచుకొనియుందురు. తాళ్ళపాకను దాళ్లపాకవారి వద్దనుండి లాగికొని వ్యాసరాయల కిచ్చెననుట కాధారములు లేవు.

కృష్ణరాయలు తిరుపతివచ్చినప్పుడు తాళ్ళపాకవారిని గౌరవింప లేదనుటకును నాధారములు లేవు. తిరుపతిశాసనములలో శ్రీకృష్ణరా యలు, శ్రీవేంకటేశ్వరస్వామికి, రత్నములు, ద్రవ్యము, ఆభరణములు మొదలగునవి యిచ్చినట్లు కన్పట్టుచున్నది. అట్లే పెదతిరుమలాచా ర్యులు మొదలగువారికి విశేషద్రవ్యము నిచ్చియుండవచ్చును. ద్రవ్య రూపమగుటచే నది శాసనముల కెక్కియుండదు.

ఈపెదతిరుమలాచార్యులను మండెము కోటలో నెవరో కత్తి తోఁ బొడిచిరఁట ! అది యీతనికిఁ బుష్పదామమయ్యెనఁట ! ఈవిష యమును, బెదతిరుమలయ్యయుఁ జినతిరుమలయ్యయుఁ జిన్నన్నయుఁ గూడగ్రంథస్థము చేసియుండుటచే నది సత్యమని యంగీకరింపకతప్పదు

కాని యీయనరాత్మీ డెవ్వఁడో వారు చెప్పలేదు. శ్రీవిభాకరశా స్త్రులుగారు స్పష్టముగాఁ జెప్పలేదు, కాని మండెము రాయఁడనఁగా నరసింహదండనాథుఁడనియు, నాకాలమున తుళువనరసనాయకుఁడు దండనాథుఁడుగా నున్నాఁడు. కావున నాతని కీకథతో సంబంధముండి యుండుననియు, శ్రీకృష్ణరాయలకును పెదతిరుమలయ్యకు వైరస్యమున కిదియొక కారణమై యుండుననియు నూహలపై నూహలను జేసియు న్నారు. ఈయూహలకు లేశమాత్రము నాధారము లేదు. కొంచెమేని యాధారముండినచోఁ గొంతయూహను దానికిఁ జేర్చి చెప్పవచ్చును. రాయలమంత్రియైన తిమ్మరుసును నాతనిసోదరుఁడైన గోవిందరాజును బెదతిరుమలయ్యచేసిన ధర్మములను బాలించినట్లు అన్నయాచార్య చరిత్ర పీఠికయందు శ్రీశాస్త్రులువారే వ్రాసియున్నారు. కావునఁ గృష్ణ రాయలకును దాళ్ళపాకవారికిని వైరస్యమున్నదని తలంపరాదు. తాళ్ళ పాకవారు స్వతఃనరకృతి విముఖులు. శ్రీవేంకటేశ్వర పాదపద్మారాధ కులు. రాజసన్మానమున కపేక్షించెడువారుకారు. వారును శ్రీకృష్ణరా యలును బరస్పరమపేక్షాభావమును గలిగియుండిన నుండవచ్చును. కాని యంతమాత్రమున వారిరువురు నొకరియెడనొకరు విరోధభావ ముతో మెలంగిరనితలంపఁజనదు.

అనేకులు కవులు రాయలచే సన్మానితులైనవారుకలరు. కాని యాతనికిఁ దమకృతుల నర్పించినవారిరువురే. పెదతిరుమలయ్య యొన ర్చిన ధర్మకార్యములు పెకుఱలున్నవి. ఈక్రింద పద్యశాసనముకూడ నాతనిదే.

సీ. శ్రీశాలివాహనాంచిత శకాబ్దము లెన్న
నిల వేయినన్నూఱ యేఁబదియును
నలవయేఁడగు నందన సంవత్సర
వైశాఖపూర్ణిమా వాసరమున
శ్రీవేంకటాధీశ శృంగార సంకీర్త
నాచార్య తాళ్ళపాకాన్నమార్య
పుత్ర తిమ్మార్యుండు పూర్వపుఁగోనేటి
కట్టించె నవశిలాకలితముగను

తత్తద్గోపురద్వారములను
భువనసన్నుతుఁడైనట్టిభూవరాహ
ఘనుని తిరుచుట్టుమాలె ప్రాకారవరము
తానె కట్టించె నాచంద్రతారకముగ.౧

ఈపెదతిరుమలయ్య రచించిన వేంకటేశ్వర వచనములలో మచ్చునకొకటిరెండువచనముల నిటనుదాహరించి యీతనిచారిత్రమును ముగించెదను. ౧౬౬ వచనములను తిరుపతి దేవస్థానమువారు ప్రకటించియున్నారు.

౧౯. సకలలోకారాధ్యా! అన్నిచోటులనుండుదువు. గావున మేమెచ్చటనుండి సంచరించి వచ్చినను నీయొద్దనున్నవారమే; నీవు సకలలోకనాథుండవు గావున నిన్నుంగొలిచినవారమే; కన్నులయెదుట నున్నరూపంబులెల్ల నీశరీరంబు గావున నిన్ను సదాసేవించినవారమే; మాలోనెప్పుడు భయకుండుదువు గావున నిన్నుందలంచిన వారమే; నేఁగొనియెడి యాహారంబులు నీవిచ్చినవి గావున నీప్రసాదోజ్జీవనమే; నేఁజేయుచున్నకృషి గోరక్షణవాణిజ్యాదులు నీలీలకుపయోగంబులు గావున నవి నీపూజలే నన్ను నీవుపుట్టించినవాడవు గావున నీబాము నీవల్ల నీడేరెడిదె. ఈయర్థంబు మఱవకాదరింపుమయ్యా! నేనెప్పుడు నీస్మరించుటనాడెడు బొమ్మను. నావిన్నపములు పదివేలు విన్నవను లుగా నవధరించి నన్నుంగరుణింపవే శ్రీవేంకటేశ్వరా!

౧౮౦ రవిచంద్రలోచనా! మావేడుకకు నీవత్యద్భుతంబుగా దమునాక నీవు ప్రత్యక్షంబైన నెట్లు కనుగొననోపుదుము. నీవు కోటి సూర్యప్రకాశుండవఁట ఒకనూర్యుండు దృష్టులకు మిరుమిట్లుగొల్పెడిని నీవెట్లుగోచరించెదవో యద్భుతంబు శ్రీవెంకటాద్రివాస నీగూఢ:బు దర్శించితిమి. మాకుఁదియె బ్రహ్మసాక్షాత్కారంబు శ్రీవేంకటేశ్వరా!

ఈవచనములలోఁ గొన్నిగేయములవలెఁ బొడనగును.

---

౧. అన్నమాచార్య చరిత్రపీఠిక పుట ౯౨.

118 తాళ్ళపాక చిన్నన్న (తిరువెంగళనాథుఁడు)

ఈకవికి "చినతిరువెంగళుఁడు: చినతిరువెంగళనాథుఁడు ; తిరువేఁగథరుఁడు తిరువేనథయ్యారు, తిరువెంగళనాథుఁడు తిరువెంగళనాథయ్యంగారు తిరువెంకటనాథారు, వెంగళార్యుఁడు. అని నామాంతరములుకలవు. శృంగారమంజర్యాది కావ్యములను రచియించిన యన్నయాచార్యుఁడీతనికిఁ బితామహుఁడు రేఫఱికార నిర్ణయాది గ్రంథములను రచియించిన పెదతిరుమలాచార్య లీతనికిఁ దండ్రి; ఈకవిత్రల్లి తిరునులమ్మ తాళ్ళపాక అన్నమాచార్యుల చారిత్రమునందీయఁబడిన వంశవృక్షమువలన నీతనిగోత్రాదులును వంశావళియుఁ దెలియఁగలవు.

ఈకవి అష్టమహిషీకల్యాణము పరమయోగి విలాసము, ఉషాపరిణయము అన్నయాచార్య చరిత్రమునను నాలుగు ద్విపదకావ్యములను రచియించెను.

గీ. చిన్నన్న ద్విపదకెరఁగును
బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెరఁగుఁ
బిన్నందిమొరసె నరసిం
గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిఁ.

ఈపద్యము తెనాలిరామకృష్ణుఁడు చెప్పినట్లు అప్పకవి తనలక్షణగ్రంథము నందుదాహరించియున్నాఁడు ఈపద్యమందలి చిన్నన్నయే యీకవి చిన్నన్న పెదతిరుమలయ్యయే యీచిన్నన్నతండ్రి నరసింగన్నయనగా సంకుసాల నృసింహకవియని కొందరభిప్రాయపడుచున్నారు. ఆవిషయమునుగూర్చి నృసింహకవి చారిత్రమున వ్రాసెదను.

ఈకవి కవిత్వము నిర్దుష్టమై శ్లాఘాపాత్రమైనది. మధురములగు తేటపదములలో మనోహరముగ ద్విపదలను రచియించుటయందీతఁడు కడునేర్పరి. దినమునకు వేయిద్విపదలను రచియింపఁగలనని యీతఁడీక్రింది ద్విపదలలోఁ దనప్రజ్ఞావిశేషమును జెప్పుకొనియున్నాఁడు.

గనియె వారలోన గావ్యంబుఁ జెప్పి
యెనలేని శ్రీవెంకటేశు మెప్పించి

సకలంబు నెరుఁగ నసాధారణాంక
మకరకుండలము లిమ్మహిఁ గొన్నవాఁడ.

దినములోనన వేయిద్విపద లింపొంద
వినుతవర్ణనలతోడ విరచించువాఁడ
గవిశిరఃకంప యోగ్యప్రతిద్విపద
నివబిరుదాంకుండ నాళికసదన

వాసి నీవేంకటేశ్వర పాదపద్మ
వాసనాలోలుప స్వాంతషట్పదుఁడ
వినుతశీలుఁడఁ దిరువెంగళనాథుఁ
డనుపేరఁ బ్రఖ్యాతి నందినయేను

ఈకవి తనగ్రంథమునయందు సంస్కృతకవి ప్రశంసయే గాని యాంధ్రకవులను నుతింపలేదు. ఇతఁడుతనకావ్యములను రచించుటలో పవలఁబించిన ద్విపదలక్షణముల నీక్రిందిద్విపదలలో నుడివియున్నాఁడు.

వాసవుల్మువ్వురు వనజాప్తుఁ డొకఁడు భాసిల్లు నది యొక్కపదము శ్రీకాంత
కృమమున నీనాల్గుగణములు నడచుఁ గ్రిమదూరముగఁబ్రయోగము సేయరాదు
ఆపాదమునకు మూఁడవగణం బాది దీపించు యతి యంబుధిపిృయతనయ
యుపమింప నది పాృసయుతములై రెండు ద్విపదనా విలసిల్లి వికచాబ్జపాణి
ద్విపదకు ద్విపదకుఁ దెగఁ జెప్పవలయు నెపుడు సంస్కృతమున నితరభాషలను
యతులలోపలఁ బాృసయతిదక్క సకల యతులు చెల్లును బ్రయోగాతిసారమున
ద్విపదతో ద్విపద సంధిల నేకశబ్ద మపుడు రెంటను గూర్చ నది యయుక్తంబు
మతియు సంస్కృతసమాసరూపమున నెఱయ నెన్నిఁటనైన నిర్మింపఁదగును
తెనుఁగున గూర్చినద్విపద యంత్యమున నొనరఁ గ్రియాంతసముచ్చయాంతముల
దనరు నకార ముత్వముఁ గూడె నేని వినుతింప నుత్తరద్విపదాదియందుఁ
గొనకొన్న స్వరముతోఁగూడ గాదనుచు నొనరింప సుకవీంద్రు లుద్దండమండ్రు
అరసున్న నొనఁగూర్చ ననువైన హల్లు గరిమ నీద్విపదాదిఁ గనుపట్టెనేని
తొలివిభక్తికిఁ దక్కఁ దుదివిభక్తంత ములు నకారములును ముక్కురంబాస్య
యానకారము చెల్లు నరసున్నలగుచు నానీలకచభృంగ యలమేలుమంగ
యనులక్షణంబుల ననుబొంగ సుకవి జనుపఁగాయోగైక శరణుఁడై నిఖిల
జగదేకనుతవిరాట్పుందోషతీర్ణ యగుచు వేద్విపద విఖ్యాతి చెలంగ

విహితతల్లక్షణ ద్విపదమార్గమున మతినెన్ని కృష్ణాష్టమహిషీవివాహ
కృతి యొనర్చెదఁ జమత్కృతి సంఘటింపఁ జతురళ్ంగారవాచాపొ్రఢి మెఱసి.

ఈతనిగ్రంథవిషయముల నొక్కింత యిట వాొసెదను.

(౧) అష్టమహిషీకల్యాణము :—

ఇదియైదాశ్వాసములుకలద్దై యష్టమేలుమంగాదేవికంకితమైనది. శ్రీకృష్ణునిభార్యలైన రుక్మిణి, సత్యభామ, జాంబవతి మొదలగు నెనమండ్రు పట్టమహిషుల కళ్యాణకథ లిందువర్ణితములు. మొదటి మూఁడాశ్వాసములలోఁ గృష్ణునిబాల్య క్రీడలును నాల్గవయాశ్వాసమున రుక్మిణీవివాహకథయుఁ దక్కినయాశ్వాసములోఁ దక్కినపట్టమహీషుల పరిణయ వృత్తాంతములును జెప్పఁబడినవి.

(౨) పరమయోగివిలాసము :—

ఎనిమిదాశ్వాసములుకలది. శ్రీవేంకటేశ్వరునకు నలమేలుమంగకు సంకితము, ఇందు విష్ణుభక్తులగు పన్నిద్దఱాళ్వారులయొక్కయు, యామునాచార్య రామానుజాచార్యాది వైష్ణవమతప్రవక్తలయొక్కయుఁ జరిత్రములు వర్ణింపఁబడినవి. ఈయాళ్వారులయొక్కయు నాచార్యుల యొక్కయు కాలము నీగ్రంథప్రకాశకులు పీఠికలో నిచ్చియున్నారు.

(3) ఉషాపరిణయము :—

హరివంశముననుసరించి తానీకావ్యమును రచియించినట్లు కవి యీకిందిద్విపదలలోఁ జెప్పియున్నాఁడు.

"హరివంశమార్గోక్త మగునుషాకన్య
కరమొప్పఁ బరిణయక్రియ మెట్టిదనిన

తిరుపతిదేవస్థానము వారి 'యుషాకళ్యాణము'ను ప్రకటించుచు నాగ్రంథమున నీకథతోసంబంధించిన హరివంశశ్లోకములనుగూడఁ బ్రకటించియున్నారు. అదిగ3౦అధ్యాయములలో గ3౫౭శ్లోకములనుగలిగియున్నది. చిన్నన్నయాకథను గ౯౬౦ ద్విపదలలోఘటియించియున్నాఁడు. సంస్కృతమున కిది యాంధ్రీకరణమని చెప్పరాదు. కాని స్వేచ్ఛానువాదమని చెప్పవచ్చును. ఆంధ్రీభాగవతమునఁగూడ నీకథయున్నది.

ఈకథను "ఎట్లాపైగడ" దాదాపు ౬౦౦ పద్యములలోనునాచన సోమ డాఅువందలపద్యములలోను సంఘటించియున్నారు.

బాణాసురుని పుత్రికయగు నుషాకన్యను, శ్రీకృష్ణుని పౌత్రు డగుననిరుద్ధుడు పరిణయమాడుటయు బాణాసురుని జయించుటయు మొదలుగాగల యిందలికథ సుప్రసిద్ధమైనది. కవు లనేకులీకథను బ్ర త్యేకప్రబంధములుగను, నాటకములుగను సంఘటించియున్నారు.

ఈకవి గ్రంథములను తిరుపతిదేవస్థానమువారు ముద్రింపించిప్రక టించినారు. ఈకవి క్రీ.శ. ౧౭౯౨-౧౫౬౧సంవత్సరములనడుమనున్న వాడనియు, అష్టమహిషీకళ్యాణమును క్రీ. శ ౧౫౭౫ వ సంవత్సరము నను, పరమయోగి విలాసమును ౧౫౭౬ వ సంవత్సరములోను ఉషా పరిణయమును ౧౫౭౭ వ సంవత్సరమునను రచియించెననియు గ్రంథ ప్రకాశకులు వ్రాసియున్నారు. మూడుసంవత్సరములలో మూడు కావ్యములను రచియించి తక్కిన యాతని జీవితమంతయు నూరక కూర్చుండియుండెనని తలంపరాదు. ఇతడు దినమునకు వేయిద్విపద లను రచియింపగలనని చెప్పియున్నను, మూడు సంవత్సరములలో నీమూడుకావ్యములను సంఘటించెననియు జెప్పఁజాలము. ఈతడిం కేవేని కృతులను రచియించెనేమో చెప్పలేము. మొత్తముమీద నీతడు ౧౫౭౩-౧౫౭౫ నడుమ కావ్యరచనమును సాగించెనని చెప్ప వచ్చును.

ఈతనికవిత్వశైలి తెలియుటకై యాతనిగ్రంథములనుండి కొన్ని ద్విపదల నుదాహరించెదను. కృష్ణదేవరాయల రాజ్యాంతకాలమున కీతడు ముప్పదేండ్లవాడు. అందుచే నీతనిపాండిత్య మాతనిచెవుల సోకియుండదు.

అష్టమహిషీకళ్యాణము:—

జల్ల చల్లా యని చల్లగాలబలుకు లెల్లవారలు నిన నెలుగెత్తి చీరి
వెలగపండులతావి వెదచల్లుచల్ల కలికిగుచ్చెత లమ్మగా బిల్చువారు
అరిది చేరున నొప్పు యమునతోయమున కరిగెడువారునై యామందవారు
ళీవరుల్ నెలవరుల్ తామె ర్మై యుచట చెలఁగుచుండిరి రాజశేఖర యంత ఆ౧

యోడక మగవారి కువిదలు జలము లాడంగ సరసంబు లాడంగఁ దగునె
మాన మేరికి సమానంబు తమదు మానంబు గాచి మామణుఁగుఁబుట్టము
సాధింప కిఁక బ్రిసాదింపు మయ్య కాదన్న నిను మీఱఁ గలమె యేమనిన
చిఱునవ్వు కెంజాయ చిలుకఁ గెమ్మోవి నెఱయంగఁ గృష్ణుఁ డానెలతలఁ జూచి
మీరలు నామాట మీఱక వచ్చి చీరలు గొనుఁడు నాచేతివి యనుఁడు ఆ2
నలవి మీఱినయట్టి యతనికృత్యములు తఱిపోసి తలపోసి తనలోన డొచ్చి
కన్నీరుఁ దొఱఁగ గద్గదకంఠుఁ డగుచు నన్నంచుఁ డేమియు నన నేరకున్నఁ
గనుదోయి బాష్పముల్ గ్రిమ్మంగఁ బాలు చనుదోయి నుప్పొంగి చాలు వాఱంగఁ
గొడుకు నామము పేరు కొనికొనియాడి నిడుదనెయ్యములోన నిగుడ యశోద
యన్నవినోదరుం డన్నతోఁ గూడ నన్నయెన్నఁడు వచ్చు నన్నయుద్ధవుఁడు ఆ3
పడఁతి రూపేమని పచరింతుఁ దండ్రి నీవె శ్రీహరివి యానీలాహివేణి
భావింప నాదిమా పద్మా వధూటి యని యాత్మ్మసుండు యథార్థంబు గాఁగ
ననయంబు మాకు నీయాన గోవింద కామధేనువ్రేఁతలు ఘనుఁ డైనయట్టి
సోమయాజికిఁ గాక శునకార్వా మగునె నిగమగోచర రుక్మిణీదేవి నీకె
తగుఁగాని యెఁతైనఁ దగదు చైద్యునకు నదికాక యొకయుపాయంబుఁ గలము
వనితాశిరోమణి వనజాప్తమణియుఁ గానుకగా నీవు గైకొమ్మటన్న
నానసజితసోమయగుసత్యభామ గొనకొన్న ప్రేమచేఁగొనిసంతసించి
దనుజేంద్రజిత్తు సతాజిత్తుఁజూచి యీవేళ మాణిక్యమేనొల్లనాకు
నీవధూమాణిక్యమే చాలుననుచు జతురవాచామృతసారంబుచేత
నతని శోకాగ్నిచల్లార్చె నంతటను. ఆ4

పరమయోగివిలాసము :—

కడఁకమై సేతువుఁ గట్టించు నప్పు డనిలజముఖు లైనయగచరనాథు
లమపమశక్తి మహోపర్వతములఁ గట్టికట్టఁగఁ దాఁ గట్టనుంకించు
నోట్టిన లోకూర్మి యుడుతచందమున భువనంబులోన నభోమణి యొప్ప
దివిఁ గీడమరయును దెలివొందుకరణి సామజబృందంబు చనుదెంచుత్రోవ
జీమలపంక్తి వచ్చినవిధంబునను. ఆ5

సురవర్యుఁ డైనభూసురవర్యుఁ డైన నరనాథుం డైనగిన్నరనాథుఁ డైన
నారయ హరిదాసు లధికులు గాన వారలతోడ గర్వము పనిలేదు
అంబుజనేత్రి! యెట్టుంటెనిఁ తోలుత నంబరీషుఁడు గెల్వఁడా యతిశ్రేసుతుని
హరిదాసు లఖిలలోకైకపావనులు హరిదాసు లపగతాహంకారపతులు. ఆ6

భండనపరిభటపరభటవీర గండమండలకాండకాండవేదండ
దండధరోద్దండ దండకోదండ దండదండనబాహుదండంబుచేత
సర్వసర్వంసహాచక్రి భారంబు నిర్వహించె నఖర్వనిర్వాహశక్తి. ఆ3
వసుధలోపల వారవనితవలపు పసిఁడితోడిదకాదె? భావింప మఱియు
నెన్న నేటికి లంజ కిలలోనఁ గొత్త మిన్నలిచ్చినవాఁడె మీనకేతనుఁడు
ఈని యామరుఁడైన హీనవిగ్రహుఁడు గాన యాముని యున్న గతి యెల్లనెఱిఁగి. ఆర
కరమర్థిఁ గిన్నరగరుడసిద్ధాదు లరిదిమ్మదంగవీణాదివాద్యముల
సరవిమై నీమోఁది సంకీర్తనములు పరిపరిలాగులఁ బాడుచున్నారు
పాలించి కరుణ చూప్పడ యోగనిద్రిఁ జాలించి శ్రీరంగశాయి! మేల్కొనవె. ఆగి
నరయ ధనాతురుం డగుమానవునకు గురువు బంధువులు నెక్కుడువారు గలరె
యీరానిమాట పల్లెన్నేనినోసఁగి రారమ్మటంచుఁ జేరఁగ వచ్చినంతఁ
గల్లలాడుట నరకముతోడ్రివ యనక చెల్లఁబో తనుఁ గాసిచేసిపట్టించె
మతిఁ దలంచిన మదోన్మత్తులౌ భూమి పతులకు సత్య మెప్పట్టునం గలదె. ఆఁ
ముకుళితహస్తుఁడై మురవైరిఁ దలఁచి సకలలోకేశ ! కంజదళాయతాక్ష !
భవధీయకైంకర్యపరు లైనవీరి భవముక్తులుగఁ జేసి పరమపదంబు
చేరునట్లుగఁ గృపసేయు మటంచుఁ బారమార్థముగఁ బ్రిపత్తిఁ గావింప. ఆ2
దిలకించు తుండీరదేశంబునందుఁ బొలుపు మించినమహాపూదూరనంగ
రాజిల్లు నగ్రిహారంబు వనాగ రాజాంశజుఁడు లోకరక్షణశాలి
భూసురవలజాత భూషణం బైన నాసురికేశవాహ్వాయ వైష్ణవునకు
సలలితచిత్రిమాసంబున నార్ద్రి జలజాప్తకోటితేజము నగ్గలించి
జనియించి రామానుజధ్యాతిఁదాల్చి పెనుపొందఁ గ్రిమమునం బెరుగుచునుండె. ఆర

ఉపాకల్యాణము:—

"బలిపుత్రిపుత్రి యూపాన్పుపైనున్న -వలరాజుపట్టిని వలకేఁబట్టి
కలితవజ్రిముల ముక్కులుసేయఁజారి-మలయగొళ్ళకు మారుమలయుచన్గ్రోయి
గదియించి ప్రియునివక్షముఁ గౌగిలింప-నుదుటైనచనుమొన లొత్తిన నులికి
యులికి మేల్కాంచి ప్రద్యుమ్ననూనుండు-కలకలయన నేత్రకమలము ల్దెరచి
కురువిందములకాంతి గులుకుదంతములు-నరవిందములఁబోలు హస్తయుగంబుఁ
గండుతుమ్మెదకప్పు గల్గినకొప్పు-ఖండేందుకైవడిఁ గనుపట్టునొసలు
సోగలైమొనజూపు చూపులవలపు-మీగడగట్టించు మెఱుఁగుజెక్కులును
నిసుమంతనగవుతో నెనయునెమ్మోము-పసిఁడినిగ్గులదేరు బటువుచన్గవయుఁ
జెలువైనజంఘలు చిన్నిమోఁగాళ్ళు-గలిగియొప్పెడు యుషాకాంతఁ గన్గొనుచు

* * *

నగధరపౌత్రి డానలినాక్షిమోదఁ-దగుముత్తియంబుల తలఁబాలువోసె
మొలకపైకిగ్గును మురిపెంబు గదుర-పొలఁతుక మౌక్తికంబులు డొలియించి
కొత్తరూకలఁబోలు కొదమశిబ్బెంపు-గుత్తంపుగుబ్బల కొమరుదీపింప
కరము లొయ్యనసెత్తి కాంతుఁ డావిపరి-తరుణులు దీవింప తలఁబాలువోసె
నొద్దనుండినయట్టి యుత్పలేక్షణలు-బెద్దముత్తైదువ బిలిచి యొండొరులు
పాడరేయొక పెండ్లిపాట సొంపార-పాడరే ధవళంబు పాడరే యనిన
కవగూడి యిద్దరు గబ్బిగుబ్బెతలు-ధవళంబు వాడి చిత్తరముగా నిలువ.

ఇతఁడు శ్రీవేంకటేశ్వర స్వామివారి వలన మకరకుండలములను బహుమానమందితినని పైద్యపదలలోఁ జెప్పుకొనియున్నాఁడు. ఈభావమునే పరమయోగి విలాసాష్టమాశ్వాసాంతమున:—

"..... శ్రీవేంకటాద్రీశ దత్త
మకరకుండలయుగ్మ మండలకర్ణ"

అనుద్యపదలలోను నుల్లేఖించికుండెను. బ్ర. శ్రీ. వీరేశలింగముపంతులుగారిందలి "వేంకటాద్రీశుని" మానవునిగాఁదలంచి యావెంకటాద్రి వసుచరిత్ర కృతిపతియగు నారవీటి తిరుమలరాయల సోదరుఁడోపుత్రుఁడోయైయుండునని యూహించి కవికాలమును వారినిబట్టి నిర్ణయింపఁజూచిరి. కాని యదిపారమార్థికము. ఇందలి వెంకటాద్రీశుఁడు మానవుఁడుకాఁడు. తిరుపతియందలి శ్రీవేంకటేశ్వరస్వామియే ఈనిషయమునగా నీతని మేనత్తకుమారుఁడైన రేవణచారి వెంకటార్యుఁడు కూడఁ జెప్పియున్నాఁడు.

శ్రీవీరేశలింగము పంతులుగారు కవులచారిత్రమున నష్టమహిషీకళ్యాణకర్త తాళ్ళపాక చిన్నన్న యనియుఁ బరమయోగి విలాసకర్త తిరువేంగళనాథుఁడనియు దలంచి వీరిచారిత్రములను వేరువేరుగా వ్రాసియున్నారు.[1] కాని వీరిరువురును బిన్నులుకారు.

ఈతిరువేంగళనాథుని శాసనములు క్రీ శ. 1431 1431 లోఁ గన్పట్టుచున్నవి.[2] ఈకవి తనతాతయైన యన్నమాచార్యుని చరిత్రమును ద్విపదకావ్యముగా రచియించియుండెను.

---

1. ఆంధ్రకవులచరిత్రము మొదటిముద్రణము పుటలు 212; 302
2. తి. దే. శా. సం. గి పుటలు 401-19 2-1554; 184 17-7-1546 ఇంకనుగొన్నియున్నవి.

119 తాళ్ళపాక చినతిరుమలాచార్యులు

ఇతఁడు నందవరీక బ్రాహ్మణుఁడు. తాళ్ళపాక అన్నయాచార్యుల పౌత్రుఁడు; పెదతిరుమలాచార్యులకుఁ బ్రథమపుత్రుఁడు. అన్నయాచార్యులవారి చారిత్రమున వీరి వంశవృక్షము నిచ్చియున్నాఁడను.ం అష్టమహిషీకళ్యాణాది ద్విపదకావ్యములను రచియించిన చిన్ననన్న యాకవికిఁ దమ్ముఁడు ఈకవికిఁ జిన్నతిమ్మన్న చినతిరుమలయ్యంగారు సిరుతిరుమలయ్యంగారు తిరుమల అనిపేళ్ళు.

ఈకవి, అధ్యాత్మసంకీర్తనలు శృంగారసంకీర్తనలు, అష్టభాషాదండకము, సంకీర్తనలక్షణమును పద్యకావ్యమును రచించెను. తండ్రి తాతలవలెనే యితఁడును (శ్రీవెంకటేశ్వర భక్తుఁడై గ్రంథకర్తయై కీర్తిగాంచినవాఁడు. ఈయనకుమారుఁడైన తిరువెంగళప్పగొప్పపండితుఁడైమున్మాటుని కావ్యప్రకాశికకు సుధానిధియను వ్యాఖ్యానమును, అమరమునకు బాలప్రబోధికయను తెలుఁగుటీకయుఁ రచించి పేరు గాంచియుండెను. ఆంధ్రామరుకముకూడ నీతనిదే యనుచున్నారు. కాని యదిసంశయాస్పదము.

ఈచినతిరుమలాచార్య కవి తనతాతయైన యున్నయాచార్యులు సంస్కృతమున రచించినసంకీర్తన లక్షణమును బద్యకావ్యముగావ్రాసితి నని యీక్రిందిపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

మ. ధరలోఁ దాళపాక యున్నయ గురూత్తంసుండు సంకీర్తనా
పరిశుద్ధిన్ మునుజేయఁబూని తగ నుత్పాదించెఁ దల్లక్షణం
బరుదైమించిన సంస్కృతంబునఁ గవీంద్రానంద సంధాయియై
పరిపూర్ణాఖిల శాస్త్రిసమ్మతముగా భావజ్ఞులా నో ననన్.

గీ. అలరు దాళపాక యన్నయార్యసుతుఁడు
తిరుమలార్యఁ డఖిలదేశికుండు
తత్సుతాగ్రిజుండ ధరలోనఁ జినతిమ్మ
యాహ్వాయుండఁ దండ్రియను మతమున.

ం. వంశవృక్షమున పెదతిరుమలాచార్యులని ముద్రితమైనది. పొరపాటు. చిన తిరుమలాచార్యులని చదువవలయును

మ. పరమామ్నాయసమానస్థె వెలయుమత్పైతామహగ్రంథమున్
వరచాటూక్తిమదీయపుణ్యజనకవ్యాఖ్యాతముక వేడ్కఁదా
చరణాంభోరుహాముల్ మదిందలఁచి సచ్ఛాస్త్రజ్ఞులింవొందఁగా
పరుసంజెప్పెదఁ బద్యరూపమునఁ దదాజ్ఞానుసారంబుగన్.

ఈతఁడు సంస్కృతప్రాకృతాద్యష్టభాషలను వరుసగాఁజూపుచు నొకదండకమును రచించియుండెను. ఆఱుపుటలుగల యీదండకము నుండి చవిచూచుటకై యెనిమిదిభాషలనుండి కొన్నిపంక్తుల నీకింద నుదాహరించుచున్నాఁడను. ఈ దండకమును హేవిళంబి సంవత్సర మార్గశిర శుక్లపంచమీ బుధవారము శా. శ. ౧౫౫౯ (7 నవంబరు 1537) నాఁడు రాగిఱేకులపై ప్రతివ్రాసినట్లు వ్రాయఁబడియున్నది.

ఈతని కనిష్ఠ సోదరుఁడైన చిన్నన్న క్రీ శ ౧౫౯౧ లో జన్మించి ౧౫౬౧ వఱకు నుండెనని యీతనిచారిత్రమునవ్రాసియుఁటిని. ఇతఁడు ౧౫౭౦ పైంతమున జననమందియుండును.

ఈకవి తన తాతయైన యన్నయాచార్యుల పదములను నుతిం చుచుదనసంకీర్తనలక్షణముఁ బదిపద్యములు వ్రాసియుండెను. అం దొకపద్యమునిట నుదాహరించెదను.

మ. శ్రుతులై శాస్త్రములై పురాణకథలై సుజ్ఞానసారంబులై
యతిలోకాగమవిథులై వివిధమంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకటశైలవల్లభ రతిక్రీడారహస్యంబులై
నుతులై తాళమపాకయన్నయవచో నూత్నక్రియల్ జెన్నగున్.

సంకీర్తన లక్షణాలి :—(ఇందుడెబ్బదిపద్యములు కలవు)

గీ. ఘనతమీఅంగ జయదేవకవివరేణ్యుఁ
డందమైనట్టి గీతగోవిందమందు
నంచితాష్టపదులు వలెఁనట్ల పదము
పరఁగు నెనిమిదిపదములు పల్లవియును..... ౮౬

క. పదములు శృంగారవధూ
మృదుమధురమనోజ్ఞ వాక్యమిశ్రిము లైనన్

విదితార్థ గాఢోక్తులు
పడిలముగాఁ బొంక మెఱిఁగి వలుకఁగఁజెల్లున్. ౫౬

క. బూఱుగుకాయం గొఱికిన
నీరసతూలంబు దిశలనిండినగతి ని
స్సారపదబంధ కవితా
పారీణులపదము హాస్యపదమై యుండున్. ౭౦

అష్టభాషాదండకము :—

సంస్కృతము : సంపూర్ణతే జ్యోల్లసచ్చంద్రికావ్రాత బర్హోర్ధ్వదీప్తిచ్ఛటా
సంశయోపాదనాధిక్యనాసామణిశ్రేణి కోణప్రభాజాల
చంచత్కరీటస్థితే గండకస్వం కథం ఖండితారి. పురా
కూర్మరూపీ మహాతత్కర్మకారీ కథం ధీరభూమిస్తు భూ
దారపూర్వం... ...

ప్రాకృతము :—గోవద్ధణత్తాణ గోగొత్థ అప్పోతు యేదెత్త దప్పోవిసే
సేణ భప్పేకియోకింయ సేయేయళావాస అప్పాయదా
తుర్ళు అప్పియ్యలీలాసుఖమోక్కకయో జమ్మజమ్మం
తకే॥

శూరసేని:—శూరగ్గతుం శూరసేణేన సేణేవపఖ్ఖిససేనాదిదాసావళిసెవ్వ
మాణో షణూసోతు మంకితి చింతేది తుర్ళు వ్యణిర్ధార
ణొబంధుదాపుణ్ణభట్టిప్పహాజుణ్ణ దుద్దోస అంద్ధార యంధా
సళోయంక్క రేదిద్ధిరాహార దేయక్క దాసామి...

మాగధి :—నాలాయణే మాగాధాలాపశంశోశ ణగ్గీశమగ్గోలు కంశాశి
శంశాల మేహాణి శేతుమ్మ హాశేశ శేశమ్మ కణ్ణాచయే
ణంప యిణ్ణాహళాశేశు కోలాహలాధాళ కోళచ్ఛహల్లేణ
ఖగ్గోలుగోయణ్ణ గంధచ్చజుత్తేచ వోళజ్జళంతోలు చక్కం
గకాదంబ భింగాతిసక్లోయ.....

పైశాచి :—అచ్చీనిజేసో పిసాసేససంసెవ్వ గోలీసభూసాయమాణంగిషి
జాతావగానీరసాళవ్వహా యేవిసాళత్తణేణం యరచ్చాచ
యేసుంసరిచ్చవ్వ వాహింయళీళాషు గేహింవిరాయంతర
ణేహి వాతాయణాయాతవాతబ్భయూనీత సారబ్భసంవత్తి

పశ్చిమ :- దేనాహసచూచ్చళి కాకిన్న తానప్పవాహోలు మాతంకవాలో
ద్రుతా ఉప్పలాసీనసీలోహ పిచ్చిఁకలింతాచ సవ్వంవహంతో
విరాయాహితస్సింతువాం నిచ్చనియ్యాత। తుచ్ఛాతివైలొళ్ళ
నానామియూ కేనసప్పణ్ణసాలా .....

అవంతీ:- వెళ్లూశిరీగంతు నానాఅబభ్భంసరాహిత్త వాణీససవ్వాణిసం
థూయమాణుప్పహాజుత్తు భూళోయవైగుంతు శ్రీవేంకటద్దిమ్మి
సాహిత్తు హేచారు నానావిధానేహి రాజంతరచ్చాసు అబ్బం
లిహేవుప్పకేగోరడాదంస... ..

సార్వభౌమ:- హేభట్టియోసవ్వదేసేసకం ళ్లోకుడుంగేతు మంతత్తియేజు
త్తగోవీజణం ణిచ్చసావుళ్ళతణ్ణాయ చిత్తోరుమాహీయ చి
చ్చేయ డెత్తేసకాళస్స చండికకూరద్ధయోచారు ధేకో
సన ద్ధోళతళ్ళిల్ల సంవండరంగేంద డేరాదిరించోళి...

"వాణీవీణానినాదప్రతిముచతురవాక్ తాళ్లపాకన్నయార్య
స్తత్పుత్రస్తిమ్మయార్యోజిత ఫణిభణితి స్తత్సుతేనాప్తభాష,
క్లుప్తోయం తిమ్మయేనారచితపదగంతిర్వేంకటా ద్రీంద్రభర్తు
స్తస్యాద్యతీక్ర కేతుర్జగతివిజయతాం దండకః పండితేద్యఃll

ఈకవికాలము క్రీ.శ. ౧౪౮౫-౧౫౧౦ అని భావింపవచ్చును. ఈచినతిరుమలాచార్యుల శాసనములు, క్రీ.శ. ౧౫౧౭ మొదలు ౧౫౨౭ వఱకుఁ గన్పట్టుచున్నవి.౧ ఈశాసనమునుబట్టి యితనికి "శ్రీరామానుజ సిద్ధాంతస్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కికకేసరి" యను బిరుదములున్నట్లు తెలియుచున్నది. ఈబిరుదముల ననుసరించి యితఁడు గొప్పసండితుఁడనుట స్పష్టము.

---

౧. తి.దే.శా.సం. ౪ సంఖ్య ౧౪౪, ౧౪౫ (క్రీ.శ. 22-3-1540)
" " ౫ " ౯౯; (" 17-8-1547)

120 రేవణూరి వేంకటాచార్యుఁడు

ఇతఁడు నందవరీక వైదిక బ్రాహ్మణుఁడు; శ్రీవత్సగోత్రుఁడు; తిరుమలకొండయార్యునకుఁ బుత్రుఁడు; తల్లి తిరుమలాంబ; తాళ్ళపాక యన్నయాచార్యున కీతఁడు దౌహిత్రుఁడు.

ఇతఁడు శకుంతలాపరిణయమను మూఁడాశ్వాసముల శృంగార ప్రబంధమును రచియించి శ్రీవెంకటేశ్వరున కంకితము చేసెను ఈతని తండ్రియైన కొండయార్యుఁడు రామచంద్రోపాఖ్యానమను ప్రబంధమును రచియించినట్లు శకుంతలావరిణయములోని యీక్రింది గద్య వలనఁ దెలియవచ్చుచున్నది.

"ఇది శ్రీమత్తిరువెంగళనాథ శ్రీపాదరేణుప్రభావకావ్యకల్పన, నందపురార్యవృత్తిప్రవీణ, రేవణూరివంశ వయంపాదోధి సుధాదామ, రామచంద్రోపాఖ్యాన ప్రబంధసంధాన విద్వత్ప్రచండ తిరుమలకొండయాభిధ బుధాగ్రణీతనూభవ, భూభుజాస్థాననిరాతంకచర్య వేంకటార్య ప్రణీతంబైన శకుంతలాపరిణయం బనుమహాప్రబంధంబు"

బ్ర.శ్రీ వీరేశలింగముపంతులుగారు వెంకటార్యుఁడు రామచంద్రోపాఖ్యానమును రచించినట్లు చెప్పుకొనెనని యూంధ్రకవులచారిత్రమున వ్రాసియున్నారు కాని పైగద్యమునుబట్టి రామచంద్రోపాఖ్యానమును రచించిన దీతనితండ్రియగు తిరుమల కొండయార్యుఁడని నేననుకొనుచున్నాఁడను. రామచంద్రోపాఖ్యానమును దాను రచించినట్లు కవి శకుంతలాపరిణయ కృత్యాదియందుఁ జెప్పుకొనలేదు.

సంకీర్తనాచార్యుఁ డనిపేరుగాంచి యధ్యాత్మకీర్తనలాదిగా పెక్కుగేయములను రచించిన తాళ్ళపాక యన్నయాచార్యుఁ డీకవికి మాతామహుఁడు. అతనికుమారుఁ డైన పెదతిరునులాచార్యుఁ డీతనికి మేనమామ. అష్టమహిషీకల్యాణాది గ్రంథములను రచించిన చిన్నన్న యీకవికి మేనమామ కుమారుఁడు.

ఈవెంకటార్యకవిని శకుంతలాపరిణయమును రచియించి తనకంకితము చేయు మని యొకప్రభువు మొదటఁ గోరియుండినట్లును, కవి

యందుల కంగీకరించి యీకృతిని రచియించిన్లును, కృతిపతి యీకృతిని గ్రహింపకుండ నొకకరణము విఘ్న మొనర్చినట్లును, నందుపైఁ దీనిని శ్రీవేంకటేశ్వరున కర్పించినట్లును గవి యీకింది గద్యపద్యము లలోఁ జెప్పియున్నాఁడు.

న. అపూర్వపూర్వకవి సుపర్వపానుగ్రహంబునఁ బుణ్యగుణకథా శ్రవణకుతూహలిక బుధసదానుబంధం బగునొక్క-ప్రబంధంబు సరసను మనోనుబంధంబుగా నిర్మింపం బూని యున్నసమయంబున నతిప్రభావ సంపన్నుం డగుకశ్చిత్ప్రభుండు.

శా. శ్రీవత్సాన్వయు రేవణూరికులజున్ శ్రీపాదరేణుప్రభా
సౌవర్ణ్యస్ఫుటకావ్యకల్పకకవిన్ సంకీర్తనాచార్య పు
త్రీవంశోత్తము నందవైదిక బుధాదిపోక్తవృత్తిస్వయం
భావున్ దిర్మలకొండయార్యసుతు శుంభద్వేంకటాభిఖ్యునిన్.

క. పిలువంబంచి యెదురొక్కని
మిలమిల నలఘుప్రభానమిద్ధాస్థాన
స్థలిఁ జాగిలి మ్రొక్కి పటీ
కలితసుఖాసీనుఁ జేసి కలకల నగుచున్.

చ. కనుఁగొని చండికాభిసుముఖప్రద! నందవరాగ్రహార! పా
వనఘన పెద్దిభట్టకులవార్ధినిశాకర! నీవు శ్రీనివా
సుని యలమేలుమంగకృపఁ బొక్కినదిక్కవి వాంఛితభూమిరా
డ్వినుతసభాస్థలీవన నవీనపికంబవు కాకలీకృతిన్.

శా. సల్లాలిత్యభవత్కవిత్వ పటిమాసందర్భ వైదర్భికా
సల్లాపంబులు మామకీనసుకులస్వామీంద్ర కీలాద్రిరా
ణ్మల్లేశుండును మెచ్చ నొక్కకృతి నిర్మాణంబు గావింపుమా
మల్లీపుల్లసుమోల్లసన్మధు ఝరీమాధుర్యకౌదార్యతన్.

మ. అని హేమాంబరరత్నభూషణసుగంధాలంకృతుం జేసి స
ద్ఘుసారస్ఫుటవీటికాదు లొసఁగన్ గైకొంచు వాణీవధూ
వనజాతాంఘ్రి ఘుల్ఘులన్నజినజిహ్వాస్థానవాగ్గోష్ఠినీ
జనితానంద మరందకందళ నదీజంఘూల వేలాస్యుఁడై.

వ. అమ్మహాకవివరుండును దదీయవంశావతార నిర్ణయవర్ణనాను పూర్వంబుగాఁ దత్ప్రబంధబంధురానల్పకల్పనం బొనరించి తత్సుచితకృతి కన్యాకరణంబునకు నవకరణంబుగా నుపకరణంబగునొక్క కరణంబు కృతఘ్నుండై విఘ్నంబు గావించిన దదీయవిఘ్నంబును దత్ప్రభుత్వచ్ఛత్రచామరాందోళికాది బహుప్రదాన క్రియానిఘ్నంబును మదీయజానుదఘ్నంబుగా విశంకించి నిశ్శంకబిరుదాంక సంకల్పంబుతో నెంచి సంకీర్త్నాచార్య దాహితసంప్రదాయంబు నగు మత్సంప్రదాయంబునకు సకలఖలనరాధిపాధమ గణగుణస్తోత్రం బపవిత్రం బగుట యథార్థం బనితలంచి ...డును నగు శ్రీవేంకట రమణునకు.....సమర్పణంబుగా సమర్పించెద.

కృతిఁ గైకొన నిరాకరించిన ప్రభువునుకశ్చిత్ప్రభుండని చెప్పెనే కాని పేరుచెప్పలేదు. తన కపకృతిచేసిన వారిపేరును వెల్లడించుటకు గూడ నుదారాశయు లిచ్చగింపరు. ఆప్రభువు ఇందకీలాద్రియం దున్నమల్లేశ్వర భక్తుఁ డని పైపద్యములో నున్నది. బెజవాడసమీప మున నున్నపర్వతమున కిందకీలాద్రియనిపేరు. ఈప్రభు వాసమీప మున నుండియుఁడును. ఆకాలమున నాపాత్రము నేలుచున్నప్రభువె వ్వఁడో తెలిసికొనవలసియున్నది అయిన నీవిచారణతో మనకుఁ బని లేదు. కవియే యూహకొనినప్పుడు మన కగత్యమేమి? విచారణచేయఁ బూనితిమేని యొకరిమీఁదబడవఁసినయపకీర్త్తి వేఱొకనిపైఁబడవచ్చును.

ఈకవికాలము నూఱునూటయేబది సంవత్సరములకుఁ బూర్వమై యుండునని బి.శ్రీ. వీరేశలింగము పంతులుగారు ఆంధ్రకవులచరిత్రమున క్రీ.శ. ౧౯౧౧లో వ్రాసియున్నారు. దానినిబట్టి యితనికాలము ౧౭౫౦ పర్యంత మైనది. కాని యది సత్యముకాదు. ఈకవికి మాతామహుఁ డైనతాళ్లపాక యన్నయాచార్యులు క్రీ.శ ౧౪౮౦-౧౫౦౩ నడుమ నున్నవాఁడని యీయనచారిత్రమున వ్రాసియున్నాఁడను.

వెంకటార్యుఁడు శకుంతలాపరిణయమున కవిస్తుతి నీక్రిందిపద్యములోఁ గావించియుండెను.

మ. పరఁగన్ భారతకల్పనారతులు శబ్దస్ఫూర్తి సంధిలప ని
ర్భరవృత్తిన్ బరమేశపోతఘను లాలంకారము ల్గూర్పఁ జూ
పరు లైనట్టిపితామహాద్యులు నుతు ల్పాటింప నర్థించు నీ
సరసాంధ్రోక్తివధూటి కేను సుమనస్సంపూర్తి గావించెదన్.

ఇందలిపరమేశుఁడు బ్రిబంధపరమేశ్వరుఁడగునెట్టాపెద్దిగడయ నియు, పోతఘనుఁడు బమ్మెరపోతన యనియుఁ బితామహాద్యులు అల్ల సాని పెద్దన, ముక్కుతిమ్మనాదులనియుఁ దలంపవలసియున్నది దీనినిబట్టి యీకవి పెద్దనాదులతో సమకాలికుఁడై కీ.శ. ౧౫౩౦ ప్రాంతమున నీకావ్యమును రచియించెనని చెప్పవచ్చును. అన్నయార్యునకు దాహితుఁడును, కీ.శ. ౧౭౭౦-౧౫౫౦ నడుమనున్న పెదతిరుమలాచార్యులకు మేనల్లుఁడు నగు నీతనిగ్రంథరచనాకాలము ౧౫౩౦ దాఁటి యీవలకు రాదు.

కడపమండలములోని పొద్దుటూరుతాలూకా రామేశ్వరము అనుగ్రామమున రేవణూరు వెంకటశాస్త్రియనునతఁ డొకనూయి తవ్వించిన ట్లొకశిలాశాసన మున్నది. ఆశాసనమున శకసంఖ్య నీయ లేదు. కోధిసంవత్సర మనియున్నది ౧ ఆవెంకటశాస్త్రి యీకవియే యైనచో నాకోధిసంవత్సరము శా.శ.౧౭౬౬ (క్రీ.శ.౧౫౫౫)అగును వెంకటశాస్త్రి వెంకటకవు లొక్కరో భిన్నవ్యక్తులో పరిశోధింపవలసి యున్నది.

ఈగ్రంథము ముద్రితము కాలేదు. తాళపత్రప్రతియొకటి శిథి లావస్థలో మదరాసుప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమునం దున్నది. ఇతనికవిత్వము సంస్కృతపదబహుళమై పండితుల కాహ్లాద మొసంగుచు న్నది. ఈతనికవిత్వరీతి తెలియుటకై మూఁడాశ్వాసములనుండియు మూఁడుపద్యముల నిందుదాహరించెదను.

ఈకవిగృహనామము కరూన్నులుమండలమందలి కోయిలకుంట్ల తాలూకా రేవణూరు అనుగ్రామమునుబట్టి వచ్చియుండును. ఈతఁ డాగ్రామనివాసియై యుండవచ్చును. కృత్యాదిపద్యములలో "పెద్ది

౧ దత్తమండల శాసనములు సంఖ్య ౫౭. పుట 3౮౪.

భట్టకులవార్ధినిశాకర" అని చెప్పుకొనియున్నాఁడు. దీనినిబట్టి మొదట నీతనియింటిపేరు పెద్దిభట్ట వారైయుందురా యనిసంశయము కిలుగు చున్నది. కాని నందవరీకులలో మొదట నాపాఁతమునకువచ్చిన వారి పేరుల నుదాహరించి తామావంశములోనివార మని చెప్పుకొను నాచారమున్నట్లు గన్పట్టెడిని. అదిసత్యమైనగావచ్చును. కాదేని మొదట పెద్దిభట్టవారై పిదప రేవణూరు నివాసముగా నేర్పరచుకొనుటచే రేవణూరివా రైనఁ గావచ్చును పైనివాఁసినశాసనకర్తయు నీతఁడు నభిన్నులైనచో నీతనినివాసము కడపమండలములోని రామేశ్వరమైనఁ గావచ్చును.

గద్యయందలి "తిరువెంగళనాథ శ్రీపాదరేణుపరిభావకావ్యకల్పన" యనువాక్యములకు రెండువిధము లగునర్థములు స్ఫురించుచున్నవి. తిరువెంగళనాథుఁడు కవికిఁ గురువనియు, నాతని శ్రీపాదరేణు పరిభావముచేఁ గావ్యకల్పన చేసినవాఁడనియు నొకయర్థము. శ్రీవెంకటేశ్వరస్వామివారి "శ్రీపాదరేణుపరిభావ" మనుకావ్యమును రచించిన వాఁడని వేఱొకయర్థము. "శ్రీపాదరేణుమాహాత్మ్య" మనఁనొకకావ్యమును రచియించెనని యు నది తిరుపతిదేవస్థానమునం దున్నదనియు, శ్రీపరిభాకరశాస్త్రులుగారు అన్నయాచార్యచరిత్రసీతికలో వ్రాసియున్నారు. కావున గద్యయందలివాక్యము లాకావ్యమునకే యన్వయించును. కృత్యాదియందలి శార్దూలవృత్తమాయంశమును బలపరుచుచున్నది.

శకుంతలాపరిణయకృత్యాదియందు వెంకటార్యకవి యున్నమాచార్యునిఁగూర్చి 'మఱియునన్నమాచార్యదేవుండు మదీయమాతామహవంశ శిఖారత్నం బగునన్నమాచార్యునకు జామాతరుండని సించుఁగొని...' అనియు, "సంకీర్తనాచార్యదౌహిత్రి సంప్రదాయంబు నగుమత్సంప్రదాయంబునకు..... ..." అనియు వ్రాసియున్నాఁడు అన్నమాచార్యునకుఁ దానుదౌహిత్రుఁడనని చెప్పుకొనక మాతామహవంశ శిఖారత్నమనియు దౌహిత్రిసంప్రదాయమనియుఁ జెప్పుటచే నీతఁడన్న మార్యులకు కేవలదౌహిత్రుఁడుకాఁడని శ్రీపరిభాకరశాస్త్రులుగారు సందేహించిరి. శ్రీశాస్త్రులుగారే శ్రీపాదరేణుమాహాత్మ్యమున నన్నమా

చార్యునకీతఁడు కేవలదౌహిత్రుఁడుగనే చెప్పుకొనెనని వ్రాసియుండిరి. "రేవణూరివెంకటాచార్యుఁడు రచించిన శ్రీపాదరేణుమాత్మ్యమున స్వామిమేనెల్ల మేదించుటలోశ్రీపాదములందుఁ దొరఁగినకర్పూరధూళితోడి పునుఁగు తైలమును, దన్మిశ్రమున పాదతీర్థమును శ్రీపాదరేణునామమునఁ బ్రస్తుతిగన్నది"[1]

మాతామహవంశమనినప్పుడు, అన్నయాచార్యులైన మాతామహుఁడు గావలయును. లేదా యాతనికుమారులలో మనుమలలో నెవ్వరైన వెంకటార్యునకు మాతామహుఁడు గావలయును. మాతామహవంశమునకు శిఖామణి యనఁగా తాళ్ళపాక వంశరత్నమనియే కవియుద్దేశమని తలంపవలసియున్నది సంకీర్తనాచార్య దౌహిత్ర సంప్రదాయమను వాక్య మీ యూహను బలపర్చుచున్నది. అన్నమాచార్య దౌహిత్రసాంప్రదాయమనియే చెప్పినాఁడు. కాని యాతని పుత్రపౌత్రుల దౌహిత్రుఁడనని చెప్పలేదు. కావునను శ్రీపాదరేణుమాహాత్మ్యమునఁ దాను అన్నమాచార్య దౌహిత్రుఁడననిస్పష్టముగాఁ జెప్పికొని యుండుటనుబట్టియు నీ వెంకటార్యకవి యున్నమాచార్యుల కుమారైకు కుమారుఁడనియే నిశ్చయింపవలసియున్నది. తిరుపతి దేవస్థానమువారు ప్రకటించినగ్రంథములలోఁ దాళ్ళపాకవారి వంశవృక్షములన్నిటియందు నిట్లేయున్నది.

శకుంతలాపరిణయ కృత్యాదినుండి పైనినుదాహరించిన :—

"శ్రీపతాన్వయు రేవణూరికులజున్ శ్రీపాదరేణుప్రభా
సావర్ణ్యస్ఫుట కావ్యకల్పకకవిన్ సంకీర్తనాచార్య పు
త్రీవంశోత్తము....."

అనువాక్యములుకూడ నీకవి యన్నమాచార్యదౌహిత్రుఁడని ధ్రువముసేయుచున్నవి.

ఉ. ఎమ్మెలు పుట్టఁబుట్టి నెఱవేఱి భుజంగుల నుక్కడింపఁజా
లెమ్మివిలాసనల్ శ్రీమత నృత్యపుబెళ్కుడు సోగకన్నుల
గ్రిమ్మకొనంగఁ జల్లవిడి కమ్మనితావుల నట్టిదేహసౌ
ఖ్యమ్ములుగూర్చుగంధగిరి గంధవిహాఖ్య వి యెందుఁ దత్పురిన్.గఆ

---

1. అన్నమాచార్యచరిత్ర పీఠిక పుట. 3౪

మ. అమరానంతలతాంతసాంతరమణీయాకల్పసిద్ధ్యామిత
కీమరియ్యావృతకల్పవైబొదలు చందశ్రీకళాకేళినా
కొమ్మరై యచ్చట నచ్చకోరదృశదాకుందారవిందాభినం
దమిళిందశ్రుతిగీతినుండి శుకసంతానోత్తమంబాత్మలోన్. 3ఆ

ఉ. పంతములేల! బాల! నవపల్లవగల్లవహల్లవంపుగో
రంతటఁ జేర సైపవు రయమ్మున నొమ్మునఁ గుమ్మ నీదుగొం
డంతటిగుబ్బదెబ్బలకు హళిని బాళిని దాళ నాదుమ
చ్చాంతి కొకింత నీకుఁ గృపరాద పరాకపరాధమే మొకో! 3ఆ

---

121 వెలగపూఁడి వెంగయామాత్యుఁడు

ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; లోహితసగోత్రుఁడు; పెద్దామాత్యపుత్రుఁడు.

బిల్వమంగళుఁ డని నామాంతరము గలలీలాశుకుఁ డనుమహాకవి సంస్కృతభాషలో శ్రీకృష్ణకర్ణామృత మనుపేర శ్రీకృష్ణునివైభవక్రీడలను వర్ణించుచు మూఁడుశతకములను రచించియుండెను. ఈబిల్వమంగళుఁడు మొదట సంతతవేశ్యాసక్తుఁడై యుండియుఁ జింతామణి యను వేశ్యచే సోమగిరిగురునకు శిష్యునిఁగా నప్పగింపఁబడి, యాతనిచేఁ జింతామణిమంత్రమును వడసి తన్మాహాత్మ్యమున శ్రీకృష్ణునిదర్శనప్రాప్తి నొందినట్లును ఆవిషయమును గవి శ్రీకృష్ణకర్ణామృతముయొక్క ప్రథమశ్లోకమునం దీరీతిగా నూచించినాఁ డనియుఁ జెప్పుదురు.

శ్లో. చింతామణి ర్జయతు సోమగిరి ర్గురు ర్మే
శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపింఛమౌళిః
యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు
లీలా స్వయంపరరసం లభతే జయశ్రీఃll

లీలాశుకుఁడు చిరకాలము శృంగారరసానుభవమునందుఁ గాలము గడపినవాఁడగుటచే భగవంతునిఁగూడ శృంగారస్వరూపునిగనే చూచుచు శ్రీకృష్ణకర్ణామృతమును శృంగారరసపూరితముగా రచించి

భగవంతుని పేర్మిమస్వరూపునిగా భజించి తన్మయుఁడై ధన్యుఁ డయి నాఁడు. వెంగయామాత్యకవి శ్రీకృష్ణకర్ణామృతమునఁదలి శ్లోకములను లీలాశుకునిభావము లు చెడకుండ నతిమాధుర్యముగా మూఁడాశ్వాస ములలో నాంధ్రీకరించియున్నాఁడు. ఈతనిపద్యములను జదివి వెంగ యామ్యుఁడు లీలాశుకునంతవాఁడని లోకము నుతించుచుండును. ఈతఁ డింకేమేని గ్రంథములను రచించెనేమో తెలియదు. ఈతని వంశీ యుఁడై భానుమద్విజయమును రచించిన వెలఁగపూఁడికృష్ణకవి, తన పూర్వులు గాంగేయోపాఖ్యానము, సుమంతూదయము, ఆంధ్రీకర్ణా మృతము, వజ్రిభుజోపాఖ్యానము, సేతుమాహాత్మ్యము, దత్తాత్రేయ చరిత్రము, మర్యాదరామసచివచరిత్రము. మొదలగు గ్రంథములను రచియించినవా రని యీక్రిందివద్యములలోఁ జెప్పియున్నాఁడు. ఈతని కవిత్వశైలి తెలియుటకై లీలాశుకవిరచితములగు నైదు శ్లోకములను వానికాంధ్రపద్యముల నీక్రింద నిచ్చుచున్నాఁడను.

శ్లో. యావన్న మేనిఖిలమర్మద్రుఢాంభిభూత
నిస్సన్ధిబన్ధనము దేతినవోపతాపః
తావద్విభో! భవతు తావకవక్త్రిచన్ద్రి
చన్ద్రాతపద్విగుణితా మమచిత్తధారా.

మ. శతవర్షంబులమీఁద నొందుదురవస్థం జెంది లోఁ గుంది బా
ధితమై యింద్రియగోళముల్ మిగుల నంధీభూతముల్ గాక ముం
దతినుప్పొంగెడుగాతఁ దావకసుధాధారాళవేణుస్వనో
న్నతలావణ్యరమానివాసముఖచంద్రజ్యోత్స్నానాముండటన్ 1-32

శ్లో. కామంసన్తు సహస్రిణః కతివయేసారస్యధారేయకాః
కామంవా కమనీయతా పరిమళస్వారాజ్యబద్ధప్రితాః
నైవేతైర్విదధామహేనచవయం దేవప్రియంబూమహే
యత్సత్యం రమణీయతా పరిణతి స్స్వయ్యేవపారంగతా.

ఉ. లోకములోపలన్ రసికలోక మనేకము గల్గుఁగాక యు
స్తోకమనోహరావయవశోభితులుందురు గాక వారితో

నే కలహింపనేల మొగ మిచ్చకమేటికి సత్యమాడెదన్
నీకమనీయతామహిమ నీక తగున్ మతికాన మెయ్యెడన్.

శ్లో. కస్తూరీతిలకం లలాటఫలకే వక్షస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కంకణం
సర్వాంగే హరిచన్దనంచ కలయన్ కంఠేచ ముక్తావళిం
గోపస్త్రీపరివేష్టితో విజయతే గోపాలచూడామణిః

మ. నుదుటం గస్తురిబొట్టు; నాసికతుద న్ముత్తెంబు; శ్రీగంధసం
పద నెమ్మోన; గరంబులం గటకముల్; వంశంబు హస్తాగ్రిమం;
దెదపై నిస్తులకౌస్తుభంబు; నటుతన్ శృంగారహారంబు; నిం
పొదవం గృష్ణుఁడు గోపికావృతుఁడు సరోత్కృష్టుఁడై వర్తిలున్.
—౨-౧౧౦

శ్లో. రాధాకేళికటాక్ష వీక్షితమహావక్షస్థలీమండనా
జీయాసుః పులకాంకురా స్త్రిభువనస్యాదీయస స్తేజసః
క్రీడాన్త పరితిసుప్తదుగ్ధతనయా ముగ్ధావబోధక్షణ
త్రాసారూఢ దృఢోపగూహన మహాసామ్రాజ్యసాందర్శియః

మ. రతికేళిం దమి దీఱఁగా నలసి నిద్రిం జెంది స్వప్నంబుచే
నతిభీతిం రమ గౌఁగిలింప నిబిడంబై రాధికాపాంగలీ
క్షితవక్షస్థలనిస్తులాభరణమై చెల్లొందు రోమాంచసం
తతి సామ్రాజ్యరమానుభూతి పరమానందాకృతిన్ శౌరికిన్ 3-౫౮

శ్లో. హస్తమాక్షిప్య యాతోఽసి
బలాత్కృష్ణ కిమద్భుతమ్
హృదయాద్యదిని ర్యాసి
పౌరుషం గణయామితే.

చ. వలచితిరా యటంచు చెయివట్టినఁ గౌఁగిట గారవించి చె
క్కిలిఁ గొన గోట నొక్కి కరగింపక చిమ్ముకపోయె దీక్రియం
దలఁపున నిల్పఁ జిక్కిక కదాచనఁ గల్గినఁ బౌరుషంబు నీ
కలవడె నంచుఁ బల్కి చెలి సక్కినఁ జేర్చిన శౌరిఁ గాంచెదన్.
3-౯౭

వెంగయామాత్యకవి యీగ్రంథమునఁ గృత్యాదిగాని గద్య గాని రచింపలేదు. ఆశ్వాసాంతపద్యమునఁ దనపేరుఁ దెలుపు నీక్రింది పద్యమునుమాత్రము రచించినాఁడు.

మ. ఇది కృష్ణాశ్రయయోగిపుంగవకృపావీక్షా త్తసారస్వతా
భ్యుదయ శ్రీవిభవప్రసిద్ధచిదచిద్భోధ ప్రమూశాంతిస
త్యదయాభూషణ వెల్గపూఁడిమణి పెద్దామాత్యవెంగాగ్రణీ
గదితాశ్వాసము వొల్చుఁ బార్థివికమై కర్ణామృత శ్రీకృతిన్.

ఁదనినిబట్టి కవికృష్ణాశ్రయుఁడనుయోగిపుంగవునిశిష్యుఁ డైనట్లు కన్పట్టుచున్నది ఈవెంగయామాత్యునినివాస మెచ్చటనో తెలియఁ దగినయాధారములు దొరకలేదు. వెలగపూఁడియను గ్రామము, గుంటూరుమండలమందలి వంగవోలుతాలూకాలో నున్నది. వెలగపూఁడి గ్రామనివాసు లగుటచే వీరికి వెలగపూఁడివా రని పేరువచ్చినదని కృష్ణకవి భానుమద్విజయమునఁ జెప్పియుండుట నీకవి వెలగపూఁడి నివాసుఁ డని నిశ్చయింపవచ్చును.

శ్రీకృష్ణకర్ణామృతమందలి మూఁడాశ్వాసములతుదను బైపద్యమే యున్నది. మూఁడిటియందును "పార్థివికమై" అనియేయున్నది. కవి యిట్లు వ్రాసియుండఁడు. "రెండవదియై" "మూఁడవదియై" అనియ ర్థమిచ్చు మాటలను వేసియుండును. మూఁడాశ్వాసాంతములతుదలను వేఱువేఱుగ భగవంతుని సంబోధించుచు మూఁడు మాలినీవృత్తము లను రచియించియున్నాఁడు. ఇవిగాక పార్థమాశ్వాసాంతమునన్నుఁ:

శ్లో. ఈశానదేవచరణాభరణేన నీవీ
దామోదరస్థిరయశఃస్తబకోద్గమేన
లీలాశుకేన రచితం తవదేవ కృష్ణ
కర్ణామృతం వహతు కల్పశతాన్తరేషి.

యనుశ్లోకము నీక్రిందివిధముగా నాంధ్రీకరించి యందుఁ దననామమునుసు ఁదండ్రిపేరుతోఁగూడ నిమిడ్చియున్నాఁడుం

మ. ఫలవాంఛన్ హరికీర్తిగుచ్చరతియుక్ ఫాలాక్షుఁసంసేవయున్
గలలీలాశుకవాక్యముల్ దెనుఁగునం గర్ణామృతఖ్యాతిగా

నలరం జెప్పితి వెల్లపూడిమణి పెద్దామాత్యవెంగన్న నే
నలపుం దోయిటిమూడ్క-ఁ గైకొనుము కృష్ణా! కల్పసంస్థాయిగాన్.

అమృతపుగుళికలవలెనుండు నీతనిపద్యము లనుదినపాఠయోగ్యములు. పద్యమును జదివినతోడనే యాపద్యమునందుఁ జిత్రింపఁబడిన శ్రీకృష్ణవిగ్రహము పాఠకుల యెట్టయెదుటఁ గాన్పించి తన్మయులం జేయుచుండును. ఈగ్రంథమునందలి మఱిమూఁడుపద్యముల నిటనుదాహరించెదను.

చ. వలపులు గుల్కుగోపిక లవారణ నొండొరుతోడ నాడుమా
టలఁ జెవి కింపుగా వినఁ దొడంగి తనర్చినమందహాసముం
బలుమఱు నాఁగి మేను గరు పాఱఁగ నూరక కన్ను మోడ్చుచున
జ్జలరుహపత్రినేత్రుని యసత్యపునిద్దుర కేను మ్రొక్కెదన్.

౧ఆ౨౧.

మ. అరుణశ్రీ దళుకొత్తునంగుళుల నొయ్యం గప్పుచున్ విప్పుచున్
మురళీరంధ్రిము లాస్యమారుతమునం బూరించు చొయ్యారమై
చరణద్వంద్వము మార్పడన్ నిలుచు కంజాయతాలోకభా
సురబృందావనమందిరాంతరచరిష్ణుం గృష్ణుఁ గీర్తించెదన్. ౨ఆ౫

మ. బెళుకుంగన్నులు మోమురుట్టు విరుగన్ బింబాధరోష్ఠంబుపై
దళుకు న్వెన్నెల లీనులేనగవు వింతల్ మాధురిం జెందఁ గం
దళితాలాపసుధారుచుల్ చెవికి నానందంబు గా నందు మం
దలనానందముఁ జిందుబాలుని యశోదానందనుంగాంచెదన్ ౩ఆ౭౧

ఈకవికాలమును నిర్ణయించుటకు సాధనము లేవియు లభింపలేదు. గురుస్తుతి లేదు. దేవునకంకితము. తనవంశమును వర్ణింపలేదు. కాలమును జెప్పలేదు.

సంస్కృతకృష్ణకర్ణామృతకర్త యగులీలాశుకుఁడు క్రీ॥శ ౧౩౦౦ ప్రాంతమువాఁడు. ఆంధ్రకర్ణామృతతాళపత్రిప్రతితుదను ప్రతివిలేఖకునికాలము క్రీ.శ. ౧౭౦౫ అని యీక్రిందవ్రాసిన పద్యములవలనఁ దెలియుచున్నది.

"క. శ్రీమతకర్ణామృతకృతి
పేమంబున వెలఁగపూడి వెంగన తెనుఁగున్
గా మాల్య గూర్చె దీనిన్
రామబ్రహ్మేంద్రమూనిరాట్టు లిఖించెన్.

గీ. శాలివాహనాఖ్య శకవర్షములు వె
యిన్ని ఆరునూరు నిరువదేమ
పరఁగ చనినపిదపఁ బార్థివవత్సర
మార్గశీర్షమందు వ్రాసినాము."

భానుమద్విజయమును రచించినకృష్ణకవి ౧౭౦౦, ౧౭౪౦ ప్రాంతము వాఁడు. అతఁడు తనవంశమును దనకుఁ బూర్వము ౧౦ తరములవరకు వర్ణించి నాఁడు. అందులో వెంగయామాత్యుఁడు లేఁడు. పెద్దయ యున్నాఁడు వెంగన యీపెద్దయకొడుకగునా? అయినచో నీకవి క్రీ. శ. ౧౬౦౦ ప్రాంతమున్నుండును. కాని యింతటిమహాకవిపేరును గృష్ణకని యేలచెప్పకయుండును. కృష్ణకవి వెంగనకవి రచించిన కృష్ణకర్ణామృత ము నెరుంగును. అతఁడు భానుమద్విజయ కృత్యాదియందు రచించిన యీక్రిందిపద్యములను జూచుఁడు.

క. భూనుత గాంగేయోపా
ఖ్యానసుమంతోద యాంధ్రికర్ణామృతముల్
మానిత వజ్రిభుజోపా
ఖ్యానము శుభ హేతుసేతు మాహాత్మ్యంబున్.

క. దత్తాత్రేయచరిత్రిన్
సత్కగు మర్యాదరామసచివు చరిత్రిన్
చిత్తరపు కృతులుచేసిన
యుత్తమకవులెల్ల మీకులోద్భవులగుటన్.

గాంగేయోపాఖ్యానము, సుమంతోదయము, ఆంధ్రికర్ణామృత ము ననుమూఁడు గ్రంథములు నీవెంగయామాత్యుని వేమోయని తోచుచున్నది. కృష్ణకవి తనవంశవర్ణనములోవెంగనామాత్యునినామ మును జెప్పకపోవుటచేతను "మీకులోద్భవు" లనిమాత్రమే చెప్పుట

చేతను, ఆతఁడిచ్చిన వంశవృక్షమునందలి మరియొకశాఖవాఁడై యుండుననియో లేక పదితరములకుఁ బూర్వుఁడనియో తలంపవలసియున్నది. భానుమద్విజయమును బట్టి వెంగయామాత్యుని కాలము నిశ్చితము చేయవీలులేకపోయినది.

ఆంధ్రకృష్ణ కర్ణామృతమునందలి యొకపద్యమును లింగమగుంట తిమ్మకవి తనసులక్షణసారమున లక్ష్యముగా నుదాహరించెననియు నీ తిమ్మకవి తెనాలిరామకృష్ణున కల్లుఁడుకావున నీవెంగయామాత్యుఁడు క్రీ. శ. ౧౫౩౦ ప్రాంతమువాఁడైయుండుననియు శతకకవుల చరిత్రకారులు వ్రాసియున్నారు. ఇప్పుడు మనకులభించుచున్న సులక్షణసారముదీర్ఘపత్రులలో వెంగయామాత్యుని పద్యముదాహృతము కాలేదు. ఇవ్వటిముద్రితపత్రి తిమ్మకవిరచితమని చెప్పలేము. తిమ్మకవి యుదాహరించిన లక్ష్యములు కొన్నియిందు విడువఁబడినవి. తిమ్మకవి తరువాత నొకశతాబ్దికిఁ బిమ్మటనున్న కవులపద్యము లిందుఁజేరినవి. శ్రీసుబ్బారావుగారు పూర్వపుముద్రితపత్రినో తాళపత్రపత్రినోచూచి యీవాక్యములను వ్రాసియుందురని తలంచియీకవిని బదునాఱవశతాబ్ధిపర్యంతమార్ధమునఁ జేర్చితిని. ఇతనికాలమిదియేయని తలంచుచున్నాను శ్రీవిశేషలింగము పంతులుగారుకూడ వెంగయామాత్యుని పద్యము సులక్షణసారమునం దుదాహృతమయ్యెనని యాంధ్రకవులచారిత్రమున వ్రాసిరి. కాని తిమ్మకవికాలము ౧౬౩౦ ప్రాంతమని యప్పటికి వారికిలభించిన సాధనములనుబట్టి నిర్ణయించియుండిరి. లింగమకుంట తిమ్మకవికాలము పదునాఱవశతాబ్ది మధ్యమని స్పష్టమైనది. కావున వెంగయామాత్యకవి యంతకుఁబూర్వుఁడగుట నిశ్చయము.

122 హరిభట్టు

ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు; యజుర్వేది; ఆపస్తంబసూత్రుఁడు; భారద్వాజ సగోత్రుఁడు; రామపండితునకును దిమ్మమాంబకును గుమారుఁడు. ఇతనిగృహనామ మేదియో తెలిసినదికాదు.

ఈకవి వరాహపురాణము; మత్స్యపురాణము; భాగవతషష్ఠ్యేకాదశ ద్వాదశస్కంధములు, నరసింహపురాణము అనుగ్రంథములను రచియించెను. ఇందుమత్స్యపురాణమును నరసింహపురాణమును మాతృకములు ముద్రితములైనవి తక్కినపుస్తకముల యముద్రితప్రతులు మదరాసుప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునందును ఆంధ్రపరిషత్పుస్తకభాండాగారమునను గలవు. ఈక్రిందిపద్యములవలనఁ గవికులగోత్రాదుల నెరుంగనగును.

మ. అమృతప్రాయ విశేషకావ్యరచనాహంభావపుంభావ వా
గ్రమణీమూర్తివి; వేదశాస్త్ర వివిధగ్రంథార్థనిర్ణేతి వే
కముఖబ్రహ్మవు; యాజుషప్రకటశాఖాధర్మధుర్యుండ వ
ర్యమతేజుండవు రాఘవార్యహరిభట్టా! సత్కవిగ్రామణీ

వరాహపురాణము.

శా. భారద్వాజసగోత్ర సంభవుఁడ నాపస్తంబుఁడన్ దిమ్మమాం
బారాజద్వరగర్భ సంభవుఁడ రామక్ష్మాసురానేక జ
న్మారూఢాధిక పుణ్యలబ్ధ హరినామాంకాప్తసత్పుత్రుఁడన్
శ్రీరామానుజ పాదపద్మయుగళీ చింతాసమాయుక్తుఁడన్.

వరాహపురాణమందలి యీక్రిందిగద్యపద్యములవలన నీతఁడష్టఘంటావధాన బిరుదము గలవాఁడనియు హనుమత్ప్రసాదలబ్ధవర పరిసాదసహజ సారస్వతుఁడనియుఁ దెలియుచున్నది. ఇతఁడు స్మార్తుఁడయ్యును నించుక వైష్ణవాభిమానము గలవాఁడని వైశాఖాలవృత్తమందలి చతుర్థపాదము చెప్పుచున్నది.

గీ. అష్టఘంటావధాన విశిష్టబిరుద!
నీవురచియింపఁదలఁచిన నిరువమార్థ

రమ్యమగు నీవరాహపురాణకావ్య
మంకితముచేయు నాపేర నభిమతముగ.

గద్య. ఇది శ్రీహనుమత్క-టాక్షలబ్ధ వరప్రసాద సహజసారస్వతచంద్ర
నామాంకభారద్వాజస గోత్రపవిత్ర రామవిద్వన్మణికుమారా
ప్లఘుంటావధాన పరమేశ్వరహరిభట్టారక ప్రణీతంబైన"

ఈకవి తండ్రిపేరు రాఘవార్యుడని పైమత్తేభమునం చున్నది. ఇతని కుమారుని పేరు రాఘవమనీషియని నృసింహపురాణమువలనఁ దెలియు చున్నది. మ్మండ్రిపేరు కుమారునకుఁ బెట్టు నాచారముకలదు. కావునసీకవి పితృనామము రాఘవార్యుడనుట నిశ్చయము. కాని గద్యలో "రామ విద్వన్మణీ కుమార"యని యుదాహరించినాఁడు. ఈగద్యపద్యములు రెండును వరాహపురాణములోనివే కావున తండ్రులుభిన్నులనిగాని, కవులుభిన్నులనిగాని చెప్పరాదు. రాఘవయ్యకు రామయ్యయని నామాంతరముండవలయును. కాదేని యీరెండుశబ్దములు నొకవ్యక్తి కన్వయించు పర్యాయపదములు కావున బర్యాయపదమునిచ్చుటఁ గవి యుపయోగించెనని దలంపవలయును. ఇది సత్యమయ్యేనేని యీము క్త మాల్యదలో లక్ష్మీదేవియను పేరునకుఁ గమలయనుపర్యాయ పదమును గృష్ణదేవరాయు లుపయోగించెననుట కిదియొక యుదాహరణమగును.

వరాహపురాణ మైదాశ్వాసములు కలది. దీనినిగవి నిజాము రాష్ట్రిమందలి కంబమువెట్ట గ్రామమునకుఁ గరణమైన కొలిసాక యెల్లయ్యామాత్యున కంకితము చేసియున్నాఁడు, కంబమువెట్ట పుర మును గవి యిట్లు వర్ణించెను,

సీ. వరుణదిగ్వీథి నేపురమునఁ బ్రబహించే
బావనసలిలసంపన్నమున్న
దీపించె నేపురి గోపికామానసా
స్పదవరి చెన్నగోపాలమూర్తి
భాపిల్లె నేపీటఁ బ్రహ్లాదభక్తివి
శ్రాణికొండ నృసింహశార్ఙ్గపాణి
యేపట్టణంబునఁ జూపట్టె హితపద్మ
హేళి వీరేశబాలేందుమౌళి

చతురచతురంగ బలరత్నసౌధయూథ
ప్రాలగోపురతోరణసకల వర్ణ
పౌరవారాంగనా జనపదీముఖవస్తు
మేదురం బట్టికంబము మెట్టపురము.

గీ. ఆంధ్రీమండల గిరిదుర్గహారలతకు
విమలనాయకరత్నభావము భజించి
యున్నతోన్నత శైలసంపన్న మగుచు
సకలపుటభేదనముల నెన్నికకు నెక్కి.

కంభము మెట్టపురము నతిశయముగా వర్ణించుటవలనను, ఆగ్రామ కరణమునకు వరాహపురాణమును కృతి యొసంగుటవలనను గవి నివాసము కంబముమెట్టయనియే యూహింపఁదగియున్నది. కాదేని తత్పరిసరప్రాంత మయియుండును. ఆంధ్రీకవుల చారిత్రీములో నీతని నివాసము కంబము మెట్టయనియే వ్రాసియున్నారు.

వరాహపురాణకృతిపతియైన యెఱ్ఱయామాత్యుఁ డాఱువేల నియోగిబ్రాహ్మణుఁడు; కాశ్యపగోత్రీఁడు; సర్వవిభుఁకును గంగాంబి కకును బుత్రీఁడు; ఎఱ్ఱమంత్రీ మల్లమాంబలకుఁ బ్రాత్రీఁడు; ఇతనికిఁ జెన్నవిభుఁడు, అనంతమంత్రీ యనువారలు పెదతండ్రీలు, రామశౌరి పినతండ్రీ, కవి కిరువురుసోదరులుకలరు. కృతిపతియింటిపేరు గ్రామనా మమునుబట్టి వచ్చినది. కొలిపాకకు కొలనుపాకయని నామాంతరము. ఇదియుఁ గంబముమెట్ట సమీపముననే యున్నది. కంబముమెట్టను సం స్కృతీకరించి స్తంభాచలమని కవి యిందువాడియున్నాఁడు.

కృతిపతిని బ్రీభువనియు, నమాత్యశేఖరుఁ డనియుఁ గవివర్ణించి యున్నను షష్ట్యంతములయందలి యీక్రిందిపద్యమువలన నీతఁడు గ్రీ మకరణ మైనట్లు స్పష్ట మగుచున్నది.

క. శ్రీమహితస్తంభాచల
నామసముద్దామపట్టణస్థలగణక
గ్రీమణికి బంధుహితర
క్షామణికిఁ గవీంద్రీపంకజనభోమణికిన్.

ఈయెల్లయామాత్యుఁడు తిరుమలనారాయణ గురుపునకుఁ శిష్యుఁడైనట్లు షష్ట్యంతములలోని మఱియొకపద్యమువలనఁ దెలియు నగును.

క. తిరుమలనారాయణగురు
చరణాబ్జధ్యానమధురసస్థిరమతిష
ట్చరణునకు ఫలితకృష్ణ
స్మరణునకు నరాతిమంత్రిమదహరణునకున్.

కృతిపతి పెదతండ్రి యైనచెన్నవిభుఁడు సేనాధిపతియైన ట్లొక్కింది పద్యమువలనఁ దెలియవచ్చుచున్నది. కాని యేపర్వభువుకడ సైన్యాధిపతిగ నుండెనో తెలియలేదు.

క. వారలలోపల నగ్రజుఁ
డై రాజిలు జెన్నసైన్యకాగ్రణి యక్కాఁ
బొరమణియందుఁ గనియె ము
రారసికుల బసవవిభు ననంతామాత్యున్.

ఈకవి వరాహపురాణమును బూర్తిగా నాంధ్రీకరింప లేదు. పూర్వభాగమునుమాత్రమే రచియించిన ట్లొక్కిందిపద్యములోఁ గవి చెప్పియున్నాఁడు.

మ. కపటస్వాంతులుగాక యెవ్వరిలనాకాంక్షించి యేతద్వరా
హపురాణంబున నాదిఖండచరితం బాద్యంతమున్ విందు రా
నిపుణుల్ గాంతురు పుత్త్రిపౌత్త్రిధనవాణీసంపదాయుష్యము
ఖ్య పదార్థోదితసౌఖ్యవృత్తియుఁ దుదిన్ గైవల్యసంపాప్తియున్.

వరాహపురాణమును హరిభట్టునకుఁ బూర్వము నందిమల్లయ ఘంటసింగయకవు లాంధ్రీకరించి, తుళువనరసనాయకున కంకితము చేసియుండిరి.

వరాహపురాణమునకుఁ బిమ్మట సీతఁడు మత్స్యపురాణమును రచియించినట్లు కన్పట్టుచున్నది. ఇతఁడు మత్స్యపురాణమునుబూర్తిగ నాంధ్రీకరింపలేదు. అందలి విష్ణుధర్మోత్తరఖండము నైదాశ్వాసము లలో నించుమించుగ నెనిమిదివందలపద్యములలో రచియించెను. విష్ణు

పూజాఫలము, దానఫలము, తులసీమాహాత్మ్యము మొదలగుభక్తివిషయకము లగుకథలిందుఁ దెలుపఁబడినవి. ఈపురాణము నీతఁడు శ్రీరంగమునందలి శ్రీరంగేశునకుఁ గృతియిచ్చుచు, నరక్షతివిముఖత్వమును సూచించు నీకిందిపద్యమును మత్స్యపురాణములో వాసియున్నాఁడు.

సీ. ఆయురారోగ్యనిత్యైశ్వర్యములు గల్గి
విభవంబుతో ధాత్రి వెలయుకొఱకు
ధనమునకై నరాధముల సన్నుతిసేయుఁ
బొడమినపాపముల్ చెడుట కొఱకు
హృదయంబు లక్ష్మీశపదపంకజములందు
నిశ్చలవృత్తితో నిలుచుకొఱకు
రౌరవంబులఁ బాసి రయమున వైకుంఠ
సదనంబునకు వేడ్కఁ జనెడుకొఱకుఁ
బరమవైష్ణవజనులెల్లఁ బ్రస్తుతింప
మత్కృతంబయ్యు హరికథామాన్య మగుచు
నుత్తమంబగు విష్ణుధర్మోత్తరంబు
రంగనాథున కర్పింతు రాణ మెఱిసి.

మనకుఁ దెలిసినంతవఱకు వరాహపురాణ మొక్కటియే యీతఁడు నరాంకితము చేసియుండెను. తా ననుకొనినంత పరిత్యుపకృతి వరాహపురాణకృతిపతివలన లభింపకపోవుట మూలమునఁనో, మఱియొకని నెవ్వానినైన స్తుతించి యితఁడుకృతులుచెప్పి లాభముఁ బడయుఁజాలకయో, తుచ్ఛసుఖముల నపేక్షించి కృతులను నరాంకితము సేయుట పాపకార్యమని హృదయమున వాస్తవమగుపశ్చాత్తాపము జనించుట చేతనో, కవిమత్స్యపురాణమున బైపద్యమునువాసియుండునని తలంప వలసియున్నది. మత్స్యపురాణమునందేకాక యిట్టియర్థము నొసంగు పద్య మొకటి షష్టసంధములోఁగూడ వాసియున్నాఁడు.

చ ఎడపక విష్ణునిం బొగడ నెన్నఁడు నొల్లక సుర్మదంబునం
గడుపులకై నరాధములఁ గావ్యముఖంబుల సన్నుతింపఁగాఁ.

బొడమినపాపజాలములఁ బొట్టణఁగం బొలియించి ముక్తి
బొందెడుకొఱకై రచింతుఁ గృతి నీలగిరీంద్రుని కర్పితంబుగన్.

మత్స్యపురాణ రచనానంతరమున నీతఁడు భాగవతషష్ఠస్కంధమును, ఏకాదశద్వాదశస్కంధములును వరుసగా రచియించినట్లు కన్పట్టుచున్నది. శ్రీమహాభాగవతమునఁ బంచమ, షష్ఠ, ఏకాదశ, ద్వాదశస్కంధములు పోతరాజకృతములు కావు. పరులు రచించిన యీభాగములు రసవంతములుగా లేనందున, రసవత్తరముగా నాభాగమును మఱల రచియింపవలయునని యీకవి ప్రియత్నించియుండిన ట్లూహఁడు రచించినభాగములలో పోతనయనుకరణములుండుటనుబట్టి యూహింపఁదగియున్నది. పంచమస్కంధము నీతఁడు రచియింపనే లేదో, రచియించినను, ఆంధ్రభాషయందలి పెక్కుగ్రంథములపలెఁగాలగర్భమున బడిపోయెనో చెప్పఁజాలము.

షష్ఠస్కంధమును జగన్నాథమందలి జగన్నాథస్వామి కంకితముచేసిన ట్లూహింపవచ్చుటవలన స్పష్టమగును.

మ. గురుకావ్యాదినిలింపసంఘములు వైకుంఠంబుతో సాటిగా
బురణింపం బురుషోత్తమాహ్వయమహాపుణ్యస్థలంబందు సా
గరతీరంబున నీలశైలశిఖరాగ్రంబందు వేంచేసియు
న్నరమాకాంతుని భక్తవత్సలు జగన్నాథుం బ్రశంసించెదన్.

శా. పరిపంథామరరాజ్యరక్షకుని భూభారాపహర్తన్ మహే
శస్కందాభినుతప్రభావుఁ గమలాసంకాశకాంతరాజన్మహో
రస్కుక్ విష్ణుఁ దలంచి భాగవతపౌరాణీయ మైనట్టిష
ష్ఠస్కంధంబుఁ దెనుంగుఁ జేసెదను గృష్ణప్రీతిగా వేడ్కతోన్.

క. కృతినాథుఁడు నీలాచల
పతియుఁటఁ శుకయోగివదన భాషితమగుత
త్కృతిభాగవతంబఁట యిది
మతిఁ దలఁపఁగ నింతకన్న మాన్యము గలదే.

గీ. పరుసమునకు నినుము బంగారమును నొక్క
విధము నైనయట్లు వీక్షసేయు

శ్వపచుఁడైన విపరివరుఁడైన శ్రీవిష్ణు
భక్తి కొకక్రమము పరిచరింప.

ఏకాదశద్వాదశ స్కంధములు రెంటిని గని తనయిష్టదైవ మగు నాంజనేయస్వామికిఁగృతియొసంగి కృతార్థుఁడయ్యెను. పోతన ననుకరించినపద్యము లీస్కంధములలోఁ గూడ నున్నవి.

క. మారుతసుతుఁడఁట! కృతిపతి
పారీణత భాగవతము బలికెడిదఁట! యీ
సారస్య మెచటఁ గలిగిన
వేఱొకమార్గమునఁ బోవువెట్టియుఁ గలఁడే.

క. భావం బేక్రియ నిలుచును
భావజజనకాభిరాము పాదములందున్
ఏవిధమున వసుదేవుఁడు
శ్రీవల్లభు పాదపద్మయుగముఁ జెందె నరేంద్రా!

ఈకవి రచించిన యేకాదశ ద్వాదశ స్కంధములయందలి పద్యములు కొన్ని వెలిగందలనారయ రచియించినట్లు ముద్రితపత్రులలోఁ గన్పట్టుచున్నవి. ఇందునుగూర్చి నారయచారిత్రమున విపులముగాఁ జర్చించియున్నాఁడను.

ఈతని కడపటిరచనము నారసింహపురాణోత్తర భాగము. పూర్వభాగము నెట్టొప్రెగ్గడ యాంధ్రీకరించియుండెను. ఈనరసింహపురాణమును హరిభట్టు కాలధర్మము నొందినపిదప, నాతనితనయుఁడైనరాఘవమనీషిచేఁ బ్రౌఢగంటిరంగనమంత్రి కృతినందిన ట్లీక్రింది పద్యములవలనఁ దెలియవచ్చుచున్నది.

క. ననుఁ బిలువఁబనిచి మర్యా
దనమున నుపవిష్టుఁజేసి సన్మానములం
దనియించి చిఱునగవు మొగ
మున నీరికె లొడవ వినయమున నిట్లనియెన్.

సీ. వినుఁ రాఘవమనీషి! హనుమత్కృపావర
లబ్ధకవిత్వవిలాసమహిముఁ

దనర యేకాదశద్వాదశస్కంధముల్
దెనిఁగించె మీతండ్రి ధీయుతుఁడు
హరిభట్టు నిఖిలవిద్యాచతురాస్యుఁడు
రాజమాన్యుఁడు కవిరాజనుతుఁడు
నారసింహపురాణపౌరస్త్యభాగంబుఁ
జెదలువా డెట్టిన మొదలుసేయుఁ
బ్రతిభ దళుకొత్తు నుత్తరభాగ మిప్పు
డంధ్రభాషను వచనకావ్యం బొనర్చె
నాప్రబంధంబు నాపేర నంకితముగ
నీవు గావింపవలయుఁ గవీంద్రగణ్య !

క. కృతమునుమనిన సత్పురుషులు
కృతులవలనఁ గాదె భువినిఁ గీర్తిఁ గని మహా
కృతకృత్యులైరి గావునఁ
గృతి దకఁగ నొండుకీర్తి హేతువు గలదే.

వ. అని సకర్పూరవీటికాశాటికాలంకారపేటికలిచ్చి సంబరిగ్రహించి

క. మిసిమిగలవసిఁడిపుయిదకు
వసుదేవజముద్ర దొరకువడువున నస్మ
ద్రసవత్కవితాయువతికి
రసికుం డగుపోలుగంటిరంగన గలిగెన్.

వ. అని పరమహర్షోత్కర్షంబున నంగీకరించి యేతత్ప్రారంభంబు సకు శోభనాచారంబుగాఁ దదీయవంశావతారం బభివర్ణించెద.

పైసీసపద్యములోని "వచనకావ్యము"నకు గద్యపద్యకావ్య మని యర్థము గ్రహింపవలయును. లేదా 'వచన' శబ్దమును 'పద్య'అని మార్చుకొనవలయును.

ఈ గద్యపద్యములవలన నీ గ్రంథము రాఘవమనీషియె రచించి యుండెననియు దీనిని హరిభట్టురచియించెనని దలంచుటకు వీలులేదనియు రాఘవకృతమని తలంచుట కాటంకముకలుగ జేయు సీసపద్యములోని

"బొనర్చె" "నాపబంధంబు"యను శబ్దములను లేఖక ప్రమాదజనిత ములు గానెంచి వానిని "బొనర్చి" "యూపబంధంబు" అని మార్చుట న్యాయ్యమనియు మొట్టమొదటఁ దోఁచవచ్చును. కాని విమర్శించిన మీఁదట యీ యూహ నిరాధార మనియుసత్యదూరమనిము దోఁపక మానదు. అందులకుఁ బ్రధానకారణములు రెండు.

(ఁ) కృతిపతి కృతికర్తను నుతింపక యాతనితండ్రిని నుతించుట. ఇందువల్లఁ గృతికర్త హరిభట్టుగాని రాఘవమనీషికాఁ డనుటనిశ్చయము. సీసపద్యమునందలి తక్కిన వాక్యములన్నియు హరిభట్టునకును వర్తించును.

(ఁ) అశ్వాసాంత గ్రంథాంత గద్యలన్నియు "హరిభట్టారకప్రణీతం బైన"యని యుండుట.

ఈ రెండుకారణములవలనను నారసింహపురాణము హరిభట్టు కృతమని నిశ్చయించుటకు సంశయ మక్కఱలేదు.

హరిభట్టుచనిపోయినపిమ్మట నాతనికుమారుఁడు కృత్యాదిపద్యములను ఆశ్వాసాద్యంతములను మార్చి దివ్యలోభముచే రంగనమంత్రిపేర రచించియుండునా? లేక హరిభట్టుకృత్యాదిని, ఆశ్వాసాద్యంతపద్యములను రచింపక గ్రంథమునుమాత్రము రచియించి కాలధర్మమునొంద రాఘవమనీషి వానిని బూర్తిచేసి రంగనమంత్రి కంకితము చేసియుండునా? ఈ రెండింటిలోఁ బైనిచెప్పినపద్యములనుబట్టి రెండవ యూహయే బలత్తర మయినట్లు కనబడును. కాని మొదటియూహ యే బలవత్తమ మయినదనినాయభిప్రాయము. హరిభట్టు మొట్టమొదట దైవప్రార్థనమొనర్పనిదే గ్రంథమును బ్రారంభించియుండఁడు. నరకృతిచే యఁదలచినవానికి కృతిపతిలభించువఱకును గృత్యాదిరచించుట కవకాశ ముండదు, కాని, నరకృతివిముఖుఁ డైనహరిభట్టుఒక్కపద్యమేని రచింపక గ్రంథమునేల ప్రారంభించును? ఇప్పుడున్న కృత్యాదిపద్యము రంగనమంత్రి నాశీర్వదించునదియై యిట్లున్నది.

ఉ. శ్రీమహిళాగతరంగ సరసీజనభోమణి యాదవాన్వయ
గ్రామణి సర్వదైవతశిఖామణీ యాశ్రితభక్తలోకవా

ఛామణి శాంబరీమృగదృశామణి వేంకటశైలరాజ రా
జ్ఞీమణి పోలుగంటి నరసపతిభురంగనఁ బోలుఁ గావుతన్.

ఈపద్యము హరిభట్టుకృతము కా దనుట నిశ్చయము. హరి భట్టు నరకృతిపరాఙ్ముఖుఁడు కావున రంగనకుఁ గృతి నిచ్చియుండఁడు. మొదటిపద్యమునందైనను, రంగననామము లేకుండ నున్నచో, హరి భట్టు మొట్టమొదట నాయొక్కపద్యమును రచించి, పిమ్మట గ్రంథ మును చేసియుండెనని దలంపవచ్చును. అట్లులేదు కావునఁ గృత్యాది లేకుండ హరిభట్టు గ్రంథమును రచియించియుంచెనను నూహ బలవ త్తరము కాఁజాలదు. హరిభట్టురచించిన కృత్యాదిపద్యములను రాఘవ మనీషి మార్చివేసినాఁడనుటయే యుక్తము. గ్రంథాదిపద్యములో "పోలుగంటినరసపతిభురంగన"అను మాటలుతప్ప తక్కినపద్యమం తయు హరిభట్టుదే కావచ్చును. అమాటలకు బదులుగా "మాకుసర్వ సుఖసంపదలిచ్చుచు"అను నర్థమిచ్చువాక్యములను వ్రాసియుండును. వానిని రాఘవపండితుఁడు వైవిధ్యముగా మార్చియుండును. ఈక్రింది రెండుపద్యములలో మార్పుచేయనే లేదు. చూడుఁడు.

చ. కలకలఁ గేలి చిల్కపలుకం బలుకం దళుకొత్తు నెమ్మితో
బులుకల మేను దేలగిలఁ బొంగుచు బంగరువీణె దానపుం
గులుకులు రాల్చి నల్వఁ జనుగుబ్బలతాఁకునఁ జొక్కఁజేయు నా
పలుకులకల్క నిచ్చలును బాయక నామది నిల్చుఁ గావుతన్.

మ. హరుఁ డందంబున ముద్దుసేసి తనుబాలార్ధంగఁ దన్మస్తకాం
తరవిన్యస్తమృగాంకరేఖ బిససూత్రిం బంచు లోశంక నొం
ది రతిం డుండము సాఁచి పట్టితివియన్ దీకొన్నదానొల్లస
త్కరిరాజన్యుఁడు మత్ప్రబంధమునకుం గావించు నిర్విఘ్నముల్.

గ్రంథాదిపద్యమున శ్రీకృష్ణవర్ణనముండుటచే హరిభట్టీగ్రంథ మును శ్రీకృష్ణున కంకితము చేసినట్లు తోఁచుచున్నది.

కృతిపతియైన రంగనమంత్రి ఆర్వేలనియోగిబ్రాహ్మణుడు; ఆశ్వ లాయనసూత్రుఁడు; వశిష్టగోత్రుఁడు. పోలుగంటిపుర వాస్తవ్యుఁడు; నంద్యాల చినయోబళ ప్రభువునొద్ద మంత్రిగా నుండి యాతనిచే గౌర

వింపఁబడినవాఁడు. ఈనిషయ మొకింది పద్యములవలనఁ దెలియు చున్నది.

క. ఆర్వేలకులోజ్జ్వలునకు
గర్వితరిపుగహనదహనకదనలునకున్
సర్వంసహామహాధిక
ధుర్వహబలునకును విగతమశ్మీలునకున్

క. పాత్రిచరితాశ్వలాయన
సూత్రునకధికతరసుకృతశుభగుణచంచ
ద్ధాత్రినకును బుధనుతచా
రిత్రునకాశ్రితకృత హరిస్తోత్రినకున్.

సీ అమరమర్త్యభుజంగమారాధ్య సౌరాష్ట్ర
సోమేశ్వరస్థానశోభితంబు
చెన్నకేశవదేవశేఖర పోత్తుంగ
భువనగోపుర సౌధభాసురంబు
పాతకజీమూత పటలఝంఝూనిల
తుంగభద్రాతీర సంగతంబు
విహ్వతిలాలస సౌరమహిళాంఘ్రిలాక్షాంక
విలసిత ప్రాకారవేష్టితంబు
జవనసైంధవగంధేభ సంకులంబు
చతురవారవిలాసినీ సమధికంబు
బహులనిస్తుల వస్తుసంపత్తి విజిత
గోపురంబొప్పు ప్రోలుగంటీపురంబు.

క. ఆపురి కేశవమూర్తికి
దీపిత మణిభూషలొసఁగి దృఢతరరాజ్య
శ్రీపాలనఖేలనధా
రాపాలుఁడు నరసవిభుఁడరంగన వెలయున్.

గీ. ఎలమి నండెల చినయౌభళేండ్రిదత్త
సలలితాందోళికాచ్ఛత్రి చామరాది

చిహ్నములుదాల్చి యెంతయుఁ జెన్నుమీరి
మంత్రిరంగన వెలయుభూమండలమున.

రంగనయేకాకుండ నాతనిపూర్వులుకూడఁ బ్రోలుగంటియందే నివాసముండియుందురని గృహనామమునుబట్టి తెలియుచున్నది. ఈపట్టణము తుంగభద్రానదీతీరమున నున్నదని పైసీసపద్యములోనున్నది. ఈపట్టణమిప్పుడెచ్చట నేపేరుతోనున్నదో తెలియలేదు.

కృతిపతియైన రంగనమంత్రి కందాళశ్రీరంగగురుని శిష్యుఁడైన ట్లీక్రిందిపద్యములో నున్నది.

సీ. గురుతర వాధూలగోత్రాన్వయాంభోధి
పూర్ణిమాచంద్రుఁడై పొలుపుమీరె
జైనచార్వాకాది సకలమర్మతఘోర
గహనధూమాంకుఁడై కణకమించె
శిష్యకదంబ కచిరతరసంపత్తి
వితరణఖ్యాతిమై వృద్ధిఁబొందె
శ్రీవేంకటాచల శిఖరమందిర దేవ
తాపరమూర్తియై యవతరించె
జగతిఁ గందాళభావనాచార్యవర్య
తనయుఁడయ్యె గురుస్వామి ఘనత కెక్కె
నట్టిశ్రీరంగ గురునాథుఁ డాత్మగురుఁడు
గాఁగ సన్నుతివడసె రంగప్రభుండు.

ఇకహరిభట్టుకాలమును గూర్చి యోచింపవలసియున్నది, బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగముపంతులుగారు తమ యాంధ్రకవులచరిత్రము వ్రాయునాఁటికి హరిభట్టుకృతమైన నరసింహపురాణము ముద్రితము కాలేదు. వరాహమత్స్య పురాణములుదక్కఁ దక్కిన గ్రంథముల వ్రాతప్రతులైనను పంతులుగారికిలభింపలేదు, లభించినమత్స్య వరాహ పురాణములలోఁ గవి కాలనిర్ణయము చేయుటకుఁదగినయాధారములు గానరాకపోవుటచే నీతఁడెప్పటివాఁడో తెలిసికొనఁజాలమనియు, అప్పకవి హరిభట్టుగ్రంథములనుండి పద్యముల నుదాహరింపకపోవుటచే సరి

యైనయాధారములు లభించువఱకు హరిభట్టును క్రీ.శ. ౧౬౬౦ సంవత్సరపర్యంతమువాఁడని దలంపవచ్చువనియు శ్రీపంతులుగారుతమకవుల చరిత్రములో వ్రాసియున్నారు. అటుపిమ్మటఁ గొంతకాలమున కాంధ్రసాహిత్యపరిషత్తువారు మైసూరుపుస్తకభాండాగారమునుండి ప్రాఁత ప్రతిని సంపాదించి, నరసింహపురాణమును ముద్రింపించిరి. ముద్రితప్రతికిఁ బిఠాపురసంస్థానకవియగు ఓలేటి వేంకటరామశాస్త్రిగారు పీఠిక వ్రాయుచు నందు హరిభట్టుయొక్కకాలమునుగూర్చి విమర్శించి యూహతఁడు క్రీ.శ. ౧౫౫౧ నశతాబ్దియుం దుత్తరభాగమున నున్నవాఁడను టకు సందేహాముండదని నిశ్చయించియు, "ఈతఁడురచించిన గ్రంథములన్నియుఁ బురాణాంధ్రీకరణములేయై యుండుటంబట్టియు మత్స్యపురాణమున నీతఁడొనర్చిన యపూర్వ గ్రంథోపక్రమమునుబట్టియుఁ బ్రిబంధకాలమునకుఁ బూర్వుఁడని యూహించుటయు క్తమేమో! అని సంశయమును జూపినారు.

హరిభట్టు రచించివగ్రంథములన్నిటిలోను అతని కాలమునునిర్ణయించుట కెక్కువగాఁ దోడుపడునది నరసింహపురాణమే. వెంకటరామశాస్త్రిగా రవలంబించినయూర్గము సరియైనదనియే నాయభిప్రాయము. అదిసరియైనదనిచూపుటకు మఱికొన్నియాధారము లానరసింహపురాణమునం దేకనుపట్టుచున్నవి. వానిని దెలిసికొనుటకు ముందు కృతిపతివంశావళిని దెలిసికొనుటావశ్యకము. కావున నరసింహపురాణము ననుసరించి కృతిపతివంశవృక్షములో మనకథకవసరమయినంత వఱకీక్రిందనిచ్చుచున్నాఁడను.

తిప్పన=భైరమ.

కొండమంత్రి=మల్లమ	నాగశ్రీరి=దేవమ
నరసరాజు=తిరుమలాంబ, తిమ్మరాజు=అక్కమ	చెన్నశ్రీరి=కొండమ
రంగనమంత్రి	

ఈవంశవృక్షములోని రంగనమంత్రియే నరసింహపురాణకృతి పతి. ఇందు మొదటివురుషుఁడగు తిప్పనప్రౌఢరాయల దండాధీశుఁడై నట్లీక్రిందివద్యములోఁ దెలుపఁబడినది.

శా. ఆమంత్రీందుఁడు ప్రౌఢరాయ నృపదండాధీశ నంపత్కళా
సామగ్రిన్వలసిల్లి మల్లిసుమభాస్వత్కీర్తివిస్ఫూర్తి ను
ద్దామాసాధ్యమహోమహత్వమున సంధాయుక్తి దోశ్శక్తి వా
చామాధుర్యమునం బురావిభులతోఁ జర్చించు వర్చస్వియై.

ఈప్రౌఢరాయలు క్రీ. శ. ౧౪౨౨ మొదలు ౧౪౪౬ వఱకు విజయనగరరాజ్యమును బరిపాలించిన సంగమవంశములోని రెండవ దేవరాయలని, నరసింహపురాణముదిత ప్రతిపీఠికాకారులు గుర్తించి యున్నారు. శ్రీఆచార్య నేలటూరి వెంకటరమణయ్యగారివిషయమున సంశయముఁజూపి మల్లికార్జునరాయనామాంకితుఁడై ౧౪౪౬ మొదలు ౧౪౬౫ వఱకు రాజ్యమేలిన మూఁడవదేవరాయుఁడై యుండునని యూహించినారు[1] తిప్పనమునిమనుమఁడైన రంగనమంత్రి నరసింహపురాణమును క్రీ. శ ౧౪౪౫ ప్రాంతమునఁ గృతినందియుండునని యూదిగువఁజూపఁ బోవుకారణములచే నిశ్చితమగుచున్నది. శ్రీవేంకటరమణయ్యగారును నట్లేయభిప్రాయపడిరి. అప్పటికి రంగనమంత్రికి దాదాపుగ నేఁబదేండ్లుండునని తలంపవచ్చును. అప్పటికిరంగనమంత్రియగ్రజులు మువ్వురకును వయసువచ్చినతనయులుండుటచే నైయూహాయందు తప్పుండదు. ఆపద్యములో రంగనమంత్రి జననము క్రీ. శ. ౧౩౯౦ వ సంవత్సరమున కించుకపూర్వమైయుండును. కావున నీతనిప్రపితామహుఁడైన తిప్పన క్రీ. శ. ౧౪౦౦ ప్రాంతమున జన్మించియుండునని నిశ్చయింపవచ్చును. అప్పుడాతఁడు ౧౪౩౦-౧౪౪౨ నడుమనున్న ప్రౌఢదేవరాయులయొద్ద సేనాధిపతిగా నుండెననుటయొప్పునుగాని మల్లికార్జునునియొద్ద నేఁబదియేండ్లు దాఁటినపిదప సేనాధిపతిగానుండెననుటయొప్పదు. సామాన్యముగా నాకాలమునఁ గవులు రెండవదేవరాయలనే ప్రౌఢరాయలని వాడుచుండిరి. కావున రెండవదేవరాయులయొ

---

[1] భారతి. ౧౪ సం. భా ౧. పుటలు ౧౭-౨౪.

ద్దనే తిప్పనయుండెనని యూహింతము అయినను హరిభట్టు, రంగన మంత్రిలకాలము వేఱువిధమున నిర్ధారితమగుచున్నది. కావున తిప్పన, యే దేవరాయలకడ నున్నాడన్నను బ్రస్తుతాంశమున కంతగా బాధాకరముకాదు.

తిప్పమంత్రికిఁ బౌత్రుఁడైన చెన్నశౌరి కొన్నిగ్రంథములను రచియించినట్లు నరసింహపురాణకృత్యాది యుందున్నది. ఈతనిచారిత్రము నిదివఱకుఁ బ్రకాశియున్నాడనుఁ. అతఁడు సాళువగుండ నరసింహరాయలయొద్ద నగ్రహారములను గైకొనియుండెననియందు బ్రకాశియుంటిని. అందుదాహరించిన పద్యములలో "ఖ్యాతి నరసింగరాయలుచేతఁ గొనియె" ననియున్నది. ఆకాలమున నీపేరుగలవారని చెప్పఁబడువారు నల్గురున్నారు. అందు మొదటివాఁడైన సాళువగుండ నరసింగరాయలు క్రీ శ. ౧౪౫౦–౧౪౯౦ నడుమప్రఖ్యాతిగనినవాఁడు. రెండవవాఁడీతని కుమారుఁడైన ఇమ్మడి నరసింగరాయలు. పైపద్యమున 'నిమ్మడి' శబ్దము లేదు. కావున నీతఁడాతఁడుకాఁడు. మూడవయాతఁడు కృష్ణదేవరాయలతండ్రియైన తుళువనరసనాయకుఁడు. ఈతనినామము పెక్కుతావుల నరసనాయకుఁడనియే యుదాహృతమైనది. ఎచ్చటనేని కొన్ని చోట్ల నరసింహనాయకుఁడనియున్నను, నరసింహరాయలని యితఁడు పేర్కొనఁబడలేదు కావునపైపద్యములోనియాతఁడీతఁడుకాడు. ఈ తుళువనరసనాయకుని కుమారుఁడు వీరనరసింహరాయలు. పైపద్యములో 'వీర' శబ్దములేదు. కావున నాతఁడీతఁడుకాఁడు. డీనినిబట్టి సాళువ నరసింహరాయలే చెన్నశౌరికగ్రహారము నిచ్చినయాతఁడని తేలుచున్నది. చెన్నశౌరిగ్రంథములు లభింపకపోవుటచే నీతఁడే నరసింహరాయలచే నగ్రహారములను గొనియెనో తెలియుటలేదు. ఈనరసింహరాయనామధారులు నల్వ్యును క్రీ శ. ౧౫౦౪ వ సంవత్సరమునకుఁ బూర్వమున్నవారు. దాతయేనరసింగరాయలైననుఅగ్రహారమునుగైకొనినచో నాతని పినతాతకుమారుఁడగుట

---

౧. ఆంధ్రకవితరంగిణి. సం ౬ పుట 23

పైకాలము సరిపోవుచున్నది. చెన్నశౌరికిఁ దాతయైనతిప్పన గరం పాంతమున జన్మించి, రెండవదేవరాయలయొద్దనే సైన్యాధిపతిగా నుండెనని తలంచుట సత్యదూరముకాదని తలంపవచ్చును. ఈయంశ ములనుబట్టి రంగనమంత్రికాలము క్రీ.శ. గశం౦-గశశం అనినిశ్చయ మగుచున్నది.

ఈతిప్పమంత్రి దానశీలుఁడు, దైవభక్తుఁడు. ఈతఁడొనర్చిన ధర్మములను గవి యీక్రిందిపద్యములోఁ దెలిపియున్నాఁడు. ఈతఁడు వ్రాయించినశాసనము లుండియుండునుగాని యవినాకులభింపలేదు.

సీ. వదలనిభక్తితోఁ గట్టించెఁ బంపావి
రూపాక్షదేవుని గోపురంబు
విశ్వేశపతికిఁ గవించి యర్పణచేసె
మహానీయతర భోగమంటపంబు
మాల్యవంతము రఘుత్తమావధూభర్తకు
ఘనకిరీటం బుపాయన మొసంగె
దరిసెనంబిచ్చె నుతంగవీరన్నకు
గట్టాణిముత్యాల కంఠమాల
బ్రాహ్మణుల నిల్పె నగ్రహారములయందు
దిక్కులన్నింటఁ గీర్తులు పిక్కటిల్ల
వెలసె దుర్మంత్రి సంఘాత విభవజాత
తిమిరకుముదారి యగునాతిప్పశౌరి.

ఇతనితనయుఁడగు కొండమంత్రికూడ దండాధీశుఁడే. రంగన మంత్రి తండ్రియగు నరసింహామంత్రికూడ దండాధినాథుఁడై నట్లే క్రిందిపద్యములోఁ జెప్పియున్నాఁడు.

సీ. శ్రీమదహోబలస్వామి పాదాబ్జము
ల్మరగించినాఁ డాత్మమధులిహామును
దానాంబుధారల ధారుణీసురదైన్య
కర్దమపుంజంబుఁ గడిగినాఁడు

సతీకర్తిమల్లికా సౌరభ్యములను
వైరించాండపేటి వాసించినాఁడు
చండప్రితాపమార్తాండ మండలిచేత
ధూర్తారి తుహినంబుఁ దోలినాఁడు
ప్రణుతి యొనరింపఁ దగదె నృపాలసభలఁ
బరమభాగవతోత్తము భవ్యచరితుఁ
జారుతర పుణ్యగణ్య నీసకలదండ
నాథకులసింహుఁ గొండయ నారసింహు.

ఇంతవఱకు నరసింహపురాణకృతిపతినిబట్టి చూచితిమి. ఇఁకను కృతిపతియైన రంగనమంత్రికిఁ ప్రభువైన అవళిచినయోబళునిబట్టికూడ నీకాలము సత్యమగునో కాదో చూతము. రంగనమంత్రినండేల అవళి చినయోబళునకు మంత్రియైనట్లు నరసింహపురాణమునఁ బలుతావుల లోఁ జెప్పఁబడినది. అందు రెండుమూఁడు పద్యముల నీక్రింద నుదాహరించెదను.

క. హావళి చినయాభళవసు
ధావల్లభమంత్రివర్య ! ధైర్యాహార్య !
ధీవిభవతోషితార్య !
పావననేత్రాబ్జయుగ కృపారసధుర్య!

ఉ. హావళి చిన్నయోభళధరాధిపశేఖర సైన్యపాల!

సీ. గీ. యతఁడు హావళిచిన యాభళావనీశ
బహుళసామ్రాజ్యధౌరేయ మహిమనిపుణ
విపులబాహార్గళాటోప విజితభుజగ
సార్వభౌముండు రంగయసచివఘనుఁడు.

సీ. పా. నండేలచినయో బనాధహృద్వీణకు
రంగుమీరిన తంత్రి రంగమంత్రి

ఈపద్యములవలన నండేలఅవళిచిన యోబళాధిపునియొద్ద నీరంగనమంత్రి మంత్రిగను దండనాథుఁడుగను నున్నట్లు స్పష్టమగుచున్నది. నంద్యాలవంశములో ఓబళనామధారు లెందరోయుండుటచే నీయోబ

భునితండ్రిపేరుకూడ తెలిసికొనవలసియున్నది. ఇతనితండ్రినరసింగయ యైనట్లీకింది సీసపద్యమువలనఁ దెలియును.

సీ. తనమండలాగ్ర ముద్దండారిమండల
భూధరంబులకు దంభోళిగాఁగఁ
దనకృపారసము బాంధవసేవకాశ్రితో
ద్యానసీమకు వసంతంబుగాఁగ
దనచక్రఁదనము కాంతామనశ్చంద్ర కాం
తములకుఁ జంద్రికోదయముగాఁగఁ
దనసీతివర్తన ధారుణీజనచాత
కంబులకభ్రిగమంబుగాఁగ
వెలసె నేరాజు సముదగ్రబలసమగ్ర
కమఠకర్మఠభుజపీఠి చినయోబదానశాలి
యతఁడు నందెలనరసింగ యాంతరంగ
తామరసహేళి చినయోబదానశాలి.

శా. ఆరాజన్యశిఖావతంస చతురాశాంతావ సీచక్రభృ
ద్ధారంధర్యుఁడు శత్రునిర్మథన విద్యాశాలి లీలావతీ
మారాకారుఁడు పోలుగంటి నరసామాత్యాత్మజుం డార్యర
క్షారఁభుండగు రంగమంత్రి యొకనాఁడాత్మీయగేహాంబునన్.

ఈపద్యములవలన నందాల్యాల నరసింగయకుమారుఁడైన యువళి చినయోబళుఁడు రంగనమంత్రికిఁ బ్రభువని నిశ్చయమైనది. హావళిశబ్ద విరహితముగా సీతనిని చినయోబళుఁడనికూడ వాడుచుందురని పైసీస పద్యాంతపాదమువలన దెలియుచున్నది. ఈయవళి చినయోబళునికాల ముగాని యాతనినిగూర్చిన మరియేయితర విషయముగాని నరసింహపు రాణమునుబట్టి తెలియదు. ఈనంద్యాలవంశమును బింగళ సూరనార్యుఁడు కళాపూర్ణోదయమున విపులముగా వర్ణించియున్నాఁడు

నంద్యాలవంశము ఆర్వీటి బుక్కరాజు వంశాంతర్భాగము ఆర్వీటి బుక్కరాజునకు అబ్బలమ్మ, బల్లమ్మ అని యిరువురుభార్యలు అబ్బలమ్మకుమారుఁడు సింగరయ్య. ఈసింగరయ్యకు నరసింహరాజు నారపరాజు

తిమ్మరాజు అనిమువ్వురు కుమారులు. అందులో మొదటివాఁడైన నర సింహరాజుతో నంద్యాలవంశము ప్రారంభమయినదని నూరనార్యుఁడీ క్రిందిపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

ఉ. అందును సింగభూరమణుఁ డౌబళ దేవిని బెండ్లియాడి సం
క్రందనతుల్య వైభవులఁగాంచెఁ దనూజులమువ్వురన్ బుధా
నందవిధాయి నిర్మలగుణప్రకరున్ నరసింగరాజు శ్రీ
నందనతుల్యు నారవిభు నవ్యపురూరవుఁ దిమ్మపార్థివున్.

ఉ. వాలినకీర్తిఁ బెంపెసఁగి వారలలో నరసింహరాజు నం
ద్యాలపురాధిపత్య విభవాతిశయంబువహించి మించెను
ద్వేలనిరూఢి నెల్లెడల విశ్రుతమై తనవంశమెల్ల నం
ద్యాల పదప్రసిద్ధిఁ దనరారుచు నెంతయుఁ దేజరిల్లఁగన్

ఈపద్యములవలన నంద్యాల (నందేల) వంశమునకు మూలపురుషుఁడు నరసింగరాజుఅనియు నాతనివంశమువారు నంద్యాలవాసైరనియుఁ దేలి వది. నంద్యాలరాజధానిగా రాజ్యమేలినవారు కావున వారునంద్యాల వాసైరి. మనకథకుఁగావలసినంతవరకు నరసింగరాజు వంశవృక్షమును గళాపూర్ణోదయము ననుసరించి యీక్రిందనిచ్చుచున్నాఁడను.

రామరాజీయమున బుక్కరాజుమారుఁడైన సింగరయ్యయే నం
ద్యాలవంశమునకు మూలపురుషుఁడని చెప్పియున్నాడు.

సింగర, నరసింహశబ్దము లొక్కొక్కప్పుడే కార్దద్యోతకములుగా
భావింపఁబడినను నిచ్చటభిన్నార్థములని తలంపవలయును. ఈవంశము
వారు తమశాసనములలో నీభేదమునుజూపుచు వచ్చిరి.

పైవంశవృక్షములోఁ దుదిపురుషుఁడైన హావళిచినయాబళ
రాజే రంగనమఁతికి బ్రిభుస్య. ఈచినయాబళరాజును బింగళిసూరనా
ర్యుఁడు కళాపూర్ణోదయమున నిట్లు కీర్తించియున్నాఁడుఁ

క. ఆమువ్వరిలో నగ్రిజుఁ
డైమించు నృసింహునకుఁ దదంగన యగుశ్రీ
రామాంబకు నుదయించి మ
హామతి నావళిచినబళాఖ్యుఁడు వెలయున్.

ఉ. దేవవిభుండు భోగమునఁ దీవ్రియయూఖుఁ డఖండ చండతే
జోవిభవంబునం దపనుసూనుఁ డనూనవితీర్ణి పెంపునన్
దైవతమేదినీధరము ధైర్యమహత్వమునం దలంపఁగా
నావళిచిన్నయోబమనుజాధిపముఖ్యుఁడు రాజమాత్రిఁడే.

ఈచిన్నయోబనరపాలుని శాసనములు రెండుగన్పట్టుచున్నవి.
అహోబలమున హావళిపెద్దయోబళరాజునకుఁ బుణ్యమునకుగాను శా.
శ. ౧౮౭౦ కీలక సం॥ చైత్ర శు౧౦ (శ్రీరామనవమి) నాఁడు వా
యించినది౧ దీనినిబట్టి యీతనికగ్రిజుఁడు పెద్దయోబళరా జదివఱకు
చనిపోయెననియు, నందువలన నీతఁడుచినయోబళరాజని పిలువఁబడియె
ననియుఁ దలంపవలసియున్నది. రెండవది కర్నూలుమండలమునందలి
సిరువోలుసీమలోని దేవరాజపురమనుగ్రామమును నరసింగరాజ రఘు
పతిరాజయాచబళరాజునకుఁ బుణ్యమునకుగాను నగ్రహారముచేసి శా.
శ. ౧౮౬౯ ప్లవంగ సం. శ్రావణ బ ౩౦ సోమవారమునాఁడు వా
యించినది౨ ఈరఘుపతిరాజు హావళిచినయాబళరాజునకుఁ బినతండ్రి.

---

౧. A. R. 81 of 1915 క్రి. శ. ౧౫౭౮
౨. A. R. 267 of 1936 క్రి. శ. ౧౫౭౭

ఆతనికుమారుఁడైన యాబళరాజదివఅకే యిహలోకమును పీడియుం డును. అందుచేతనే కావలయు నూరనార్యుఁడు కళాపూర్ణోదయమున హావళిపెద్దయాబళరాజునుగాని, రఘుపతిరాజుకుమారుఁడైన యాబళ రాజునుగానిచెప్పలేదు. ఈశాసనములు పైవంశవృక్షములోని నరసిం హరాజుకుమారుఁడైన కుమారాబళునివేమో యనియనునూనము కలుగ వచ్చునుగాని కాలమందుల కంగీకరింపదు.

ఈహావళిచినయాబళుఁడు క్రీ. శ. ౧౫౭౭-౧౫౮౪ సంవత్సర రములలో నున్నాఁడనినచో నాతనిమంత్రియగు రంగనమంత్రి యా సంవత్సరములలో నావయసునసేయుండి యా పాంతమునసే నారసింహ పురాణమును రాఘవమునీషిచేఁ గృతినందియుండునని నిశ్చయించుట కాటంకముండదు. ఈహావళి చినయోబళుని పినతండ్రియగు యోబ రాజు శా శ. ౧౫౬౫ (క్రీ) శ. ౧౫౪౩) శోభకృతుసం॥ మాఘ శు౧౧ నాఁడు కొచ్చర్లకోటసీమకుఁ జేరిన తర్వుపాడుగ్రామము నగ్రహారము చేసి వ్రాయించిన శాసనములో నీరంగనమంత్రికొక వృత్తికల్పించి నట్లున్నదనివ్రాయుచు శ్రీఆచార్య నేలటూరు వెంకటరమణయ్యగారు శాసనపాఠమును పూర్తిగాసిచ్చియున్నారు.౧ ఈశాసనముకూడరంగన మంత్రి కాలమును ధ్రువపర్చుచున్నది. రంగనమంత్రి కొంతకాల మీయోబళునియొద్ద నుద్యోగిగానుండెనేమోయని సంశయముకలుగు చున్నది. పైనివ్రాసిన "ఎలమి" అను "గీతపద్యములోనిచినయోబళేంద్రు" డీతఁడేమో !

హరిభట్టు చనిపోయిన యెంతకాలమున కాతనికుమారుఁడు రం గనమంత్రి కీగ్రంథమునుదెచ్చి యిచ్చెనో చెప్పఁజాలము. క్రీ. శ. ౧౫౭౦-౧౫౭౫ నడుమ నీకృతిప్రదానము జరిగినదనుట నిశ్చయము. ఈకాలము ౧౫౭౩-౧౫౭౬ మధ్యనైయుండునని శ్రీవేంకటరమణయ్య గారు నిశ్చయించియున్నారు. అదిసత్యమే యైయుండును. అంతకుఁ బూర్వముకొలఁదికాలము క్రిందటనే హరిభట్టు చనిపోయియుండును. దానిసిబట్టి యీతఁడుపదునాఱవ శతాబ్దియందు బ్రథమార్థమునన్నవాఁడనుట నిశ్చయము.

---

౧. భారతి సం ౧౮ భాగ పుట ౨౮

రంగనమంత్రి. కందాళభావనాచార్యతనయుఁడైన శ్రీరంగాచార్యులశిష్యుఁడు. ఈ శ్రీరంగాచార్యుల శాసనములు తిరుపతియందు క్రీ. శ. ౧౫౭౫ ప్రాంతమునఁ గన్పట్టుచున్నవి. దీనినిబట్టియును బైని వ్రాసిన రంగనమంత్రికాలము సత్యమని ధ్రువపడుచున్నది.

ఎన్నివిధములఁజూచినను హరిభట్టుకాలము ౧౫౩౫ దాఁటియువ్వలకు రానేరదు. కావున నితఁడు పదునైదవశతాబ్దియందంత్యపాదమునను, పదునాఱవశతాబ్దియందుఁ బూర్వార్ధమునను నున్నాఁడని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును హరిభట్టుకాలము క్రీ. శ. ౧౫౭౫-౧౫౩౫ అనియు, ౧౫౦౦-౧౫౩౫ నడుమ గ్రంథరచనమును గావించియుండు ననియు నిశ్చయింతము.

రంగనమంత్రికిఁ బినతాతయైన చెన్నశౌరి ద్విపద నారసింహపురాణము రచియించియుండుటచేఁ గాబోలు రంగనమంత్రి పద్యనారసింహపురాణముఁ గృతినందియుండెను.

హరిభట్టు కవిత్వమీతఁడు చెప్పుకొనినట్లు, అమృతప్రాయము గనేయున్నది. గంగాసదృశవంతివలె మహోదారగలిగి సమానసంస్కృతాంధ్రపదసంయుతమై హృదయంగమముగానున్నది.

నృసింహపురాణపీఠికలో బ్రహ్మశ్రీ ఓలేటి వెంకటరామశాస్త్రిగారు, ఈకవి మత్స్యపురాణమున నపూర్వగ్రంథోపక్రమమొనర్చినవి వ్రాసియున్నారు ఆయపూర్వోపక్రమమేదియో తెలియలేదు. కవులందఱిచేఁ జేయఁబడురీతిగా గ్రంథాదియం దిష్టదేవతాప్రార్థనము, పూర్వకవిస్తుతి, కుకవినింద, యివిలేవు. షష్ట్యంతములున్నవి. ఆశ్వాసాద్యంతపద్యము లున్నవి.

గ్రంథారంభమిట్లున్నది.

క. హరికి సమర్పిత మగుకృతి
సరళం బగు శక్తిమధ్యకలబిందుక్రియన్
హరి కసమర్పిత మగుకృతి
విరసంబగుఁ దప్తలోహావృతజలము గతిన్ఁ

వ. అని మనంబున వితర్కించి.

సీ జలజసంభవునకు నిలువేలుపై మించే
జర్చింప నేవేల్పు జగములోన
తారకబ్రహ్మమై తనరారు రాముని చేతఁ
బూజితుఁ డయ్యె నేపుణ్యమూర్తి
వీక్షింప నుభయకావేరీజలాంతరం
బున నిల్చె నేదేవుఁ డునికిఁగోరి
విభవంబుతోడ నేవిభుఁ డొసంగును భక్త
జనులకు వైకుంఠసదనముఖము

నట్టినిర్మలనిరవద్య యజ్ఞతత్త్వ
సచ్చిదానందరూపపరిశస్తుఁ డైన
రంగపతిమీఁద బుద్ధిఁ జేరంగఁబూన్చి
యమ్మహాత్మునిఁ బాదుగా నాత్మనిల్పి.

ఇష్టదేవతాపార్థనాదికమును విడచి యపూర్వోపక్రిమము చేయవలయునని కవి యుద్దేశించియుండఁ డనియు, ఇష్టదేవతాపార్థనాదికవద్యను లున్న భాగము తమకు లభింపకపోటవుచే, ముద్రాపకులున్నది యున్నట్లు పరికటించుటవలన నదియొక అపూర్వోపక్రిమముగా వెంకటరామశాస్త్రిగారు భావించియుందు రనియు నేనభిపాయపడుచున్నాఁడను.

నారసింహపురాణపూర్వఖండము నెట్టాఁపగ్గడ రచియించియుండుటచే హరిభట్టు ఉత్తరభాగము నాఁధీకరించెను. ఇందుఁ బ్రహ్లాదుఁడు దుర్మంత్రిబోధితుఁడై దేవతలతోఁ బగఁగొనుటయు నింద్రునిజయించుటయు, వైకుంఠముమీఁదకు దాడివెడలుటయుఁ దుదకుబశ్చాత్తప్తుఁడై శరణుజొచ్చుటయు మొదలుగాఁగలకథలు వర్ణింపఁబడినవి.

హరిభట్టు కవిత్వశైలి తెలియుటకై యాతనిరచనములనుండి కొన్నిపద్యముల నిట నుదాహరించుచున్నాఁడను.

మత్స్యపురాణము:—

మ. తరుణాల్ తత్పురపుష్పవాటికలలోఁ దానస్వరం బొప్ప సు
స్థిరలీలన్ హరిఁ బుండరీకనయనున్ శ్రీమానినీనాయకున్

బరమప్రీతినిఁ బాడుచున్న యెడఁ దత్పార్శ్వస్థితానోకహాం
తరభృంగావళి సేయు గానములు తత్తద్వాక్యసంపన్నమై... ౧ ఆ.

శా. అస్తీతిప్రతిపద్యమానవచనవ్యాపారముల్ సూచిత
న్నాస్తిత్యర్థసమేతయుగ్తిసహితానల్పాపసిద్ధాంతవా
క్ప్రస్తావోన్నతు లైనదుర్జనులవాక్యశ్రేఢిమం గుంది వి
స్తృతం బైనమనంబు నిల్చు విధ మేచందంబు పాదోద్భవా... ౩ ఆ.

చ. ధనకులరూపశౌర్యగుణదానవయోబలరాజ్యభోగం
జనితమదాంధులై నృపతిసంఘము లెల్ల నిజాత్మశక్తిలన్
మనుకొని గెల్వనోపక సమున్నతసైన్యసమేతులై రయం
బున ధనువుల్ త్యజింతురి ధనపూర్ణధరాతలలాభకాంక్షులై... ౪ ఆ.

మ. ధనధాన్యంబులు గోలుపోయి నిజపుత్రిభ్రాతృవర్గంబుచే
తను రోషంబున వెళ్ళఁగొట్టఁబడి యాత్మన్ దుఃఖయుక్తుండనై
చని నానావిధతీర్థతోయముల సుస్నాంతుడనై యిచ్చటన్
గనుఁగొంటిం గమలాక్ష మిమ్ము గృతసత్కర్మంబునన్ బార్థివా. ౫ ఆ.

చ. మొదవులు పోయినన్ సిరులు ముందుగ నేర్పడ నాశ మొందినన్
సదనములోఁ దరిద్రిత వశంబుగనిల్చినయైన మిక్కిలిన్
హృదయములోనఁ గందక మదీయపదాంబుజనిత్యభక్తిచే
బొదలుచు వేడ్కనొందితివి భూసురవర్య ! దృఢవ్రితంబునన్

నరసింహపురాణము: —

ఉ. దానవనాయకుం డణఁగెఁ దత్సుతుఁ డిప్పుడు విష్ణుభక్తుఁడై
దీనునిమాడ్కిఁ బ్రిత్యహము దేవగణంబుల కాప్తుఁడై తదీ
యానుమతంబు లైనపను లర్థినొనర్చుచునున్న వాఁడు దు
ర్మానముతోడఁ దండ్రిపగ మానసవీథిఁ దలంపఁ డింతయున్. ౧ ఆ.

ఉ. నర్తితతాళవృంతపవనంబులఁ గొంత; వధూకుచాంతర
స్థార్తి మదిందుసమ్మిళితశోభనచందనచర్చఁ గొంత; గా
ఢార్తిహరంబు లైనశిశిరానిలపోతవిభూతిఁ గొంత; సం
వర్తశిఖావదుగ్రికరవాసరతాపము నాఁపఁగాఁ దగున్. ౨ ఆ.

ఉ. దానవనాథుపంపున నుదగ్రిబలాఢ్యులు వెగ్గలంబుగా
మానిసిదిండిమూఁకలు సమస్తజగంబుల నాక్రమించి వై
మానికులన్ బలారిభవమాధవధాతలు మున్నగాఁగ నె
చ్చోనిలుఁపోపనీక నెసఁ జోఁపిరి తేనియయూఁగలుంబలెన్. ౩ ఆ.

ఉ. మ్రిక్కడిమూకలన్నిపయి ముంచిన మించినకోపరేఖ నా
పొక్కువెలుంగు కాఱడవిఁ బోలె నరాళకరాళహేతియై

రక్కసిమూఁకఁ జక్కడచి రక్తమయంబుగఁ జేసె నేల న
ల్దిక్కులఁ బాఱఁజొచ్చె నతిదీనములై హతశేషసైన్యముల్ ... ర ఆ.

చ. వెఱవకుఁ డేల యేఁగలుగ వేదన మీకసురారులార ! యే
నెఱుఁగుదు దైత్యనందనసహీనపరాక్రమ మింక వానినే
నఱుగఁఁగ బట్టి మీపదవులన్నియుఁ గ్రిమ్మఱ మీకు నిచ్చెద
న్మఱువుఁడు తొంటిదుఃఖములు మాన్పుదు మానసపీడ లన్నియున్. గ ఆ.

ఏకాదశస్కంధము:—

మ. శరకారుండు శరంబుమీఁద నిజదృక్ద్వాంతంబు లేకంబుగా
నెటి సంధించి తదేకనిష్ఠుఁ డగుచున్ వీక్షించుచో ముందటన్
దురగం బెక్కిన రాజుఁ గాననికిఁ యున్ తోరంబుగా యోగిబా
హ్యారచిజ్ఞానము మాని చేర్వవలయున్ యజ్ఞేశుఁపైఁ జిత్తమున్.

చ. అతిశయతుల్యనాశముల కాశ్రియ సైనజగంబు యోగిదా
సతతము నస్థిరం బని విచారముసేయుచు విష్ణుభక్తి సం
పదలను విఱ్ఱవీఁగుచుఁ బ్రిసన్నతిఁ బొందినయట్టిసద్గురున్
బ్రితిదివసంబు తీవ్రి మగుభక్తిని సేవ యొనర్వ మేలగున్.

చ. ఎఱుఁగుదుఁ జిత్తమందు విబుధేశ్వర ! మీరిటరాకమున్న నే
ధరణిభరంబు మాన్ప ఘనదానవుల న్వధియించినాఁడ దు
ష్కరమదగర్వసంపదలఁ గన్నులఁ గానని యాదవక్షమా
వరులను నేపణంచి యిదె వచ్చెద ముక్తికి సత్వరంబునన్.

ఉ. దారలయందు పుత్రిధనధాన్యములందు ననేకభంగులన్
గూరిమిఁ జేసి మర్త్యుఁ డతిఘోరవియోగజదుఃఖమగ్నుఁడై
నేరుపు దప్పి చిక్కువడి నీతివివేకవిహీనుఁడై మహా
భారముతోఁ గపోత మనుపక్షివిధంబునఁ బోవు నట్టనై.

ద్వాదశస్కంధము:—

ఉ. చేసెదఁ జెప్పినట్లు మునిశేఖర యేమదిలోన భానుసం
కాశుని విష్ణునిం దలఁచి కామమదాదుల మోహసంపదన్
నాశము చేసి భాగవతనామక మైనసుధర్మపద్ధతిన్
వాసిగ వింటి మీవలన వర్ణిత మైనమురారితోరవై.

చ. సరసిజసంభవాదిసురసంఘముచేత సుధర్మగుప్తికై
బరువడి యాచితుం డగుచు పన్నగశాయి కళావతీర్ణుఁడై
యరిమురితోఁ బరాశరున కాత్మజుఁడై జనియించి వేదముల్
వరుసతో నాల్గు చేసెమునివర్యులు మేలని సన్నుతింపఁగన్.

మ. హరినామస్మరణంబు సేయుము మదిన్ హర్షంబుతో దేవతాం
తర మంతాన్తర సాధనాంతరములం దాసక్తి వర్జించి వే
మఱు పుణ్యాప్తగృహాదులం దగిలి దుర్మార్గంబులం బోక త
త్పరుఁడైయున్నవరుండు చేరుఁ బరమస్థానంబు విపోత్తమా !

మ. భువనాధీశ్వరుఁడై మునీంద్రహృదయాంభోజాతమధ్యస్థుఁడై
దివిజాబ్జాసనశంకరాభినుతుఁడై దివ్యప్రభాయుక్తుఁడై
యవనీచక్రములోన రాత్రిచరసంహారంబుకై మాధవుం
డవతారంబులఁ బొంది బోధించు దయతో నాసజ్జనవ్రాతమున్.

ఉ. పంచమవేదమై పరఁగుభాగవతం బనయంబు వేడ్కతో
నించుకయైనభక్తి బరియించిన వారలు దివ్యదేహులై
పంచశిఖీముఖాది గురుభాసురరూపముఁ దాల్చి ముక్తులై
సంచరణంబు సేయుదురు సర్వజగంబుల నాప్తకాములై.

వరాహపురాణము:—

ఉ. మిక్కిలిశీతలాంబువులు మేనికిఁ గీడు మహోష్ణవారిచేఁ
బొక్కు శరీర మీయుభయముం దొరలించిన నింపొనర్చు ని
ట్లొక్కనయంబయొండె భయమొండె నొనర్పక తద్ద్వయంబు దా
నిక్కు వెటేంగి చూపుమనుజేంద్రునకున్ వశులౌదు రందఱున్. ౧ఆ

చ. సరసుఁడు తారకాయుతుఁడు శాంతుఁడు రాజకలాకలాపవి
స్ఫురితుఁడు వచ్చుఁ గూర్మి ననుఁబొందఁగ నంచు దలంచు యామినీ
తరుణిరతిక్రియాసముచితం బగునంబరనూత్నశయ్యపై
నెరపినమల్లెమొగ్గ లన నిర్మలతం గనుపట్టుఁ దారకల్. ౨ఆ

చ. జలరుహబాంధవుం డమరశైలముచుట్టును నెక్కి యాడుచో
వలుపలియాగెకాని గరువంబున డాపలివాగె దప్పినన్
మలఁగవు నీరశత్వ్యాములు మాకెన గావని హేషితారవ
చ్ఛలమున నార్చె నవ్వసుగశాత్రవసైనతురంగమావళుల్. ౩ఆ

ఉ. భౌతికదేహధారు లగుప్రాణులు తారకనామమంత్రముం
బ్రీతి జపించి పాల్గ్డురితబృందముఁ బాసి పునర్భవాటవీ
వ్రాతము చొచ్చి పోక యపవర్గముఁ గాంచి సుఖింతు రర్కజా
వాత్మకయోపరిక్తజనవత్సల ! మాధవమేదినీశ్వరా ! ౪ఆ

ఉ. సలలితతారకాకుసుమజాలము దట్టముగాఁగ నంబర
స్థలమును పాన్పుపై నెరపి చల్లినవెన్నెల జాలుతుంపరల్
చిలికి మనోభవుండు పవళించుటకై యిడినట్టిశుభ్రపుం
దలగడబిళ్ళవోలె హిమధామముఁడు వొల్చె సురేంద్రదిక్తటిన్. ౫ఆ

ఈ. దారుణసాంధ్యరాగశిఖిఁ దప్తముచేసి ప్రభాతకారకుం
డారసినట్టి పూర్వశిఖరాగ్రపు దాగటిమీఁద తేజపుం
గారున నిడ్డనొప్పెసఁగుకాగినలోహపుముద్దనాఁగ జం
భారిదిగంతసీమ జలజాప్తుఁడు మించెను దీప్యమానుఁడై 44

షష్ఠస్కంధము:

గీ. సకలవేదశాస్త్రసారజ్ఞులైనట్టి
మునులకైన యోగిజనులకైన
పద్మభవునకైన పవనాత్మజునకైన
కాముబారి మిగులఁ గడుపవశమె !

క. ఆయువు శేషించినచోఁ
బాయక జననంబు వసుధప్రాప్తం బగున
య్యాయువు పూర్ణంబుగ ధృతి
నాయతపుణ్యమున జీవుఁ డగును మహాత్మా !

చ. అనియెడుమంత్రరాజమున నంబుజనాభునిఁగూర్చి దక్షసం
జనితకుమారకుల్ దపము సంతత మాచరణంబుసేయ స
ద్వ్యనమునకేఁగి నారదుఁడు వారలఁ గాంచి ప్రియంబుతోడ ని
ట్లనియెను హేతుగర్భితపదాభినుతం బగువాక్యవైఖరిన్.

మ. పరిఘాతోమరభిండివాలముసలప్రాసంబులం గుంతితా
శరచక్రాదిమహాయుతాయుధములన్ శక్తిప్రభావంబులన్
సురసైన్యంబుల నెల్ల బెట్టిదముగాఁ జంపించినన్ నయ్యెడన్
గురుకోపానల భీకరానలములున్ ఘోరంబుగాఁ బర్వఁగాన్.

క. అవనిసురులను గురువుల
నవమానము సేయునరుల నతిరభసమునన్
నవసును శిరియును నాయువు
ప్రవిమలసత్కీర్తికులవిభావము లనఘా

క. అతిథి యే తెంచినప్పుడ
చతురత సంతోష మాత్మసంధిల తద్వా
ఛిత మియ్యఁగలుగుపుణ్య
వ్రతు లరుగుదు రంబుజోదరాలయమునకున్.

క. ఆదట కార్తికశుక్ల
కాదశి నుపవసించి ఘనహర్షమునన్
ద్వాదశిదినమున దత్ప్రతి
మాదానము సేయవలయు మానవనాథా.

ఆంధ్రపరిషత్కార్యాలయమున హరిభట్టుషష్ఠస్కంధ మని యొక వ్రాతప్రతి కలదు. పైపద్యము లందులోనివే. ఈగ్రంథాంత గద్యమున పోతనపేరే యున్నది. కృత్యాదివేఱుగా లేదు. ఇం దజా మిళోపాఖ్యానము మొదలుగానున్నది స్కంధాంతపద్యములు రామస్తు త్యాత్మకములు.

ఇంతవఱకు వ్రాసినపిమ్మట బ్ర. శ్రీ. నిడదవోలు వెంకటరావు M. A. గారు హరిభట్టుకాలమును గరిగా తెలుపు శాసనము నుదాహరించుచు నీ కిందివాక్యములను వ్రాసియున్న వ్యాసము కనుపట్టినది.[1]

"హరిభట్టు శ్రీకృష్ణదేవరాయని కాలమువాడని క్రీ. శ. 1513 లోనున్నాడని యీకిందిశాసనమువలన తెలియనగును.

"శుభమస్తు: స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహనశక వర్షంబులు 1435 అగు నేటి శ్రీముఖసంవత్సరం ఆశ్వీజబ 13 పుణ్యకాలమందు శ్రీ మన్మహారాజాధిరాజ రాజపరమేశ్వం శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణరాయ మహారాయలుగారు సుఖానురాగం శ్రీరాజ్యం జేయుచుండుగాను శ్రీ మద్రఘుపతినాయకాచార్యులైన శ్రీ వీరరామనాయకుల వారు శ్రీ భారద్వాజగోత్రి ఆపస్తంబసూత్రం యజుశ్శాఖాధ్యాయులైన శ్రీ రామచంద్రిభట్టోపాధ్యాయులు పుత్రులైన హరిభట్టోపాధ్యాయులకు ఇచ్చిన తామ్రశాసన మిట్లుండునను మా అధికారునికి జేరిన చిన్నపల్లే అనుగ్రామమునకు శ్రీరామసముద్రం అని ప్రతినామం జేసి మా మాతాపిత్రువ్యులకు పుణ్యలోకప్రాప్తికై శ్రీరామసన్నిధిలో సహిరణ్యోదక దానధారాపూర్వకంగాను సమర్పించిరి. ఈగ్రామానికి జల్లెని ధ్యాదిసమస్త తేజస్వామ్యములున్ను మీరు పుత్రపౌత్రాదులుగా అనుభవించుకొని మా వంశస్థులకు శ్రేయఃప్రార్థన జేసుకొని సుఖంగా వుండేది అని వ్రాయించియిచ్చిన తామ్రశాసనం"

(A. R. of Mysore Archeological Report 1927 Kolar inscriptions No 69 page 77. A Copy of Ramasamudra grant of King Kristnaraya of Vizianagaram dated Saka 1435 in the Possession of Sawle Seshachar in Kolar town.)

---

1. భారతి సం 3 భా 1. పుట 31.

హరిభట్టు సంస్కృతభాషలో రతిరహస్యమును రచియించెనని చెప్పుదురు. అందలి గద్య "ఇతి సర్వవిద్యానవిద్య సహజసారస్వత చంద్రి నామాంక రామవిద్వన్మణి కుమార హరిహరనామకవివిరచితా యాం శృంగారదీపికాయాం రతిరహస్యే" అని యున్నది. హరిభట్టు అని యుండక హరిహర అని యుండుటచే గొంత సంశయము కల్గు చున్నది. ఇది విలేఖకప్రమాదమేమో!

సంస్కృత రతిరహస్యము స్తోమభూపాలుని యాంధ్రపద్యము లతోగూడ ముద్రితమైనది. ఆప్రకాశకులు హరిభట్టు సంస్కృత రతి రహస్యకృతికర్తయనియు జర్మనపండితుడగు స్మిత్ అనునాతడు సంస్కృతరతి రహస్యమును క్రీ. శ. 1912 లో జర్మనీదేశమునం బ్రకటించె ననియు వ్రాసియున్నారు.

---

122 రాచమల్లు కవులు

కాకునూరి అప్పకవి, కూచిమంచి తిమ్మకవి మొదలగు లక్షణ వేత్తలు కవులషష్టములోనివనియు, శృంగారషష్టములోనివనియుఁగొన్ని పద్యములను దమలక్షణ గ్రంథములయం దుదాహరించి యున్నారు. పేరులు వేఱుగానున్నను నీరెండుగ్రంథములును ఒక్కటియే. పోతనా మాత్యుని షష్టస్కంధము శిథిలమైపోఁగా దానిని సింగనపూరించెను. ఆతనికవిత్వము సరసముగా లేదనికాఁబోలు, హరిభట్టీసస్కంధమునుమరల రచించెను. దీనినేయీరాచమల్లు కవులుకూడ రచించియున్నారు. కవుల షష్టమని వాడుచుండుటచే నీకవులార్వురని యనుకొనఁజొచ్చిరి. కాని యార్వురుకవులు దీనికిఁలసి రచించిరని తలంచుట సమంజసము గాఁగన్పడలేదు. అప్పకవి "తృతీయపర్వసరళమునకు, రాచమల్లు వారి షష్టస్కంధము" అనివ్రాసియున్నాఁడు. రాచమల్లు అనునది మింటిపే రైయుండును. అకవులిరువురుగాని యొక్కరుగాని యైయుందురని నా యభిప్రాయము. ఒక్కరు రచియించిరను జనమంచివారి రామాయణ మనిన్లే "రాచమల్లు" వారిషష్టస్కంధమని పిలువఁబడుచుఁ గ్రమ

క్రమముగ "రాచవల్లు" కవులషష్ఠమై తుదకుఁ గవులషష్టమై యుండును. షష్ఠస్కంధమందలి "అజామిళోపాఖ్యానము"ను జెప్పుసందర్భమున శృంగారవర్ణన మధికముగాఁ జేసియుండుటచే దీనికిశృంగారషష్ఠమనికూడ పేరువచ్చినది. ఈక్రిందనుదాహరించిన పద్యములవలన నీగ్రంథములు రెండును నొకటియే యని తెలియును.

అప్పకవి యుదాహరించినవి.

శృంగారషష్ఠము:—

౧. తే. తల్లియును దండ్రిదైవంబు తలఁపగురుఁడ
కాఁడె యితఁడేమిచేసినఁ గనలఁదగునె
నాస్తికాధమ యోరి యన్యాయవృత్తి
నాస్తికత్వం గురోఃపరమ్మనఁగ వినవె?

౨. సీ. గీ. తత్తరమున నాపోశనమెత్తఁబోయి
భూసురుఁ డెత్తు నుత్తరాపోశనంబు.

3. సీ. గీ వలవదుభయంబువారెంత వారలైన
నట్టివారలు మన కగ్గమైనవారు
వారు నిరయంబునకుఁ గాఁపువచ్చువార
లనుచు బుద్ధిగఁజెప్పె మార్తాండసుతుఁడు.

౪. క. అనఁటయుఁ గృష్ణద్వైపా
యనతనయుం డిట్టులనియె నవహితమతియై
వినుమతిగుహ్యము నారా
యణకవచము భక్తవాంఛితార్థప్రదమున్.

పైపద్యములలోని ౧, ౨, 3 పద్యములను కూచిమంచి తిమ్మకవి తనగ్రంథమున నుదాహరించుచు నవి కవులషష్ఠములోనివని చెప్పియున్నాఁడు 4వ పద్యము శృంగారషష్ఠములోనిదిగా నుదహరించెను. తిమ్మకవి, పైనిజెప్పినవిగాక, కవులషష్ఠములోనివని కొన్నియు, శృంగారషష్ఠములోనివని కొన్నియుఁ బద్యముల నుదాహరించి యున్నాఁడు. వాని నీక్రిందవ్రాసెదను.

శృంగారషష్ఠము:—

ఉ. జాఱుటయుం దదూరుయుగసాంద్రరుచులకటివీఁదనుండి ద్రై
వాఱినఁగాంచి పంచశరపంచశరీపరికంపితాత్ముఁ డై
పాఱుఁడు దాబహుశ్రుతము బల్మియుభావవిశుద్ధకల్మియు
న్మీఱిననెమ్మనంబుఁ గడిమిఁ నిలు పోఁపఁగలేక లోలతన్.

సీ. రావైన తబిసిపేరంటాలిఁ గ్రిమ్మఱుఁ
గలిగించునడుగుచే వెలసినాఁడు

కవులషష్ఠము:—

క. అరిగి సమత్ప్రసవ కుశాం
కురపక్వఫలోత్కరంబుఁ గొని గృహమునకుఁ
మరలి యట వచ్చునప్పుడు
ధరణీసుర నందనుండు దనకెట్టెఱుటఁ

చ. పెరిగిన య్యాసున న్నెమలిపించములఁ బురివిప్పఁబోలు నీ
సరసిరుహాక్షి వేనలికి సాటికినివ్వఁగ నోడిచొచ్చెనిం
దిరశరణంబు తేటిగమి నీలము లిందుర్నిపేరుగాంచె పె
న్నిరులు గుహాశ్రిమంబుఁ గనియెన్నెటిగల్గినవారి కోర్తు రే.

గీ. ఇవ్విథంబున మరియు ననేకగతుల
లలితశృంగారచేష్టల లాచి లాచి
చూచుచున్నట్టి ప్రియ్మలోచిఁజూచి మునికి
మనసు గురగురమనియె ఝుమ్మనియె నొడలు.

క. నెరసె నెరసంజచక్రిక
సరసీరుహ విరహఖేదసం సూచకమై.

క. ఇంటికిఁ జనుటయు మానెఁ
నంటొనరింపంగఁ జాగె నాగరికలతోఁ
గుంటెనకాడులఁ గూడెన్
గొంటరియై యతఁ డసాధుగోష్ఠిపరతన్.

సీ. గీ. ఎసఁగఁ బాతివ్రత్య నోగిరం బిడకమున్నె
యతిరయంబునఁ బరిపేచ మాచరించుఁ

దత్తరమున నాపోశన మెత్తఁబోయుఁ
భూసురుం డెత్తు నుత్తరాపోశనంబు.

ఉ. ఱెక్కలతో సరాగము నెఱింబరికింపఁడు వేడ్కఁజెంది యో
యక్కనకాచలంబు విబుధాధ్వమునం జనుదెంచుచున్న

మ. గురుబంధుల్ దనుజుట్టిరా దిగిచియాకోర్కింప నిశ్చేష్టుఁడై
యెురులం దన్ను నెఱుంగలేక యసుహృద్వ్యాధ్యార్తి మున్జెందిచూ
పరత న్రోమ్మయుచుఁ బో వివర్ణతమెయిం వాటిల్ల .....

ఉ హంససమానగామికిని నట్టివినూతనగర్భశుద్ధికిం
బుంసవనాదికృత్యములు భూపశిఖామణి యార్యసంసదా
శంసితకర్మకర్మఠత సాంగముగా నొనరింప నన్వయో
త్తంసుఁ గుమారునిం గనియె దర్పకునిందిర గన్నకైవడిన్.

మ. పదము ల్తొట్రిలఁ గౌనుదీవ వెలయింపం గేశముల్ దూలఁబ
య్యెద వట్రోరుహపాళిచేరఁ గనుదోయి న్బాష్పముల్ గ్రమ్మ గ
ద్గదకింఠంబున వాక్యము ల్దడఁబడన్ దద్దేహమున్ జొచ్చి యా
సుదతీరత్నము గాంచెఁ బాలుని మనశ్శోకానలజ్వాలునిన్.

శా. శీఘ్రంబేటికి వచ్చిసంస్కృతి భవశ్రీసౌఖ్యగంధంబె దా
నాఘ్రాణింపని మత్తనూజుల దురాత్మా! భిక్షులం జేసినన్
శుభ్రాది న్యవమగున్నఁజేసితి కృపాశూన్యుండవై గోముఖ
వ్యాఘ్రం బింతియగాక నీవు బుషివే యాహావితరింపఁగన్.

క. మనుజులలోపలఁ గర్మం
బొనరుచు వారెల్ల దండ్యులో వారలలోఁ
గనుఁగొనఁ గొందఱె దండ్యులో
యనవుఁడు హరిభటుల కనిరి యప్పార్శ్వచరుల్.

చ. అదలిచి నిల్వవారిఁగని యంతకు కింకరు లెవ్వరయ్య మీ
రిదె యమునాజ్ఞఁ దోర్చితిరి యెచ్చటనుం డిటవచ్చినార లె
య్యది గత మడ్డువెట్టుటకు నెవ్వరివార లెఱుంగఁజెప్పుడా
యదితి తనూజులో సురలో యక్షులో సిద్ధులో కాకసాధ్యులో.

పైసందర్భములను బరికించినచో నీరెండుగ్రంథములు నొక్క టియే యనిస్పష్టమగును.

పైపద్యములుగాక, తిమ్మకవి మఱిరెండుపద్యముల నుదాహరించియున్నాఁడు. వానినీక్రింద నిచ్చెదను.

మ. తలతోనల్గిన వాణిపానములమీఁద వ్రాలలేనెత్త నొ
య్యన పశ్చాత్య నిజాస్యతన్ముఖములం దన్యోన్యమొక్కప్డుచుం
బనమబ్బంగఁ జతుర్ముఖత్వము ఫలింపంజొక్కపద్మాసనుం
డనవద్యాయురుదీర్ణుఁజేయుఁ జికతిమ్మాధీశుతిమ్మాధిపున్.

శా. చండాంశుప్రభ! చిక్కతిమ్మయ తనూజా! తిమ్మ! విధ్వస్త పా
షండంబైన త్రిలింగభాగవతషష్ఠస్కంధ కావ్యంబు నీ
కుండకెక్కం జతురాననత్వగుణయుక్తుల్మిఱి వాణీమనో
భండారోద్ధత చూఱకాఱి బిరుదప్రఖ్యాతిసార్థంబుగన్.

ఈపద్యములనుబట్టి యీషష్ఠస్కంధము చికతిమ్మాధీశు కుమారుఁడైన తిమ్మప్రభువుని కంకితముచేసినట్లు తెలియుచున్నది. ఇతఁడేవంశమువాఁడో తెలియదు. గుంటూరుమండలమునందలి మంగళగిరినృసింహస్వామి యాలయమున క్రీ. శ ౧౫౨౦వ సంవత్సరమునాఁటి దొకశాసనముకలదు. (స్యూయెల్ సం ౨ పుట ౬౬) అది చికతిమ్మయ దేవునికుమారుఁడైన తిమ్మరాజు వ్రాయించినది. ఇతఁడు కృష్ణదేవరాయలకు సామంతుఁడో మంత్రియో యైయుండును. (స్యూయెల్ ౧ సం. పుట ౧౦౭). చినతిరుమలరాజులు. తిమ్మరాజులు మఱికొందఱు కలరు. కాని పద్యములోఁజెప్పినట్లు "చిక్కతిమ్మాధీశులతిమ్మయ్యలు మఱెవరును గాన్పింపలేదు. కావున నీశాసనకర్తయే షష్ఠస్కంధ కృతిభర్తయని యంగీకరింపఁదగియున్నది. అప్పకవి యీగ్రంథమునుండి లక్ష్యములను గైకొనియుండుటయే నీగ్రంథప్రాశస్త్యమునకుఁ దారాక్షణము.

ఈ తిమ్మయశాసనము లింకనుగలవు.

పోతనామాత్యుఁడు క్రీ. శ. ౧౪౯౦ ప్రాంతమున భాగవతమును రచియించి యుండునని యు నాప్రాంతమునే యాతఁడు దేహమునుజాలించియుండునని యు నాతనిచరిత్రమున వ్రాసియుంటిని. ఆతఁడు చనిపోయినపిదప షష్ఠస్కంధము శిథిలమైపోయినదనివిని యా

షష్ఠస్కంధము నీ గ్రంథమును రచించియుందురు. హరిభట్టుకూడ క్రీ. శ. 1810 ప్రాంతమునకే షష్ఠస్కంధమును రచియించియుండెను. కావున నీరాచమల్లువారి షష్ఠస్కంధము క్రీ. శ. 1810-1830 ప్రాంతమున రచితమైనదని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. ఈకవి లేక కవులనివాసము గుంటూరు లేక బళ్ళారిమండలమని చెప్పఁదగియున్నది. ఉదాహృతపద్యములనుబట్టి యీకవిత్వము సలక్షణమై రసవంతమై మనోహరముగానున్నదని చెప్పవచ్చును.

---

124 మలయమారుతము సర్వన్న

మలయమారుతము సర్వన్న షష్ఠస్కంధములోనిదని యీక్రింది సీసపద్యమును రామాపెద్దిగడజగ్గన తనప్రబంధరత్నాకరమునం దుదాహరించియుండుటచే నీతని పేరు తెలియవచ్చినది, ఈగ్రంథమిప్పుడెచ్చటను లభ్యమగుటలేదు. ఇతఁడు పదునాఱవ శతాబ్దివాఁడని నిశ్చయింపవచ్చును. పోతరాజకృత భాగవతషష్ఠస్కంధము శిథిలమగుటచే రాచమల్లుకవులవలెనే యీతఁడును షష్ఠస్కంధమును రచియించియుండవచ్చును.

సీ. పోడియావగనున్న వుదులు జక్కలివంక
నక్కట నెగసి గాశాడకున్నె,
సరిగామి నెంతయుఁ జఱులలోఁ బడనున్న
గిరులెల్ల నిఁక బెచ్చుపెరుగకున్నె,
పగిలి లోఁగరఁగెడు బంగారుకుండలు
తలకెక్క యటమీఁదఁ జెలగఁకున్నె,
కలఁగిన మాలూరిఫలము లింకిటమీఁద
గిట్టితి దీవులఁ బెట్టకున్నె,
గీ. సదు...గమైెననున్నతిఁ బాయవలసె
నక్కటా! మాకునని యవి యాత్మఁగుంద
మునుపు చింతాంధకారంబు మొనసె ననఁగ
నలినలోచన చనుమొనల్ నల్లనయ్యె. (?)

(ప్రబంధరత్నావళినుండి గ్రహింపఁబడినది.)

125 ఎఱ్ఱన

ఈతఁడాఱువేలనియోగి బ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; శ్రీవత్సగోత్రుఁడు; కూచనమంత్రికిని ముత్తమాంబికకును బుత్రుఁడు; అష్టభాషాకవితాపవీణుఁడు, నవఘంటసురత్రాణ బిరుదాంచితుఁడు.

ఈకని రతిరహస్యమను నామాంతరముగల కొక్కోకమును, రచించి కుంటముక్కుల మల్లమంత్రి కంకితముచేసెను. ఈమల్లమలక్రిసోదరునికుమారుడైన పిన్నభైరవామాత్యున్ప్రేరణముచే దిరుపతివెంకటేశ్వరునకు సకలనీతికథానిధానమనుగ్రంథమును గృతియిచ్చెను. మల్లమంత్రి తండ్రి భైరవామాత్యుఁడగుటచే నీతనిని జిన్నభైరవుఁడందురు. ఎఱ్ఱనకవి పురాణసారమను మఱియొకగ్రంథమునుగూడ రచియించెను. కాని యదియివ్వఁడెచ్చటను గన్పించుటలేదు. ఈపురాణసారమునకుఁ బిన్నభైరవామాత్యుఁడే గృతిభర్త.

కొక్కోకమునందుఁ గవితనుగూర్చి యిట్లుప్రాసికొనియున్నాఁడు.

సీ. శ్రీవత్సగోత్ర పవిసిద్ధస భూతి నా
పస్తంబసూత్ర పవిశస్త ఘనుఁడ
గురుదయాసిధి యైనకూచనమంత్రికి
నంగనామణి ముత్తమాంబికకును
దనయుండ సత్కవీంద్రసుమాన్యచరితుండ
శివకృపాసుజ్ఞాన శేఖరుండ
నారూఢవిద్యాచలానంద యోగీంద్ర
శిష్టపరిచార విశిష్టఘనుఁడ
నెఱ్ఱనామాత్యుఁడను సత్కవీంద్రహితుఁడఁ
గలితవాక్ప్రౌఢిఁ గొక్కోకకవివరుండఁ
జతురమతితోడ రతికళాశాస్త్రమిదియుఁ
దెనుఁగుఁగావింతు రసికులు వినుతిసేయ.

పిన్నభైరవామాత్యుఁడు తననుగూర్చి పలికినట్లు చెప్పుకొనిన సకలనీతికథానిధానములోని యీక్రిందిపద్యములవలనఁ గవివృత్తాంతము కొంత తెలియఁగలదు.

సీ శ్రీవత్సగోత్రవారిధి పూర్ణశీతాంశుఁ
డగు కూచమంత్రికి నాత్మజుఁడవు
వివిధాష్టభాషాకవిత్వ వాచాపౌఢిఁ
బూర్వకవీంద్రులఁ బోలినాఁడ
వఖిలపురాణేతిహాస కావ్యస్మృతి
చయము రచించినచారుమతివి
మాపినతండ్రియా మల్లమంత్రికిని
గొకోకకంబు చెప్పినకోవిదుఁడవు
రసికులభినుతిచేయఁ బురాణసార
మనుపమఁబుగ నాకిచ్చినట్టి పోడ
వట్లుగావున నొకటినిన్నఁగుఁ దలఁచి.
యిచ్చటికిఁ బిల్వఁబంచితి నెట్టినార్య
క. భావమునఁ దోఁచెఁగలియుగ
పావనభూపాలకథలు బంధురకావ్య
శ్రీవెలయ నాంధ్రభాషను
గావింపఁగవలయు సుప్రకాశతనాకున్.

కొకోకక కృతిపతియైన మల్లమంత్రి గజపతిచేఁ బాత్రిబిరుదమును గైకొనినట్లును నాజమానుఖానునిచేత వినుకొండ దుర్గమున కధిపతిగాఁ జేయఁబడినట్లును నీక్రిందిపద్యములోఁ జెప్పియున్నాఁడు.

సీ. హరిపదధ్యాన తత్పరుఁడు చండల మహా
లక్ష్మీప్రసాదైక లబ్ధవరుఁడు
రహి గజపతిమహారాయ లిచ్చినసమం
చితమహాపాత్ర పరిసిద్ధయశుఁడు
నాజమాఖానరాయనిచేత నొడయఁడై
వినుకొండ దుర్గ మేలినఘనుండు
కృతివననిక్షేప పృథుతటాకాలయ
తనయాది సప్తసంతానఘనుఁడు
మునిపరాశరగోత్ర సంజనితుఁడార్య
సేవ్యతిరువెంగళాచార్య శిష్యుఁడనఘ

మంత్రి పెరుమాళ్లకొమ్మయు, మనుమ, యోబ
మంత్రి తెలగయ, భైరవమల్లమంత్రి
సకలనీతికథానిధానకృతి పేరకుఁడగు పినభైరవామాత్యుఁడు
కొండపల్లి దుర్గాధిపతియై నట్లీకిందిపద్యములవలన దెలియుచున్నది.

సీ. ప్రభవించె నేపీటఁ బర్వతాగ్రంబున
నరిగెరిశ్వరుఁడు శ్రీనాయకుండు
వసిఁగుంచె నేపీట వర్ణితశాలాంత
రమున మూలస్థాన రాజమౌళి
యుదయించె నేపీట నుత్తరాశాతట
భూషణీకృతనింబ పుట్టలాంబ
వరియించె నేపీట వలదిశాకోణంబు
నందు గుబ్బటలమైలారమూర్తి
వినుతి గాంచె నేపీటను విప్రరాజ
శ్రేష్ఠశూదాది బహువిధవర్ణసమితి
యట్టిపురరత్న మొప్పుభవ్యాంబుజాత
మండితామరతరువల్లి కొండవల్లి.

క. ఇటువంటి కొండపల్లీ
పుటభేదన మంత్రిమకుటభూషణ మరిరా
ట్కటకవిభేదన ఘటనో
ద్భటుండు కుంటముక్కల పినభైరవుఁడొప్పున్.

మల్లమంత్రి వంశవృక్షమీకింది పద్యములవలనఁ దెలియును.

సీ. మునివరాశరగోత్ర ముఖ్యుఁడగు గుంటు
వలిపెరుమళిరాజు భాగ్యమూర్తి
యారాజవర్యున కాత్మ్రజుండై యొప్పు
గురుధైర్యనగరాజు కొమ్మరాజు
కొమ్మయమంత్రికిఁ గూర్మినందనుఁడయ్యె
మనుమయామాత్యుఁ డమాత్యమౌళి
యామనుమయ్యకు నవతరించిరి మెండు
కొండూరుచిట్టిన కోవిదుండు

గీ. పొసఁగ నోబళమంత్రి తత్పుత్రుఁడయ్యెఁ
దెలగయామాత్యుఁ డష్టదిగ్దీపకీర్తి
యట్టితెలగయ్యకును బుట్టె నసమయశుఁడు
భైరవామాత్యుఁ డరిమంత్రిభంజనుండు.

గీ. ఘనులు నాచనసోమన కాళవాస్తి
మంత్రిగోవన సింగనామాత్యవరులు
తమ్ములుగ రూపకీర్తి పరితాపములను
బ్రిబలె నిల కుంటుముక్కలభైరవుండు

ఆ. అట్టిభైరమంత్రి కనుకూలభాగ్య సౌ
భాగ్యగరిమ వెలయుఁబత్నియయ్యె
నక్కమాంబ. తనయులనఘుల నలువురఁ
గనియె గుణసముచ్చలనుచు బొగడ

శ. వారెవ్వారని గంగన
ధీరుఁడు పెదమల్లనయును దీప్తయశశ్శ్రీ
ధారుఁడు మల్లామాత్యుఁడు
భైరవుఁడుననంగ నఖిలభాగ్యోన్నతులై.

పైసీసపద్యములో వర్ణింపఁబడిస వంశవృక్షమంతయు "హరిపదధ్యాన" యనుసీసపద్య గీతమందలి తుది రెండుచరణములలో "మంత్రి పెరు మాళ్ళకొమ్మ్రియ మనుమయోబమఁత్రి తెలగయభైరవ మల్లమంత్రి" యనికూర్చియున్నాఁడు

పైసీసపద్యములో "గుంటుపలి" వారనియున్నది ఇదిపొరపాటో విలేఖకునికృత్యమో చెప్పఁజాలను. గుంటుముక్కలయని సవరించుటకు యతియంగీకరింపదు. గుంటుపలివారు కుంటుముక్కలవారైనారని యనరాదు. వారు సందఁరీకులు వీరాఱువేలవారు.

ఈపద్యము పరిక్షిప్తమనరాదు ఇందలిపేరులు మరియొకపద్య మందలినామములతో సరిపోవుచున్నవి. "కుంట-ముక్కలపెరుమాళ్ళ పుణ్యమూర్తి" అనిసవరింపనలసి యుండునని తోఁచుచున్నది.

కొకొక్కముదితపరితిలోఁ గవితండిపేరు మాచనయని యున్నది. అదిపొరపాటు కూచనయని యుండవలయును.

కొక్కొక కృతిపతియైన మల్లమంత్రికిఁ దిరుమల తిరువెంగళా చార్యుఁడు గురువైనట్లీ కింది పద్యభాగమువలనఁ దెలియుచున్నది.

క. తిరుమల తిరువెంగళ
పరమకృపాబ్ధివిభవ భాగ్యాత్మనకున్.

నాచన, సోమనలనువారు మల్లమంత్రికిఁ బినతండ్రిలు. నాచన సోముఁడను మహాకవికిని వీరికిని సంబంధము లేదు.

సకలనీతికథానకృతి పేరకుఁడైన పినభైరవుఁడు మల్లమంత్రికిఁ బెద్దయన్నగారగు గంగన్నకు దనయుఁడైనట్లీ కింది పద్యమువలనఁ దెలియుచున్నది.

"శ్రీమహితరూప పదసేవితనురేంద్రా!
క్షేమకరతల్పగత శేషగతశోభా!
భామహితగంగవిభు భైరవ! సుధీహృ
ద్రామ తిరువేంకట నిధానజగదీశా!

ఈపినభైరవునకుఁగూడ పాత్రిబిరుదమున్నట్లుగ్రంథాదినున్న యీక్రింది పద్యము చెప్పుచున్నది. పాత్రిమహాపాత్రి బిరుదములు ఒరిస్సాపభువులగు గజపతులవలననే బ్రిసాదింపఁబడు చుండినట్లు శాసనసాక్ష్యమున్నది.

ఉ. శ్రీలలనాధినాథుఁడత సీకుసుమాంచితమూర్తి యుష్టది
క్పాలకిరీటరత్నరుచి భాసిపదాబ్జుఁడు మిత్రిసర్వభూ
పాలుని గుంటముక్క పినభైరవపాత్రిని నేలుసత్కృపా
లోలుఁడు వేంక టేశ్వరుఁడు లోకమునెప్పుడుఁ బ్రోచుఁగావుత.

మల్లమంత్రికి గురువగు తిరువెంగళాచార్యుఁడే యీపినభైరవునకుఁ గూడగురువై నట్లీకింది పద్యమువలన నూహింపవచ్చును.

క. గురుశేఖర ప్రిభావుఁడు
తిరుమలయాచార్యుఁ డాత్మ దేశికుఁడన సు
స్థిరకీర్తి సప్తసంతతి
ఎరుఁడగుచినభైరవుండు వ్రితిదివసమునన్.

ఈచినవైరవునకు సకలనీతికథానిధాన రచనమునాఁటికి మల్ల మంత్రి యనుకుమారుఁడుండిన ట్లీకింది పద్యమువలనఁ దెలియుచున్నది.

క. వనితాజనకందర్పుఁడు
ఘనదాన ఘనాఘనంబు కమనీయవిభా
దినకరుఁడు కుంటముక్కల
పినవైరవమల్లమంత్రి పృథుతరకీర్తిన్.

ఈకవికాలమును నిర్ణయించుటకు రెండాధారములు కన్పట్టుచున్నవి. కొకోకమునలో "రావిపాటి తిప్పరాజును సకలనీతికథానిధానములో శ్రీనాథునిఁ బూర్వకవులుగా నుతించియుండుటచే నితఁడు క్రీ శ. ౧౪౫౦ కిఁ దరువాతివాఁడనుట స్పష్టము. ఈతనిగ్రంథములకుఁ గృతిపతులైన వారిరువురును గజపతులచేఁ బాత్రీకృతములనందినవారగుటచేఁ గృష్ణా, గుంటూరుమండలములలో గజపతులు పాలకులుగానున్నకాలములో నీతఁడున్నాఁడనుట నిశ్చితమైనవిషయము. గజపతులు క్రీ.శ. ౧౪౭౦ మొదలు శ్రీకృష్ణదేవరాయలు కొండపల్లి దుర్గములను జయించు (౧౫౧౫) వఱకు వినుకొండ ప్రాంతములయందున్నవారు. కావునఁ గవియీకాలమునందుండి యీకావ్యములను రచియించెనని స్పష్టముగాఁ జెప్పవచ్చును. పినవైరవునకంటె మల్లమంత్రి యిరువదేండ్లు వయసునఁ బెద్దవాఁడై యుండును. క్రీ. శ. ౧౪౮౦ ప్రాంతమునఁ గొకోకమును ౧౫౦౦ ప్రాంతమున బురాణసారమును సకలనీతికథానమును రచియించియుండునని తలంపవలసియున్నది. ఈమంత్రిలిరువురును బురుషోత్తమగజపతికాలములోనుండియుందురు. ప్రతాపరుద్రగజపతి కాలములోఁ గూడఁ గొంతకాలముండిన నుండియుండవచ్చును.

పినవైరవుఁడు తిరుపతియందలి పాపవినాశతీర్థమున నొకగండశైలమును స్థాపించిన ట్లీకింది పద్యమువలనఁ గన్పట్టుచున్నది.

క. పాపవినాశనతీర్థ
వ్యాపారనిదర్శితాఘ వారణలీలా
టోప ఘనగండశైల
స్థాపిత వేంకటగిరీంద్రసదనస్థితికిన్.

కుంటముక్కలవారి శాసనములు నాకుఁగన్పట్టలేదు.

వినుకొండ, కొండపల్లిరాజ్యములను బరిపాలించిన యిరువురు నియోగి బ్రాహ్మణప్రభువు లీతనిగ్రంథములకుఁ గృతిపతులగుటచే నీకవి గుంటూరుమండలములోని కొండవీటిసీమవాఁడయిన ట్లూహింపఁ దగియున్నది.

ఈతఁడు రచించిన రతికళాశాస్త్రము సంస్కృతమున వైద్య దత్తునిచే రచియింపఁబడిన కోకోక్తమున కాంధ్రీకరణ మైనట్లీ క్రింది పద్యమునఁ దెలియునగును,

క. శ్రీవైద్యదత్త కౌతుక
భావిత కోకోక్త సత్ప్రబంధనిగుంభ
పావీణ్యాధివ కల్పక
లావాక్యము లెఱు గుతెఱఁగులరయఁగవలయుఁ.

వైద్యదత్త పండితునకీగ్రంథరచనమువలనఁ గోకోకకవియనిపేరువచ్చి నది. దీనినాంధ్రీకరించుటచే దానును గోకోకకవియైనట్లు "గోకోక కవివరుండ" నని యితఁడు వ్రాసికొనియున్నాఁడు

రతికళాశాస్త్రవిషయము లిందు విపులముగా వర్ణింపఁబడినది. కవిచరిత్రకారు లగుశ్రీ వీరేశలింగముపంతులుగారు"దీనికవిత్వము హృద్యముగానే యున్నను, నీతిమంతులు చదువఁదగివగ్రంథము కాదు" అనివ్రాసియున్నాఁడు. "నీతిమంతులు"అనువాక్యమునకు బదులుగా "దుర్బలహృదయు లగుయువకులు" అనియుండిన సముచితముగా నుండును. లేకున్న కృతికర్తయుఁ గృతిభర్తయుఁ దుదకు వైద్యదత్తపండితుఁడును గూడ నీతిమంతులు గారనిచెప్పవలసివచ్చును. శాస్త్రమే నాశనమయి పోవును.

ఇతనికవిత్వము పొందికయై సరసజనహృదయంగమమై యున్నది. శైలితెలియుటకై కొన్నిపద్యముల నిట నుదాహరించుచున్నాఁడను. ఈగ్రంథము ముద్రితమై రహస్యప్రచారమునం దున్నది. కోకోకము

చ. యతివర వాక్యధేనువుల నప్పటికప్పటి కర్థమగ్ధముల్
బితికి మధించి పద్యరుచి భీరుమనోహరభోగ్యముల్

శతముఖుఁ డాదిగా సురలు సన్నుతిఁ జేయఁగ నొప్పసారము
న్నతముగఁ జేసినాఁడ గవినాథులు చేకొనుఁ డాత్మవీథులన్ ౧౮.

పీ. పరిజన వాహన పశుపికశారికా
సారసంరక్షణ సలుపవలయు
గురుజనములయెడఁ బరమభక్తివహించి
చెప్పునూడిగమును జేయవలయు
సవతిపట్టున మపోసౌజన్యయై కూర్మి
సోదరిమాఱుగాఁ జూడవలయు,
సవతిబిడ్డలఁ గాంచి సంతసిల్లుచుఁ
దనదుబిడ్డలవలెఁ దలపఁవలయు

మగఁడు పరదేశమరిగిన మంగళింపు
సూత్రిమేగాని శృంగారమాత్రిముడిగి
యత్తమామల చేరువయందుఁ బాన్పు
నందు శయనింపవలయుఁ గులాంగనకును.

ఆ. ద్రాక్షపండు మణుఁగుదామర దండోత్ప
లంబు విష్ణుకాంతలఁ దగఁ గూర్చి
నాలుగవదినంబు పాలతో సేవింప
గర్భమూ నిఁకెట్టికాంతకైన.

సకలనీతికథావిధానము:—

ఉ. ఆవసునాధినాథుఁడు ప్రియంబున ముందట భూమిఁ గాంచె గో
దావరివారిమగ్న జనితాఘనకల్మషతాపి విస్ఫుర
ద్జ్ఞానకృశానుతీవ్రపరిదాహముఖాగణదహ్యమానకా
ష్ఠావనదృష్టి మేఘపటలస్ఫుటభాద్రపదాది శర్వరిన్.

ఉ. ఊరక యేలయుండ మన మోహకరత్నమ! యస్మదీయసం
చారవినోదముల్ కలసి సల్పుద మన్నఁ దొలంగు చేరకో
కీరమ పూరుషు ల్బహులకిల్బిషచాగు లసత్యభాషణుల్
కూరిములు వారితోడ నొడగూడి మనంగలరే వధూమణుల్.

ఉ. పెట్టియవట్టికో ననుచు భిక్షకుఁ డేటికి వచ్చి యందుఁజూ
పట్టెడు పెట్టెవట్టుకొని పార్థివమరంబున కేగుదెంచి యా
పెట్టియ కట్టువిప్ప బటుభీకరబుభుక్షము భిక్షుకాధమున్
బట్టి భుజించె నిష్టములు భాగ్యవిహీనుల కేలఁ గల్గెడున్.

చ. పనసరసాలపాట లులపాటిగ నుత్తమమధ్యమాధమల్
వినఁబడు బువ్వులేకయు ఫలించియుఁ బూచి ఫలంబు నొందియున్
ననిచి ఫలంబు లూరక వినాశముఁ బొందినయట్టిపోలికన్
మును ఫలమిచ్చి పూచి ఫలముల్ ఘటియించియుఁ బూచి పండియున్.

ఈగ్రంథాము దిగతపగితులు మదరాసుపాచ్యలిఖిత పుస్తకభాం డాగారమునందున్నవి. పురాణసారమునుగూర్చి యొకానొకపండితుడు వ్రాసినవ్యాసమును జదివియున్నట్లు జ్ఞాపకముగ నున్నది. కాని యిప్పుడు స్మరణకు వచ్చుటలేదు.

ఈకని యనేకసంస్కృతనీతిశ్లోకముల నాంధ్రీకరించి, యీగ్రంథమునఁజేర్చియున్నాఁడు. మచ్చునకైదాఱుపద్యముల నీకిందనిచ్చెదను.

గీ. కన్నె రూపుఁ గోరు కనకంబుఁ గోరును
తల్లిచదువుఁ గోరు తండ్రి బంధు
జనము కులముఁ గోరుసౌఖ్యభోజన మిల
జగతిగోరు నిదియ జగతి నురువు.

క. తనయింట మూర్ఖపూజ్యుఁడు
తనయూరం బగ్రిభువుపూజ్యతముఁడగు రాజున్.
తనభూమి పూజితుం డగు
వినుపూజ్యులు సకలమునకు విద్వాంసుల్.

క. తేలునకుఁ దోక విష మగు
వ్యాళమునకుఁ బండ్లవిషము వనమక్షికకున్
బోలంగ శిరము విషమగు
కాలినఖలునకునువిషము కాయం బెల్లన్.

క. సుతుకడకు గురువుకడకున్
సతికడకున్ వేల్పుకడకు జనపతికడకున్
పతికడకుఁ బ్రియముగోరెడు
నతఁ డూరక రిత్తచేత నరుగుట దగునా?

మల్లమంత్రికి చండలాంబ యిలువేల్పుఅయిన ట్లీశ్లోకిందిపద్యము వలనఁ దెలియుచున్నది. ఈదేవి యేయూర నున్నదియో తెలిసెనేని, కుంటముక్కలవారి నివాసమూ దెలియును. గాని యీయమ్మవారి నివాసస్థానము తెలియలేదు కుంటముక్కల యొకగ్రామమని తోఁచుచున్నది' కాని యది యెచ్చటనున్నదియుఁ దెలియరాలేదు.

గీ. సన్నతావాస జగదాంబ చండలాంబ
తనకు నిలువేల్పుగా భూమిఁ దనరినాఁడు
గజపతియు నశ్వపతియును గారవింప
మహిని విలసిల్లె భైరవమల్లమంత్రి.

ఆజమాఖాను, గజపతులయెద్ద యుద్దండఖాను మొదలగువారి వలెనే సేనానాయకుఁడుగానో పరిపాలనాధికారిగనో నుండియుండును. ఆతనిగూర్చిన వివరముల నెఱుంగవలసియున్నది.

---

126 వెన్నెలకంటి సూరనార్యుఁడు

ఈతఁడు నియోగిబ్రాహ్మణుఁడు ఆపస్తంబసూత్రుఁడు; హారితసగోత్రుఁడు: అమరయామాత్య పుత్రుఁడు సూరనార్య పౌత్రుఁడు ఈతఁడు విష్ణుపురాణమును దెనిగించి పంటరెడ్డికులజుఁడగు రాఘవరెడ్డి కంకితము చేసెను కృతిపతి పలికినట్లుగా గవితనుగూర్చి యిట్లుచెప్పి కొనియున్నాఁడు

ఉ. ఈనిఖిలంబు మెచ్చ నమరేశ్వరదేవుఁడు చూడఁ గృష్ణవే
ణీనది సాక్షిగా ననికినిల్చిన రావుతుఁగేసభూవిభుం
గానకుఁదోలి వెన్నడిచికాచిన వేమయయన్నపోతభూ
జానికిసత్ప్రబంధము లొసంగిన వెన్నెలగంటివారిలోన.

సీ. భవ్యచరిత్రి నాపస్తంబ మునినూత్రి
శుద్ధసారస్వత స్తోత్రిపాత్రి
హారితసగోత్రి పవిత్రి నాంధ్రిభాషాకావ్య
రచనాభినయ విశారదుఁ బ్రిబంధ
కర్తను వెన్నెలకంటి సూర్యుని మనుమనిఁ
జెరుకూరి యమరయమంత్రి
సత్పుత్రునాశు విస్తార విచిత్రిమా
ధుర్యకవిత్వచాతుర్యశీలు

తే. నిజకులాచార మార్గైకనిపుణుఁబరమ
సాత్వికోదయ హృదయు వైష్ణవపురాణ
వేది సారస్వవిద్యాప్రవీణు సుకవి
మాననీయుని సూరనామాత్యకవిని

క. నన్నుఁ బిలిపించి పెద్దయు
మన్నించి గురూపచారమార్గంబులు సం
పన్నములుచేసి వినయము
దన్నెంతయుఁ బోర్చిదిసేయుఁ దగ నిట్లనియెన్.

క. నీవిప్పుడాంధ్రీభాషం
గావించుచు నున్న చంపుకావ్యమ్మగు నీ
శ్రీవిష్ణుపురాణము నా
కేవలయు మదీయకీర్తి యిలలో నెగడెన్

క. క్షితిలోనఁ బసిఁడి పరిమళ
యుతమై రత్నమును గూడియున్నట్లు సుమీ
కృతిశ్రీవిష్ణు పురాణము
కృతికర్తవు నీవు నేను గృతిపతినగుటన్

పైపీసపద్యములోఁగవి తండ్రిపేరు 'చెరుకూరి' యమరయామాత్యుఁడని యున్నది. ఆయమరయ్య కొన్ననాళ్ళు చిరుకూరునందుండుటచేఁ గాఁబోలు చెరుకూరి యమరయయని యాతనికిఁ చేరువచ్చియుండును. వెన్నెలకంటివారిలో నింకొకయమరయ్య యుండుటబే నాతనికి నీతనికి భేదము తెలియుటకై యీతనిని చెరుకూరి యమరయ యని పిలుచుచుండెడివారని యూహింపఁదగి యున్నది. అంతియేకాని చెరకూరి యనునది గృహనామమునని తలంపరాదు. గద్యలోఁ జెరకూరి శబ్దమును విడిచివేసి "ఇది శ్రీమదమరనామాత్య పుత్రహరితసగోత్ర పవిత్రసుకవిజనవిధేయ వెన్నెలకంటి సూరయనామధేయ" అనియున్నది.

విక్రమార్కచరిత్రమును రచించిన జక్కయకవి చారిత్రమున నొక వెన్నెలకంటి సూర్యునిఁ గూర్చి చర్చించియున్నాఁడను. ఆసూర్య డు విష్ణుపురాణకృతి కర్తయగు సూరనార్యుని పితామహుఁడని గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారు కవిజీవితములలోవ్రాసియున్నారు. ఆసూర్యునకు, ఈసూరనార్యుఁడు మనుమని మనుమఁడని బ్రి.శ్రీ. వీరేశలింగముపంతులుగారు కవులచరిత్రములో నుడివియున్నారు. ఈవిషయమును విమర్శించుటకు బునరుక్తియైనను బాఠకులసౌకర్యము కొరకు విక్రమార్కచరిత్రమున వెన్నెలకంటి సూర్యునిఁగూర్చి చెప్పఁబడినపద్యము నీకింద వ్రాయుచున్నాఁడను.

ఉ. వెన్నెలకంటి సూర్యుఁడు వివేకగుణాఢ్యుఁడు వేదశాస్త్ర సం
పన్నుఁడు రెడ్డివేమ నరపాలకుచేత మహాగ్రహారముల్
గొన్నకవీంద్రకుంజరుఁ డకుంఠితతేజుఁడు పెద్దతండ్రిగా
ననుతిగన్న సిద్ధనకు సంతతదాన కళావినోదికిన్.

ఈపద్యములోఁ జెప్పఁబడిన వేమనరపాలకుఁడనఁగా క్రీ. శ. 1320 మొదలు 1350 వరకును గొండవీటిరాజ్యమును బరిపాలించిన పోలయవేమారెడ్డి యని వీరేశలింగంపంతులుగారు వ్రాసియున్నారు.

విష్ణుపురాణకర్త. పైనివ్రాసిన ఈనిఖిలంబుమెచ్చు అనుపద్యములో ననపోతారెడ్డికి వెన్నెలకంటివారిలో నెవరో యొకకవి పరిబంధములను గృతియిచ్చినట్లు చెప్పియున్నాఁడేకాని ఆకవిపేరెవరో చెప్పలేదు. ఈపేరుచెప్పఁబడనికవియును జక్కయకవి చరిత్రములోఁ "వెన్నెలకంటి సూర్యుఁడు" అనుపద్యములోఁ నుదాహృతుఁడైన సూర్యుఁడును ఒకవ్యక్తియే యని బ్రీ. శ్రీ వీరేశలింగము పంతులుగారు తమకవుల చారిత్రములో నీకిందిమాటలలో వ్రాసియున్నారు.

ఈ రెండుపద్యములలోను వర్ణింపఁబడిన వెన్నెలగంటియత్తఁడొకఁడే యనుటకు సందేహము లేదు. మొదటిపద్యములో 'వేమనరపాలకుచేత మహాగ్రహారముల్ గొన్నకవీంద్రకుంజరుఁ'డనియు, రెండవపద్యములో "వేమయయన్నపోతభూజానికి నత్రబంధము లొసంగిన వెన్నెలగంటివా"రనియుఁ జెప్పఁబడియున్నను, వేమారెడ్డియు నాతనిపుత్త్రుఁడైనయనపోతరెడ్డియు నేకకాలమునందే యుండినందున వెన్నెలకంటిసూరయ్య తండ్రికొడుకులకిద్దఱికిని బ్రబంధము లంకితము చేసి బహుమానము లొందియుండవచ్చును. అంతేకాక యనపోతరెడ్డి దండనాథుఁడుగా నుండి తండ్రిజీవితకాలములోనే ప్రసిద్ధి చెందియుండెనని యెల్లాప్రెగడ హరివంశమునందు స్పష్టముగాఁ జెప్పఁబడియున్నది. వేమారెడ్డి హూణశకము 1320 వ సంవత్సరము మొదలుకొని 1349 వ సంవత్సరమువఱకును, ఆతనిపుత్త్రుఁడైనవేమయ యనపోతారెడ్డి 1350 వ సంవత్సరము మొదలుకొని 1861 వ సంవత్సరమువఱకును రాజ్యముచేసినందున వారియాస్థానమునం దుండినకవి

వెన్నెలగంటి సూరన్న యాకాలమునందే నిస్సంశయముగా నుండిన వాఁడు. ఈకవి రచియించి ననపోతరెడ్డి కంకితముచేసినప్రబంధము లేవో తెలిసినవి కావు.

మనలో సాధారణముగా తాతపేరు మనుమనికి పెట్టుచుండుట యాచార మయినందునఁ విష్ణుపురాణమును రచించినయీసూరన్న పయిసూరన్నకు మనుమఁడో మనుమనిమనుమఁడో యయియుండ వలెను. ఈకవి తానుఅనపోతరెడ్డికి ప్రబంధము లోసంగిన వెన్నెలగంటి వారి వంశజుఁడ ననియు వెన్నెలకంటిసూర్యునిమనుమఁడ ననియు వేఱు వేఱుగఁ జెప్పుకొనుటచేత నీతఁడు వేమారెడ్డికాలములొనున్న సూర న్నకుమనుమనిమనుమఁడగుట స్పష్టము. కవి మొదటిసూరన్న కయిదవ తరమువాఁ డగుటచే నిరువురకును నూఱుసంవత్సరములకంటె నెక్కుస వ్యత్యాస ముండియుండవలెను. కాఁబట్టి యీకవి 1460 వ సంవత్సర మునకును 1480 వ సంవత్సరమునకు నడిమికాలములో నుండినట్లు నిశ్చ యింపవలసియున్నది." పంతులుగారు వ్రాసినయీయాయంశములన్నియు నూహాజనితములే కాని, యొకయాధారము ననుసరించి వ్రాసినవికావు పంతులుగారియూహ సత్యమైనను కావచ్చును. అట్లుగాక వారిరువు రును వేఱు వేఱువ్యక్తు లైనను కావచ్చును. విష్ణుపురాణకర్త, అనపో తారెడ్డికి సత్సంబంధములొనంగిన వెన్నెలకంటివా రని మాత్రమే చెప్పెను. కాని వేమారెడ్డియొద్ద నగ్రహారములను గైకొనినసంగతిని గూర్చి యేమియుఁ జెప్పలేదు. వారొక్కరే యైనను నిర్వ్యైనను విష్ణు పురాణకర్త యైనసూరనార్యునికి తాత గాని, యాతనితాతగాని పై పద్యములలోని సూర్యులలో నెవఁడును గాఁడు. వీరు వారికంటె భిన్న లు. వేమారెడ్డివలన నగ్రహారములను బడసిననసూర్యుఁడు గాని, అన పోతారెడ్డికిఁ బ్రబంధములొనంగిన యాతఁడుగాని విష్ణుపురాణకర్త యొక్క పితామహుఁడో పితామహుని పితామహుఁడో యై యున్న యెడల నావిషయమును బైపద్యములో నాతఁడు స్పష్టముగాఁ జెప్ప యుండును. అట్లుచెప్పక అనపోతారెడ్డికి ప్రబంధము లొనంగినవెన్నె లకంటినారిలో నని యనిర్దిష్టముగా చెప్పుటేల? అట్టివెన్నెలకంటి వారివాఁడ ననిచెప్పుకొనుటకై మాత్రమే కవి యాపద్యమును వ్రాసి

యుండె ననుట స్పష్టము. అందుచే నాప్రబంధకర్తకును విష్ణుపురాణ కర్తకును నడుమఁ గొన్నితరములు గడచియుండు నని భావింపవలసి యున్నది. ఎన్నితరము లనువిషయమును వేఱుమార్గమునఁ దెలిసికొన వలయును. ఒకప్పు డీసూరన యాతనివంశపరంపరలోనివాఁడు కాక, వెన్నెలకంటివా రనిగృహనామముగల మరియొకవంశీయుఁ డైనఁగావ చ్చును. మనసూరనార్యుఁడు విష్ణుపురాణమును పంటరెడ్డివంశసంజా తుఁడును యానపాలగోత్రుఁడు నైనరాఘవరెడ్డి కంకితముచేసె నని పైనిచెప్పియుంటిని. ఈరాఘవరెడ్డి అనవేమారెడ్డివంశీయుఁ డనివిష్ణు పురాణమునం దీక్రిందిపద్యములలో నున్నది.

ఆ. అట్టిపంటకులంబునందు నేడవచక్రి
వర్తి యున్న వేమవసుమతీశుఁ
డుద్భవించి కీర్తియును సత్ప్రతాపంబు
నెసఁగ భూమి నెల్ల యేలుచుండె.

క. తనబ్రితుకు భూమిసురులకుఁ
దనబిరుదులు పంటవంశధరణీశులకున్
దననయయును భూమిప్రజలకు
ననవేమన యిచ్చెఁ గీర్తి నధికుం డగుచున్.

ఈపద్యములనుబట్టి రాఘవరెడ్డి అనవేమారెడ్డి వంశములోనివాఁ డని కవి చెప్పనుద్దేశించినట్లు తెలియుచున్నది. విష్ణుపురాణ చతుర్థాశ్వా సాంతసద్యమునఁ గృతిపతిని "అనవేమక్షితిపాన్వయోత్తమ" అని సం బోధించియుండుటచే రాఘవరెడ్డి యనవేమునివంశీయుఁ డనిచెప్పు టయే కవియుద్దేశమైనట్లు స్పష్టపడుచున్నది. కాని యనవేమారెడ్డి కిని యీరాఘవరెడ్డికిని గలసంబంధమునుగూర్చి కవి యేమియుఁజె ప్పక, యీక్రిందిపద్యములలో రాఘవరెడ్డి పూర్వులను జెప్పుచు "ఆ పంటవంశమున"అని ప్రారంభించియున్నాఁడు. చూడుఁడు.

క. ఆపంటవంశమునఁ గుల
దీపకుఁ డగులింగశౌరి తేజోధికుఁ డై
యేపారెఁ గీర్తిలక్ష్మికిఁ
బ్రాపై తొల్లింటిరెడ్డిరాజులకరణిన్.


క. ఘనుఁ డాలిఁగారెడ్డికిఁ
దనయుఁడు కీర్తిప్రతాపధాముఁడు తేజో
ధనుఁడై పేరమరెడ్డి సు
జనవినుతుఁడు పుట్టె భాగ్యసంపద వెలయన్.

క. పేరుగల లింగయప్రభు
పేరన కుదయించె సుతుఁడు పెంపున్ సొంపున్
బౌరుషము యశముగల త
మ్మారెడ్డి సమస్తజనులు ప్రస్తుతిసేయన్.

క. ఆతమ్మక్షితిపాలుఁడు
పాతివ్రత్యమున సకలభాగ్యశ్రీలన్
సీతకుఁ బ్రతివచ్చిన వి
ఖ్యాతగుణాలంబ మాచమాంబ వరించెన్.

తే. ఆవధూటికి సుదయించి రమితగుణస
మగ్రవైభవు లత్యంతమహితయశులు
బసవశౌరియు నన్నయప్రభువరుండు
లింగవిభుఁడు ననంగ నుత్తుంగయశులు.

ఈపద్యములనుబట్టి విష్ణుపురాణకృతిభర్త యగురాఘవరెడ్డి వంశవృక్షమునీక్రింద నిచ్చుచున్నాఁడను.



పంటరెడ్లలో ననవేమారెడ్డి ప్రఖ్యాతిపురుషుఁడగుటచే నా తనివంశమువాఁడనిచెప్పుటయే కవి యుద్దేశమైనట్లు "ఆపంటవంశమున" అనుపద్యమువలన మనము గ్రహింపఁదగియున్నది. అనపో తారెడ్డికిఁ బ్రిబంధము లొసఁగిన వెన్నెలకంటివారివంశీయుఁడనని తననుజెప్పుకొనినట్లే కవి కృతిపతినిగూడ "అనవేమక్షితిపాన్వయో త్తముఁ"డైనట్లు వర్ణించియున్నాఁడేకాని నిజముగా నీరాఘవరెడ్డి యన వేమారెడ్డి ప్రత్యక్షవంశము లోనివాఁడు కాఁడు. అనవేమారెడ్డి కీరా ఘవరెడ్డి దౌహిత్రవంశములోనివాఁడేమోయని కొందఱు సందేహిం చిరి. కాని యందును సత్యము లేదు. బ్రి.శ్రీ. వీరేశలింగముపంతులు గారు శ్రీనాథచారిత్రములో "అనవేమమహీపాలునికిఁ బుత్రసంతతి లేదు. ఒక్కకుమారితమాత్ర ముండెను. ఆమె భక్తేశ్వరచోళన్పా లపుత్రుఁడైనభీమన్పాలునకు భార్యయయ్యెను"అని వ్రాసియుండిరి. ఈవాక్యమువలన, ననవేమారెడ్డికిని, రాఘవరెడ్డివంశమునకును బ్రి త్యక్షసంబంధము లేదని ధ్రువపడినది కాదా!

పోలయవేమారెడ్డి యొక్కయు నాతనిసోదరులైన మాచారెడ్డి అన్నారెడ్డి, మల్లారెడ్డి యనువారల యొక్కయు వంశవృక్షములను, ఎట్టాపెద్దగడ శ్రీనాథాదికవుల చారిత్రములలో నిచ్చియున్నాఁడను. వానిలో నెక్కడను లింగారెడ్డిపేరు లేకపోవుటవలన నీవంశమునకును, వేమారెడ్డి వంశమునకును సంబంధమే లేదని తోఁచుచున్నది. విష్ణు పురాణకృత్యాదియందు "రావూరి రాఘవరెడ్డి, రావూరి పేరయతమ్మ విభుఁడు" అనివర్ణించియుండుటచే గృతిపతిగృహనామము రావూరి వారని స్పష్టమగుచున్నది. వేమారెడ్డి గృహనామము దేనటివారు కావున వారికిని వీరికిని సజాతీయ సంబంధముతప్ప దాయాదిసంబంధ ములేదని చెప్పవచ్చును. కావున వేమారెడ్డినిబట్టి కృతిపతికాలనిర్ణయ ముచేయ యత్నించుట వ్యర్థప్రయాసము.

వేమారెడ్డి, అనపోతారెడ్డి ప్రభువులకాలములోనున్న వెన్నెలకంటి సూర్యునిబట్టి కాలనిర్ణయముచేయుచు గురజాడ శ్రీరామమూర్తి పం తులుగారు కవికాలము క్రీ.శ. 1378_1428అనియును వీరేశలింగముపం తులుగారు 1460_1480 అనియును నిర్ణయించి యున్నారు. కాని ఆనిర్ణ

యము సరియైనదికాదు. ఆవెన్నెలకంటి సూర్యునకును విష్ణుపురాణ కర్తకును తాత-మనుమలసంబంధము ధ్రువపడనవుడు, ఆసంబంధముపై నాధారపడిన కాలమును సరిగానుండదు కదా!

వెన్నెలకంటి వెంకటాచలకవి తన శ్రీకృష్ణ విజయప్రబంధమున నీసూరనార్య నీవిధముగ నుతించియున్నాఁడు.

సీ. సూరపకాంతిచే సూర్యప్రకాశుండు
వేదాదివిద్యల వెలసినాఁడు
విష్ణుపురాణంబు వేడుకఁదెనిఁగించి
విమలయశంబున వెలసినాఁడు
రావూరి బసవన్న రమణతోసిచ్చిన
యలమొగుళ్ళూ రగ్రహారమందె
వెలుగోటి తిమ్మభూవిభునిచేఁ గొనియెఁ
దానాందోళికాచ్ఛత్రిమగు పదవిని

తే. కవితపుట్టిల్లు వెన్నెలకంటి యిల్లు
ననెడు పౌరుషనామధేయంబు నిలిపె
సరసగుణములు గలిగినసాధుసుకవి
మాననయుండు సూరనామాత్యవరుఁడు

ఈపద్యము నుదాహరించుచు శ్రీరామమూర్తి పంతులుగారు కవికాలము క్రీ శ. 1378_1428 అని నిర్ణయించినారు. ఈపద్యమునే యాధారముగాఁ గైకొని విష్ణుపురాణ ముద్రితప్రతికిఁ బీఠికవ్రాసిన శేషాద్రిరమణ కవులు పైపద్యములోఁ జెప్పబడిన వెలుగోటి తిమ్మభూపాలుఁడనఁగా క్రీ. శ. 1583 వ సంవత్సరములో నెలకొల్పఁబడిన పొదిల దుర్గాలయ మునందలి శాసనములో వ్రాయబడియున్న "రేచర్లగోత్రోద్భవులైన వెలుగోటి పెదతిమ్మానాయనింగారి పౌత్రులైన కొమారతిమ్మానాయనింగారి పుత్రులైన కుమారకుమార చినతిమ్మానాయనింగారను మువ్వురిలోను రెండవ తిమ్మానాయకుఁడనియు నాకాలమందున్నకవి క్రీ. శ. 1530_1555 లోగా నుండియుండెననుట సత్యమనియువ్రాసియున్నారు. వేటూరిప్రభాకరశాస్త్రిగారు ప్రబంధరత్నావళి పీఠికలో విష్ణుపురాణ

కృతిపతియగు బసవయరాఘవుని శాసనమొకటి నెల్లూరిశాసనసంపుట ములలో నున్నదనియు దానినిబట్టి కృతిపతి 1526-29 ప్రాంతమున నున్నాఁడనియు వ్రాసిరనిచెప్పుచు నాశాసనమును జూచి విమర్శింప వలసిన యవసరమున్నదనియు నీయంశము పీఠికయంతయుఁ మూగిసిన పిదపఁ జూచుటచేఁ జర్చింపఁజాలకపోతిమనియు శేషాద్రిరమణ కవులు పీఠికలోవ్రాసి యున్నారు.

ఆశాసనమును జూచినచోఁ కవికాలము నిర్దిష్టమగునని తలంచి యాసంపుటమును జదువఁగా బసవయరాఘవకెడ్డి వ్రాయించిన రెండు శాసనములందుఁ గన్పించినవి.

మొదటిది నెల్లూరిమండలములోని కనిగిరితాలూకా యందలి దాసాలపల్లిగ్రామమున అంకాలమ్మగుడికి దక్షిణముననున్నది. రెండ వది ఆతాలూకాలోని పెద్దఆలవలపాడు గ్రామమువద్ద నదిలోని శిలపై నున్నది. ఈరెండు శాసనములను తెలుఁగులో నున్నందున వాని నీ క్రిందనిచ్చుచున్నాఁడను. మొదటిది:—

"శ్రీమతే రామానుజాయనమః స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలి వాహన శకవరుషంబులు ౧౪౫౫ అగునెట్టి సర్వధారిసంవత్సర ఆషా ఢ శు ౧౧ ఆ॥ చతుర్భువనాధీశ్వరి అఖిలాండకోటి బ్రహ్మాండనాయ కుండైన వెలిగొండ శ్రీతిరువెంగళాతన్క మీదాసులు రావూరిరాగా వరెడింగారంను వెలిగోటి రంగానాయని కొమారుండు తిమానాయినిం గారున్ను అనంతమైన దండములు సమర్పించియిచ్చిన ధర్మశాసనం॥ వుద్దగిరికింజెల్లి మానాయకాశ్రీలోని కనకగిరి ముసునూరి పోలచర్లకుం జెల్లి దాసడిపల్లెగ్రామము కొండమరుసయ్య వారికిని రావూరిబసువా రెడింగారికిన్ని వెలిగోటి రంగానాయినింగారికిన్ని పుణ్యముగాను అంగ రంగవైభవాలకున్ను అమృతపళ్ళకున్ను ఆచంద్రార్కస్థాయిగానూ యీగ్రామం సుంకంచూపుటో యనిమోదలుగాను దేవునికి దారా వోసి సమర్పించియిస్తిమి యీపుణ్యానకు యవ్వరు తప్పినడచినాను తమ మాతృపితృలాణసంవారిని గోవును బ్రాంహ్మని వారణాసిలో స్వహస్తవదశేసినదోషానపోదురు మరినితప్పినడచిరాకుఖ శేసినమున్న

గాడిదెసిశినమును కుడిచినవారు "శ్రీదానపాలన యోర్మధ్యేదానా చ్ఛ్రేయోన్యాను పాలనం దానాస్స్వర్గమవాప్నోతి పాలనాదచ్యుతం ఫలం స్వదత్తాద్దుగుణం పుణ్యం పరదత్తానుపాలనం పరదత్తాపహారేణ స్వదత్తం నిష్ఫలంభవేత్"శ్రీ,

రెండవ శాసనము:—

"శుభమస్తు స్వస్తిశ్రీ శకవర్షంబులు గరర అగు నేంటిపుష్య శుద్ధ గుఱు గురువారమున్ను సోమగ్రహణమున్ను అయిన పుణ్యకాలం అందును జగన్నొబ్బగండ సంగ్రామధనుంజయ హేమాద్రిదానచింతా మణిపట్టులలాట రాయబసువశంకర బిరుదాంకుండు అఖిన రావూరి రాఘువరెడ్డింగారు తమతండ్రి బస్వరెడ్డింగారికిన్ని తమతల్లి అమలాంబికకున్ను పుణ్యమఘునట్టుగాను లింగ్గాలకొండ సోమేశ్వరునికిన్ని బగాది గంగ్గకున్ను సాష్టాంగమున్ను దణ్ణముపెట్టి సమర్పించిన ధర్మశాసన ముకు కొండమర్నయ్యంగారు మానాయంకరానుగ ఇచ్చిన కనగిరి పోలచెర్ల ముసుంపూరిసీమలో గంగపట్నం సోమేశ్వరునికిన్ని బగాది గంగకున్నూ సోడసోవచారాలకున్ను సమర్పి స్తిమి గాన ఇధర్మమునుఎవ్వ రుతప్పినాను. గంగకర్త గోవును బ్రాహ్మణిచంపిన పాపానపోవువారు.

మొదటిశాసనము క్రీ. శ ౧౫౨౮వ సంవత్సరము నాఁటిది. రెండవశాసనము క్రీ శ. ౧౫౨౯వ సంవత్సరమునాఁటిది. దానమిచ్చిన గ్రామములు ఉదయగిరి రాజ్యముకిందనున్నవి. ఉదయగిరి దుర్గమా కాలమున శ్రీకృష్ణదేవరాయల పాలనములోనుండెను. శాసనములలోఁ జెప్పఁబడిన కొండమరుసయ్యంగా రనఁగా శ్రీకృష్ణదేవరాయలకడ మంత్రిపదవిలో నున్న రాయసం కొండమరుసయ్య యను బ్రాహ్మణుఁడు. సాళువతిమ్మరుసయ్యయు, కొండమరుసయ్యయుఁ గృష్ణరాయలవద్ద మంత్రులుగానుండిరి. కొండమరుసయ్య ఉదయగిరిదుర్గమునకు బరిపాలకుఁడుగానున్నప్పు డుదయగిర రాజ్యములోఁజేరిన కొంతప్రదేశమును గర్ణాటప్రభుత్వమునకుఁ బన్నుకట్టువద్దతిమ్మోఁద రాఘువరెడ్డియు వెలుగోటి తిమ్మానాయుఁడును గుత్తకుఁ దీసికొని యుండినట్లు శాసనములయందలి "మానాయంకరానికి యిచ్చిన" అనుమాటలవలనఁ దెలియుచున్నది.

ఆకాలములో నట్లునాయంకరమునకుఁ దీసికొనినవారు, దేవ బ్రాహ్మణులకు దానమిచ్చునాచార మున్నట్లు చాలశాసనములవలనఁ గన్పట్టుచున్నది. ఇంగ్లీషుదొరతనము మనదేశమునఁ బ్రారంభమగు టకుఁ బూర్వమిట్టియధికారము గ్రామమందలి పెద్దకాపులకును గ్రామ ములను గుత్తచేసెడివారికిని గూడ నుండినట్లు శాసనములవలనను దాన పత్రములవలనను గ్రామలెక్కలవలనను గనుపడుచున్నది. ఈదాన కర్తలిరువురు నుదయగిరిరాజ్యమునకు లోబడినయొకచిన్నసంస్థానము నకు బరిపాలకులని యూహింపఁదగియున్నది. శాసనకర్తలకాలము స్పష్టమయినది. కావున దీనినిబట్టిమనసూరనార్యుఁడు, పదునాఱవ శతాబ్దిని బూర్వార్ధమునం దున్నవాఁడనుట స్పష్టము. శాసనకర్తయైన రాఘవరెడ్డి తలిదండ్రులనామములును విష్ణుపురాణమునఁ జెప్పఁబడిన కృతిపతితలిదండ్రుల నామములునొకటియే యగుటవలన నీశాసనకర్త యే విష్ణుపురాణకృతిపతి యనుటకు సందేహము లేదు.

వెన్నెలకంటి వేంకటాచలకవి చెప్పినవెలిగోటి తిమ్మభూవిభుఁడు మొదటిశాసనమందలి వెలిగోటిరంగానాయనికుమారుఁ డైనతిమ్మానా యుఁ డనియనుటకును సందేహింపఁబనిలేదు. కాని శేషాద్రిరమణ కవు లనుకొనినతిమ్మానాయఁ డీతిమ్మానాయఁడు కాఁడు. ఆతిమ్మానా యఁడు కుమారతిమ్మానాయఁడు. ఈతిమ్మానాయనికిఁ గుమారశబ్దము లేదు. శాసనకర్త యైనతిమ్మానాయనితండ్రి రంగానాయఁడు శేషా ద్రిరమణకవు లిచ్చినవంశావళిలో రంగానాయఁడు లేఁడు.

వెంకటాచలకవి వ్రాసిన సీసపద్యములో నూరనార్యుఁడు 'మొగుళ్ళూరును' రావూరి బసవన్నచేనగ్రహారముగాఁ గైకొనినట్లు వ్రాసియున్నాఁడు కాని యదిసత్యముకాదు. కృతిపతియే కవి నగ్ర హారమొసంగిన ట్లీక్రిందివచనములోఁ గవిచెప్పియున్నాఁడు.

"వ. అని బహుమానపూర్వకంబుగా గంధాక్షతంబు లొసంగి కనకమణి భూషణాంబరంబులు గట్టనిచ్చి కర్పూరసహితంబుగా దాం బూలంబుసమర్పించి, తమతండ్రిపేర బసవాపురం బనునగ్రహారంబేక భోగంబుగా నొసంగి గారవించిన నేనును బరమసంతోష పరిపూర్ణ

హృదయుండనై మదీయప్రణీతకావ్యకన్యా మనోహరుండగు రావూరి బసవభూపాలురాఘవు వంశంబభినర్ణించెద".

ఈమొగుళ్ళూరునకే బసవాపురమని పేరిడియుండును: ఈయగ్ర హారము నిచ్చినప్పుడు బహుశః యేతామ్రశాసనమో వ్రాయించి యుండును కాని యదిబయల్పడలేదు. ఆయగ్రహారమిప్పుడెవ్వరికింద నుండెనో తెలియదు. ఆవంశీయుడగు వేంకటాచలకవి యాయగ్ర హార విషయమునుకూర్చి యేమియువ్రాసినట్లు కనుపడదు. మొగు ళ్ళూరు నెల్లూరుమండలమునఁ గందుకూరుతాలూకాలో నున్నది.

ఈసూరనార్యుఁడు పదునారవ శతాబ్దియం దున్నవాఁడని స్పష్ట మగుటచే వేమారెడ్డికాలములోనున్న సూరనార్యున కీతఁడు మనుమ డనివ్రాసిన శ్రీరామమూర్తిపంతులుగారియూహలును,మనుమని మను మఁడనివ్రాసిన వీరేశలింగముపంతులుగారి యూహలును సత్యములు కావని స్పష్టమగుచున్నది.

కృతిపతికిఁ దండ్రియైన బసవభూపాలునకు పంగులూరి యన్న యార్యుఁడు గురువైనట్లీక్రిందిరెండు పద్యములవలన దెలియుచున్నది.

సీ వినుతనానావేద వేదాంగశాస్త్ర పు
రాణేతిహాస నిర్వాహకుండు
శైవవైష్ణవ సౌరశాక్తగాణాపత్య
మంత్రితంత్రాగమ మర్మవిదుఁడు
పరమపావన పరాపశ్యంతి మధ్యమా
వైఖరీ మార్గపరివర్తకుండు
ఆధారమణి పూరకాది పంకజపత్ర
నిక్షిప్తపంచ దశాక్షరుండు.

తే. కావ్యనాటకాలంకార భవ్యమూర్తి
పరమగురుసంపదాయపరిభావనిరతుఁ
డగుచు ఘోడియకాయవిఖ్యాతి నొందెఁ
బంగులూ రన్నయార్యుండు బ్రహ్మవిదుఁడు.

ఆ. అట్టిపంగులూరియన్నయాచార్యుని
కరుణవడసి సిరులఁ గాంచి మించె
రసికశేఖరుండు రావూరితిమ్మయ
బసవభూవిభుండు వసుధయందు.

కృతిపతి యైనరాఘవరెడ్డికిఁ దిరుమలతాతాచార్యుని మనుమఁ డైనసింగరాచార్యుఁడు గురు వైన ట్లీకింది పద్యములవలన నెఱుంగ నగును.

క. ఆతనియాచార్యుఁడు వి
ఖ్యాతయశోధనుఁడు సింగనార్యుఁడు వెలసెన్
భూతలమునందుఁ దిరుమల
తాతయవంశమున సకలధర్మజ్ఞుండై

సీ. వేదాంతవిద్యావివేకి షడ్దర్శన
పారంగతుఁడు పరాపరరహస్య,
వేది బ్రహ్మాండాదివివిధపురాణజ్ఞుఁ
డసమానధర్మశాస్త్రాభినేయ
కుశలుఁడు పరమార్థకోవిదుం డఖిలాధ్వ
రక్రియానిపుణుఁ డవక్రకావ్య
నాటకాలంకారనానాకళాభిజ్ఞుఁ
డుభయభాషాకవితోజ్వలుండు

తే. పరమవైష్ణవమార్గతత్పరుఁడు కీర్తి
ధనుఁడు తిరుమలతాతయ్య మనుమఁడైన
సింగరాచార్యగురువుగా సేవసేసి
రమణఁ జెలువొందె బసవరాఘవుఁడు

పైకందమున సింగరాచార్యునితిరుమలతాతయవంశమున జన్మించినట్లు చెప్పి, సీసపద్యమున నాతనికి మనుమఁడనియే చెప్పినాఁడు.

కృతిపతికిఁ దల్లి యైనయమ్మలాంబపితృవంశమునుగూడ కవి యైదారుపద్యములలో వర్ణించియున్నాఁడు. అందు రెండుపద్యములను వ్రాయుచున్నాఁడను.

ఆ. ఘనతనశ్వదాన, గజదాన, దీక్షాగు
రుండు నాఁగ నవనిరూఢికెక్కి–
నట్టిమేటితాత యల్లూరియనమార
విభుఁడు పాకనాటవిస్తరిల్లె.

క. ఆయనమూరనపుత్రుఁడు
పాయనిపౌరుషము యశము భాగ్యము విభవ
శ్రీయును గలపెమ్మమహీ
నాయకరత్నంబు పాకనాటను వెలసెన్.

ఈతని తనయయే యమ్మలాంబ.

కృతిపతివంశమును జాలపద్యములలోఁ గవివర్ణించియున్నాఁడుఁ. గ్రంథవిస్తరభీతిచే వాని నిట నుదాహరింపక కృతిపతిని నాతనితండ్రిని వర్ణించిన రెండుపద్యములనుమాత్ర ముదాహరించి యీశకవిచారిత్ర మును ముగించెదను.

సీ. కటకాధిపతి యైనగజపతిరాజుచేఁ
బ్రతిలేనిపల్లకిపదవి నొందె
మహిమచేఁ గర్ణాటమండలాధిపుచేతఁ
గడలేనిరాజ్యభాగములు గాంచె
బాహ్లీకపౌరుషమున రాజిల్లి మెఱయఁగా
మలకవజీర్ల నుమ్మలికఁజేసె
దెలగాణభూములఁ గలమన్నెవారిచే
బలవంతమునను గప్పములు గొనియెఁ

తే. జాటుధాటీనిరాఘాటఘోటకావ
ళీఖుకోద్ధూతనిబిడధూళీవిలిప్త
మండితాశాంగనాకుచమండలుండు

సీ. చూడనేర్చిననాఁడె చూడంగ నేర్చెను
గవిగాయకులయిండ్లఁ గలిమి గలుగ
నవ్వనేర్చిననాఁడె నవ్వంగనేర్చెను
ధనలోభు లైనదుర్మనుజపతులఁ

బలుకనేర్చిననాఁడె బలుకంగనేర్చెను
సుజనసమ్మతముగా సూనృతంబు
నడవనేర్చిననాఁడె నడవంగనేర్చెను
మహనీయ మగుధర్మమార్గమునను

తే. జదువనేర్చిననాఁడె తా జదువనేర్చెఁ
ద్యాగసిద్ధాంతవేద్యంబు లైనకథలు
రాయవేశ్యాభుజంగుండు రమ్యకీర్తి
రతుఁడు రావ్రూరిబసవయ రాఘవుండు.

విష్ణుపురాణము సంస్కృతమున రెండుభాగములుగా నున్నది. మొదటిభాగమున విష్ణుదేవునిమాహాత్మ్యమును దెలుపుకథలు, శ్రీకృష్ణ చరిత్రమును గలవు. ఆభాగమునే నూర్యనార్యుఁ డాంధ్రీకరించెను రెండవభాగమున ధర్మవిషయములు, వ్రతమాహాత్మ్యములు, అర్థ శాస్త్రము, వేదాంతము మొదలగువిషయము లున్నవి. ఆభాగము నీతఁ డాంధ్రీకరింపలేదు. నన్నయభట్టు శ్రీమహాభారతమును వర్ణించిన పద్యమునను కరించి యీనూరనకవి విష్ణుపురాణము నీక్రిందిపద్యము లో వర్ణించియున్నాఁడు.

సీ. వేదంబులకునెల్ల వేదంబు ధర్మశా
స్త్రంబులలోపల ధర్మశాస్త్ర
మాగమార్థములలో నాగమార్థం బగు
జ్యోతిషంబులలోన జ్యోతిషంబు
బహుపురాణములలోపలఁ బురాణం బితి
హాసంబులం దితిహాస మఖిల
నీతిశాస్త్రములలో నీతిశాస్త్రము మహా
యోగవిద్యలలోన యోగవిద్య

తే. కావ్యములలోనఁ గావ్యంబు భవ్యతరము
సకలలోకైకవేద్యంబు సకలసుజన
చిత్తరంజనకారణం బుత్తమంబు
ధరణి నొప్పారు విష్ణుపురాణ మనఘ.

కృతిపతినివాసము నెల్లూరుమండలమందలిగుడ్లూ రయిన ట్లీక్రింది పద్యమువలనఁ దెలియుచున్నది.

సీ. గౌరీసమేతుఁడై గరిమతో నేపారు
నేపారునీలకంఠేశ్వరుండు
వారాశికన్యతో వర్తించు నేపేట
గిరిభేదినుతుఁడైన కేశవుండు
యోగినీసహితయై యొప్పారు నేపేటఁ
బసిఁడిపోలేరమ్మ భవునికొమ్మ
పావనినాశయై ప్రవహించు నేపేట
మన్నేఱు మిన్నేటిమార టగుచుఁ

ఆ గుంజరములు వేయి గొలువంగ నేపేటఁ
గొడగుచక్రవర్తి పుడమి యేలె
నట్టిరాజధానియై యొప్పుగుడ్లూరి
నొనర నేలుచుండి యొక్కనాఁడు.

నీలకంఠేశ్వరస్థాన మైనయీగుడ్లూరునం దే కవిత్రయముఁలోని భారతారణ్యపర్వ మునం దున్నది.

ఉ. ఎవ్వనిమూర్తినార్తి యొకయించుకలేదు సభాంతరంబులం
దెవ్వఁడుపూజ్యుఁడై మెఱయు నీజనులెల్ల సదావిధేయులై
యెవ్వని నాశ్రయింపుదు రహీనవచో విభవాభిరాముఁడై
యెవ్వఁడు తేజరిల్లునతఁడెప్పుడు నీకృపవాఁడు భార్గవీ. ౧ఆ

ఉ. మొల్లసుగంధి నామనసుమోహము నాఱడివెట్టి నీవు న
న్నొల్లక వీడనాడెద వయోతగవా మగవారిచిత్తముల్
పుల్లసిల్లంగఁ జేయఁ బొరపొచ్చెము లాడఁగ నాఁడువారికే
చెల్లును జెల్లఁబోవ్రితము చెడ్డసుఖంబును దక్కదయ్యెగా. ౨ఆ

చ. హరిభజియించి నిత్యముఁ దదర్చనచేసి కృతార్థుఁడైనయా
నరునకు నాకపృష్ఠగమనం బగుఁజూవె యథఃపథంబునన్
మరలుట లిందభోగములు మానిననంతకు నెక్కుడైనచో
మరిగివసించుగాని మటిమానుషభావముఁ బొందఁడెన్నఁడున్. ౩ఆ

మ. చతురామ్నాయ రహస్యవేది యగుచున్ శాస్త్రజ్ఞుఁడైనిర్మల
పరితిభోద్రిక్తమనస్కుఁడై యతికృపాపారీణుఁడై సంతత

వ్రితసంపన్నగరిష్ఠుఁడై గుణగణావష్టంధుఁడైసత్కళాం
చితుఁడైనట్టిగురున్ భజింపవలయున్ శిష్యుండుసద్భక్తితోన్. రఆ

ఉ. కాఱుమెఱుంగులో మెలపుఁగైకొననేర్చిన పైఁడిబొమ్మలో
మారునిదీములో కలికిమాటలచందికలో చెలంగు శృం
గారరసాధిదేవతలో కిమ్మనిక్రొవ్విరితీఁగెలో యనన్
వారిజపత్రిలోచనలు వచ్చిరి మోహవిలాసమూర్తులై. ౫ఆ

శా. సతాన్రిజిత్తునకాశమంతకము వాత్సల్యంబుతోనిచ్చి లో
కతాన్రిసంభగునిందఁ బాపుకొని నిష్కాపట్యుఁడై దేవకీ
పుత్రుండుండఁడె జగంబులెల్లను జగత్ప్రాతాత్మనిన్ శుద్ధచా
రిత్రుంగృష్ణునిమెచ్చి రాదరవిహారీభూతచేతస్కులై. ౬ఆ

సీ. కోలకోఁతులు బిల్లగోళ్ళు దూరనఁగోల
లందలంబులు మటీకుందికాళ్లు
పుట్లచెండ్లుప్పనఁబట్టె లాలంకులు
గుడుగుడుగుంచాలు గుంటబాళ్లు
చీఁకటిమొటికిళ్ళు చిమ్మిబిల్లలు నెట్లు
బొట్టనఁగోలలు బొమ్మరాలు
కుప్పిగంతులు పిడిగుద్దులాటలు పిల్ల
దీవులు గొబ్బిళ్ళుగూవనాలు

తే. గుళ్ళుదాఁగిలిబుచ్చులు గోడిపట్టె । వేలపాటలుసరిబేసు లీలకూఁత
లాదిగాశైశవ క్రీడలాడిరచట । రామకృష్ణులు గోపదారకులఁగూడి. ౭ఆ

మ. ఇది మిథ్యాసతి లోహరూపములం బీయింతిగర్భంబులో
నుదయంబయ్యెడు నిందుచేతనుడియందు గ్రిహవక్షోణిలో
యదువంశంబు సపుత్రబాంధవముగా నంతంబునుంబొందుఁ ద
ప్పదు బ్రహ్మాదులు వచ్చిమాపినను నాపల్యంమనత్యుగుర్రిఁడై. ౮ఆ

---

127 పెదపాటి సోమయ్య

ఈకవి అరుణాచలపురాణము, కేదారఖండము, త్రిపురవిజయము, శివజ్ఞానదీపిక యను నాలుగుగ్రంథములను రచియించెను. ఈగ్రంథములిప్పుడెక్కడను గానరావు ఈతని గ్రంథములలోని పద్యములు కొన్ని ఆంధ్రసాహిత్యపరిషత్తు నందున్నయుదాహరణ గ్రంథములోనున్నవనియుఁ గొన్నిజగ్గనపబంధ రత్నాకరములోనున్నవనియుఁ దెలు

పుచుఁ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రబంధ రత్నావళియందు వాఁని బ్రికటించియున్నారు.

ఈతనికవనము సరసమై ప్రౌఢమయినదిగా నున్నది. శైలితెలి యుటకై కొన్నిపద్యములనిట నుదాహరించెదను.

అరుణాచలపురాణము:—

సీ. ప్రతిభావిలంఘితభారతబహుకథా
ఘట్టు నన్నయభట్టుఁ గదుభజించి
యుభయభాషాకోవిదోద్యన్మహారాజ్య
భాజిఁ దిక్కనసోమయాజిఁ బొగడి
వాక్ప్రతోషిత దక్షవాటీసుహాస్థాన
భీము వేము ఫాలవాడభీముఁ గొలిచి
భావబంధనిబంధ పరమేశబిరుద ప్ర
శర్మ నెఱ్ఱియశర్మ సన్నుతించి

గీ. భారతీహారు భవదూరుఁ బ్రణుతి సేసి
సుకవికులసోము నాచనసోము నెన్ని
నవ్యకవితాసనాథుశ్రీనాథుఁ దలఁచి
సరససకలాంధ్రకవుల కంజలి యొనర్చి

సీ. అంగయుక్తంబుగా నామ్నాయములు నాల్గు
చదువంగ నేరని సద్ద్విజాతి
బ్రాహ్మపాద్మాది పురాణాగమేతిహా
సము లెఱుంగనిబ్రహ్మసంభవుండు
భాట్టవైశేషిక సాంఖ్యాకదాదిశా
స్త్రము లాఁపు చూడనిపరణిసురుఁడు
స్వకులోచితము లైనసస్తసంతువులెల్లఁ
బార మెయిదింపనిబాడబుండు

గీ. కావ్యనాటక ల సదలంకార ముఖ్య
విద్యలన్నియు నెఱుఁగని విప్రవరుఁడు
పంచయజ్ఞములును లేని బ్రాహ్మణుండు
వెదకిచూచినఁ బొడమండు వీటిలోన

ఉ. బంటుతనంబు వైభవము భాగ్యము తేజము చాలఁ గర్వము
క్కంటిని దమ్మికంటినధికంబగు భక్తిభజించి కేలిమ్రోఁ
గంటకులం జయించికలకాలము నర్థులకోర్కి పంటలై
పంటలుఁబాడియుం గలిగిపంటలు మీఱుదురప్పురంబునన్

కేదారఖండము :—

మ. పదలాలిత్యము వర్ణశుద్ధియును శబ్దస్థైర్యమున్ మంగళా
స్పదభావంబును రాజయోగ్యతయు దోషస్ఫూర్తిరాహిత్యమున్
సదలంకారవిశేషముం గలిగి విశ్వప్రాణసౌభాగ్య సం
పదమై తేజియపోలి కాలవలదా! పద్యంబు హృద్యస్థితిన్.

సీ. లలిఁ గావ్యనాటకాలంకారములు చూచి
శబ్దపరిపంచంబు జాడఁ దెలిసి
వర్ణోద్భవవ్యక్తి వర్ణగరిహారిమి
తస్నిగ్ధసూక్ష్మచింతనము లెతిఁగి
గణరూపదేవతాగరిహమైత్రి: క్షతి
మాత్రకాపూజాదిమార్గ మెఱిఁగి
జల్లివికి యుకాకుపోల్లువ్యర్థముద్రాభ
విరసంబు గారిమ్యాక్తి పరిహరించి

గీ. కవిత సెప్పినఁ దగుఁ గాక కవిసి నోరి
కొలఁదు లివ్వల వచ్చలఁ గూర్చి తెచ్చి
దిట్టకూళితనంబున వట్టి బిగిని
గావ్య మనిచెప్ప మెత్తురే కవిజనములు.

ఉ. కన్నియ రూపుఁగోరుఁ, గనకంబులు గోరును దల్లి బుద్ధిసం
పన్నతఁ గోరుఁ దండ్రి, కులభవ్యతఁ గోరును బంధుకోటి, ప
క్వాన్నఫలాసిభక్షణము లన్యులు గోరుదు రిట్టు లిన్నియున్
బన్నగ నొక్కచో నొదవె భాగ్యము నేసితిఁ గన్య నిచ్చెదన్.

త్రిపురవిజయము:—

సీ. భూరివిశ్వంభరాభూతంబు రథము త
దరిథమధ్యమునఁ బొల్చి ప్రాయి విల్లు
విల్లువెంబడిఁ దిర్గువెలుఁగులు చక్రిముల్
చక్రిరి కులపతి చారునారి
నారిఁ బట్టుఁగఁబాలు నాగరకపుగతి
గతిమోద విహరించు ఘనశరంబు
శరము నాభిని గన్న శతవృద్ధు సారథి
సారథిమాటలు సైంధవములు

గీ. గాఁక నేఁగి వేగఁ గడకతోఁ బురములు
గెల్చి వచ్చి గెలుపు గిరిజతోడఁ
జెలఁగి చెలఁగి చెప్పి చెలువొందు శంభుండు
గాచుఁ గాత మనలఁ గరుణతోడ.

శివజ్ఞానదీపిక:—

క. సుకవులు పలుకఁగఁ గెళివులు
కుకవులు దా రఱుతు రౌర ! కోలకులభ్రమర
ప్రకరము ఝుంకారింపఁగ
'బెక బెక' మన కేలమాను భేకము లవలన్.

సీ. బవరాన నూతుఁడై పార్థున కాతండు
వచ్చినాఁ డీతఁడు మెచ్చినాఁడు
చంచత్కృపాస్ఫూర్తిఁ బంచాస్త్రి నాతండు
పెంచినాఁ డీతండు నొంచినాఁడు
శేషపన్నగన్నరాజు సెజ్జగా నాతండు
వాల్చినాఁ డీతండు దాల్చినాఁడు
హాలాహలముఁ జూచి యల్లంత నాతండు
చెంగినాఁ డీతండు మింగినాఁడు

గీ. చక్రి యాతండు వసుమతీచక్రి యితఁడు
నవనపరుఁ డాతఁ డీతఁడు హరణపరుఁడు
విశ్వమయుఁ డాతఁ డీతండు విశ్వనాథుఁ
డనుచు హరిహరనాథుల నభినుతింతు.

అరుణాచలపురాణమునందలి ౧౦ పద్యములును, గేదారఖండమునందలి ౯ పద్యములును. శివజ్ఞానదీపికయందలి 3 పద్యములును, త్రిపురవిజయమునందలి నొకపద్యమును బ్రిబంధరత్నావళియం దుదాహృతములైనవి. గ్రంథవిస్తరభీతిచే ౯ పద్యములను మాత్రమే పైని వ్రాసితిని.

కూచిమంచి తిమ్మకవి పైసీసపద్యమునందలి "శేషపన్నగరాజు" అనుపాదమును 'సెజ్జ' యనుప్రయోగమునకు లక్ష్యముగా నిచ్చుచు, "కవిలోకబ్రహ్మ శివజ్ఞానదీపిక"లోనిదని వ్రాసియుండుటచే నీకవికి "కవిలోకబ్రహ్మ" యని బిరుదమున్నట్లు కాన్పించుచున్నది. మరియు నీతిమ్మకవి అరుణాచలపురాణములోని యీకింది పద్యమును నఖండయతికిలక్ష్యముగా నిచ్చియున్నాఁడు.

ఉ. తారక జిచ్చిఖండి శివతాండవమూడ తనందుమర్దలో
దారరవంబు మేఘునినదంబనిచేరినఁ జూచినాశికా
ద్వారబిలంబు జన్నిదఁపువ్యాళముఁ జొచ్చినఁ దొండమెత్తి ఘీం
కారముఁ జేసినవ్వువెనకయ్య కృతీశ్వరుమంచుఁ గావుతన్.

ఇతఁడు శ్రీనాథునిఁ బూర్వకవినిగా నుణించుటచేతను, ఇతడు రచించినపద్యముల నుదాహరణగ్రంథమున నుదాహృతములగుట వలన నీకవి క్రీ. శ ౧౫౦౦ ప్రాంతమున నున్నాఁడని నిశ్చయింపవచ్చును.

గోదావరిమండలమున నేలూరుతాలూకా యందొక పెదపాడు ను కర్నూలుమండలమునఁ గర్నూలుతాలూకాయందుఁ బెద్దపాడును గలవు. మరియెచ్చటనైనఁ బెదపాడుగలదేమో తెలియదు. గోదావరిమండలమునందలి పెదపాడులో బ్రాహ్మణులలోఁ బెదపాటివారు లేరు. కాని యీమండలమునఁ బెదపాటివారు నియోగిబ్రాహ్మణులు శ్రీవత్సగోత్రులచ్చటచ్చట నున్నారు. అందీకవినిగూర్చి చెప్పఁదగినవారుకన్పింపలేదు.

అరుణాచల పురాణములోనిదని పైనిర్వాసిన యుత్పలమాలలో "పంటలుమీరుదు రప్పురంబునన్" అనియున్నది. ఇందలిపంటశబ్దమును "పంటరెడ్లు"ను సూచించుటకై కవి యుపయోగించినట్లు కన్పట్టుచున్నది. అదిసత్యమయ్యేనేని పంటరెడ్లు విస్తారముగానున్న కర్నూలు, నెల్లూరు, మండలములలో నేదియో యొకగ్రామము కవినివాసమై యుండునని యెంచఁదగియున్నది. గోదావరిమండలమునఁ బంటరెడ్లు లేరు. ఆప్రాంతములలోఁ బెదపాటివారున్నారేమో తెలిసికొనవలసియున్నది.

ఉదాహృత పద్యములనుబట్టి యీతనికవిత్వము సరసమై మనోహరముగా నుండునని తోచుచున్నది. ఇంతకంటె నీకవినిగూర్చి నిప్పటికేమియుఁ దెలియరాలేదు.

---

128 ఆంధ్రకవి రామయ్య

ఆంధ్రసాహిత్యపరిషత్తులోనున్న యుదాహరణగ్రంథమునం దీ కవి రచియించిన విష్ణుకాంచీమాహాత్మ్యములోనివని పండ్రెండుపద్యము లుదాహరింపఁబడియున్నవి. వానిని శ్రీ ప్రభాకరశాస్త్రులుగారు పరిబం ధరత్నావళిలోఁ బ్రకటించినారు. 'ఆంధ్రకవి' బిరుదనామమో గృహ నామమో తెలియదు. ఈకవినిగూర్చి యేమియుఁ దెలియరాలేదు. ఆంధ్రకవి యను గృహనామము కలవారున్నట్లువినియుండలేదు. 'దిట్ట కవి' 'నిమిషకవి' యిట్టిబిరుదులు కలవు. కాని, ఆంధ్రకవి యనిబిరుద ములలోగన్పట్టదు

ఈతనిపద్యములలో నాఱేటి నిం దుదాహరించుచున్నాఁడను.

శా. దార్కికాపాకనవీనవైఖరిఁ బ్రబంధస్తోమముల్ సెప్పి య
ధ్యక్షుం డయ్యె మహాకవీంద్రులకు నాహా! యెట్టిపుణ్యాత్ముఁడో
సాక్షాద్భారతిగాక యీతఁడు మనుష్యవ్యక్తియే యంచు సం
లక్షింపందగు కాళిదాసుఁ గృతిలీలావ్యాసుఁ గీర్తించెదన్.

సీ. శబ్దశాసనకావ్యసంఘట్టనక్రియా
నందితబుధవర్య నన్నపార్య
నుభయభాషారచనోన్నిద్రిభద్రివ
చోరాజిఁ దిక్కనసోమయాజి
లక్ష్యలక్షణకళాలంకారసౌభాగ్య
సత్కావ్యవిన్యాసు శంభుదాసు
ఛందోనిబంధనచాతురీధౌరేయ
వాగ్ధాము వేములవాడభీము

గీ. రసికజనపద్మ్రదినానాథు రంగనాథుఁ
బ్రకటకృతికర్మనిస్తంద్రి భాస్కరేంద్రి
నమితరసభావు శ్రీతిక్కనార్యదేవు
నూక్తిమిథాము నాచనసోముఁ దలఁతు.

సీ. రాలుకారాకులఁ గ్రాలుమాఁకులఁ
గలయభూజము లెల్ల గానరాఁగ
సతులడెందంబుల నతులకుందంబుల
వికసనం బాత్మకు వేఁగు గాఁగఁ
బొలుచు దారకముల గెలుచు గోరకముల
విరవాదితీగెలు విఱవీఁగఁ
జంపకజాలంబు నింపకయోలంబు
గొని దవ్వులనె దేఁటికొలము లాఁగ

గీ. నెంతయును వింత యిది యన నంతనంత
సంతతాకాంతమదనినితాంతతాంత
కాంతకాంతాకదంబక స్వాంతములకు
సంతసము నింపవచ్చె వసంతమంత.

మ. అరుణన్వార్ధి సురేంద్రదిక్తట మహావ్యాప్తిన్ విజృంభింపఁగా
శిరసుల్వాంచెఁ జకోరవర్గములు హెచ్చెం జక్రివాకంబు లా
తురతంగైరవపంక్తి దూలెఁగడు సంతోషించెఁబద్మంబు లో
కరిచే టొక్కరిమేలు పొమ్మనుట నిక్కంబైన చందంబునన్.

చ. రసికత సోలిసోలి యనురాగరసంబునఁ దేలితేలి యా
కసములు మెట్టిమెట్టి తమకంబునఁ గాంతలఁబట్టిపట్టి యా
దొసకులఁ జిక్కిచిక్కి కడుదూరముగాఁ జని తక్కితక్కి పై
కొసరెసగం జకోరికలు కోరిక లీరికలొ త్త మత్తిలున్.

సీ. పడియలలోపలఁ బడియలందురుఁ గాక
గండుమీనంబు లంబకముల సరియె?
పొదలు మాటుగ నేచి పొదలుట గనుఁగాక
యలరుగుత్తులు కుచావళులసరియె?
గహనంబులోనన గహనమై చనుఁగాక
చమరవాలములు కేశములసరియె?
ఘనములయొద్ద నఘసము లై మనుఁగాక
తళుకులు మించుగాత్రముల సరియె?

గీ. కలువలొండెను జక్రివాకంబు లొండెఁ
దేటులొండెను బువ్వారుఁదీగె లొండెఁ
గాక యని పరిస్తుతింప నాకాంచిలోన
సతులు విలసిల్లుచుఁ హేమలతలఁ బోలె.

క్రీ. శ. పదునాల్గవశతాబ్దినడుమనున్న నాచనసోము నీతఁడు నుతించియుండుటను, బదునాఱవశతాబ్దిమధ్యమునననున్న యుదాహరణ గ్రంథసంధాత యీతని పద్యములనుగైకొనియుండుటచేతను నీకవి వర్ష్యఁడు పదునైదవశతాబ్దియందున్న వాఁడని నిశ్చయింపవచ్చును. ఇతఁడు రాయలసీమవాఁడని యూహ నొడముచున్నది. ఉదాహృత పద్యములనుబట్టి యితనికవిత్వము సరసమై మనోహరముగా నున్నదని చెప్పవచ్చును.

---

129 వాసిరాజు రామయ్య

ఇతఁడు బృహన్నారదీయము నాంధ్రీకరించినట్లు రామాగ్రహెగ్గడ జగ్గనకవి తనపరిబంధరత్నాకరమున మూఁడుపద్యముల నుదాహరించి యుండుటచే నెఱుంగఁగల్గితిమి. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁ డని తోఁచుచున్నది. విష్ణుకాంచీమాహాత్మ్యమును రచించిన "ఆంధ్రకవి రామయ్య"యు నీతఁడును ఒక్కఁడేమోయని శ్రీపీఠేశలింగముపంతులు గారును శ్రీపరిభాకరశాస్త్రులుగారును సంశయించియున్నారు. ఇతఁడే ప్రాంతమువాఁడో యెప్పటివాఁడో తెలియదు. క్రీ. శ. ౧౫౫౦ వ సంవత్సరమునకుఁ బూర్వుఁడగుట నిశ్చయము.

బృహన్నారదీయము పదునెనిమిదియుపపురాణములలో నొకటి. దీనిని "కొత్తలంకమృత్యుంజయకవి" యాంధ్రీకరించియున్నాఁడు.

పరిబంధరత్నావళి నుండి కైకొని యామూఁడుపద్యముల నిట నుదాహరించుచున్నాఁడను.

రామయకవి బృహన్నారదీయమెచ్చటనో కలదని నామిత్రులొకరు చెప్పియున్నారు, అది లభించెనేని యందలివిశేషముల ననుబంధముగాఁ బ్రకటించెదను.

ఇందలి మొదటిపద్యములో భరద్వాజమహర్షి నర్మితుఁడైనాఁడు. కవి యీపద్యమును కథాభాగమున వ్రాసెనో లేకకృతిపతియొక్కఁగాని, కృతికర్తయొక్కఁగాని గోత్రికర్తయని తెలుపుటకై వ్రాసెనో తెలియదు.

శా. ఆంభోజాసనమానసాంబుజభవుం డధ్యాత్మవిద్యోన్నతా
రంభుం డిద్ధతపోవిశేషశమితత్రిస్రోతఘోరాఘసం
రంభుం డంచితశాంతిసంయుతుఁడు భారద్వాజమౌనీంద్రుఁ డు
జ్జృంభించెన్ వరసప్తసంయమిజనశ్రేణీసముద్భాసియై.

సీ. మల్లికానవసముత్ఫుల్లపాటలపుష్ప
వల్లరీసౌరభ్యవాసితంబు
కాసారనీరజవ్యాసక్తమధుకరీ
ఝుంకారముఖరితాశాముఖంబు
పద్మాప్తకిరణపరిభావలీసంతప్య
మాన సర్వంసహామండలంబు
దహనహేతిచ్ఛటాదందహ్యమాన దు
ర్గమఘోరకాంతారసముదయంబు

గీ. చటులతరనిర్ఝరోష్ణసంసక్తవాత
శోషితాశేషనిమ్నగాస్తోమజంతు
సంచయంబును నగుఘర్మసమయ మేచి
పర్వ నతిసాంద్రిమగుచు దిగ్భాగములకు.

సీ. విశ్వంభరాచక్రివిజయలక్ష్మీఘన
స్తనపరీరంభదోస్తంభయుతుఁడు
బాడబానలశిఖాభంగభానుపరిభా
ద్యోతమానపరితాపోజ్జ్వలుండు
కుంభీరసాధీశగురుపద్మసంభవ
స్ఫుటశేముషీకళాభూషణుండు
సురసింధుశరదభ్రిశుభ్రిభ్రికాదభ్రి
విభ్రిమస్థిరయశోవిభ్రితుండు

గీ. విపులకోదండనిర్ముక్తవిశిఖనివహ
దారుణోదగ్రిదహనదందహ్యమాన
సమదశాత్రివరాజన్యచమ్వులవిపిన
సముదయుండు భగీరథక్ష్మావరుండు.

---

130 సంకుసాల నృసింహకవి

ఈకవిచందుర్గిడు కవికర్ణ రసాయనమను నా ఆశ్వాసముల యుత్తమశృంగారప్రబంధమునురచియించి, శ్రీరంగమందలిశ్రీరంగేశ్వరున కంకితము చేసెను. మాందాతృచక్రవర్తి చారిత్రము నాతఁడు విమలాంగిని బరిణయమాడినకథయు నిందు వర్ణితములైనవి. ఈపుస్తకమున శృంగారవైరాగ్యములు రెండును సమముగాఁ జెప్పినట్లు కవి యీక్రిందిపద్యములోఁ జెప్పియున్నాఁడు.

తే. యతి విటుఁడు గాకపోవు నెట్లస్మదీయ
కావ్యశృంగారవర్ణనాకర్ణనమున
విటుఁడు యతి గాకపోరాదు వెస మదీయ
కావ్యవైరాగ్యవర్ణనాకర్ణనమున.

తనకావ్యమునందలి శృంగారవర్ణనల నాకర్ణించినంతమాత్రమున యతి విటుఁడు గాకపోఁడనియు, వైరాగ్యవర్ణనమును వినినంతనే విటుఁడు యతిగాకుండ నుండఁ డనియుఁ బైపద్యములో నీతఁడు ప్రతిజ్ఞ చేసియున్నాఁడు. ఇందుఁ గొంత యతిశయోక్తియున్నను, నిజముగాఁ దనప్రతిజ్ఞకుఁ దగిన ట్లీతఁ డీగ్రంథమును రచియింపయత్నించినవాఁడని చెప్పవచ్చును.

ఈగ్రంథమును రచియించి కవి, కృష్ణదేవరాయలకుఁ గృతినొసంగవలయునని విజయనగరమునకు వచ్చి చాలకాలము ప్రయత్నించినను, అసూయాగ్రస్తుఁడైన యల్లసానిపెద్దనమూలమున నాతనికి రాజదర్శనము కాలే దనియుఁ దనతోఁ దెచ్చికొనినధనము వ్యయమైపోయి దినభత్యమునకుఁగూడ కొనువరాఁగా దుద కాతఁడు తనగ్రంథమందలిపద్యముల నమ్మకొనవలసివచ్చెననియు, నందొకపద్యమును గృష్ణదేవరాయల తనయమోహనాంగి నాల్గువేలపరాలిచ్చి, కొనె ననియు పిదప నొకప్పు డామెయును రాయలును జతురంగమాడుసప్పు డామె బంటు, రాయలమంత్రియొక్కయు నేనుఁగుయొక్కయు నడుమకు రాఁగా రాయలకుమార్తె "ఉద్ధతులమధ్యమునఁ బేదల కుండఁ దరమె"

యని యామె విలిచినపద్యభాగమును జదువుచుఁ దనబంటును దప్పించె ననియు, రాయ లది విని యాపద్యమును బూర్తిగాఁ జదువుమని యామెను గోరఁగా నామె సిగ్గుపడుచు,

గీ. ఒత్తుకొనివచ్చు కటికుచోద్వృత్తిఁ జూచి
తరుణితనుమధ్య మెచటికో దలఁగిపోయె
నుండెనేనియుఁ గనఁబడకున్నె ! యహహా !
యుద్ధతులమధ్యమునఁ బేద కుండఁదరమె ?

చదివెననియు, నాపద్య మెవరురచించిరని యడిగి జరిగినవృత్తాంత మెఱింగి రాయలు తసయాస్థానమున నాకవికిఁ జరిగినయుపేక్షకుఁ జాలఁగాఁ జింతించెననియు నొకకథ యానుపూర్వికముగ వచ్చుచున్నది. రాయలవారిచే నధికసన్మానమును, ధనమును, నగ్రహారములను బడసి, కవికర్ణరసాయనమున కెవ్విధమునను దీసిపోని మనుచరిత్రను రచించి, సర్వవిధముల మాన్యుఁడై యున్న పెద్దన యీకవియెడ ననూయ వహించినాఁడనుటకుఁ గారణము గన్పట్టదు. ఈకథయందలి సత్యాసత్యములను మనము నిర్ధారణ చేయఁజాలము. కాని, రాజులను దూషించుచు, నరకృతిని నిరసించుచు నీకవి రచించిన యీక్రిందిపద్యములనుబట్టి యీకథయందుఁ గొంతవఱ కైనసత్యమున్నదేమో యని యనుకొనవలసివచ్చుచున్నది. రాయలవారికి మోహనాంగి యను కొమరిత లేదు. అందుచేసీకథకు రాయలతో సంబంధమున్నట్లుకాన్పిం పదు. అర్థులమనోరథములు సఫలములు గాకపోవుటకుఁ గారణములు వేఱయినను, నిర్నిమిత్తముగ నానింద భూపాలుర సన్నిధానవర్తులపైఁ బడుచుండును. ఇందుఁ బెద్దన యట్టివాఁడయ్యేనేమో ! కవియం దనాదరణముజూపినవాఁడు కృష్ణరాయలుగాక మఱియెవఁడైన గావచ్చును.

సీ. ఆందోళికలయందు నంతరచరులైన
సవికృతాకృతుల పిశాచజనులు;
పరకరాళంబులై ప్రార్థింపఁ గనుఁగోక
వాయెత్తకుండు జీవచ్ఛవములు;

వాలవీజనములఁ గ్రాలుచు నీఁగకు
నంటీని ఖరవర్తులాండసములు;
వేత్రవరంపరావిలకంటకాకృతిఁ
జేరఁ బోరాని బర్బ్బరతరులు;
శంఖనాగస్వరస్వరశ్రవణసమద
విస్ఫుటచ్ఛత్రవిస్ఫారితస్ఫీతాక
దిష్టవిషవైద్యవళవర్తిదుష్టఫణులఁ
బ్రభుదురాత్ములఁ నెవ్వాఁడు బ్రస్తుతించు.

వ. అదియునుంగాక

తే. నరగుణాంకిత మయ్యెనేన్ సరసకృతియు
దూష్యమగు శునకాదృతదుగ్ధ మట్లు
హరిగుణాంకితమయ్యెనే నసదుకృతియు
హారసూత్రంబుగతి హృదయంగమంబు.

సీ. జగదేకపతియయ్యు సకలాభిగమ్యుండు
సర్వశాసకుఁడయ్యు సదయహృదయుఁ
డభిమతప్రదుఁడయ్యు నంజలిసాధ్యుండు
పరిపూర్ణుఁడయ్యును బ్రణుతికాముఁ
డతిగతేంద్రియుఁడయ్యు ననిమిషదృగ్దృశ్యుఁ
డనియోజ్యుఁడయ్యు భక్తానుయాయి
సాక్షియయ్యు సుతాపచారానభిజ్ఞుండు
సముఁడయ్యు నార్తరక్షాపరుండు
భద్రగుణనిధి దుర్గుణప్రతిభటుండు
సముఁడు నధికుఁడు లేనియుత్తమపురుషుఁడు
వెదకిచూచిన శ్రీరంభవిభునివంటి
ప్రభువు నత్యంతసులభుఁడు బరుఁడు గలఁడె?

శా. జ్ఞానప్రౌఢమహాకవీశ్వరవచస్సంస్తూయమానుండు ల
క్ష్మీనాథుండు మదల్పవాక్యరచనాస్వీకర్త గాకుండునే?
నానాభూపతులెల్లఁ గానుకలు రత్నశ్రేణు లర్పింపఁగా
దానామ్నిమఁచుం గుచేలుఁ గరుణన్ ధన్యాత్మఁగాఁ జూడఁడే.

ఈకవిరచించినగ్రంథమునం దెచ్చటను దనతండ్రిమొదలుగాఁ బూర్వులనామములనుగాని తనకులగోత్రాదులనుగాని చెప్పుకొనలేదు. గద్యలో "ఇది శ్రీమద్భట్టపరాశరదేశికేంద్రచరణసరసీరుహసేవకోప సేవకనరసింహనామధేయప్రణీతం బైనకవికర్ణరసాయనం" బనిమాత్రమే చెప్పుకొనియున్నాఁడు. గ్రంథాంతమునఁ దననామమును గ్రంథ నామమును మాత్రమే యీక్రిందిపద్యములోఁ జెప్పియుండెను.

క. కవితావిచక్షణతగల
కవికంఠవిభూషణముగఁ గైకొనవలయుం
గవివరనృసింహవిరచిత
కవికర్ణరసాయన మనుకావ్యము దీనిన్.

ఈతనినివాసమేదియో తెలియదు. కవి కడపమండలవాసియైన శ్రీవైష్ణవుఁడో వైష్ణవమతాభిమానియైనబ్రాహ్మణుఁడోయై యుండు నని తోఁచుచున్నది, వీరేశలింగముపంతులుగారు నియోగి యనివ్రాసి యున్నారు.

కవికాలమును నిర్ణయించుటకుఁ బైనివ్రాసినకథతప్ప గ్రంథము నం దెట్టియాధారములును లేవు. ఆకథయందు లేశమాత్రమేని సత్య మున్నచో నీతఁడు కృష్ణదేవరాయలకాలమువాఁ డనిచెప్పవచ్చును. ఇతఁడు పూర్వకవుల నెవ్వరినిపేరుపెట్టి స్తుతిచేయకుండ సత్కవులను మాత్ర మీక్రిందిపద్యములో నుతించియున్నాఁడు.

చ. మనమునఁ గొన్ననెవ్వగలు మాన్పి ఘటింతురు కావ్యసమ్మదం
బనఘ కథాముఖంబున హితాహితబోధ మొనర్తు రింపుగాఁ
గనుఁగొనుకంటె నద్భుతముగా నెఱిఁగింతు రతీంద్రియార్థముల్
ఘనమతు లెల్లవారికి నకారణబంధులు గారె సత్కవుల్.

అప్పకవి యీగ్రంథమునుండి లక్ష్యములను గైకొనియుండుటచే నీతఁడు లాక్షణికకవియనియు, నప్పకవికిఁబూర్వుఁడనియు గ్రహింపఁ దగును.

ఈతనికి భట్టపరాశరుఁడు గురువైనట్లుగద్యలోఁజెప్పియున్నాఁడు కదా! అతనినిబట్టి యీకవికాలనిర్ణయముఁ జేయుటకుకొంతయాధార ముగన్పట్టుచున్నది.

"శ్రీమన్మహారాజాధిరాజరాజ పరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీ వీరఅచ్యుతరాయ మహారాయలు రాజ్యము చేయుచుండగా శకసం వత్సరములు 1457 అగుమన్మథసంవత్సర మీనమాసపూర్ణిమనాఁడు, ఉత్తరానక్షత్రయుక్త సోమవారమున హరితసగోత్రుడైనభట్టపరాశరుని శిష్యుఁడగుమల్లనల్లయకుమారుఁడు రామయ్యయనునాతఁడు శ్రీ వెంకటేశ్వరస్వామివారికి 400 పణములు సమర్పించి నట్లొకశిలాశాస నము (అరవములోనున్నది) తిరుపతిదేవాలయమందలి రెండవప్రాకా రము యొక్క పడమటిగోడపై నున్నది. ఈశాసనకాలము క్రీ శ. 1536 సం. మార్చినెల 6వ తేదీ ఈశాసనమునం దుదాహృతుఁడైన భట్టపరాశ రగురుఁడే మనన్మసింహకవికి గురువని యనుకొనవచ్చును. ఇదిసత్యమ య్యేనేని, కృష్ణదేవరాయలు క్రీ.శ. 1509 మొదలు 1530 సంవత్సర మువఱకును రాజ్యముచేసియుండుటచే భట్టపరాశరుఁడును నాతనిశిష్యు డైనన్మసింహకవియుఁ గృష్ణదేవరాయల కాలములో నున్నారనుటకు సంశయింప నక్కఱలేదు. కాని యంతమాత్రమున నాకథ సత్యమని నమ్మరాదు.

ఈకవికవిత్వశైలితెలియుటకై కొన్నిపద్యముల నిట వ్రాయు చున్నాఁడను.

ఉ. నారకయాతనాంబుధికి నావ! నిబద్ధకవాటగోపుర
ద్వారమునందుఁ గుంచిక; భవక్షితిజంబునకున్ ఫలంబు; వి
స్ఫారనిజార్థగుప్తికనపాయనిధిస్థలి; వంశవర్ధనాం
కూరము పుత్త్రినిం బడయఁగోరుట యొప్పదె యెట్టివారికిన్. ౧ ఆ.

క. కాకేమి తన్నుఁ దిట్టెనె
కోకిల తనకేమి ధనము కోకొమ్మనెనే?
లోకము పగయగుఁ బరుసని
వాకునఁ జుట్ట మగు మధురవాక్యము వలనన్. ౨ ఆ.

శా. దర్పం బేర్పడ ముగ్ధలం బతులు నూత్నక్రీడకుం దార్చి కం
దర్పుం డార్వఁగ నీవిబంధనములం దప్పింప నవ్వీటిలో
నర్పించుం బునరంశుకస్థితిఁ దృపాహైన్యం బభావంబుగాఁ
గర్పూరాగరుధూపధూమపటలీగాఢాకృతిప్రక్రియల్. ౩ ఆ.

చ. శరదుదయంబున న్విగతపంకులపంకము లౌటమార్గము
ల్లరగరనైన నైన వెసఁగా జనసేరక యుండి రెల్లెడన్

దెరువరు లాత్మదృష్టి కతిధిత్వము గొల్పెడుపంటచేల పా
మరసతులం బథంబడుగు మాటికి మాటికి మాటలార్పుచున్. ఆ 2.

ఉ. తారిసునఁ దూఁపవచ్చు ముఖతామరసంబును నిండుచందురు
న్వాసి యెఱుంగరాదు మగనాలికమీనులఁ గన్ను దోయికి
న్వీసము దప్పులేదు నెఱివేనలికిం జిఱుదేఁటిదాండ్లకుం
దోసముగాదె యయ్యతివతోఁ బెఱతొయ్యలి నీడుసేసినన్ ఆ 3.

మ. స్మరసమ్మోహనమంత్రిదేవత మనోజప్రౌఢసామ్రాజ్యల
క్ష్మీరమానందనభాగ్యరేఖ మదనక్రీడావనీపుష్పమం
జరి కామావరకీర్తి మన్మథవునస్సంజీవినీవిద్య నా
ధరణీశోత్తమ కన్యయొప్పె విలసత్తారుణ్యసంపన్నయై. ఆ 3.

ఉ. చేసినచోఁ బ్రతికియలుసేయ నెఱుంగమి మున్ను తోడుతోఁ
జేసినచేఁతకు న్మరలఁ జేయఁగ వేడుక సేసి యంతటన్
జేసినఁ జేయఁ జొచ్చెఁ జిఱుచెయ్వుల నంతటఁ బ్రోడయై తుదిన్
జేసెఁ బయోజనేత్రిఁ పతిసేయుకయున్ రతిఁజేయుచెయ్వులన్ ఆ 3.

చ. కువలయపత్రినేత్రి! యొకకుంభము చాలుఁ దరింపఁజేయ ని
క్కువమగ నీకయత్నకుచకుంభయుగం బది గల్గ నీదనే
రవె? భయమేల? రమ్మని కరంబుల నీడ్చిన వ్రాలుభీరువున్
వివృతభుజాంతరస్థలనిశితఁ జేసెఁ బ్రియుండునవ్వుచున్ అ ర.

ఉ. వేదనమాఱు నిత్తనువు వీడొక్కని జీవుఁడు తీవ్రకోపణో
పాదకయాతనావపురుషస్థితుఁడై యమధూతపాశదం
డాదులపీడ నుగ్రపథయానము నంతకదర్శనాదినా
నాదురవస్థలం బొగిలి నారకబాధలఁ బొందు మీఁదటన్ ఆ గ

శా. చన్నుల్కాఁక పసిండికుండలఁట! వక్షశ్చర్మదుర్మాంసముల్
కన్నుల్వ్రీవ్విరిదమ్మి తేఁకులఁట! వేల్లద్భూషికాగోళముల్
వెన్నుల్లోగయనంటియాకులఁట! సంవీతాస్థిపుంజంబులీ
యన్నల్లౌనిఖ్యముగాఁ దలంచు జను లాహా! యెంతమూఢాత్ములో ఆ గ.

ఉ. ఎవ్వరవాట మమ్మెఱుఁగనీదు యథాకథితస్వరూపమై
యెవ్వఁడ వాట నిన్నెఱుఁగనీ దనుభావ్యతఁ దోఁచియైనఁ దా
నెవ్వరిదాట♦ దన్నెఱుఁగనీదు థ్రువం బగువెల్లిదొట్టునీ
డ్రివ్వవిమాయలో మునిఁగి తేలెడుమీలము గామె? యీశ్వరా! ఆ ఒ.

నృసింహకవి తనకావ్యమున కుకవినిరాకరణము నెక్కువగాఁ జేసి యాత్మస్తుతిచేసికొని యున్నందున నితఁడు స్వాతిశయస్వభావము గల వాఁడుగాఁ గన్పట్టుచున్నాఁడని వీరేశలింగముపంతులుగారు కవులచరిత్రములో వ్రాసియున్నారు. కాకవినిరాకృతి నేడెనిమిదిపద్యములలోఁ

జెప్పినమాటసత్యము. ''యతివిట్టుడు'' అనుపద్యముదక్క యాత్మస్తుతి చేసికొనిన పద్యములులేవు. దీనినిబట్టి కవిస్వాతిశయ స్వభావముగల వాడని తలంపరాదు. రసజ్ఞులను, తనకావ్యమునందలి దోషములను సవరింపుడని యీకింది పద్యములో గోరియున్నాడు.

ఆ. తప్పుగల్గెనేనితారతీర్చిరసజ్ఞు
లస్మదీయకవితననుమతింతు
రించుకలుకగలిగెనేదీర్చి పేర్మియసి
న్నుల్లమున వర్తింపకోర్తు రెట్లు?

పురాతన కవీశ్వరులకంటె తానధికుడను గానని యీకింది పద్యములో నూచించియున్నాడు.

చ. హృదయగతిం బురాతనకవీశ్వరు లేగనివీథి లేదునే
దదనుమతిన్ రచించుకృతి తాత్త్వికులం గరగింపకుండునే
మదగజరాజము ల్చనినమార్గములం గడునింపునింపవే?
మదగజరాజయాన మదమంథరబంధుర యానమానముల్.

ఈతని యవతరణికను జదివినప్పుడీతడు స్వాతిశయ స్వభావముగలవాడు కాడనియు, నాత్మగౌరవమును నిలుపుకొనఁ బ్రయత్నించు స్వభావముగలవాఁ డనియు నాకుఁదోఁచినది.

ఇంతవఱకు వ్రాసినపిదప నీకవికాలమునుగూర్చి శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలో వ్రాసినవ్యాసమును జూచుట తటస్థించినది.[1] ఈకవిగురువైన పరాశరభట్టారకుడు రామానుజశిష్య పరంపరలోనివాఁడనియు, వేదాంతదేశికాచార్యుల వారి శిష్యుఁడనియు, నీవేదాంతదేశికాచార్యులు క్రీ.శ ౧౩౬౯ సంవత్సరము మొదలు ౧౩౬౯ వ సంవత్సరమువఱకు నూటరెండుసంవత్సరములు జీవించి ననియు, నీతనిశిష్యుఁడగుపరాశరభట్టారకుఁడుకూడ నాకాలమునందే యుండు ననియు, నాతనిశిష్యుఁడైన సంకుసాలనృసింహకవి క్రీ.శ. ౧౪౦౦ ప్రాంతమున నుండుననియు ననంతకృష్ణశర్మగారందు వ్రాసియున్నారు. ఆవ్యాసములో ''ఈయిరువురుతప్ప నేనెఱిఁగినంత

---

౧ ఆ.సా.ప. పత్రిక. పింగళ. పుట ౨౭౦-౨౭౪

వఱకు వేఱొక-భట్టపరాశరుఁడు లేఁడు." అని శర్మగారు వ్రాసిరి. నేను పైనివ్రాసినభట్టపరాశరుని వారెఱిఁగియున్నచో, వా రేమనియెడివారో తెలియదు.

శర్మగారివ్యాసమున బ్రిధానవిషయములు రెండు. మొదటిది రెండవభట్టపరాశరుఁడు శ్రీవేదాంత దేశికాచార్యులవారి శిష్యుఁడనుట. రెండవది సంకుసాలనృసింహకవి రెండవభట్టపరాశరునకు శిష్యుఁడనుట. మొదటియంశము నిజ మనుటకు శర్మగా రీక్రిందివాక్యములను వ్రాసి యున్నారు.

"రెండవభట్టపరాశరుఁడు శ్రీవైష్ణవాచార్యులలోఁ బ్రిఖ్యాతత ముల్లై కవితార్కికసింహ సర్వతంత్రిస్వతంత్రాదిబిరుదాంకితు లగు శ్రీవేదాంత దేశికులశిష్యుఁడు. మొదటిపరాశరభట్టు తమ్మునిమనుమఁడగుశ్రీభట్టసుదర్శనాచార్యుని కుమారుఁడు. ఈసుదర్శనాచార్యులే భగవదాత్రిమానుజవివిచిత మగుశ్రీశారీరక బ్రిహ్మసూత్రిభాష్యమునకు శ్రుతిప్రకాశిక యనువ్యాఖ్యానము రచించెను. వీరందఱును శ్రీరంగ క్షేత్రివాసులు. పదునాల్గవశతకపుటాదిభాగమున అల్లాయుద్దీనుచేఁ బంపఁబడిన మల్లిక్ కాఫరుసేనలు దక్షిణమధురనాక్రిమించుట సుప్రసిద్ధ విషయము. ఆసేనలు వచ్చునపుడును బోవునపుడును దోవలోనిముఖ్య పత్తనముల నెల్ల వీలైనంతవఱకుఁ బాడుచేసెను. శ్రీరంగక్షేత్రిము కూడ నామహమ్మదీయ సేనలదాడికి లోపడిన దయ్యెను. అనేకశ్రోత్రియబ్రిహ్మణులప్పు డాయబ్రిహ్మణ్యములకుఁ బాత్రులైరి. అట్టివారిలోఁ బైనివిన్నవించిన శ్రుతిప్రకాశికాకర్త లగునుదర్శనాచార్యులొక్కఁడు. తురకలదెబ్బలచేఁ బ్రిణములు విడుచుచు నాతఁడు సమీప మందున్న వేదాంతదేశికులను బిలిచి తనురచించిన శ్రుత్రిప్రకాశికా గ్రింథమును గుమారులనిద్దఱను వారిచేతనర్పించి "ఈకుమారులను రక్షించి యీగ్రింథమును బ్రిచురపఱుపుమని వేఁడుకొనెను. వేదాంత దేశికులును నందు కంగీకరించి యీకుమారులతోడను బుస్తకముతోడను బీనుఁగుపెంటలమఱుఁగున దాఁగియుండి తురకలదండు వెడలిపోయినవెంటనే యీదేశమున నిఁక నుండరాదని పయనమై మైసూరు సమీపముననున్న సత్యమంగళక్షేత్రిమునకు వచ్చి యందు నివాస

మేర్పఱచుకొనిరి. ఆయిరువురు కుమారులకు నుపనయనాదు లిండే జరిగించిరి. తరువాతఁ బదునాలవ శతకపుమధ్యభాగమున శ్రీవిద్యారణ్యులచేస్థాపింపఁబడిన విజయనగరసామ్రాజ్య సూర్యునియుదయముచే దక్షిణమందు నెలకొనియుండిన మహామ్మదీయుల చంద్రధ్వజము లస్తమించినవి. అప్పుడు వీరు మరల స్వదేశముఁ జేరిరి.

* * *

౧౩౧౦ వ సంవత్సరమున మహామ్మదీయులు మధురానగరమునాక్రమించిరి. అప్పుడుపనయనము కూఁడఁగానివయసున ననఁగా నెంతయెక్కువైనను బదేండ్లునిండకయున్నవారు భట్టపరాశరులు. శిష్యుఁడును గురువువలె నూఱేండ్లుజీవించియుండె ననుకొన్నను బదునాల్గవ శతకముముగియులోపల నాఁడు బరమపదముఁ జేరియుండవలయును."

ఈపైవాక్యములనుబట్టి రెండవభట్టపరాశరుఁడు వేదాంతదేశికులవారి శిష్యుఁడనుటకు పైనిఁజెప్పిని తురకలకథదక్క వేఱుగ నాధారమేదియుఁ గన్పట్టలేదు. వారిరువురును గురుశిష్యు లైనట్లుగ్రంథస్థాధారములను శర్మగా రిచ్చియుండలేదు. ఈగురుశిష్యసంబంధమున కాధారము కేవల మూకథయే యైనచో, నది నృసింహాకవిని గూర్చిన కథవంటిదేమో యని యనుమానము కల్గుచున్నది. అట్టిసంశయము కలుగుటకింకొకకారణముకూడ కలదు. అది సులభముగా బోధపడుటకై భట్టపరాశరుని వంశవృక్షము నీఁకిందనిచ్చుచున్నాఁడను.

శ్రీవత్సచిహ్న
కూరేశ. క్రీ శ. ౧౦౩౦-౧౧౦౫

| కవలపిల్లలు |

పరాశరభట్టరు. సహస్రనామ భాష్యాద్యనేక గ్రంథకర్త. క్రీ.శ.౧౦౬౩

శ్రీరామపిళ్ళ క్రీ.శ. ౧౦౬౩.

నాడువిలతిరువది పిళ్ళఅను వాగ్వి జయభట్టరు.

విద్యావ్యాసభట్టరు

అనుశ్రుతప్రకాశికాచార్యుఁడు
అను సుదర్శనాచార్యుఁడు.

ఉద్దండభట్టరు. పరాశరభట్టరు (రెండవ)

ఈవంశవృక్షము శర్మగారిచ్చిన వంశవృక్షముతో సరిపోవు చున్నది ఈవంశవృక్షమును ఇందీయఁబడినకాలమును తిరుపతి దేవస్థాన మువారు ప్రకటించిన శాసనసంపుటమునుండి గైకొంటిని. శ్రీరామానుజులవారు పదకొండవశతాబ్దియందుండుటను ప్రసిద్ధము. ఆయనశిష్యుఁడగుశ్రీవత్సచిహ్నాచార్యులుకూడ నాకాలమునందుండుట నిశ్చయము కావున నిందీయఁబడినకాలము సరియైనదనియే చెప్పవచ్చును. తరమునకు ముప్పదిసంవత్సరములవఁతున లెక్కించినచో, క్రీ. శ. ౧౦౬౩ లో జన్మించిన శ్రీరామపిళ్ళకు మునిమనుమఁడైన రెండవపరాశరభట్టరు క్రీ.శ. ౧౧౫౩లో జన్మించియుండును. క్రీ. శ. ౧౨౮౮ లో జన్మించిన వేదాంతదేశికాచార్యులవారి కీతఁడు శిష్యుఁడగుట యుసంభవము. తరమున కేబదిసంవత్సరముల వంతున లెక్కించినను నీపరాశరభట్టుజననము ౧౨౧౦ ప్రాంతమగును. అప్పుడును వేదాంతదేశికునకు శిష్యుఁడు కాఁజాలఁడు. వేదాంతదేశికునకు శిష్యునిగాఁ జేయవలయునన్నచో దరమున కెనుబదిసంవత్సరములవంతున లెక్కింపవలసియుండును. ఇదియనుభవవిరుద్ధము. కావున నీరెండవభట్టపరాశరుఁడు వేదాంతదేశికులవారిశిష్యుఁడు కాఁడు. కావునఁ బైనిచెప్పినకథయు విశ్వాసార్హమైనది కాదు. ఒకవేళ నాకథయే సత్యమయ్యెనేని, యాకుమారులను సంరక్షించినవాఁడు వేదాంతదేశికుఁడుగాక మఱియొక రెవరైన నైయుందురు. శర్మగారు చెప్పినవిషయములకు నమ్మఁదగిన గ్రంథస్థ నిదర్శనములు లభించినయెడల స్వభావవిరుద్ధమైనను తరమున కెనుబదియేం డ్లంగీకరించియో మఱియొకవిధముననో సరిపుచ్చుకొన వలసియుండును.

ఇఁకను రెండవభట్టపరాశరునకు సంకుసాలన్నసింహకవిశిష్యుఁడా? యనువిషయ మాలోచింపవలసియున్నది శర్మగారివ్యాసములోనిందుల

కాధారములను జూపియుండలేదు. వేదాంతదేశికాచార్యులవారు మాధవారణ్యులవారితో సమకాలికులనియు, నాచార్యులవారు దారిద్ర్యస్థితిలో నుండుట జూచి, తమప్రభువు సంస్థానమునకు వచ్చినచో దగినజీవనోపాధి గల్పింతుమని మాధవారణ్యులు వర్తమానముసేయు నాచార్యులవా రందు కంగీకరింపక నైదుశ్లోకములను వ్రాసిపంపి రనియు నందలియొకశ్లోకములోని పదములను బ్రయోగించి నృసింహకవి, కవికర్ణరసాయనమున నొకపద్యమును రచియించియుండెననియు నందుచే నృసింహకవి దేశికాచార్యులవారి శిష్యునిశిష్యునిగా భావింపవలయుననియు శర్మగారియభిప్రాయము. వారుదాహరించిన శ్లోకమును బద్యమును నీకిందనుదాహరించుచున్నాఁడను.

శ్లో. భ్రూణీకోణశతాంశపాలనకలా దుర్వారగర్వానల
క్షుభ్యత్తుద్రినకేంద్రి చాటురచనా ధన్యాన్ న మన్యామహే
దేవం సేవితుమేవ నిశ్చినుమహే, యోఽసౌ దయాళుఃపురా
ధానాముష్టిముచే కుచేలమునయేధత్తేస్మవిత్తేశతామ్.

పద్యము. జ్ఞానప్రౌఢమహాకవీశ్వరవచస్సంస్తూయమానుండు ల
క్ష్మీనాథుండు మదల్పవాక్యరచనాస్వీకర్త గాకుండునే
నానాభూపతులెల్ల గానుకలు రత్నశ్రేణు లర్పింపఁగా
ధానాముష్టిముచుం గుచేలు గరుణన్ ధన్యాత్ముఁగాఁజూఁడడే.

ఈరెండిటిభావము లొక్కటియే. శ్లోకముయొక్క నాల్గవపాదము నందలిపదములను పద్యముయొక్క నాల్గవపాదమునందలి పదములు నొక్కరీతిగనే యున్నవి.

వేదాంతదేశికాచార్యులవారు, శంకరమతానుయాయులను "ప్రచ్ఛన్నబౌద్ధులని" నిందించెడివారఁట! నృసింహకవికూడ నట్లే యితరమతనిందచేయుచు నట్టిమాటలనే ప్రయోగించినాఁడఁట! ఇవి యన్నియు సత్యములే. ఇందువలన వారిలో, వారిబాహ్యాపర్యములు నిర్ణయ మగునే కాని, వారిరువురునుసమకాలికులనిగాని; గురుశిష్యప్రశిష్యులనిగాని నిర్ణయింపసాధ్యముకాదు. వేదాంతదేశికుల వారికిని నృసింహకవికిని నమమ భట్టపరాశరుఁడుండి సంబంధమును కలిపి

నప్పుడుమాత్రమే యీయనుకరణనూత్రము కొంతవఱ కుపయోగించును. అదిలేనప్పుడీచర్చతోఁబనియుండదు. దేశికులవారిశ్లోకమును, అందలిశబ్దముల నుంచియే యిప్పుడెవ్వరైననాంధ్రీకరింపవచ్చునుకదా?

ఈకారణములనుబట్టి యనంతకృష్ణశర్మగారి యభిప్రాయముతోనేనేకీభవింపఁజాలకున్నాఁడను.

నేను పైని నుదాహరించినపరాశరభట్టరు, వేదాంతదేశికులశ్లోకములను ప్రసంగవశమున నుడువఁగా నాతనిశిష్యుఁడైన నృసింహకవి దాని నాంధ్రీకరించి తనగ్రంథమున వేసికొనెనని తలంపవచ్చును. ఆయభిప్రాయమునే మనసున నిడికొని ప్రభునిందఁ జేసియు నరకృతి విముఖుఁడయ్యుఁ గవి పైపద్యములను వ్రాసియుండవచ్చును.

కడవమండలమునఁ బులివెందలతాలూకాలో సుంకేసులయను గ్రామ మున్నది. అందు నరసింహస్వామి యాలయమున్నది. ఆగ్రామమునుబట్టి యీకవిగృహనామమును నాదేవునిఁబట్టి కవినామమును వచ్చియుండునని యూహించుచున్నారు.[1] ఇదిసత్యమయ్యేనేని యీకవి యింటిపేరు "సుంకేసుల" యని నిర్ణయింపవచ్చును.

శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రులుగారు, అన్నయాచార్యచరిత్రపీఠికలో నీనృసింహకవి తాళ్ళపాక యన్నయాచార్యుని ప్రథమపుత్త్రుఁడగు నరసింగన్నయై యుండునని యూహించి వ్రాసినారు. కృష్ణరాయలకాలములో నల్లసాని పెద్దనమూలమున రాజదర్శనముకాకపద్యము నమ్మకొనినట్లు ప్రచారములోనున్నకథకు నాయకుఁడీ నరసింగన్నయే యైయుండునని యు రామకృష్ణకవి రచించెనటే "చిన్నన్న ద్విపదకెరగును" అనుపద్యములోని "మిన్నందిమొరసె నరసింగన్న కవిత్వంబు పద్యగద్యశ్రేణిఁ" అనుచరణ మీనరసింగన్ననుగూర్చి చెప్పినదేయై యుండునని యు, శ్రీశాస్త్రులవారిసందర్భమున వ్రాసియున్నారు.

అన్నయాచార్యులుగారి నరసింగన్నజననము క్రీ. శ. 1రశిం పాంతము. కృష్ణరాయలకాలమునాఁటికాతని వయసు ౬౦-౭౦ సం

---

1. శ్రీరంగాచార్యులవారి మదాశ్రిను రాష్ట్రీయ శాసనములు పుట.

వత్సరము లైయుండును. ఆకాలమున నట్టిశృంగారప్రబంధము నాఁతడు రచియించినట్లు దలంప నవకాశములేదు. తనతండ్రియైన యన్నమాచార్యులు సాళువ నరసింహరాయలచే నగ్రహారముల నందినవాఁడు. ఏకారణముచేతనో యొక్కనృపాలుఁడు తనయందు పేఁకుభావము వహించినంతమాత్రమున రాజులనందఱను నరసింగన్న నిందించియుండఁడు. తాళ్ళపాకవారికుటుంబమంతయుఁ దిరుపతిలోనుండఁగా నరసింగన్న వారినివిడిచి సుంకేసులకుఁబోయియుండుటకుఁ గారణమగువడదు. శ్రీకృష్ణరాయలు, తాళ్లపాకగ్రామమును వ్యాసతీర్థుల కగ్రహారముగా నిచ్చియుండుటచే నరసింగన్న సుంకేసులకుఁబోయియుండునని తలంపరాదు. అన్నయాచార్యులును బెదతిరుమలయ్యయుఁగూడఁ దమతమ గ్రంథములలోఁ దాళ్లపాక పురశాసనులమని చెప్పుకొనియున్నారు. వ్యాసరాయలకుఁ గృష్ణరాయలు దానమిచ్చినది. క్రీ.శ. ౧౫౩౦ పాఁతము. నరసింగన్న అంతవఱకు జీవించియుండఁడు. కవికర్ణరసాయన కర్త నరసింగన్నయేయైనచోఁ దనగ్రంథమును దనవంశమున కిష్టదైవమగు శ్రీవెంకటేశ్వరునకుఁ గృతినిచ్చియుండునుగాని శ్రీరంగేశున కంకిత మొసంగియుండఁడు. ఈకారణములచేఁ దాళ్ళపాక నరసింగన్నకు 'సుంకేసుల' యనుగృహనామము వచ్చునని తలంచుట కవకాశము లేదు. నిజముగా నరసింగన్నయేనృసింహకవియైనచోఁ దాళ్లపాకనృసింహకవియనియే పేరువచ్చియుండును. దాళ్లపాక నరసింగన్నయు సంకుసాల నృశింహకవియు భిన్నవ్యక్తులు. ఏకవ్యక్తియనుట కాధారములు లేవు.

అన్నయాచార్యులు తిరుపతి నివాసస్థానముగాఁజేసికొనకపూర్వమాకుమారునకు నరసింగన్నయను పేరునుబెట్టియుండును. అన్నయాచార్యులు సుంకేసులలోఁ గొంతకాలమైననుండియున్న ట్లాధారములు లేవు.

నిజముగాఁ దాళ్ళపాక నరసింగన్నయే కవికర్ణరసాయనకర్తయైనచో నాతనిసోదరులగు బెదతిరుమలయ్యగాని, చిన్ననగాని, యీవిషయమును సూచనగానైన నెచ్చటనేని జెప్పియుందురు. అట్లుచెప్ప

లేదు. కావున విఘ్నరసాయనకర్తసుంకేసుల నరసింహకవియే కాని తాళ్ళపాక నరసింగన్నకాడని నిర్ణయింతము.

---

131 భానుకవి

ఇతఁడు పంచతంత్రమును నాంధ్రీకరించి, కృష్ణదేవరాయల కాలములోనున్న లక్ష్మీనారాయణ కంకితమొనర్చెను. గ్రంథాంత గద్యమిట్లున్నది.

"ఇది శ్రీభారతీకరప్రసాదలబ్ధవిద్యావిచక్షణ తిప్పనమంత్రిపుత్ర సుజనవిధేయ భానయనామధేయ ప్రణీతంబైన పంచతంత్రం బనుమహా ప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

గ్రంథాంతగద్యకుఁ బూర్వమొక్కింది సీసపద్య మొకటియున్నది.

సీ, పంపావిరూపాక్ష భైరవవిట్ఠలే
శ్వర ముఖ్యదేవతాప్రజముచేత
పరివంధిగర్వ విభాళన శ్రీకృష్ణ
రాయ భూధవభుజారక్షచేత
భటనట జ్యోతిషవైద్యాణిక భిషగ్వి
చక్షణ సత్కవీశ్వరులచేత
సంతతమదవారి చారుకుండాల ఘ
టాజవ ప్రకటఘోటములచేత
రమ్యమైయున్న విద్యాపురంబునందు
నిమ్మహాకృతి భానుకవీశ్వరుండు
తెనుఁగుబాస నొనర్చెను వినుతికెక్క
నవని నాచంద్రతారార్కమగుచుఁ దనర.

కృతిపతిసభలో మహాపండితుల సమక్షమున చిట్టనయనునతఁడు భానుకవిచే నొకప్రబంధమును గృతినందుమని కృతిపతితోఁ జెప్పినట్లు కవి యీక్రిందిపద్యములను రచియించియున్నవాఁడు.

సీ. మందాకినీచంద్రమం దార చందన
సితకీర్తి దగునరసింహభట్టు
పతికార్యహితనయోపాయ గంభీర
..... యన నరసమంత్రి
నృపసభాంతర వర్ణనీయధీమూర్ధ
ర్ణిష్ణుడౌ నవధానకృష్ణఘనుఁడు
నానాకలాప్రవీణత దిక్కులం దెల్ల
వెలసిన భరతము విష్ణుభట్లు
మొదలుగానున్న వారలు మోదమునను
వరుస నందఱు విన్నవించిరి ప్రధాన
వర్య మీతలఁ పొప్పు భూవలయమునను
నలహరిశ్చంద్ర రామచంద్రులకు నైనఁ
గీర్తి యున్నతికెక్కుట కృతులఁగాదె.

గీ. ఆశ్రితుఁడు మీకు నంధ్రభాషావిశా
రదుఁడు భానుకవి కరంబు వేడ్క
నతనిచేత నెద్ది యైనఁ బ్రబంధంబు
సేయఁబనుపు మధిప ! ధీయుతముగ.

మ. వరవాగ్వైఖరి లక్ష్యలక్షణజ్ఞతను శ్రీవత్సాన్వయఖ్యాతిభూ
వరమాన్యప్రకృతిన్ బురాతనసుకావ్యప్రౌఢిమన్ భారతీ
వరమంత్రి ప్రతిభన్ మహేశపదసేవానిష్ఠఁ దక్కఁ...ను
ర్వ్వరలోఁ దిప్పయభాసకఁ రేంద్ర కవివాక్యంబుల్ భవద్భాగ్యముల్.

అనికృతిపతితోడఁ జిట్టనామాత్యుండుపలుక నాతండును సంతో షాతిశయంబున వల్లెయని కర్పూరసమేతంబుగాఁ దాంబూలంబును జాంబునదాంబరాభరణంబులును జామరాందోళికావిభవంబులును నేక భోగగ్రామంబులునొసంగి బహుమానపూర్వకంబుగా నంపిన" ఈచిట్ట నామాత్యుఁడెవ్వరో తెలియదు. కృష్ణరాయలకాలమున రెంటూరి చిట్టనామాత్యుఁ డొకఁడు గన్పడుచున్నాఁడు (S.I.I. Vol. 4 No. 702)

పైగద్యపద్యములనుబట్టి భానుకవి నియోగిబ్రాహ్మణుఁడనియు, శ్రీవత్స గోత్రుఁడనియుఁ దిప్పమంత్రికిఁ బుత్రుఁడనియు, విజయనగర నివాసి యనియు స్పష్టమగుచున్నది. కవియుఁ గృతిపతియుఁ గృష్ణదేవరాయల కాలములోనున్నవారు కావున, క్రీ. శ. ౧౫౧౦-౧౫౩౦ నడుమ నీ కావ్యము పుట్టినదనుట నిశ్చయము.

కృతిపతి, భారద్వాజసగోత్రుఁడైన నియోగిబ్రాహ్మణుఁడు. ఇతనివంశవృక్ష మిది :—

కేశవ ము = గౌరమ

|

విట్టలామాత్యుఁడు = రుక్మమాంబ

|

లక్ష్మీనారాయణ = పార్వతి
(కృతిపతి)... ... } ఇరువురు భార్యలు.

|

విట్టలామాత్యుఁడు

కృతిపతితండ్రియైన విట్టలామాత్యుఁడు తనవిద్యాపోషిమఁ జూపి గజపతిచేత కనకఘంటలు గైకొనిన ట్లొకిందిపద్యములోఁ గవివర్ణించి యున్నాఁడు.

సీ. గజపతి మెచ్చించి కనకఘంటలుగొని
విద్యాప్రవీణత వినుతికెక్కఁ
సతతాన్నదానంబు సాఁగిం... ... ...
.....రోత్తముల నెయ్యమునఁ బోషించె
పరహితకృతకృపా భాసకీర్తిస్ఫూర్తి
పొలుపొంద భూషణంబుగఁ దనర్చె
ధర్మంబు గుణము సత్యంబును దన
.....లగి వర్ణింప నమరె
నవని నానార్థిజనదరిద్రాంధకార
పటల మణగించె నరవిందబంధుఁబోలి

సఖులపాలిటికల్పవృక్షంబు దలఁప
మంత్రివాతుర్యుండె విట్ఠయామాత్యవరుఁడు.

ఇతనికి బంగారుగంటలొసంగిన గజపతి, బహుశఃకపిలేశ్వర గజపతియై యుండును. కవి, కృతిపతిని వర్ణించినపద్యములు పెక్కులున్నవి. అందు రెండుపద్యముల నుదాహరించెదను.

సీ. పరిత్యక్తపార్థివ పట్టణద్వారక
వాటపాటన బలోజ్జ్వలభుజుండు
సప్తసముద్రాంత శైలోపరిస్థలీ
సంకీర్ణ గుణలతా సంచయుండు
.....నిర్ధతసురథునీభంగని
ర్ధ్వాదజృంభిత వాగ్వీరాజితుండు
ఛద్మమంత్రి లలాటచారుభాగ్యాక్షర
లంఘ్నతి దృప్తవిలక్షణుండు
సజ్జనవ్రాతదైన్యతు షారహరణ
కరణమితుల్రిండు కవిరాజకల్పశాఖి
పంచబాణనిభుం డుదయించెబంధు
రక్షణముసేయ లక్ష్మీనారాయణుండు

సీ. ఏమంత్రి సితకీర్తి హేరకరూపార నీ
హారహారంబుల నపహసించు
ఏమంత్రిశేషుషి భీమవిక్రమ
.....రంభ గనూడు
ఏమంత్రిదానంబు జీమూతవాహన
శిబిబలికర్ణుల సిగ్గుపరచు
ఏమంత్రి సౌందర్యమిందాత్మజ మనోజ
ధనదనూనుల విన్నఁదనముసేయు
అఖిలభోగ వినిర్జితహరివాయుండు
.....వర్ధితరమావి
రాజికరణము లక్ష్మీనారాయణుండు

పంచమాశ్వాసాంతమందలి యీకింది పద్యమువలన గృతిపతి శ్రీకృష్ణదేవరాయల కాలములో నున్నవాఁడని స్పష్ట మగుచున్నది.

మ. సతతవ్రాభవకృష్ణరాయధరణీచక్రేశకారుణ్య వ
ర్ధితలక్ష్మీవిలసన్నశాంత సకలార్థివ్రాతసస్యావతీ

హితహాస్తాంబుద ! మేరుధీరకుహనా.....
హతపద్మాప్తసమగ్రధర్మగుణ విఖ్యాతాఖిలాశాంతరా !

పంచతంత్రమును భానుకవికిఁ బూర్వము దూబగుంటనారాయణకవి యాంధ్రీకరించియుండెను. ఇతనికిఁ దరువాత బైచరాజు వేంకటనాథుఁడు గూడ నీపంచతంత్రమును రచియించియున్నాఁడు. మిత్రభేదసుహృల్లాభాది తంత్రములైదును భానుకవి యీగ్రంథమున మనోహరమగుశైలిలోఁ జెప్పియున్నాఁడు.

నీతినిబోధించుపద్యములు కొన్ని గ్రంథమధ్యమునఁ బాత్రలచే బలికించినట్లును, కొన్నికథతో సంబంధములేకుండను లిఖింపఁబడియున్నవి. ఇది విలేఖకులకార్యమేమో తెలియదు. ఈపద్యములయందుఁ గృతిపతిసంబోధన మున్నది. మచ్చునకుఁగొన్నిపద్యముల నీక్రింద నుదాహరించెదను

క. అపగత సుకృతములోకనికి
నెపమిడి యండఱునుగూడి నెఱిఁబన్నినపా
పపుతలఁపుఘనులకైనన్
కపటంబని తెలియరాదు కరణికలక్ష్మా !

ఉ. భానుఁడు శీతభానుడనఁ బట్టపగల్ కడుఁజేయుటన్న సు
జ్ఞానులఁ జంచలాత్ములన సత్యము కల్లయటన్న నట్లయై
కానఁబడున్ మనోజశరకార్ముక పీడులకున్ దలంప భా
మానికరమ్ముచేత గుణమండన విట్టియలక్ష్మధీమణీ

చ. మలయజ శీతలంబులగు మాటలఁదేల్చుట వచ్చినంత బెం
పలవడలేవఁజూచుట పిశాచము లూనర్చుట లేతనవ్వు వె
న్నెలలు ముఖేందునం దమరనిష్ఠురదంభము మానసంబునం
దలముగఁ బొల్చుదుర్జనుఁడు ధాత్రితలంబున లక్ష్మధీమణీ ?

మ. ఘనబాహాబల సంపదుజ్జ్వలుఁడు దీర్ఘకోర్విధుఁడై వీరధా
ధనికాయంబులఁగూబ్చి నల్పజనులన్ ధాత్రీస్థలిన్నిల్చి నె
ట్లనినన్ గాడజవపరిభంజనుఁడు ఘోరారణ్యసాలంబులక్
గిమకఁ గూల్చి తృణంబులన్ నిలుపుమాడ్కిఁ లక్ష్మమంత్రీశ్వరా!

సీ. గీ. గాన విషమైనభోజ్యంబుఁ గాకవలయు
తవిలినొప్పించు దంతంబుఁ దివియవలయు
మంత్రియును దుర్జనుండైన మాన్పనిలయు
రాజనీతిది విట్టియపరిభునిలక్ష్మ!

ఈగ్రంథా మధ్రిత ప్రతియొకటి మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునందున్నది. భానయకవిత్వము మృదుపదసంశోభితమై మనోహరముగానున్నది. శైలితెలియుటకై యముద్రితమైన యుత్తమగ్రంథము గావునఁ బదిపద్యముల నీక్రిందనుదాహరించెదను.

సీ. ప్రాచీదిశావధూఫాలదేశంబునఁ
బొలుపొందు చంద్రింపుఁ బొట్టనంగ
జంభాసురారాతిసౌధోపరిస్థలీ
కోమరారు కాంచనకుంభ మనఁగఁ
బ్రథమాచలేంద్రంబుపైఁ గనుపట్టి శో
భిల్లినజీవురు గల్లనంగఁ
గోకవియోగాగ్నిఁ బోకార్చుటకు నెత్తు
సమయాభయ శయాంబుజం బనంగఁ

జండ్రిఁడపరాద్రిఁజేర భూజనులు నిదర్శి
దేరఁగలువలుముకుళింప వారిజాత
వితతివికసింపఁ జీకటివిరియఁగెంపు
మెరయ మార్తాండబింబంబు మింటఁబొడమె

మ, అపరాధంబొకయింత లేనినను నన్యాయంబునన్ రాజు క
ష్టపుప్రవృత్తిఁజెరపంగఁ జూవెకడునాశ్చర్యంబు సర్వంసహా
ధిపులందెక్కుడి నీతిచూడఁగ మదాంధీభూతచేతస్కులై
యుపకారం బొనరించువానిఁ బరుగానూహింతు రుర్వీస్థలిన్

శా. తారామార్గమునం జరించిఖగ సంతానంబు వారాశిలో
నారూఢస్థితినున్న మీనతతి దైవాధీనతన్ భూజగో
గారంభంబునఁగాదె చిక్కుబడుఁ గాలాతిక్రమక్రీడ నె
వ్వారల్మెత్తురు పాయబలగర్వఖ్యాతిఁబెంపొందినన్

ఊ. పాయఁగలేను నిన్ను ననుభద్రిసరోవరమందుఁ గూర్పుమో
వాయస! యన్నఁజంచువుల వానిగ్రహించి చలంబుమీర వై
హాయసవీధివేఁగి కనులాకరమ్ము బొడఁగాంచి వేడుక
వాయుచలత్తరంగచయ వారికణంబుల సేదఁ దేరఁగన్.

శా. ఆనాగేంద్రుఁడు సంతసంబొదవ నుద్యత్కాలమేఘాకృతిన్
దానాంభఃకణసంచయంబు వడయన్ దంతావళశ్రేణితో
నానాభూజము లెల్లవ్రాల శశసంతానంబు వైవస్వత
స్థానం బుద్ధతిఁబారఁగా నడచెఁజంచద్వేగ సంరంభియై.

క. కలనైనఁ గొఁగిలింపని
కలకంఠిని గూర్చితివి సుఖంబొప్పఁగ ననుం
దలఁప నినుఁ బోలుచుట్టము
గలఁడే విత్తంబు నీవుగైకొనుమనినన్. 3ఆ

ఉ. ఆమకకేందుభార్య విరహానలతప్త శరీరియై నిజ
స్వామివిధం బెటేంగినిమిషంబున రమ్మనిదూతినంప ను
ద్దామజవంబునం జని ముదంబున వానరమైత్రిచేతి ని
ష్కామతనున్న వానిఁ గనికిమ్మలి నాయిక తోడ నిట్లనున్

క. ఈనీచరోగ మరయ న
హీనవిషముమాడ్కి నెక్కు నెచ్చటనైనన్
వానరహృదయము దొరకిన
మాను ననుచుఁ జెప్పిచనియె మకరాధిపతీ.....ర

ఉ. ఆతఁడు మేలుకాంచి హృదయంబున నద్భుతమందుచుండి పరి
ద్యోతనుఁ డైందవదిక్సిఖరి దోఁచినయప్పుడె తీర్ఘమాడి ప్ర
ఖ్యాతిగ వేదికాసనమునందు సుఖాసనుఁడయ్యి చేతులన్.
నాతతవాసలం బొకటి యడ్డమునుండఁగ నద్భుతంబుగన్.

చ. కరముల దండముల్మెరయఁ గాయరుచుల్వెలికుబ్బ బాలభా
స్కరకిరణంబులం దెగడఁగా నరుదెంచిరి మందహాస భా
సురవదనారవిందులయి చూచుచు మువ్వురుబిక్షులంబరాం
తరముననుండి నిర్జరులుధాత్రిఁ జరింపఁగ వచ్చిరోయనన్, గీఆ

ఈకవియింటిపేరు "భండారు"అని యనుచున్నారు. పైపద్యములలో "కరణము" "కరణిక" యనియున్నది భాండాగారాధ్యక్షుఁడుగా నుండుటచే 'భండారు' వారైరో కరణికము చేయుచుండుటచేఁ 'గరణిక' వారైరో తెలియలేదు, కరణికము చేయుచుండుటచే "గరణీకలక్ష్మా" అని సంబోధించియుందురు.

కాకినాడ : జార్జిప్రెస్ యందు ముద్రింపబడియె. 1951.

ఆంధ్రకవితరంగిణి

1300 తెలుగుకవుల చరిత్ర

రచయిత : శ్రీ చాగంటి శేషయ్యగారు

పదమూడు వందల తెలుగుకవుల చరిత్ర విశేషముగ పరిశోధించి సులభశైలిలో వ్రాయబడినది. ఇరువదిద్వైదు సంపుటములలో ప్రచురింపబడు చున్నది. సుమారు ఆరువేల పుటలగును ఇంచుక చదువనేర్చిన ప్రతివ్యక్తి చదువవలసిన గ్రంథము. ప్రతిగ్రంథాలయమున నుండతగినది. లైబ్రరీలు ఉపయోగించుటకొరకు మద్రాసు టెక్స్టుబుక్ కమిటీవారిచే అభ్రూవు కాబడినది. పలువురు పండితు లీగ్రంథావశ్యకమును గూర్చి కొనియాడి యున్నారు. మొదటి 8 సంపుటములు ప్రచురించియున్నాము. చాలమంది ఆంధ్రుల మన్ననలను బడిసినవి. మీరుకూడ వెంటనే చందాదారులుగా జేరగోరుచున్నాము. 9, 10 సంపుటములు ముద్రణ మగుచున్నవి.

మంచి తెల్లకాగితములు ! చక్కని అచ్చు !!

వెల ఒక్కొక్క సంపుటము రు 3-0-0 లు.

(చందాదారులకు తపాలాచార్జీ ఉచితము)

1 సంపుటము : డెమ్మీసైజు: 278 పుటలు

1. నన్నయభట్టు
2. నారాయణభట్టు
3. భోజరాజు
4. త్రేమేంద్రుడు
5. అమృతనాథుడు
6. నన్నిచోడుడు
7. పావులూరి మల్లన్న
8. వేములవాడ భీమకవి

2 సంపుటము : డెమ్మీసైజు : 264 పుటలు

9. జయదేవకవి
10. వాదీంద్రచూడామణి
11. రేచన
12. ఉదయాదిత్యుడు
13. గోకర్ణుడు
14. శ్రీపతి పండితుడు
15. దేసకై పండడు
16. మల్లికార్జునపండితా రాధ్యులు
17. రుద్రదేవమహారాజు
18. మంత్రిభాస్కరుడు
19. కేతనప్రగ్గడ
20. తిక్కనసోమయాజి

3 సంపుటము : డెమ్మీ సైజు : 266 పుటలు

21. యథావాకు్కలఅన్న
22. బద్దెన
23. విశ్వేశ్వర దేశికము
24. శివదేవయ్య
25. మా. కేతన
26. అధర్వణాచార్యులు
27పాలకురికిసోమనాధకవి
28. చక్రపాణిరంగనాధుడు
29. కవిరాజసుడు
30. మారన
31.నండూరి కేతనమంత్రి
32. మంచనకవి
33 కమలనాభామాత్యు [మయ్య
34 శరభాంకుడు [డు
35. వాళ్ళకి్క భాస్కరుడు
36. మల్లిఖార్జునభట్టు
37. కుమారరుద్రదేవుడు
38. కవి భల్లటుడు

4 సంపుటము : డెమ్మీ సైజు : 282 పుటలు

39. రంగనాధుడు
40. గోనబుద్ధభూపతి
41. గోవిశలరాజు
42. రావిపాటి తిప్పన్న
43. గణపనారాధ్యుడు
44. ఎఱ్ఱాప్రగ్గడ
45. నాచనసోముడు
46. అప్పన మంత్రి
47. చి. అమరేశ్వరుడు
48.దోనయామాత్యుడు
49. ప. నాగనాధుడు
50. భవదూరుడు
51. కొ. సత్తనారస
52. శ్రీగిరికవి
53 శా. అయ్యనార్యుడు
54. ప్రకాశభారతీయోగి
55. మడికి సింగన
56. మడికి అనంతయ్య
57. కందనామాత్యుడు
58. జక్కయ కవి
59 విన్నకోట పెద్దన్న
60. వె. జన్నమంత్రి
61. గౌరనమంత్రి

5 సంపుటము : డెమ్మీ సైజు : 286 పుటలు

62. శ్రీనాధుడు
63. వి వల్లభరాయుడు
64. ని. కొమ్మన్న
65 భైరవ కవి
66. కొ. గణపతిదేవుడు
67 వె అన్నమయ్య
68 అనంతామాత్యుడు

6 సంపుటము ; డెమ్మీ సైజు : 278 పుటలు

69. శ్రీధరుడు
70. కృష్ణమాచార్యుడు
71. అ. త్రిపురాంతకుడు
72. తా. అన్నయాచార్యులు
73. పి. నిమ్మ్రయార్యుడు
74 పిడుపర్తి బసవకవి 1
75. బల్లలమట్టి పినవీరన్న
76. పొ. చెన్నభారి
77. పి. సోమనాధకవి
78. దూ. నారాయణకవి
79. ద. దుగ్గనకవి
80 మనుమంచిభట్టు
81. నందిమల్లయ్య ఘంట సింగయ్య
82. కొఱవి గోపరాజు
83. పోతన
84. వె నారయ
85. గంగనార్యుడు
86. మత్సారి సింగన
87. ఈశ్వర ఫణిభట్టు
88. సదానందయోగి
89. పె. వెంకటాద్రి
90. పె. గోపరాజు
91. అ. నీలాద్రికవి
92. మాడుయకవి
93. పిడుపర్తి బసవకవి 2
94. వేమన
95. తిరుమల కొండ యార్యుడు

7 సంపుటము : డెమ్మీ సైజు : 264 పుటలు

96. కృష్ణదేవరాయలు 98 మాదయగారి మల్లన్న 99. గోపమంత్రి
97. పెద్దన్న 100. ముక్కు-తిమ్మన్న
101. దూర్జటి

8 సంపుటము : డెమ్మీ సైజు :

తెనాలి రామకృష్ణుడు కాచిరాజు బసవలన్న హరిభట్టు
తెనాలి శ్రీగిరి వెల్లంకి తాతంభట్టు చింతలపూడి ఎల్లనార్యుడు
తెనాలి అన్నయ్య సారంగు తమ్మయ్య యాదవామాత్యుడు
తాళ్ళపాక పెదతిరుమ చెరికొండ థర్మన్న భానుకవి
లాచార్యులు చెరికొండ నరశింహకవి నారన సూరన
తాళ్ళపాక చినతిరుమ పూసపాటి రాచిరాజు రేవణూరి వెంకటార్యుడు
లాచార్యులు చంద్రమౌళి వెనెలకంటి సూరన్న
తాళ్ళపాక చిన్నన్న దేవరాజభట్టు

9 సంపుటము, 10 సంపుటము ముద్రణమగుచున్నవి.

ఐదవకూర్పు **దుర్గేశనందని** రు 2—8—0

రచయిత : శ్రీ చాగంటి శేషయ్యగారు

బంకిం చంద్రచాటర్జీ నవలకు అనువాదము.

వీరశృంగారరసములు చక్కగాపోషింపబడినవి. విమల సమయజ్ఞత-పతిభుభక్తిపరాయణత; జగత్సింగుని ఔదార్యము, ధైర్యసాహసములు వర్ణనాతీతములు. మద్రాసు పెక్స్‌బుక్‌కమిటీవారిచే లైబ్రరీలు ఉపయోగించుటకు అప్రూవ్ చేయబడినవి.

రెండవకూర్పు **నవాబునందిని** రు 2—4—0

రచయిత : శ్రీ చాగంటి శేషయ్యగారు

దుర్గేశనందని యందలి మిగిలిన కథావిశేషములన్నియు 'నవాబు నందిని' యందు చదువవలయును.

రెండవకూర్పు **రాధారాణి** రు. 0—8—0

రచయిత : శ్రీ చాగంటి శేషయ్యగారు

నిరుపేదబాలిక 'రాధారాణి'-గొప్పధనవంతుడు దేవేంద్రనారాయణరాయ్ ప్రేమికసమావేశము—వీరిరువురి పరిణయగాథ.

"This is a short novel on the theme "Noblesse oblige". The heroine Radharani is helped by Raja Devendranarayana Roy without her knowing who she really is, when he finds her in a hut in utter penury, while the fate of the estate which she should have inherited is pending decision by the Privy Council. She wins the

suit and gets back her estate wherein she builds a rest house in memory of her unknown benefactor, having failed to trace him. Raja Devendranarayan is attracted to the rest house and reveals his identity and the two are married. The story is well told....."

The Hindu.

హిందూలా (సమష్టికుటుంబము)

450 పేజీలు వెల 3—0—0 డెమ్మీసైజు

ఈగ్రంథము వర్తకులకు, ఋణదాతలకు, వీరు వారనేల, సమష్టికుటుంబముతో సంబంధించిన 'లా' పాయింట్లను తెలిసికొనగోరు ప్రతివారికిని ఉపయోగించును. అన్ని హైకోర్టులయొక్కయు, ప్రివికౌన్సిలువారియొక్కయు యించుమించు 1200 తీర్పులసారము. యాజ్ఞవల్క్యమొదలగు 32 స్మృతులసారము, మొయిన్‌మల్లామొదలగుయితరగ్రంథములను పరిశీలించి చక్కనిసులభశైలిలో తేటతెల్లముగ యిందు పొందుపరుపబడెను. రిపోర్టులు పేజీలతోసహా ఉదాహరణకొరకు ఆయాసందర్భములందు వివరముగా నీయబడినవి. జాయింటుకుటుంబమనగానేమి? పంచుకొనుటకర్హులెవరు? మూగ, కుంటి, కుష్టు, మొదలగుదోషమున్నవారికిని, దాసీపుత్రులకును వారసత్వమున్నదా? స్వార్జితమునకును సమిష్టికుటుంబాస్తికిగల భేదమేమి? కుటుంబయజమాని ఆస్తిసంపాదుచేయుచున్నప్పుడు చేయునదేమి? సంసృష్టివలన కలుగు ఫలితమేమి? మొదలగు 240 విషయములు గలవు.

ఇందు 1 సమష్టికుటుంబ నిరూపణము 2. సమిష్టికుటుంబాస్తి నిరూపణము 3. స్వార్జితము 4. సమిష్టికుటుంబమెంబర్ల హక్కులు, బాధ్యతలు 5. ఋణములు 6. వినియోగములు 7. ఇన్‌సాల్వెన్సీ 8. విభాగము 9. సంసృష్టి 10. ఇతరవిషయములు అను 10 ప్రకరణములు కలవు.

(కొలదిప్రతులు మాత్రమేకలవు)

నూతనసహకార సంఘముల ఆక్టు

ఇందు సహకారసంఘములకు సంబంధించిన మదరాసుగవర్నమెంటు వారిచే చేయబడిన ఇంగ్లీషుఆక్టున్ను, దానికి తెలుగుతర్జుమాయున్ను కలదు. ప్రతిసెక్షనునకు విపులమగు వ్యాఖ్యానము వ్రాయబడినది. అన్ని కో-ఆపరేటివుసంస్థలు సక్రమముగా కార్యనిర్వాహణము చేసికొనుటకు మిక్కిలి ఉపయోగకరమైనది.

చక్కని క్యాలికోబైండు వెల రు 2—8—0

(పోస్టేజి ప్రత్యేకము)

హిందూధర్మశాస్త్రగ్రంథ నిలయము,

కపిలేశ్వరపురం, (తూర్పుగోదావరిజిల్లా.)